24-5Pg1exHMNWJQE.qxd:24-5Pg1exHMNWJQE.qxd 01/01/01 9:37 AM Page 1

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ
epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
ఒంగోలు
fb.com/vaartha Digital
Published from Ongole, Guntur, Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Nizamabad, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam
24-5-2025 శనివారం సంపుటి: 31 సంచిక: 113 పేజీలు: 12 వెల: 6.50

హింసను వీడుతున్న ఈశాన్యం: ప్రధాని మోడీ
రాజీనామా యోచనలో బంగ్లా చీఫ్ యూనస్
9లో

# అమరావతిని నోట్‌పై చేయండి

## కేంద్రాన్ని కోరిన సిఎం చంద్రబాబు

**ఢిల్లీలో కేంద్ర మంత్రులు అమిత్‌షా, రాజ్‌నాథ్, నిర్మలా సీతారామన్, జితేంద్రసింగ్, ప్రహ్లాద్ జోషి, సిఆర్ పాటిల్‌తో భేటీ**

**పునర్విభజన చట్టం హామీలు అమలు చేయాలి**

**నిధుల బకాయిలు పూర్తిగా ఇవ్వాలి**

**ఢిల్లీలో మీడియాతో సిఎం చంద్రబాబు**

కేంద్రమంత్రులు రాజ్‌నాథ్‌సింగ్, నిర్మలా సీతారామన్, జితేంద్రసింగ్, ప్రహ్లాద్‌జోషి, సిఆర్ పాటిల్‌తో శుక్రవారం సిఎం చంద్రబాబు న్యూఢిల్లీలో సమావేశమయ్యారు. రాష్ట్ర అభివృద్ధికి తీసుకుంటున్న చర్యలు, కేంద్రం నుంచి లభించవలసిన సాయంపై వారితో క్షుణ్ణంగా చర్చించారు.


శుక్రవారం న్యూఢిల్లీలో రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్‌తో భేటీ అయిన సిఎం చంద్రబాబు. చిత్రంలో కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు

**విజయవాడ మే 23 ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్ర విభజన జరిగి 10 ఏళ్ల పూర్తయినందున అమరావతిని రాజధానిగా పునర్విభజన చట్టంలో పెట్టి నోటిపై చేయాలని కేంద్రాన్ని కోరినట్టు ముఖ్యమంత్రి చంద్రబాబు తెలిపారు. శుక్రవారం ఢిల్లీ పర్యటనలో భాగంగా పలువురు కేంద్ర మంత్రులతో భేటీ అనంతరం సిఎం చంద్రబాబు మీడియాతో మాట్లాడారు. 2019-24 మధ్య ఎపిలో భారీగా విధ్వంసం జరిగింది. వైకాంగ్రెస్‌పార్టీ చేసిన విధ్వంసం నుంచి రాష్ట్రాన్ని గాడిన పెట్టాలంటే పదేళ్ల పడుతుంది. మా ప్రభుత్వం రాగానే రాష్ట్రాన్ని పునర్నిర్మిస్తామని ఎన్నికల్లో హామీ ఇచ్చాం. అందుకు అనుగునంగా అన్ని ప్రయత్నాలు చేస్తున్నాం. గత ప్రభుత్వం రూ.1.20 లక్షల కోట్ల బిల్లులు చెల్లించ కుండా బకాయిలు పెట్టింది. ఈ ఏడాదిలో రాష్ట్రానికి అత్యధికంగా పెట్టు బడులు వచ్చాయి. ఢిల్లీకి వచ్చిన ప్రతిసారి ఏడుగురు కేంద్రమంత్రులను కలుస్తున్నాం. సూర్యఘర్ కింద 35 లక్షల కుటుంబాలకు విద్యుత్ ఇవ్వాలని ఆకాంక్షించాం. ఈపథకంకింద ప్రతి నియో >>2

# రూ. 2,065 కోట్లతో ఓర్వకల్లు, కొప్పర్తి ప్రాజెక్టు

## మౌలిక సదుపాయాలతో పాటు 'వాక్ టు వర్క్' విధానం

**విజయవాడ,మే 23,ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలో ఓర్వకల్లు,కొప్పర్తి పారిశ్రామిక నోడ్‌లను రూ.2,065 కోట్లతో ప్రభుత్వం అభివృద్ధి చేస్తోంది. దీనికి సంబంధించిన ప్రతిపాదనలను కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థ నేషనల్ ఇండస్ట్రియల్ కారిడార్ డెవలప్‌మెంట్ అండ్ ఇంప్లిమెంటేషన్ ట్రస్ట్(నిక్‌డిట్) ఆమోదించింది. సంబందిత సమాచారాన్ని మీడియాకు విడుదల చేసింది.ఓర్వకల్లు నోడ్‌లో మౌలిక సదుపాయాల అభివృద్ధికి రూ.1,120.81 కోట్లు,కొప్పర్తిలో రూ.944.30 కోట్లను ఖర్చు చేయనుంది. ప్రాజెక్ట్ మొదటి దశలో సర్వే, డిజైన్లు, నిర్మాణం, టెస్టింగ్,రోడ్లు,డ్రెయిన్లు, కల్వర్టులు,వంతెలను,పార్కులోని పరిశ్రమలకు అవసరమైన నీటి సరఫరా పనులు,మురుగునీటి శుద్ధి ప్లాంట్లు, విద్యుత్ సరఫరా పనులకు ఈ మొత్తాన్ని ఖర్చు చేయనుంది. మల్టీ ప్రొడక్ట్ ఇండస్ట్రియల్ క్లస్టర్లుగా నోడ్‌ను అభివృద్ధి చేసేలా ప్రతిపాదించింది. ప్రపంచస్థాయి మౌలిక సదుపాయాలతో పాటు వాక్ టు వర్క్ విధానానికి ప్రాధాన్యం కల్పించేలా నోడ్‌ల అభివృద్ధి చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ పనుల నిర్వహణకు గుత్తేదారుల ఎంపిక కోసం ఎపిఐఐసి ఇపిసి విధానంలో టెండర్లు పిలిచింది. బిడ్‌ల దాఖలుకు జూన్ 12 తుది గడువుగా నిర్ధేశించింది. అదే రోజు సాంకేతిక బిడ్‌ల పరిశీలన పూర్తి చేస్తామని అధికారులు తెలిపారు. పనులు దక్కించుకున్న గుత్తేదారుకు 30 రోజుల్లో లెటర్ ఆఫ్ అవార్డు (ఎల్‌వోఏ) అందిస్తామని పేర్కొన్నారు. రెండు నోడ్‌లు అందుబాటులోకి వస్తే రాష్ట్రంలో ఉపాధి అవకాశాలు,ఎగుమతులు గణనీయంగా పెరిగే అవకాశం ఉందని ప్రభుత్వం పేర్కొంది.ఓర్వకల్లు నోడ్ హైదరాబాద్-బెంగుళూరు ఇండస్ట్రియల్ కారిడార్(హెచ్‌బిఐసి)లోభాగంగా కర్నూలు జిల్లాలో ఓర్వకల్లు దగ్గర సుమారు >>2


ప్రమాదంలో నుజ్జునుజ్జయిన కారు

### లారీ, కారు ఢీ: ఆరుగురు దుర్మరణం

**ప్రకాశం జిల్లాలో ఘోర ప్రమాదం**

**ఒంగోలు, ప్రభాతవార్త:** ప్రకాశం జిల్లా కొమరోలు మండలం తాటిచెర్ల మోటు గ్రామ సమీపంలోని అమరావతి అనంతపురం జాతీయ రహదారిపై ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. లారీ, కారు ఢీకొన్న సంఘటనలో ఆరుగురు అక్కడికక్కడే మృతి చెందారు. మరో ఇద్దరు చిన్నారులకు తీవ్ర గాయాలు కావడంతో వారిని 108 వాహనంలో గిద్దలూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మృతులలో ఇద్దరు మహిళలు నలుగురు పురుషులు ఉన్నారు. మృతులుబాపట్ల మండలం >>2



# త్వరలో వెంకన్న సత్వర దర్శనం

**ఎఐతో సామాన్యభక్తులకు అందుబాటులోకి**

**గూగుల్, టిసిఎస్ సహకారంపై టిటిడి అడుగులు**

**ప్రభాతవార్తప్రతినిధి-తిరుమల:** రోజులు...గంటల తరబడి ఏడుకొండల వేంకటేశ్వరస్వామి దర్శనానికి నిరీక్షణ లేకుండా సకాలంలో వీలైనంత త్వరగా భక్తులకు దేవుని వీక్షణభాగ్యం కలిగించేలా తిరుమల తిరుపతి దేవస్థానం అధికారులు కసరత్తు చేస్తున్నారు.కొండకు వస్తే నాలుగుగంటల్లోనే ఆ దేవుని దర్శనభాగ్యం చేయించాలనే ప్రణాళికలు ఆచరణలోకి తీసుకువచ్చే దిశగా టిటిడి ఛైర్మన్ బొల్లినేని రాజగోపాల్‌నాయుడు, టిటిడి ఇఒ శ్యామలరావు, అదనపుఇఒ చిరుమామిళ్ళ వెంకయ్య చౌదరి కృత్రిమమేధ (ఏఐ-ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్)సహకారం గూగుల్, టిసిఎస్‌తో ఒప్పందం కుదుర్చుకునేలా అధ్యయనం చేస్తున్నారు. ఇప్పటికే టిటిడి అధికారులు టెండర్లు కూడా ఆహ్వానించింది. తిరుమలలో భక్తులు వేచివుండే వైకుంఠమ్ క్యూకాంప్లెక్స్ కంపార్టుమెంట్లు, వెలుపల క్యూలైన్ల వద్ద ఏఐ కెమెరాలను ఏర్పాటు చేయనున్నారు. ఏఐ సేవలకోసం ప్రతి భక్తుడికి >>2

# కొవిడ్‌పై ఆందోళన వద్దు

## జాగ్రత్తలు అవసరం: మంత్రి సత్యకుమార్ యాదవ్



శుక్రవారం కొవిడ్ వ్యాప్తిపై సమీక్ష జరుపుతున్న మంత్రి సత్యకుమార్ యాదవ్

**విజయవాడ,మే23,ప్రభాతవార్తప్రతినిధి:**రాష్ట్రంలో తరుణ వ్యాధులను నియంత్రించేందుకు అన్ని ముందస్తు చర్యలు తీసుకుంటున్నట్లు వైద్యఆరోగ్యశాఖా మంత్రి సత్యకుమార్ యాదవ్ తెలిపారు. రాష్ట్రంలో ప్రారంభంకానున్న వర్షాకాలంలో సంక్రమించే వ్యాధుల నివారణ కోసం సంబంధిత అన్ని శాఖల సమన్వయంతో సమర్థవంతంగా కృషి చేయాలని ఆరోగ్య శాఖా మంత్రి అధికారుల్ని ఆదేశించారు. కొవిడ్ సంక్రమణలు,తరుణ వ్యాధులను అరికట్టేందుకు సమాయత్తంపై మంత్రి సమీక్షను ఆయన శుక్రవారం తన కార్యాలయంలో నిర్వహించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అపరిశుభ్రత, కలుషిత నీరు మరియు దోమ కాటు ద్వారా కలిగే సీజనల్ వ్యాధుల వలన ప్రజల జీవన నాణ్యత, ఉత్పాదకతలు దెబ్బతింటున్న నేపథ్యంలో ఈ రానున్న వర్షాకాలంలో ఆయా వ్యాధులను అదుపు చేయడానికి అవసరమైన అన్ని చర్యలూ తీసుకోవాలని మంత్రి సూచించారు. వర్షాకాలపు వ్యాధులు, కొన్ని చోట్ల వెల్లడవుతున్న దృష్ట్యా ఆధునిక టెక్నాలజీతో దోమలపై యుద్ధం డ్రోన్లు, మస్కటీర్ వంటి యాప్‌లను వినియోగించుకుని రానున్న వర్షాకాలం, తదనంతరం దోమల వ్యాప్తిపై పటిష్టమైన చర్యలు చేపట్టాలని, ఈ దిశలో సత్ఫలి తాలతో వ్యాధుల్ని అరికట్టవచ్చని మంత్రి సత్యకుమార్ యాదవ్ వ్యాఖ్యా నించారు. అల్లూరి సీతారామరాజు, పార్వతీపురం మన్యం జిల్లాలతో పాటు దోమలు ఎక్కువగా ఉండే ప్రాంతాల్లో డ్రోన్ల ద్వారా దోమల నిరోధక రసాయనా లను చిమ్ముటంతో మంచి ఫలితాలుంటాయని అన్నారు. అదే విధంగా దోమల సాంద్రతను గుర్తించడానికి ఉపయోగపడే మస్కటీర్ యాప్ ను కూడా వినియోగంలోకి తీసుకురావాలని సూచించారు.

సమిష్టి పోరాటం అవసరం అపరి శుభ్రత, నీటి కాలుష్యం, నీటి నిల్వ, డ్రైనేజీ వ్యవస్థ వైఫల్యం, బహిరంగ మల విసర్జన వలన సంక్రమించే వ్యాధులను అరికట్టడానికి ఆయా శాఖల స్థానిక అధికారులతో సమన్వయం చేసుకుని మంచి ఫలితాల్ని సాధించేందుకు స్థానిక జిల్లా, క్షేత్ర స్థాయి అధికారులు కృషి చేయాలని మంత్రి సూచించారు.

గత సంవత్సరాల డేటా ఆధారంగా ఈ సమస్యలు ఎక్కువగా ఉన్న ప్రాంతాల(హాట్ స్పాట్స్) వివరాల్ని ఆయా శాఖల అధికారులకు తెలిపి తగు నివారణ చర్యలు చేపట్టేలా చూడాలని మంత్రి ఆదేశించారు. అవసరాల మేరకు బ్లీచింగ్ పౌడరు మరియు క్లోరిన్ ట్యాబ్లెట్లు అందుబాటులో ఉండేలా ఆయా శాఖలను అప్రమత్తం చేయాలని అన్నారు. >>2

### కడపలో కరోనా పాజిటివ్ కేసు

**కడప, మే 23:** దేశవ్యాప్తంగా కరోనా వ్యాప్తి చెందుతుంది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కూడా కరోనా కేసులు నమోదు అవుతున్నాయి. ఈ కోవలోనే నంద్యాల జిల్లాకు చెందిన వ్యక్తి తీవ్ర జ్వరంతో కడప రిమ్స్‌లో చేరారు. ఆయనకు కరోనా పాజిటివ్‌గా వైద్యులు నిర్ధారించారు.

### కొడాలి నానిపై త్వరలో లుకవుట్ నోటీసులు?

**విజయవాడ,మే 23,ప్రభాతవార్త ప్రతినిధి:** మాజీ మంత్రి,వైఎస్సార్సీ నేత కొడాలి నానిపై త్వరలో లుకౌట్ నోటీసులు జారీ అయ్యే అవకాశముంది. నాని అక్రమాలపై ఇప్పటికే విజిలెన్స్ విచారణ జరుగుతోంది. ఈ నేపథ్యంలో తప్పుడు చిరునామాతో పాస్‌పోర్టు సృష్టించి విదేశాలకు వెళ్లే అవకాశమున్నందున ఆయనపై చర్యలు తీసుకోవాలని సిఐడి అదనపు డిఐజి కృష్ణా జిల్లా ఎస్‌పీ ఆర్.గంగాధరరావు లేఖ రాశారు. దీంతో ఈ అంశాన్ని సంబంధిత అధికారులు పరిశీలిస్తున్నారు. తెలంగాణ చిరునామాతో కొడాలి నాని పాస్‌పోర్టు సృష్టించుకొని విదేశాలకు వెళ్లేందుకు ప్రయత్నాలు చేస్తున్నట్లు పోలీసు వర్గాలు గుర్తించి >>2

# ఆర్డిటిపై కేంద్రంలో కదలిక

**కొత్తగా ఎఫ్‌సిఆర్ఏ కింద దరఖాస్తు చేసుకోవాలని కేంద్రం ఆదేశం, రంగంలోకి దిగిన మంత్రి నారాలోకేష్**

**కేంద్ర ప్రభుత్వ అధికారులతో ఎంపిల బృందం భేటీ**



**అనంతపురం, మే 23 ప్రభాతవార్త బ్యూరో :** ప్రముఖ స్వచ్ఛంద సంస్థ రూరల్ డెవలప్‌మెంట్ ట్రస్ట్ (ఆర్డిటి)కి ఫారిన్ కాంట్రిబ్యూషన్ రెగ్యులేషన్ యాక్ట్ (ఎఫ్‌సిఆర్ఏ) కింద విదేశీ నిధులు వచ్చేందుకు మళ్లీ కొత్తగా దరఖాస్తు చేసుకోవాలని కేంద్ర ప్రభుత్వంలోని ముఖ్య అధికారులు ఆదేశించడం, ఆమేరకు ఆర్డిటి తాజాగా దరఖాస్తు చేసుకోవడం చకచక జరిగిపోయినట్లు విశ్వస నీయ వర్గాల సమాచారం. టిడిపి రాష్ట్ర యువనేత, మంత్రి నారాలోకేష్ స్వయంగా పర్యవేక్షిస్తుండటంతో ఆర్డిటిపై కేంద్ర స్థాయిలో కదలిక వచ్చినట్లు సమాచారం. తాజాపరిణామాలు ఆశాజనకంగా ఉన్నట్లు ఆర్డిటి వర్గాలు భావిస్తున్నాయి. ఆర్డిటికి ఎఫ్‌సిఆర్ఏ కింద విదేశీ నిధులు ఆగిపోయిన నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల స్పందించి రాష్ట్రానికి చెందిన ఇద్దరు ఎంపిల బృందానికి కీలక బాధ్యతలు అప్పగించినట్లు సమాచారం. అందులో భాగంగా రాష్ట్రంలో ముఖ్య హోదాల్లో ఉన్న ఎంపిల బృందం మంత్రి నారాలోకేష్ చొరవ మేరకు ఢిల్లీకి వెళ్లి ఎఫ్‌సిఆర్ఏ ఉన్నతాధికారులతో సమావేశమై ఆర్డిటి చేస్తున్న ఎన్నో ఏళ్లుగా చేస్తున్న సేవ, అభివృద్ధి కార్యక్రమాలను వివరించి వారి సందేహాలను నివృత్తి చేసినట్లు తెలియవచ్చింది. అందులో భాగంగా ఢిల్లీలోని ఎఫ్‌సిఆర్ఏ ఉన్నతాధికారులు కూలంకుశంగా చర్చించిన తర్వాత పాత యాక్టును కొనసాగించడం వీలుకాదని, కొత్తగా దరఖాస్తు చేసుకోవాలని ఎంపిల బృందానికి చెప్పడంతో ఆర్డిటి తగు రీతిలో స్పందించినట్లు సమాచారం. ఆర్డిటి ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ మాంఛో ఫెర్రర్ నేతృత్వంలో సంబంధిత ఆర్డిటి డైరెక్టర్లు, ఇతర ముఖ్యులు సమావేశమై ఫారిన్ కాంట్రిబ్యూషన్ రెగ్యులేషన్ యాక్ట్ కింద విదేశీ నిధులు ఆర్డిటి సంస్థకు వచ్చే విధంగా సంబంధిత నిబంధనల ప్రకారం తాజాగా దరఖాస్తు చేసుకున్నట్లు తెలియవచ్చింది. ఇందుకు సంబంధించి కేంద్ర ప్రభుత్వ పరిశీలనలో ఉన్నట్లు తెలుస్తోంది. ఎఫ్‌సిఆర్ఏ కింద విదేశీ నిధులు వచ్చేందుకు కొత్త దరఖాస్తుకు అనుమతించేందుకు రాష్ట్రంలోని చంద్రబాబు సర్కార్ గట్టి ప్రయత్నం చేయడం, ఈ విషయంలో మంత్రి నారా లోకేష్ >>2



# దేశవ్యాప్తంగా 50 కొత్త ఎయిర్‌పోర్టులు

**వచ్చే ఐదేళ్లలో నిర్మిస్తాం: కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు**

**విజయవాడ, మే23,ప్రభాతవార్తప్రతినిధి:** దేశవ్యాప్తంగా రాబోయే ఐదేళ్లలో 50 కొత్త విమానాశ్రయాలు నిర్మిస్తామని కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరపు రామ్మోహననాయుడు పేర్కొన్నారు. శ్రీకాకుళంలో జరిగిన పార్లమెంట్ స్థాయి మినీ మహానాడు కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. అత్యంత చిన్న వయస్సులో కేంద్ర మంత్రిగా నాకు అవకాశం ఇచ్చారు. నేను ఎలా పనిచేస్తున్నానని ప్రధాని మోడీ తూకం వేస్తుంటే.. రాష్ట్రానికి ఎన్ని నిధులు తీసుకొస్తున్నానని ముఖ్యమంత్రి చంద్రబాబు తూకం వేస్తున్నారు. అందుకే ఐదేళ్ళలో 50 విమానాశ్రయాలు నిర్మించాలని లక్ష్యంగా పెట్టుకున్నాం. ఇప్పటికే కొన్ని ప్రారంభం కాగా,మరికొన్నింటికి ప్రణాళికలు రూపొందిస్తున్నాం.

రాష్ట్రంలో శ్రీకాకుళం, నెల్లూరు, కుప్పం, అమరావతిల్లో విమానాశ్రయాలను త్వరలో ప్రారంభిస్తాం. వీటితో పాటు మరో మూడు చోట్ల ఏర్పాటు చేసేందుకు పరిశీలిస్తున్నాం. అమరావతికి రూ.48 వేల కోట్లు,పోలవరానికి రూ.12 వేల కోట్లు,విశాఖ ఉక్కు పరిశ్రమకు రూ.10,500 కోట్లు తెచ్చుకోగలిగాం. రైల్వే జోన్‌కు శంకు >>2

### 2 రోజుల పోలీసు కస్టడీకి వల్లభనేని

**నకిలీ ఇళ్ల పట్టాల కేసు**

**విజయవాడ,మే23,ప్రభాతవార్తప్రతినిధి:** నకిలీ ఇళ్ళ పట్టాల కేసులో వైకాపా నేత గన్నవరం మాజీ ఎంఎల్ఏ వల్లభనేని వంశీని రెండు రోజుల పోలీసు కస్టడీకి కోర్టు అనుమతించింది. ఈ కేసులో సమగ్ర దర్యాప్తు నిమిత్తం వంశీని ఏడు రోజులు కస్టడీకివ్వాలని హనుమాన్‌జంక్షన్ పోలీసులు ఈ నెల 19న పిటీషన దాఖలు చేశారు. దీనిపై నూజివీడు సెకండ్ అడిషనల్ ఫస్ట్‌క్లాస్ మెజిస్ట్రేట్ కోర్టులో ఈ నెల 20న వాదనలు వినిపించారు. తుది విచారణ అనంతరం వంశీని రెండు రోజులు కస్టడీకిస్తూ, న్యాయాధికారి శ్రావణి గురువారం ఆదేశాలు జారీ చేశారు. దీంతో శుక్ర,శనివారాల్లో పోలీసులు ఆయన్ను విచారించను >>2

# మరో ఐదుగురు మావోయిస్టుల ఎన్‌కౌంటర్

**• గడ్చిరోలిలో నలుగురు, సుక్మాజిల్లాలో ఒకరు • మూడు రోజుల్లో 32 మంది హతం**

**చర్ల, మే 23 ( ప్రభాతవార్త ):** టార్గెట్ 2026 మార్చి 31 ని యుద్ధ ప్రాతిపదికన అమలు చేస్తుంది కేంద్ర ప్రభుత్వం.అనుకున్న సమయానికల్లా ముగింపు పలకాలని భీష్మించుకుంది. వరుసగా మూడురోజుల్లో భద్రతా బలగాలు మావోయిస్టుల మధ్య జరిగిన ఎదురుకాల్పుల్లో 32 మంది మావోయిస్టులు మరణించారు. బుధవారం నారాయణ్ పూర్ జిల్లా మాడ్ అడవులలో జరిగిన ఎదురుకాల్పులలో మావోయిస్టు పార్టీ అగ్రనేత, కేంద్రకమిటి ప్రధాన కార్యదర్శి నంబాల కేశవరావు పార్టీ పత్రిక జంగ్ ఎడిటర్ నాగేశ్వరరావు లతో సహా 27 మందిని హతమార్చిన సంఘటన నుండి మావోయిస్టులు కోలుకోకముందే వారిపై మరిన్ని దాడులు జరుగుతున్నాయి.తాజాగా గురువారం బీజపూర్ జిల్లా తుమ్రెల్ అటవీప్రాంతంలో జరిగిన ఎదురుకాల్పులలో ఒక మావోయిస్టు ఒక డిఆర్జి జవాన్ మృతి చెందారు. శుక్రవారం సుక్మా జిల్లా కిష్టారం అటవీప్రాంతంలో జరిగిన ఎదురుకాల్పులలో ఒక మావోయిస్టు మృతి చెందాడు.

మహారాష్ట్ర ఛత్తీస్‌ఘడ్ సరిహద్దులోని గడ్చిరోలీ జిల్లా కవండే నెల్గుండ అటవీప్రాంతంలోని ఇంద్రావతి నది ఒడ్డున జరిగిన ఎదురుకాల్పులలో నలుగురు మావోయిస్టులు మృతి చెందారు. ఇంద్రావతి నది ప్రాంతంలో మావోయిస్టులు సంచరిస్తున్నారనే నిఘా వర్గాల సమాచారంతో డిప్యూటీ కమీషనర్ ఆఫ్ పోలీస్ రమేష్ ఆధ్వర్యంలో సి 60కు >>2

# సజ్జల భార్గవ రెడ్డికి 'సుప్రీం'లో చుక్కెదురు

**విజయవాడ,మే23,ప్రభాతవార్తప్రతినిధి:** వైకాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా మాజీ కన్వీనర్ సజ్జల భార్గవరెడ్డికి సుప్రీం కోర్టులో చుక్కెదురైంది. సోషల్ మీడియాలో అసభ్య పోస్టులకు సంబంధించిన కేసుల్లో ఆయనకు ముందస్థు బెయిలు ఇచ్చేందుకు అత్యున్నత న్యాయస్థానం నిరాకరించింది. అరెస్ట్ నుండి 2వారాల పాటు మధ్యంతర ఉపశమనం కల్పించింది. ఆ లోపు ట్రయల్ కోర్టును ఆశ్రయించాలని ఆదేశించింది. విచారణ సందర్భంగా సజ్జల భార్గవరెడ్డిపై జస్టిస్ పంకజ్ మిత్తల్,జస్టిస్ ఎస్వీఎన్ భట్టి ధర్మాసనం తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. సోషల్ మీడియాలో ఆయన పెట్టిన పోస్టులపైనా తీవ్ర అభ్యంతరం తెలిపింది. సోషల్ మీడియాలో మీరు పెట్టిన పోస్టులు మాకు అర్థం కాలేదనుకున్నారా?ఏ ఆలోచనతో పోస్టులు పెట్టారో ఆ మాత్రం తెలుసుకోలేమా? ఆ పోస్టులు భరించరాని స్థాయికి వెళ్లాయి. తప్పు ఎవరు చేసినా తప్పే.ఇలాంటి వాటిని వ్యవస్థ క్షమించదు. తప్పక శిక్షిస్తుంది. సోషల్ మీడియా దుర్వినియోగం కేసుల్లో త్వరగా బెయిలు వస్తుందనుకోవద్దు.అలా బెయిల్ వస్తే ప్రతి ఒక్కరూ ఇష్టారీతిన వ్యవహరిస్తారు అని సుప్రీం కోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది.

**రాజ్ కెసిరెడ్డికి సుప్రీంకోర్టులో ఎదురుదెబ్బ**

ఎపి మద్యం కుంభకోణం కేసులో రాజ్ కెసిరెడ్డికి సుప్రీం కోర్టులో ఎదురుదెబ్బ >>2





శుక్రవారం న్యూఢిల్లీలో కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్, కేంద్ర సైన్స్ అండ్ టెక్నాలజీ మంత్రి జితేంద్రసింగ్‌తో భేటీ అయిన సిఎం చంద్రబాబు

# అంతరిక్ష రంగంలో ముందుకు..

## కేంద్ర మంత్రులు, రాజ్‌నాథ్ సింగ్, నిర్మలా సీతారామన్, జితేంద్రసింగ్, సిఆర్ పాటిల్, ప్రహ్లాద్ జ్యోషితో సిఎం చంద్రబాబు వేర్వేరుగా భేటీ

**విజయవాడ,మే23,ప్రభాతవార్తప్రతినిధి:** కేంద్ర రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్‌తో సిఎం చంద్రబాబు శుక్రవారం ఢిల్లీలో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా రక్షణ, ఏరోస్పేస్‌రంగాలలో ఆంధ్రప్రదేశ్ దూరదృష్టిని కేంద్ర రక్షణ మంత్రికి సిఎం వివరించారు. ఆంధ్రప్రదేశ్‌లోని కీలక ప్రాంతాల్లో పారిశ్రామిక వృద్ధికి అవసరమైన మౌలికసదుపాయాలు, పరిశోధన సహకారం, వ్యూహాత్మక సంస్థాపనలతో కూడిన సమగ్ర ప్రణాళికను వివరించారు. ఈ ప్రతిపాదనలలో ఇంటిగ్రేటెడ్ డిఫెన్స్ యూనిట్ల అభివృద్ధి, కీలక తయారీ యూనిట్ల పునరుద్ధరణ, స్వదేశీ విమానయాన కార్యక్రమాలకు మద్దతు, టెస్టింగ్, శిక్షణా కేంద్రాల ఏర్పాటు, ప్రత్యేకంగా స్థానికంగా లభించే సామర్థ్యాలను ప్రోత్సహించడానికి తగ్గ రక్షణ కేంద్రాల సృష్టి ఉన్నాయన్నారు. పటిష్టమైన మౌలిక సదుపాయాలు, నైపుణ్యం కలిగిన శ్రామికశక్తి, క్రియాశీలక విధాన వాతావరణంతో ఆత్మనిర్భర్ భారత్‌ను రక్షణ ఉత్పత్తి, ఆవిష్కరణల ద్వారా ముందుకు తీసుకెళ్లడంలో కీలక పాత్ర పోషించ డానికి ఆంధ్రప్రదేశ్ సిద్ధంగా ఉందని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. దేశరక్షణ,ఉగ్రవాద శక్తుల అణచివేత తదితరంశాల్లో ఎపి కేంద్రానికి పరిపూర్ణ మద్దతును ఇస్తుందని తెలిపారు.

**నిర్మలా సీతారామన్‌తో..**

కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌తో సిఎం చంద్రబాబు ఢిల్లీ బేటీ అయ్యారు. రాష్ట్రానికి కేంద్రబడ్జెట్‌లోను,విడిగా కేటాయించిన నిధుల విడుదల తదితరంశాపై సిఎం ఆమె చర్చించారు. రాజధాని అమరావతి నిర్మాణ పనులు ఆరంభమయ్యాయని,ఈ దిశలో రాష్ట్రానికి కేటాయించిన నిధుల సకాలంలో విడుదల చేయాలని విజ్ఞప్తి చేసారు.రూ.30వేల కోట్ల మేరకు వివిధ రూపాల్లో రాష్ట్రానికి ఇచ్చే దిశలో కేంద్రపరంగా అందుతున్న సహకారం పట్ల చంద్రబాబు ఆమెకు ధన్యవాదాలు తెలిపారు.రాష్ట్రానికి బడ్జెట్‌లో కేటాయింపులు పెంచాలని కోరారు. పోలవరం ప్రాజెక్ట్ పురోగతి,ఆ ప్రాజెక్ట్ లింక్ ప్రాజెక్టు బనకచర్లకు సహకరించాలని కోరారు.

**జితేంద్రసింగ్‌తో..**

అంతరిక్ష తయారీ, ఆవిష్కరణలకు కీలక కేంద్రంగా ఆంధ్రప్రదేశ్‌ను తీర్చిదిద్దేందుకు కేంద్ర ప్రభుత్వ మద్దతు ఇవ్వాలని సిఎం చంద్రబాబు కేంద్ర మంత్రి జితేంద్రసింగ్‌ను కోరారు.ఈ మేరకు ఆయనకు ఒక సమగ్ర ప్రతిపాదనను సిఎం సమర్పించారు. ఈ సందర్భంగా ఈ ప్రతిపాదనలో రాష్ట్ర మద్దతుతో రెండు స్పేస్ సిటీల అభివృద్ధికి సంబంధించిన వివరాలున్నాయి. వీటిలో ఒకటి ఇస్రో షార్ అంతరిక్ష కేంద్రం సమీపంలో, మరొకటి లేపాక్షి వద్ద ఉంటాయి. ఉపగ్రహాల ఉత్పత్తి, ప్రయోగ వాహనాల అభివృద్ధి, పరిశ్రమల సహకారానికి ఇవి సమగ్ర కేంద్రాలుగా ఉపయోగపడనున్నాయి. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి అంతరిక్ష సాంకేతికత సలహాదారుగా ఇస్రో మాజీ ఛైర్మన్ డా.ఎస్. సోమనాథ్ నియామకం గురించి కేంద్ర మంత్రికి ముఖ్యమంత్రి ప్రత్యేకంగా తెలియజేశారు. ఆయన మార్గదర్శకత్వంలో అంతర్జాతీయంగా పోటీపడే అంతరిక్ష ఎకోసిస్టంను నిర్మించడంలో రాష్ట్ర ప్రయత్నాలకు ఈ నియామకం దిశానిర్దేశం చేస్తుందని వివరించారు.

**'పోలవరం-బనకచర్ల అనుసంధాన ప్రాజెక్టుకు సహకరించండి'**

కేంద్ర జలశక్తి మంత్రి సిఆర్ పాటిల్‌ను ఢిల్లీలో సిఎం చంద్రబాబు కలిశారు. ఈ సమావేశంలో పోలవరం - బనకచెర్ల అనుసంధాన ప్రాజెక్టు ప్రతిపాదనను సమర్పించారు. ఈ ప్రాజెక్టు నిర్మాణానికి అన్ని విధాలుగా సహకరించాలని కోరారు.ఈ ప్రాజెక్టు నిర్మాణం వలన రాష్ట్రమంతటా సాగు,మంచినీటి సమస్య ఉండదని తెలిపారు.గోదావరి వరద నీటిని ఎపిలోని కరువు పీడిత ప్రాంతాలకు మళ్లించడమే ఈ ప్రతిపాదిత ప్రాజెక్టు లక్ష్యమన్నారు.

# త్వరలో వెంకన్న సత్వర దర్శనం

>> శాశ్వత ఐడి కేటాయించనున్నారు. దేవదేవుని దర్శనాలకోసం టిటిడి ప్రస్తుతం రోజువారీగా ఆన్‌లైన్‌లో, ఆఫ్‌లైన్‌లో, సిఫార్సు లేఖల ద్వారా, ప్రత్యేక దర్శనాలు ఇలా 70వేలవరకు భక్తులకు జారీచేస్తున్నారు. ఎలాంటి దర్శన టిక్కెట్లు, టోకెన్లు లేకుండా సామాన్యభక్తులు నేరుగా తిరుమలకు వచ్చినా క్యూకాంప్లెక్స్‌ల వెలుపల అదనపు క్యూలైన్లలోగానీ, వైకుంఠమ్ క్యూకాంప్లెక్స్ కంపార్టుమెంట్లలో కిలోమీటర్లు, గంటలు తరబడి నిరీక్షణకు చెక్‌ఫెట్టనున్నారు. ఇందుకు అవసరమైన ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ)పనితీరును ప్రయోగాత్మకంగా పరిశీలించాలని నిర్ణయించారు.

**భక్తుల ఆధార్, ముఖగుర్తింపుతో టోకెన్:**

తిరుమలకు రోజువారీగా లక్షమందివరకు భక్తులు వస్తుండటం, తిరుమలలో వైకుంఠమ్ 1, వైకుంఠమ్ 2 క్యూకాంప్లెక్స్‌లలో 62కంపార్టుమెంట్లు ఉన్నాయి.ఒక్కోకంపార్టుమెంట్ సామర్థ్యం 450మంది భక్తులు. వచ్చిన వారిలో గంటకు 4,700మంది వరకు మహాలఘులో గోవిందుని దర్శనమ్ చేయిస్తున్నా రోజులో సరాసరి 80వేలమందికి మించి దర్శనభాగ్యమ్ కల్పించలేకపోతున్నారు. దర్శనాల్లో గంటలతరబడి నిరీక్షణకు చెక్‌పెట్టాలనేది టిటిడి అధికారుల ఆలోచన. ఇందుకోసం ప్రయోగాత్మకంగా ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ సహాయంతో దర్శనానికి తిరుమలకు చేరుకున్న భక్తులకు వారి ఆధార్‌కార్డు నంబర్, ముఖగుర్తింపు ఆధారంగా చేసుకుని టోకెన్ జారీచేయనున్నారు. ఇందులో భక్తులకు దర్శనసమయం కేటాయించబడుతుంది. టోకెన్ పొందిన భక్తులు వారికి కేటాయించిన సమయానికి వైకుంఠమ్ క్యూలైన్లోకి ప్రవేశిస్తే అక్కడ కూడా భక్తుల ముఖగుర్తింపు స్కాన్‌చేసి ఆ తరువాత దర్శనానికి అనుమతినిస్తారు. అక్కడ ప్రవేశించిన భక్తుడు గంట,గంటన్నర సమయంలోనే ఆలయంలోనికి చేరుకుని ఇష్టదైవం ఏడుకొండలవాడిని సంతోషంగా దర్శనం చేసుకుని ఆలయం వెలుపలకు వచ్చే అవకాశం త్వరలోనే కలగనుంది.

## మద్యం కేసు నిందితుల కస్టడీ పిటిషన్ల విచారణ వాయిదా

**విజయవాడ మే 23 ప్రభాతవార్త ప్రతినిధి:** మద్యం కుంభకోణం కేసుల అరెస్టై జ్యుడిషియల్ కస్టడీలో ఉన్న సిఎంవో మాజీ కార్యదర్శి కె.ధనుంజయరెడ్డి జగన్ ఓఎస్డీ కృష్ణమోహన్‌రెడ్డి, భారతి సిమెంట్స్ డైరెక్టర్ గోవిందప్ప బాలాజీలను వారం రోజుల పాటు కస్టడీకి ఇవ్వాలంటూ సిట్ దాఖలు చేసిన పిటిషన్‌పై విచారణను విజయవాడ ఎసిబి కోర్టు ఈ నెల 26 కి వాయిదా వేసింది. మద్యం కుంభకోణం కేసులఅరెస్టై జ్యుడిషియల్ కస్టడీలో ఉన్న సిఎంవో మాజీ కార్యదర్శి కె.ధనుంజయరెడ్డి జగన్ ఓఎస్డీ కృష్ణమోహన్ రెడ్డి భారతి సిమెంట్స్ డైరెక్టర్ గోవిందప్ప బాలాజీలను వారం రోజుల పాటు కస్టడీకి ఇవ్వాలంటూ సిట్ దాఖలు చేసిన పిటిషన్‌పై విచారణను విజయవాడ ఏసీబీ కోర్టు ఈ నెల 26కి వాయిదా వేసింది. ప్రధాన నిందితుడు రాజ్ కెసిరెడ్డిని మరోసారి కస్టడీకి ఇవ్వాలని కోరుతూ దాఖలు చేసిన పిటిషన్‌పై విచారణ కూడా అదే రోజుకు వాయిదాపడింది. ధనుంజయరెడ్డి కృష్ణమోహన్‌రెడ్డి, గోవిందప్ప బాలాజీ, రాజ్ కెసిరెడ్డిలు విచారణకు సహకరించలేదని వారిని కస్టడీకి ఇవ్వాలని సిట్ తరపు న్యాయవాదుల కోరారు.

## 'సుప్రీం'లో చుక్కెదురు

>> తగిలింది. కెసిరెడ్డి ఉపేంద్రరెడ్డి,రాజ్ కెసిరెడ్డి పిటీషన్లను సర్వోన్నత న్యాయస్థానం కొట్టివేసింది. ఇప్పటికే కస్టడీలో ఉన్నందున బెయిలు కోసం సంబంధిత కోర్టును ఆశ్రయించాలని సూచించింది. తన కుమారుడి అరెస్ట్ సమయంలో నిబంధనలు పాటించలేదని ఉపేంద్రరెడ్డి పిటీషన్ వేసిన విషయం తెలిసిందే. మరోవైపు తన అరెస్ట్ అక్రమమని రాజ్ కెసిరెడ్డి పిటీషన్ దాఖలు చేశారు. పక్క రాష్ట్రంలో ఉంటే అరెస్ట్ చేసే అధికారి ఏపీ సీఐడీకి లేదని అందులో పేర్కొన్నారు.

# మావోయిస్టులు ఎన్‌కౌంటర్

>> చెందిన 12 బృందాలు సిఆర్పీఎఫ్ బలగాలు సంయుక్తంగా కూంబింగ్ నిర్వహించాయి. కవండె నెల్గుండ అటవీప్రాంతంలో మావోయిస్టులు ఎదురుపడటంతో ఇరువర్గాల నడుమ హోరాహోరీగా కాల్పులు జరిగాయి.ఈ ఎదురుకాల్పులలో నలుగురు మావోయిస్టులు మృతిచెందగా వారి మృత దేహాలను భద్రతా బలగాలు స్వాదీన పరుచుకున్నారు. సంఘటనా ప్రాంతం నుండి ఒక ఆటోమెటిక్ కార్గో రైఫిల్, రెండు 303 రైఫిల్స్, ఒక రివాల్వర్, పక వాకీటాకీ, మావోయిస్టు సామగ్రి, విప్లవ సాహిత్యం స్వాదీన పరుచుకున్నారు. తప్పించుకున్న మావోయిస్టుల కొరకు కూంబింగ్ కొనసాగుతున్నట్లు పోలీస్ వర్గాలు తెలిపాయి.

# ఓర్వకల్లు, కొప్పర్తి ప్రాజెక్టు

>> 9,305 ఎకరాల్లో అభివృద్ధి చేసేలా ప్రతిపాదించారు. మొత్తంగా 8 ప్రాంతాల్లో నోడ్‌ను అభివృద్ధి చేయాలని నిర్ణయించారు. కొప్పర్తినోడ్‌లో విశాఖ-చెన్నై పారిశ్రామిక కారిడార్(విసిఐసి)లో భాగంగా వైఎస్సార్ కడప జిల్లాలోని కొప్పర్తి పారిశ్రామిక నోడ్‌ను 2,595.74 ఎకరాల్లో అభివృద్ధిచేయనుంది. మొదటి దశలో డిజైన్లు,కన్‌స్ట్రక్షన్,టెస్టింగ్,కమీషనింగ్ పనులను నిర్వహించనుంది. విశాఖపట్నం,చెన్నై మధ్యలో పారిశ్రామిక నోడ్ ఉండటం కలిసొస్తుంది. ఈ పనుల పర్యవేక్షణ కోసం ఎపి ఇండస్ట్రియల్ కారిడార్స్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ పేరిట ప్రత్యేక ప్రణాళిక నైపౌకని ప్రభుత్వం ఏర్పాటు చేసింది.

# కేంద్రంలో కదలిక

>> స్వయంగా పర్యవేక్షిస్తుండటం గమనించ దగ్గ విషయం. ఈ నేపథ్యంలో మంత్రి నారాలోకేష్ నేతృత్వంలో ఎంపిల బృందం ఢిల్లీలో సంబంధిత ఉన్నతాధికారులపై ఒత్తిడి తెచ్చి త్వరగా ఎఫ్‌సిఆర్‌ఏ కింద విదేశీ నిధులు ఆర్డిటికి వచ్చే టట్లు అనుమతి ఇప్పించేందుకు ప్రత్యేక చొరవ తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ఆర్డిటి సేవలు అందిస్తోంది. ఆంధ్రతోపాటు, తెలంగాణలోని కొన్ని జిల్లాల్లో ఆర్డిటి సేవలందిస్తున్న విషయం తెలిసిందే. ముఖ్యంగా ఉమ్మడి అనంతపురం జిల్లా, కర్నూలు జిల్లాల్లో ఎన్నో గ్రామాల్లో విద్య, వైద్య, ఇతర రంగాల్లో అభివృద్ధి కార్యక్రమాలతోపాటు వివిధ సేవా కార్యక్రమాలను నిర్వహిస్తూ వస్తోంది. గత ఏడాది నుంచి ఎఫ్‌సిఆర్‌ఏ కింద విదేశీ నిధులు ఆర్డిటి సంస్థకు ఆగిపోతూ వస్తున్నాయి. ఈ ఏడాది పూర్తిగా నిలుపుదల చేశారు. ఈ పరిస్థితుల్లో ప్రజలకు సేవలు అందించడంలో కీలకంగా గుర్తింపు తెచ్చుకున్న ఆర్డిటి సంస్థ చిక్కుల్లో పడింది. ఆర్డిటి సంస్థ ద్వారా ఎందరో విద్యార్థులను ఉన్నత చదువులను చదివించే విద్య పథకాన్ని నిధుల లేమితో నిలుపుదల చేసింది. బత్తలపల్లి, కళ్యాణదుర్గం లాంటి ఎన్నో ఆసుపత్రుల్లో గణనీయమైన సేవలను ఆర్డిటి నిర్వహిస్తోంది. ఆసుప్రతుల్లో కూడా సేవలు నిలిచిపోయే పరిస్థితి ఏర్పడింది. ఆర్డిటి సంస్థకు విదేశీ నిధులు ఆగిపోవడంతో వివిధ అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టలేక మాంఛో ఫెర్రర్ నేతృత్వంలోని ఆర్డిటి సంస్థ ఆందోళనకు గురవుతోంది. 55 ఏళ్ల చరిత్ర కలిగిన ఆర్డిటి సగటున ఏడాదికి 350 కోట్ల నుంచి దాదాపు 500 కోట్ల వరకు బడ్జెట్ ఉంటూ వచ్చింది. ఆర్డిటి వ్యవస్థాపకులు దివంగత విన్సెంట్ ఫెర్రర్, అన్నెఫెర్రర్ నేతృత్వంలో దశాబ్దాల కాలం కృషి చేసిన ఫలితంగా ఆర్డిటి సంస్థ ఒక పెద్ద సంస్థగా మారిపోయింది. ఆర్డిటి ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ మాంఛోఫెర్రర్, వై.మల్లారెడ్డి లాంటి ఎందరో డైరెక్టర్లు ఆర్డిటి సిబ్బంది చేసిన కృషి ఫలితంగా ఆర్డిటికి మంచి పేరు వచ్చింది. దేశంలో టాప్ 10 ఎన్జీఓలలో ఆర్డిటి ఒక సంస్థగా నిలిచింది. అయితే విదేశీ నిధులు ఎఫ్‌సిఆర్‌ఏ కింద ఆగిపోవడంతో ప్రతి యేటా 8.5 లక్షల మందికి వస్తరించే దాదాపు 300 కోట్ల రూపాయల విలువైన వైద్య సేవలు నిలిచిపోయే ప్రమాదం కనిపిస్తోంది. అందులో పని చేసే 3వేల మంది సిబ్బంది నిరుద్యోగులుగా మారే అవకాశం కనిపిస్తోంది. బత్తలపల్లి, కళ్యాణదుర్గం ఆసుపత్రుల్లో ఎంతో మంది ఔట్ పేషంట్లు వస్తున్నారు. కోవిడ్ సమయంలో బత్తలపల్లిలో 300 పడకల ఆసుపత్రి చేసిన సేవలు అపారం. ఆర్డిటి 264 మంది విద్యార్థులతో 3 ఇన్‌క్లూజివ్ రెసిడెన్షియల్ పాఠశాలలు, 466 మంది విద్యార్థులతో రెండు ఇన్‌క్లూజివ్ ఉన్నత పాఠశాలలు నిర్వహిస్తోంది. ఈ విధంగా విద్య, వైద్య, గృహ నిర్మాణం, వికలాంగులకు సేవలు, రైతులు, రైతు కూలీలకు సహాయం వివిధ రూపాల్లో ఆర్డిటి సంస్థ అభివృద్ధి, సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ ప్రజల హృదయాల్లో నిలిచిపోయింది. ప్రస్తుతం ఆర్డిటి ఎగ్జ్క్యూటివ్ డైరెక్టర్ మాంఛోఫెర్రర్ నేతృత్వంలో ఆర్డిటి సంస్థ డైరెక్టర్లు, ఇతర సిబ్బంది అంకిత భావంతో పని చేస్తూ ఆర్డిటిని ముందుకు తీసుకెళ్తున్నారు. ఈ నేపథ్యంలో ఎఫ్‌సిఆర్‌ఏ కింద విదేశీ నిధులు వచ్చే విధంగా కొత్తగా ఆర్డిటి చేసుకున్న దరఖాస్తుపై కేంద్రం త్వరితగతిన చర్యలు తీసుకునే విధంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక చొరవ తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది. అనంతపురం జిల్లాలో ఆర్డిటికి విదేశీ నిధులు నిలుపుదలపై అన్ని రాజకీయ పార్టీలు రాజకీయాలకు అతీతంగా స్పందించాయి. వివిధ సంఘాలు, స్థానిక ప్రజా ప్రతినిధులు కూడా ఉద్యమం బాట పట్టారు. అనంతపురం జిల్లాకు చెందిన ఎమ్మెల్యేలు కాలవ శ్రీనివాసులు, పరిటాలసునీత, అమిలినేని సురేంద్ర బాబు, దగ్గుపాటి ప్రసాద్ తదితరులు రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుని కలిసి ఆర్డిటి విషయంలో వినతిపత్రం సమర్పించారు. ఇటీవల కాలంలో మంత్రి నారాలోకేష్ జిల్లా పర్యటనకు వచ్చిన సందర్భంగా ఆర్డిటి ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ మాంఛోఫెర్రర్, ఇతర టిడిపి ప్రజా ప్రతినిధులు మంత్రి నారాలోకేష్‌ను కలిసి పరిస్థితిని వివరించారు. ఆ తర్వాత మంత్రి నారాలోకేష్ స్వయంగా రంగంలోకి దిగడంతో ఎంపిల బృందం కేంద్ర ప్రభుత్వ ముఖ్యులను కలవడం, ఆ తర్వాత ఆర్డిటి కొత్తగా దరఖాస్తు చేసుకోవడం చకచక జరిగిపో యాయి. ఈ నేపథ ్యంలో త్వరితగతిన కేంద్రం అనుమతి ఇప్పించే విషయంలో రాష్ట్రంలో కూటమి సర్కార్‌లో ఉన్న టిడిపి, బిజెపి, జనసేన ముఖ్యులు తగిన రీతిలో స్పందిస్తారని జిల్లా ప్రజలు ఆశిస్తున్నారు.

## ఎయిర్‌పోర్టులు

>> స్థాపనచేసుకున్నాం. ఓర్వకల్లు, కొప్పర్తిలో 5వేల ఎకరాల్లో ఇండస్ట్రియల్ కారిడార్ ఏర్పాటు చేయబోతున్నాం. రాష్ట్రంలో అనేక ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ వాటిని నాయకులే అనుభవించాలి తప్ప ప్రజలు ఇబ్బంది పడకుండా ఉండాలని సిఎం చంద్రబాబు పని చేస్తున్నారు. సంక్షేమం-అభివృద్ధి దిశగా రాష్ట్రాన్ని పరుగులు పెట్టిస్తున్నారు అని రామ్మోహన్‌నాయుడు అన్నారు.

## కస్టడీకి వల్లభనేని

>> న్నారు. ఉదయం 10నుండి సాయంత్రం 4 గంటల వరకూ మాత్రమే విచారణ చేయాలని, ఆయన తరపు న్యాయవాదిని అనుమతించాలని కస్టడీ ఉత్తర్వుల్లో న్యాయాధికారి సూచించారు. మరోవైపు ఇదే కేసులో ఈ నెల 16న వంశీకి రిమాండ్ విధించిన నేపథ్యంలో ఆయన తరపున వేసిన బెయిలు పిటీషన్‌పై గురువారం ఇదే కోర్టులో వాదనలు కొనసాగాయి. బెయిలు ఇస్తే సాక్షులను,సాక్ష్యాలను ప్రభావితం చేస్తారని ఏపీపీ ప్రసన్న వాదనలు వినిపించగా.. ఆరోగ్య కారణాల రీత్యా బెయిలు మంజూరు చేయాలని వంశీ తరపు న్యాయవాది కోరారు. దీనిపై తీర్పును ఈనెల 26కు వాయిదా వేశారు.

## నోటీసులు?

>> నట్లు సమాచారం. ఈ నేపథ్యంలోనే ఆయనపై లుకౌట్ నోటీసుల జారీకి సమాయత్తమవుతున్నట్లు తెలుస్తోంది. మరోవైపు నాని అక్రమాలపై విజిలెన్స్ విచారణ జరుగుతున్న నేపథ్యంలో ఆయన కదలికలపై నిఘా పెట్టాలని డిజీపికి తెదేపా ఫిర్యాదు చేసింది. ఈ మేరకు టిడిపి రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి కనపర్తి శ్రీనివాసరావు ఫిర్యాదు చేశారు.

## దుర్మరణం

>> స్టువర్టుపురం గ్రామానికి చెందిన వారుగా పోలీసులు గుర్తించారు. మృతులు గజ్జల అంకాలు (40) గజ్జల భవాని (25) గజ్జల నరసింహులు (20) బొచ్చు సన్నీ (30) కర్రెద్దుల దివాకర్ (30) గజ్జల బబ్బులు (30) గజ్జల జనార్ధన్ (30) గా పోలీసులు తెలిపారు. గాయపడ్డ చిన్నారులలో జీతన్ పరిస్థితి విషమంగా ఉండటగా శిరీషకు తీవ్ర గాయాలయ్యాయి. వీరు ప్రస్తుతం గిద్దలూరు ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. మీరు నంద్యాల జిల్లా డోన్‌లోని బంధువుల ఇంటికి పెళ్లికి వెళ్లి అక్కడినుండి మహానంది దర్శనం అనంతరం తిరిగి వస్తుండగా రోడ్డు ప్రమాదానికి గురయ్యారు. కారు డ్రైవర్ దివాకర్ నిర్లక్ష్యంగా కారు నడపడం వల్లే రోడ్డు ప్రమాదం జరిగిందని విచారణలో పోలీసులు గుర్తించారు. ప్రమాద స్థలాన్ని డీఎస్పీ నాగరాజు పరిశీలించారు. మృతదేహాలన్నిటిని పోస్టుమార్టం కొరకు గిద్దలూరు ప్రభుత్వాసుపత్రికి తరలించారు. పోలీసులు కేసునమోదుచేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## వారం - వర్జ్యం

తేది : 24-05-2025, శనివారం
శ్రీ విశ్వావసు నామ సంవత్సరం,
వైశాఖ మాసం, ఉత్తరాయణం,
వసంత ఋతువు, కృష్ణ పక్షం
ద్వాదశి రా.7.17
రేవతి మ.1.45
వర్జ్యం ఉ.7.36-9.02
దు.శె.5.36-7.16
రాహుకాలం - ఉ.9.00-10.30

## వార్తాఫలం

మేషం : ఖర్చులు పెరుగుతాయి. భూవివాదాలు తీరి నూతన ఒప్పందాలు కుదురుతాయి. శ్రమ పెరుగుతుంది.

వృషభం :బంధువులతో ఏర్పడిన వివాదాలు పరిష్కరించుకుంటారు. ఆర్థిక సమస్యలు ఎదురై చికాకులు పెడతాయి.

మిథునం: కుటుంబంలో సమస్యలు ఎదురైన అధిగమించి ముందుకు సాగుతారు. బాధలు తప్పవు.

కర్కాటకం: దూర ప్రయాణాలలో నూతన పరిచయాలు పెరుగుతాయి. ఆర్థికపరిస్థితి అంతంత మాత్రంగా వుంటుంది.

సింహం:ఆర్థిక లావాదేవీలతో పురోగతి సాధిస్తారు. విందు, వినోదాలు, శుభ కార్యాలలో చురుకుగా పాల్గొంటారు.

కన్య :పనులలో పురోగతి. జీవిత భాగస్వామి నుండి ధనలాభం పొందుతారు. వాహనయోగం.

తుల : కుటుంబంలో శుభకార్యాలు. నూతన ప్రయత్నాలు ఫలిస్తాయి. వనులలో అనుకూలత. ఆకస్మిక ధనలాభం.

వృశ్చికం: సన్నిహితులతో ఏర్పడిన వివాదాలు పరిష్కరించుకుంటారు. ఆర్థిక ఇబ్బందులు ఎదురై చికాకులు పెడతాయి.

ధనుస్సు:పనులలో ఆటంకాలు ఎదురై చికాకులు పెడతాయి. ఋణబాధలు తప్పవు. పుణ్యక్షేత్రాలు సందర్శిస్తారు.

మకరం: కుటుంబంలో ఏర్పడిన వివాదాలు పరిష్కరించుకుంటారు. వ్యవహారాలు మందగిస్తాయి. వాహనయోగం.

కుంభం: ప్రముఖుల నుండి కీలక సమాచారం అందుకుంటారు. గృహ నిర్మాణ ఆలోచనలు కలిసివస్తాయి. ప్రయాణాలు.

మీనం : సంఘంలో మీ మాటకు విలువ పెరుగుతుంది. శ్రమకు తగ్గ ఫలితం ఉండదు. ఋణవత్తిడులు తప్పవు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్



శుక్రవారం న్యూఢిల్లీలో క్రిమినల్ చట్టాలపై సమావేశంలో పాల్గొన్న కేంద్ర హోంమంత్రి అమిత్‌షా, సిఎం చంద్రబాబు తదితరులు

# అమరావతిని నోటిపై చేయండి

>> జకవర్గంలో 10 వేల కుటుంబాలకు విద్యుత్ ఇన్స్టా.ం సూర్యఘర్ అమలుకు మద్దతు ఇవ్వాలని కేంద్రాన్ని కోరాం. మా ప్రభుత్వం ఎపి ఇంటిగ్రేటెడ్ క్లీన్ ఎనర్జీ పాలసీని తీసుకొచ్చింది ఈ పాలసీ ప్రకారం 72 గిగావాట్ల గ్రీన్ ఎనర్జీని ఉత్పత్తి చేయాలని. రూ.28346 కోట్ల విలువైన గ్రీన్ ఎనర్జీ కారిడార్ ఇవ్వాలని కేంద్రమంత్రి ప్రహ్లాద్ జోషీని కోరాం. అందుకు కేంద్రమంత్రి సానుకూలంగా స్పందించారు.రాష్ట్రానికి సంబంధించి ముఖ్య అంశాలపై కేంద్ర మంత్రులతో చర్చించేందుకు నీతి అయోగ్ పాలకమండలం సమావేశంలో పాల్గొనేందుకు సిఎం చంద్రబాబు గురువారం రాత్రి ఢిల్లీ చేరుకున్నారు. శుక్రవారం ఉదయం నుంచి రాత్రి వరకూ హోంమంత్రి అమిత్‌షా సహా ఏడుగురు కేంద్ర మంత్రులను కలుసుకున్నారు. ఉదయం 10 గంటలకు కేంద్ర పునరుత్పాదక ఇంధన శాఖ మంత్రి ప్రహ్లాద్ జోషీ 11 గంటలకు రక్షణమంత్రి రాజ్‌నాథ్‌సింగ్ మధ్యాహ్నం 12గంటలకు జలశక్తి మంత్రి సిఆర్ పాటిల్ ఒంటి గంటకు కేంద్ర శాస్త్ర సాంకేతిక వ్యవహారాలు శాఖ మంత్రి జితేంద్రసింగ్ 3 గంటలకు ఆర్థికమంత్రి నిర్మలాసీతారామన్‌లను కలుసుకున్నారు.సాయంత్రం షెడ్యూల్‌ను అనుసరించి ఆయన కేంద్ర హోంమంత్రి అమిత్‌షా, ఎలక్ట్రానిక్స్ ఐటీ రైల్వే శాఖల మంత్రి అశ్వినీవైష్ణవ్‌లను సీఎం చంద్రబాబు కలుసుకున్నారు. గ్రీన్ఎనర్జీ ఆంధ్రప్రదేశ్‌లో రక్షణ ఉత్పత్తుల తయారీ ఏరోస్పేస్ హబ్ ఏర్పాటు పోలవరం ప్రాజెక్టు నిర్మాణం , జల్‌జీవన్ మిషన్ అమలుకు సహకారం రాష్ట్రానికి మెరుగైన ఆర్థిక సాయం ఎలక్ట్రానిక్స్ ఐటీ పరిశ్రమల ఏర్పాటులో సహకారం కొత్త క్రిమినల్ చట్టాల అమలు గురించి చర్చించనున్నారు. రాష్ట్రంలో కొత్తగా పరిశ్రమలు ఏర్పాటుచేసి యువతకు పెద్దఎత్తున ఉద్యోగాలు కల్పించాలని కూటమి ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకున్నందున అందుకు కేంద్రం తరపున సహకరం అందించాలని చంద్రబాబు కోరున్నారు. సాగునీరు, తాగునీరు, ఇతర మౌలిక వసతుల ప్రాజెక్టులను త్వరితగతిన పూర్తి చేయడానికి ఆర్థికంగా అనుమతల పరంగా వేగంగా చేయూతను ఇవ్వాలని విజ్ఞప్తి చేయనున్నారు.

**నీత్ అయోగ్ పాలకమండలి సమావేశం నేడు**

భారత్ మండపంలో ప్రధాని మోడీ ఆధ్వర్యంలో శనివారం జరిగే నీతి అయోగ్ పాలకమండలి 10వ సమావేశంలో చంద్రబాబు పాల్గొననున్నారు. ఉదయం 8-45నుంచి సాయంత్రం 4వరకు సమావేశం ఉంటుంది.

# రైల్వే స్టేషన్‌లో బాలుడి మృతిపై నేడు విచారణ

## నలుగురు ఉన్నతాధికారులతో నిజనిర్థారణ కమిటీ

**గుంతకల్లు రైల్వే,మే 23,ప్రభాతవార్త:** గుంతకల్లు రైల్వే స్టేషన్‌లో శుక్రవారం మణికంఠ అనే బాలుడు మృతిచెందిన సంఘటనకు సంబంధించి డిఆర్‌ఎం చంద్రశేఖర్ గుప్తా విచారణకు ఆదేశించారు. కర్నూలుకు చెందిన వెంకటేశ్వర్లు కుటుంబం శుక్రవారం ఉదయం గుంతకల్లు నుంచి (అహ్మదబాద్ నుంచి తిరుచిరాపల్లి వెళ్లే నెంబర్ 09419ఎక్స్‌ప్రెస్‌లో) తమిళనాడుకు తీర్థయాత్రలకు వెళ్లాల్సి ఉంది. అయితే గుంతకల్లు రైల్వే స్టేషన్‌లో ప్లాట్ ఫాం నెంబర్ 6-7మధ్యనున్న వెయిటింగ్ హాల్‌లో విశ్రాంతి తీసుకుంటున్న సమయంలో శుక్రవారం తెల్లవారుజామున 4.30గంటల ప్రాంతంలో స్టేషన్ పై కప్పు పెచ్చులు మణికంఠపై విరిగిపడడంతో తలకు బలమైన, తీవ్రంగా గాయాలయ్యాయి. బాలుడు చికిత్స పొందుతూ మృతిచెందాడు. విషయం తెలుసుకున్న డిఆర్‌ఎం చంద్రశేఖర్ గుప్తా, అదనపు డిఆర్‌ఎం సుధాకర్ డివిజన్‌కు చెందిన సంబంధిత ఉన్నతాధికారులకు చెందిన నలుగురు ఉన్నతాధికారులతో నిజనిర్థారణ కమిటీని నియమించారు. ఈ కమిటీ విధుల నిర్వహణలో ఉన్న 15మంది రైల్వే సిబ్బందిని గుర్తించి వారిని శనివారం జరిగే విచారణకు హాజరు కావాలని ఆదేశాలు జారీ చేసింది.

## ధనుంజయ్, కృష్ణమోహన్‌రెడ్డిని స్పెషల్ కేటగిరిగా చూడాలి

**విజయవాడ మే 23 ప్రభాతవార్త ప్రతినిధి:** జైలు నిబంధనల ప్రకారం ధనుంజయ్‌రెడ్డి కృష్ణమోహన్ రెడ్డిలను స్పెషల్ కేటగిరీగా చూడాలని కోర్టు ఆదేశించింది. ధనుంజయ్‌రెడ్డి కృష్ణమోహన్‌కి జైలులో సౌకర్యాల కోసం పిటిషన్లపై ఏసీబీ కోర్టులో విచారణ జరిగింది.విచారణ సందర్భంలో నిందితుల తరపు న్యాయవాదులు తమ క్లైయింట్లుకు ప్రత్యేక సదుపాయాలు కల్పించాలని కోరారు.అంతేకాకుండా వారికి బయటనుంచి భోజనంఅందించాలని అభ్యర్ధించింది.ఈ క్రమంలో నిందితులిద్దరికీ వారంలో మూడ్రోజులు సోమవారం, బుధవారం, శుక్రవారం బయటి భోజనానికిఅనుమతినిస్తూ ఆదేశాలు జారీ చేసింది.

# కొవిడ్‌పై ఆందోళన వద్దు

>> **కరోనాపై ఆందోళన వద్దుజాగ్రత్త చాలు**

రాష్ట్రంలో గురువారం నాడు విశాఖపట్నంలో ఒక కరోనా కేసు నిర్ధారణ జరిగిన నేపథ్యంలో మంత్రి సత్యకుమార్ యాదవ్ ఈ విషయానికి సంబంధించిన పలు అంశాలపై శాఖ ఉన్నతాధికారులతో విస్తృతంగా చర్చించారు. మొదటి కరోనా కేసుకు గురైన వ్యక్తి కుటుంబంలోనే మరో వ్యక్తితో పాటు, చికిత్సనందించిన ప్రభుత్వ వైద్యునికి కరోనా సోకినట్లు మంత్రి వెల్లడించారు. ఇరుగు పొరుగు రాష్ట్రాలతో పోల్చుకుంటే మన రాష్ట్రంలో కరోనా విషయంలో ఆందోళన చెందాల్సిన అవసరం లేదని.....అయితే ఈ విషయంలో ప్రజలు తగు జాగ్రత్తలు పాటించడం మంచిదని మంత్రి అన్నారు. ఇప్పటి వరకు కేంద్ర ప్రభుత్వం ఎటువంటి సలహాలు,సూచనలు చేయలేదని, పరిస్థితిని నిశితంగా గమనిస్తున్నామని ఆయన అన్నారు.

# మద్యం మత్తులో తిరుమలలో ఎపిఎస్‌పి పోలీసులు హంగామా

## వాహనంతో సచివాలయం గోడను ఢీ, అదుపులో పోలీసులు

**తిరుమల,మే 23ప్రభాతవార్తప్రతినిధి:** కంచేచేనుమేసిన చందంగా శాంతిభద్రతలు కాపాడటం, పవిత్రంగా ఆలయం భద్రత విధుల్లో ఉండే ఎపిఎస్‌పి పోలీసులు ముగ్గురు మద్యంసేవించి మత్తులో హంగామా సృష్టించారు. అంతేగాక వాహనంతో ఢీకొని అభాసుపాలయ్యారు. ఈ సంఘటన తాజాగా శుక్రవారం రాత్రి తిరుమలలో జరిగింది. పవిత్రపుణ్యక్షేత్రం తిరుమలలో వరుసవివాదాలు చోటుచేసుకుంటున్నాయి. ముగ్గురు ఎపిఎస్‌పి బెటాలియన్ పోలీసులు పీకలదాకా మద్యం సేవించి మత్తులో ఏం చేస్తున్నామనేది తెలియకుండా భక్తుల మధ్యలో హంగామా చేశారు. అంతేగాక ప్రయాణిస్తున్న వాహనంతో తిరుమలలోని సచివాలయం ఢీ కొన్నారు. వేగంగా వాహనాన్ని ఢీ కొనడంతో టైరు పంక్చరైంది. తిరుమలలో ఆలయం పైభాగంలో, ఆలయం ముందు,గొల్లమండపంపై ఎపిఎస్‌పి బెటాలియన్ పోలీసులు భద్రత విధులు నిర్వహిస్తారు. వీరికి పాంచజన్యం అతిదిగృహం సమీపంలో విశ్రాంతి భవనంఉంది. శుక్రవారం సాయంత్రం ముగ్గురుఎపిఎస్‌పి పోలీసులు కర్నూలుకు చెందిన బి.రాజశేఖర్, కె.ఓంకార్‌నాయక్, షేక్ సిరాజుద్దీన్ ఉన్నారు. వీరిలో సిరాజుద్దీన్ తప్పించుకోగా మిగిలిన ఇద్దరిని తిరుమల 2టౌన్ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. వైద్యపరీక్షలు చేయగా బ్రీత్‌అనలైజర్‌లో 300ప్లస్ పాయింట్లు నమోదైందని పోలీసులు తెలిపారు. తదుపరి వీరిపై చర్యలకు కర్నూలు ఎపిఎస్‌పి బెటాలియన్ కమాండెంట్‌కు నివేదికపంపారు. పోలీసులే భక్షకులుగా మారడంతో తిరుమల కొండపై భద్రత కూడా గాలిలో దీపంలా మారింది. గురువారం ఓ అన్యమతస్తుడు నమాజ్ చేయగా ఎపిఎస్‌పి పోలీసులు మద్యంసేవించి హంగామా చేయడం పోలీసుల ఉనికి పోయేలా మారింది.

# పెద్దిరెడ్డికి హైకోర్టులో ఎదురుదెబ్బ

**విజయవాడ మే 23 ప్రభాతవార్త ప్రతినిధి:** మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డికి ఏపీ హైకోర్టులో ఎదురుదెబ్బ తగిలింది. పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి వేసిన పిటిషన్లను ఎపి హైకోర్టు కొట్టివేసింది. తమ ఆధీనంలో ఉన్న అటవీభూముల్లో ప్రభుత్వ జోక్యాన్ని అడ్డుకోవాలని పెద్దిరెడ్డి వేసిన పిటిషన్ కొట్టివేసింది. అటవీభూముల ఆక్రమణ కేసులో క్రిమినల్ చర్యలు నిలిపివేయాలన్న పెద్దిరెడ్డి పిటిషన్ హైకోర్టు కొట్టివేస్తూ ఈ అంశంపై పెద్దిరెడ్డిని కొన్ని సున్నిత వ్యాఖ్యలు చేసింది.

# విశాఖ స్టీల్ ప్లాంట్‌లో అగ్నిప్రమాదం

## ఎస్ఎంఎస్2లో హైడ్రాలిక్ ఆయిల్ లీక్

## విద్యుత్ కేబుల్స్, గొట్టాలు దగ్ధం

**గాజువాక, మే 23, ప్రభాతవార్త:** విశాఖపట్నం స్టీల్ ప్లాంట్‌లో అగ్నిప్రమాదం సంభవించింది. శుక్రవారం ఉదయం 8.25గం లకు స్టీల్ మెల్టింగ్ స్టేషన్2 (ఎస్ఎంఎస్ 2) విభాగంలో ఈ ఘటన చోటుచేసుకుంది. సిసిఎం 2 ఓసిలేటర్ ట్యాంక్ నుంచి నూనెను తీసుకెళ్లుతున్న గొట్టం నుంచి ఆయిల్ లీకు అయ్యింది. లీక్ అయిన నూనెవేడివాతావరణంతో తాకడంవలన అగ్నిప్రమాదం చోటుచేసుకుంది. దింతో కొన్నివిద్యుత్ వైర్స్, హైడ్రాలిక్ గొట్టాలు కాలిపోవడంతో మంటలు సంభవించాయి. ప్రమాదాన్ని గమనించిన సిబ్బంది వెంటనే అగ్నిమాపక శాఖకు సమాచారం అందించారు. అగ్నిమాపక దళాలు, రెస్క్యూ టీమ్‌లు ఘటనా స్థలానికి చేరుకుని మంటలను అదుపులోకి తెచ్చారు. ఈ ప్రమాదంలో కార్మికులకు ఎటువంటి ప్రాణ నష్టం,గాయాలు జరగలేదని,పునరుద్ధరణ పనులు వెంటనే ప్రారంభమయ్యాయని ఉక్కు యాజమాన్యం ఒక ప్రకటన ద్వారా తెలిపింది.

24-5Pg3exHMNWJQESP.qxd:24-5Pg3exHMNWJQESP.qxd 01/01/01 8:47 AM Page 1





## ఎస్వీ అన్నప్రసాదం ట్రస్ట్‌కు రూ.17లక్షలు విరాళం

**తిరుమల,మే 23ప్రభాతవార్తప్రతినిధి:** ఏడుకొండల వెంకన్న దర్శనానికి తిరుమలకు వస్తున్న భక్తులకు ఆకలి అనేది తెలియకుండా రుచిగా, శుచిగా అన్నప్రసాదాలు వడ్డిస్తున్న అన్నప్రసాదం కోసం దాతలు విరాళాలిస్తున్నారు. శుక్రవారం ఉదయం హైదరాబాద్‌కు చెందిన పవర్‌మెక్ ప్రాజెక్ట్సు లిమిటెడ్ ఎండి సత్యరోహిత్ ఎస్వీ అన్నప్రసాదానికి 17లక్షల రూపాయలు డిడిని టిటిడి అదనపుఇఒ చిరుమామిళ్ళ వెంకయ్య చౌదరికి అందజేశారు. ఆలయంలోపల రంగ నాయకుల మండపంలో విరాళాలిచ్చి అన్నప్రసాద భవనంలో మధ్యాహ్నం ఒకపూట భోజనం భక్తులకు వడ్డించాలని కోరారు.



## దేవుని సేవకుడిగా సరైన వ్యక్తి

### స్వయంగా సిఎం చంద్రబాబుకు తెలిపిన కేంద్రమంత్రి ప్రహ్లాద్‌జోషి

**తిరుమల,మే 23ప్రభాతవార్తప్రతినిధి:** సహజంగానే తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి సన్నిధిలో క్రిందిస్థాయి సబార్డినేట్(అటెండర్)గా ఉన్నా దేశం నలుమూలల నుండి వచ్చే భక్తులకు అదో ప్రత్యేకత. అలాంటిది దేశంలోనేగాక విదేశాల్లోనూ టిటిడి ఛైర్మన్ పదవిలో ఉన్న వ్యక్తి గౌరవం, పేరుప్రఖ్యాతులు ఎలా ఉంటాయో వేరే చెప్పవలసిన అవసరం లేదు. అయితే ఆడంబరాలకు దూరంగా, దేవుని దర్శనానికి ప్రముఖులు వచ్చినపుడు సాదాసీదాగా వ్యవహరిస్తున్న ప్రస్తుత టిటిడి ఛైర్మన్ బొల్లినేని రాజగోపాల్ నాయుడు పనితీరు, ఆయన సేవల పట్ల కేంద్రమంత్రి ప్రహ్లాద్‌జోషి స్వయంగా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకు వివరించడం ఇప్పుడు హాట్‌టాఫిక్‌గా మారింది. టిటిడి ఛైర్మన్ హోదాలో దేవునిచెంత సేవకుడిగా, ఎంతో విజ్ఞత నైపుణ్యం కలిగిన వ్యక్తి బిఆర్ నాయుడును నియమించారని వ్యాఖ్యానించారు. చంద్రబాబు ఢిల్లీపర్యటనలో శుక్రవారం ఉదయం టిటిడి ఛైర్మన్ సేవలు, పనితీరు, హుందాగా వ్యవహరించడం, సంయమనంతో భక్తుల సేవలపై దృష్టి పెట్టడం మంచివిధానమన్నారు. సరైన సమయంలో మంచి వ్యక్తిని ఛైర్మన్‌గా నియమించారంటూ జోషి సిఎం చంద్రబాబుతో అన్నారు. ఇటీవల తాను తిరుమల వెళ్ళానని, దేవుని దర్శనానికి ముందు, దర్శనం తరువాత బిఆర్‌నాయుడు సేవలు చూసిన తరువాత తనకు కలిగిన అభిప్రాయాన్ని సిఎంతో పంచుకున్నారు. తిరుమలలో పనితీరు అద్భుతంగా ఉందని అభినందించారు.

## మీ ప్రయత్నం ప్రశంసనీయం

### డి.సిఎం పవన్ కల్యాణ్‌ని అభినందించిన కేంద్ర మంత్రి లాలన్ సింగ్

**విజయవాడ, మే 23,ప్రభాతవార్తప్రతి నిధి:** రాష్ట్ర పంచాయితీరాజ్,గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి పవన్‌కళ్యాణ్ ప్రయోగాత్మకంగా ప్రారంభించిన మాటామంతి కార్యక్రమాన్ని కేంద్ర పంచాయితీరాజ్ శాఖ మంత్రి లాలన్‌సింగ్ అభినందిస్తూ ఎక్స్‌లో పోస్ట్ చేశారు. డిజటల్ వేదికల ద్వారా గ్రామీణ ప్రజల సమస్యలు తెలుసుకొని సత్వర పరిష్కారానికి చర్యలు తీసుకోవడం విన్నూత్నం, ప్రశంసనీయమని ఆయన కొనియాడారు. ప్రధాని నరేంద్ర మోడీ గ్రామీణ మహోత్సవ్-2025 ఆశయానికనుగుణంగా నిర్వహిస్తున్న మాటామంతి విజయవంతంగా కొనసాగాలని ఆకాంక్షిస్తున్నట్లు కేంద్ర మంత్రి పేర్కొన్నారు. దీనిపై మంత్రి పవన్ కళ్యాణ్ స్పందించారు. ఏపీలో చేస్తున్న కార్యక్రమాలకు మీ మద్దతు ప్రకటిస్తున్నందుకు ధన్యవాదాలు, అభివృద్ధి అన్ని గ్రామాలకూ చేరినప్పుడే నిజమైన ప్రగతి అనే లక్ష్యంతో పనిచేస్తున్నాం.ప్రతి పౌరుడూ ఇందులో భాగస్వామి కావాలి.అప్పుడే నిజమైన గ్రామ స్వరాజ్య స్ఫూర్తి సాధించగలం. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వంలో గ్రామ సభ,పల్లె పండగ,అడవితల్లి బాట, ఇప్పుడు మాటామంతి కార్యక్రమంలో ముందుకెళ్తున్నాం.ప్రధాని ప్రారంభించిన గ్రామీణ భారత్ మహోత్సవాన్ని ఉత్సాహంగా చేసుకుంటున్నాం అని పవన్‌కళాయణ్ పేర్కొన్నారు.

# రికార్డుస్థాయిలో భక్తుల దర్శనం

### అదనపు ఇఒ చొరవతో టిటిడి చరిత్రలో తొలిసారిగా గురువారం 73వేలమంది నమోదు

**తిరుమల,మే 23ప్రభాతవార్తప్రతినిధి:** అసలే వేసవి సెలవులు ఆపై గత వారంరోజులుగా తిరుమలలో భక్తుల తాకిడి పెరగడంతో త్వరితగతిన భక్తులకు దర్శనం చేయించేలా టిటిడి అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి చొరవ తీసుకుంటున్నారు. అందులో హనుమాన్ జయంతి పర్వదినం గురువారంరోజు తిరుమలేశుని ఆలయంలో ఆనందనిలయంలోని మూలవిరాట్టుకు ఉదయం తిరుప్పావడసేవ, ఆ తరువాత మధ్యాహ్నం పూలంగిసేవ ప్రత్యేకతలు నిర్వహిస్తారు. ఈ సేవల కారణంగా రెండు మూడు గంటలు సామాన్యభక్తుల దర్శనం సమయం తగ్గుతుంది. అలాంటిది కొండకు వచ్చిన సామాన్యభక్తులకు సకాలంలో దర్శనం చేయించడంలో టిటిడి అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి ఆలయ అధికారులను సమన్వయం చేసుకుని గురువారంరోజు రికార్డుస్థాయిలో 72,579మంది భక్తులు వెంకన్నను దర్శించుకునేలా చూశారు. ఇందుకు తిరుమలలోని అన్ని విభాగాలను ఎప్పటికప్పుడు



సమన్వయం చేసుకుంటూ దాదాపు పదివేల మందికిపైగా భక్తులకు గురువారంరోజు అదనంగా దర్శనం చేయించగలిగారు. దీంతో గురువారంరోజు తొలిసారిగా రికార్డుస్థాయిలో భక్తులు దర్శనం చేసుకోగలి గారు. అన్ని విభాగాల అధికారులను వెంకయ్యచౌదరి అభినందించారు.

సాధారణంగా తిరుమల ఆలయంలో ప్రతి గురువారం కేవలం 62వేలమందినుండి 63వేలమంది వరకు భక్తులు మాత్రమే దర్శనం చేసుకుంటారు. అయితే 22న గురువారం అనూహ్యంగా 12వేలమందికి అదనంగా దర్శనం చేయించారు. భవిష్యత్తులో కూడా ఇదే రీతిలో సామాన్యభక్తులకు త్వరగా దేవుని దర్శనం చేయించేలా, వారికి సౌకర్యాలు కల్పించేలా చూడటం అందరి బాధ్యత అన్నారు. అంతేగాక వేసవిసెలవుల్లో దేశం నలుమూలల నుండి దర్శనానికి వచ్చిన భక్తులు వెలుపల క్యూలైన్లలో ఉన్న వారికి సౌకర్యాలు, క్యూలైన్లలో భక్తుల సమస్యలు తెలుసుకునేందుకు శుక్రవారం వేకువ జామున సామాన్యభక్తుడిలా తనవెంట సిబ్బంది కూడా లేకుండా వైకుంఠమ్ క్యూలైన్లలో కృష్ణతేజ విశ్రాంతి భవనంవద్ద లైన్లలో వెళ్ళి పంపిణీ చేస్తున్న అన్నప్రసాదాలు, పాలు, తాగు నీరు పరిశీలించారు. భక్తులనుపలకరించి దర్శనం సమయం, సౌకర్యాలపై ఆరా తీశారు.

## గుంతకల్లు రైల్వేస్టేషన్‌లో పెచ్చులు పడి బాలుడు మృతి

**గుంతకల్లు రైల్వే,మే 23,ప్రభాతవార్త:** దక్షిణ మధ్య రైల్వే గుంతకల్లు రైల్వే స్టేషన్‌లో పైకప్పు పెచ్చులు విరిగిపడి మణికంఠ(8) అనే బాలుడు మృతిచెందిన విషాద ఘటన శుక్రవారం చోటు చేసుకుంది. కర్నూలు నగరంలోని ఎన్‌ఆర్ పేటకు చెందిన వెంకటేశ్వర్లు కుటుంబం తమిళనాడులోని రామేశ్వరం వెళ్లేందుకు గుంతకల్లు రైల్వే స్టేషన్ ప్లాట్ ఫాం 6-7లో ఓపెన్ వెయటింగ్ హాల్‌లో రైలు కోసం వేచి ఉండగా(వెంకటేశ్వర్లు కుటుంబ సభ్యులు గుంతకల్లు రైల్వే స్టేషన్‌లోని ప్లాట్ ఫారం 6-7 మధ్యలో ఉన్న ఓపెన్ వెయిటింగ్ హాల్‌లో) విశ్రాంతి తీసుకుంటున్న సమయంలో దురదృష్టవశాత్తు శుక్రవారం తెల్లవారుజామున 4.30 గంటల సమయంలో స్టేషన్ పైకప్పు పెచ్చులు విరిగి అక్కడ నిద్రిస్తున్న వారిఅబ్బాయి మణికంఠ



బాలుడిపై విరిగిపడిన రైల్వే స్టేషన్ పైకప్పు పెచ్చులు

తలపై పడ్డాయి. ఈ ఘటనలో బాలుని తలపై బలమైన తీవ్రగాయాలు కావడంతో పాటు రక్తస్రావం అధికం కావడంతో బాలుని తల్లిదండ్రులు రైల్వేఅధికారుల దృష్టికి తీసుకెళ్లారు. దీంతో ఆర్‌పిఎఫ్,రైల్వేసిబ్బంది గాయపడిన బాలుడిని చికిత్స నిమిత్తం స్థానిక రైల్వే ఆసుపత్రికి పంపించారు. అక్కడ వారు మెరుగైన వైద్యంకోసం అనంతపురంజిల్లా ఆసుపత్రికి రెఫర్ చేయడంతో అనంతపురంలోని ఓ కార్పొరేట్ ఆసుపత్రికి తీసుకెళ్లారు. గాయపడిన బాలుడిని పరీక్షించిన వైద్యులు అప్పటికే మణికంఠ మృతి చెందినట్లు తెలిపారు. విషయం తెలుసుకున్న డిఆర్‌ఎం చంద్రశేఖర్ గుప్తా, అదనపు డిఆర్‌ఎం సుధాకర్,రైల్వే అధికారులు ఘటనాస్థలానికి చేరుకుని సంఘటన వివరాలు అడిగి తెలుసుకుని ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా తగు చర్యలు తీసుకోవాలని సంబంధిత ఉన్నతాధికారులను ఆదేశించారు.గుంతకల్లు జిఆర్‌పి పోలీసులు కేసు దర్యాప్తు చేపట్టారు.

## పంచాయితీరాజ్‌శాఖలో బదలీలకు మార్గదర్శకాలు

**విజయవాడ,మే23,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్ర పంచాయితీరాజ్,గ్రామీణాభివృద్ధి శాఖ, ఇంజనీరింగ్ విభాగాల్లో ఉద్యోగుల బదిలీల కోసం ప్రభుత్వం మార్గదర్శకాలు వెలువరించింది. ఒకే చోట ఐదేళ్ళకు పైగా పని చేస్తున్న ఉద్యోగులను విధిగా బదిలీ చేయనున్నారు. పనితీరు ఆధారంగా కౌన్సిలింగ్ నిర్వహించాలి. ఏసీబీ కేసుల్లో ఉన్న వారికి కీలక హోదాల్లో నియమించరాదు. ఎంపీడీవోలు, డిప్యూటీ ఎంపీడీవోలను సొంత డివిజన్లలో నియమించకూడదు.డివిజనల్ పంచాయితీ అధికారులు, పరిపాలన అధికారులు,మినిస్టీరియల్ సిబ్బందిని కూడ స్వంత డివిజన్లలో నియమించరాదు. జిల్లా పంచాయితీ అధికారి,డివిజనల్ పంచాయితీ అధికారి కార్యాలయాల్లోని మినిస్టీరియల్ సిబ్బంది బదిలీలకు సంబంధించి కలెక్టర్లకే పూర్తి అధికారం ఉంది,పంచాయితీ కార్యదర్శులకు వారి స్వంత మండలాల్లో పోస్టింగ్ ఇవ్వకూడదు.పనితీరు ఆశాజనకంగా లేని కార్యదర్శులను అప్రాధాన్య పంచాయితీలకు బదిలీ చేయాలి.డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లను సొంత రెవిన్యూ డివిజన్ల పరిధిలో నియమించవద్దు. అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, అసిస్టెంట్ ఇంజనీర్లను స్వంత సబ్ డివిజన్ పరిధిలో నియమించకూడదు.క్వాలిటీ కంట్రోల్ విభాగాల్లో పని చేస్తున్న ఇంజనీర్లను విధిగా డివిజన్,సబ్ డివిజన్,మండలాలకు బదిలీ చేయాలి.డిప్యుటేషన్‌పై పనిచేసే కాలాన్ని కూడ మాత్ర సంస్థలోనే పని చేస్తున్నట్లుగా గుర్తించి బదిలీ చేయాలి.

## నేటి నుంచి హైదరాబాద్-కొల్లాం మధ్య ప్రత్యేక రైళ్లు

**గుంతకల్లు రైల్వే,మే 23,ప్రభాతవార్త:** ప్రస్తుత వేసవి సీజన్ ముగింపు నేపథ్యంలో ప్రయాణికుల రద్దీని దృష్టిలో ఉంచుకొని రైల్వే శాఖ ఈ నెల 24నుంచి జూన్ వరకు హైదరాబాద్-కొల్లాం-హైదరాబాద్‌ల మధ్య ప్రత్యేక రైలు సర్వీసులను నడుపుతున్నట్లు రైల్వే వర్గాలు తెలిపాయి. హైదరాబాద్ నుంచి కొల్లాం వెళ్లే నెంబర్ 07193ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ ఈ నెల 24,31, జూన్ 7,14,21,28వ తేదీల్లో ప్రతి శనివారం రాత్రి 11.10గంటలకు హైదరాబాద్ నుంచి బయలుదేరి సోమవారం ఉదయం 7.10గంటలకు కొల్లాం చేరుకుంటుంది. తిరుగు ప్రయాణంలో కొల్లాం నుంచి హైదరాబాద్ వెళ్లే నెంబర్ 07194ఎక్స్‌ప్రెస్ ఈ నెల 26, జూన్ 2,9,16,23,30వ తేదీల్లో ప్రతి సోమవారం ఉదయం 10.45గంటలకు కొల్లాం నుంచి బయలుదేరి మంగళవారం సాయంత్రం 5.30గంటలకు హైదరాబాద్ చేరుకుంటుంది. ఈ రైళ్లు మార్గమధ్యంలో తెలుగు రాష్ట్రాల్లో చర్లపల్లి,నల్గొండ, మిర్యాలగూడ, నడికూడి, సత్తెనపల్లి, గుంటూరు, తెనాలి, బాపట్ల, చీరాల, ఒంగోలు, నెల్లూరు, గూడూరు, రేణిగుంట స్టేషన్లతో పాటు తమిళనాడు,కేరళ రాష్ట్రాలలోని ముఖ్యమైన స్టేషన్లలో నిలుస్తాయి.

## బదలీల్లో జేఎల్స్,ప్రిన్సిపాల్స్ పనితీరుకు పాయింట్లు

### మే 22 నుండి జూన్ 8 వరకు షెడ్యూలు విడుదల

**విజయవాడ,మే23,ప్రభాతవార్తప్రతినిధి:** ఇంటర్మీడియట్ విద్యామండలి పరిధిలోని బదిలీల్లో ప్రిన్సిపాళ్ళు,జూనియర్ లెక్చరర్లకు పనితీరు ఆధారిత పాయింట్లను నిర్ణయిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఇంటర్ ద్వితీయ సంవత్సర ఫలితాల ఆధారంగా వీటిని ఇవ్వనున్నారు. 0 నుండి 40 శాతం ఫలితాలు వస్తే ఎలాంటి పాయింట్లు ఉండవు. 41 నుండి 60 శాతానికి రెండు,61-80 శాతానికి నాలుగు,81 నుండి 100 శాతానికి ఆరు పాయింట్ల చొప్పున ఇస్తారు. ప్రిన్సిపాళ్ళకు జనరల్,వృత్తి విద్యా కోర్సులను కలిపి చూస్తెత్తారు. భోధనేతర సిబ్బంది,లెక్చరర్ల బదిలీలను వెబ్ కౌన్సిలింగ్ ద్వారా గురువారం నుండి జూన్ 8 లోపు పూర్తి చేస్తారు. మే 31 నాటికి ఒకే చోట ఐదేళ్ళు పనిచేసిన వారికి తప్పనిసరి బదిలీ ఉంటుంది. జూన్ 1 నుండి మే 31 వరకు అకడమిక్ సంవత్సరంగా పరిగణిస్తారు. ఒక సంవత్సరంలో తొమ్మిది నెలల సర్వీసు పూర్తి చేసుకున్నా సంవత్సరంగానే లెక్కిస్తారు. రెండేళ్ళు సర్వీసు పూర్తి చేసుకున్న వారు అభ్యర్థన బదిలీలకు ధరఖాస్తు చేసుకోవచ్చు. 2027 మే 31కి ముందు ఉద్యోగ విరమణ చేసే వారికి బదిలీల నుండి మినహాయింపు ఉంటుంది. హెచ్‌ఆర్‌ఏ 16 శాతంలో క్యాటగిరీ-ఎలో ఉన్నవారికి కేటగిరీ- బి,సి,డీ ప్రాంతాలకు మారేందుకు అనుమతినిస్తారు. హెచ్‌ఆర్‌ఏ 12 శాతంతో క్యాటగిరీ-బీలో ఉన్నవారు క్యాటగిరీ-ఎ,బి,సీ,డీ ప్రాంతాలకు మారేందుకు అనుమతిస్తారు. హెచ్‌ఆర్‌ఏ 12 శాతంతో క్యాటగిరీ-బిలో ఉన్నవారు క్యాటగిరీ-ఎ,బి,సి,డిలకు వెళ్ళవచ్చు. హెచ్‌ఆర్‌ఏ 10 శాతంతో క్యాటగిరీ-సిలో ఉన్నవారు అన్ని క్యాటగిరీలకు మారేందుకు అవకాశం ఉంటుంది.

నోటిఫై చేసిన గిరిజన ప్రాంతాల్లో క్యాటగిరీ-డిలో పనిచేస్తున్న వారు సైతం అన్ని క్యాటగిరిల్లోకి బదిలీ కోరుకో వచ్చు. క్యాటగిరీ-ఏకు రెండు,బీకి నాలుగు,సీకి ఆరు,డీకి ఎనిమిది పాయింట్ల చొప్పున ఏడాదికి ఇస్తారు. అన్ని కళాశాలల్లోనూ కనీస రెగ్యులర్ సిబ్బంది ఉండేలా పోస్టులను బ్లాక్ చేస్తారు.

## రెండు కోచ్‌లతో విజయవాడ మెట్రో రైలు

### క్షేత్రస్థాయిలో సర్వే చేసిన అధికారులు, ప్రాజెక్టు కోసం ప్రాథమిక ప్రణాళికలు సిద్ధం

**విజయవాడ, మే23,ప్రభాతవార్తప్రతినిధి:** విజయవాడ మెట్రో రైలు ప్రాజెక్టు కోసం ప్రాథమిక ప్రణాళికలను అధికారులు సిద్ధం చేశారు. క్షేత్రస్థాయిలో సర్వే చేసిన తరువాతే మెట్రో రైలు కార్పొరేషన్ అధికారులు తుది రూపు తీసుకొచ్చారు. దీనిని ఆచరణలోకి తీసుకొచ్చేందుకు రూ.205 కోట్లతో జనరల్ కన్సెల్టెంట్ ఎంపిక కోసం టెండరు పిలిచారు. విజయవాడ మెట్రో ప్రాజెక్టుకు రుణం ఇచ్చేందుకు ఏఐబీ ఆసక్తి కనబరుస్తున్నట్లు కీలక సమాచారం.. ఇప్పటికే ఈ అంశంపై చర్చలు ప్రారంభమయ్యాయి. కేంద్ర ప్రభుత్వం నుంచి ఆమోదం వచ్చిన తరువాత దీనిపై పూర్తి స్పష్టత వచ్చే అవకాశం ఉంది. ఏది ఏమైనప్పటికీ నెల రోజుల్లో అన్ని అంశాలు కొలిక్కి వచ్చే వీలుంది.

ప్రారంభంలో ప్రతి రైలు రెండు బోగీలతో నడపనున్నారు. రెండు బోగీల్లో దాదాపు 500 మంది వరకు ప్రయాణించే వీలుంటుంది. ఉదయం 6 నుంచి రాత్రి 10 గంటల వరకు మెట్రో సర్వీసులు అందుబాటులో ఉండనున్నాయి. రద్దీ ఉంటే ఉదయం 5 నుంచి అర్ధ రాత్రి వరకు నడపనున్నారు. ఉదయం 9- 11, సాయంత్రం 5- 7 గంటల వరకు ప్రయాణికుల సంఖ్య ఎక్కువగా ఉంటుందని అధికారులు భావిస్తున్నారు. సెలవు రోజులు, ఆదివారాలు రద్దీ తక్కువగా ఉంటే సర్వీసులను కుదించనున్నారు. విజయవాడలో రానున్న మెట్రో రైలు ప్రాజెక్టు తొలి దశలో రెండు కారిడర్లను నిర్మించనున్నారు. 25.90 కిలో మీటర్లతో గన్నవరం విమానాశ్రయం నుంచి పీఎన్‌బీఎస్ వరకు ఒకటి, అదే విధంగా పెనమలూరు నుంచి పీఎన్‌బీఎస్ వరకు 12.50కిలో మీటర్ల పొడవుతో మరొకటి రానున్నాయి. ఈ రెండు మార్గాల్లో మొత్తం 33 స్టేషన్లను ప్రస్తుతానికి ప్రతిపాదించారు. మెట్రో స్టేషన్లను ఎక్కువగా ప్రజా రవాణా వ్యవస్థలైన ఆర్టీసీ, రైల్వే, ఎయిర్‌పోర్ట్ తో అనుసంధానం చేయనున్నారు. మెట్రో స్టేషన్ల వద్ద నుంచి అన్ని ముఖ్య ప్రాంతాలకు వెళ్లేలా సిటీ బస్సు సర్వీసులను



నడపనున్నారు. విజయవాడ రైల్వేస్టేషన్, పీఎన్ బీఎస్, గన్నవరం విమానాశ్రయంతో మెట్రో స్టేషన్లను అనుసంధానించడం ద్వారా ప్రయాణికులకు మేలు కలగనుంది. మెట్రో స్టేషన్ల వద్ద భద్రతా చర్యల కోసం సీసీ కెమెరాలు, బ్యాగేజీ స్కానర్లు, మెటల్ డిటెక్టర్లను ఏర్పాటు చేస్తారు. ప్రతి ఒక్కరినీ క్షుణ్ణంగా తనిఖీ చేశాకే స్టేషన్‌లోకి అనుమతిస్తారు. మెట్రో స్టేషన్ల వద్ద వాహనాల పార్కింగ్ కోసం స్థలాన్ని కేటాయించనున్నారు. పాదచారులు, సైకిల్‌పై వచ్చే వారి కోసం స్థలం లభ్యత మేరకు వేరుగా దారులను కేటాయించేందుకు పరిశీలిస్తున్నారు. టిక్కెట్ల జారీ కోసం స్మార్ట్ కార్డులు, సింగిల్ జర్నీ కోసం క్యూఆర్‌తో కూడిన టిక్కెట్లను జారీ చేస్తారు. మెట్రో రైళ్లతో పాటు సిటీ బస్సుల్లోనూ ఉపయోగించుకునేలా కామన్ మొబిలిటీ కార్డులనూ జారీ చేయనున్నారు. పార్కింగ్‌ఫీజు కూడా ఈ కార్డుతో చెల్లించే అవకాశం ఉంటుంది. మెట్రో రైలు కోసం కేసరపల్లి, పీఎన్‌బీఎస్,పెనమలూరులో ప్రత్యేకంగా విద్యుత్తు సబ్‌స్టేషన్లు నిర్మించనున్నారు.

## మద్యం కుంభకోణం అరెస్ట్‌లతో జగన్‌కు వణుకు

### మంత్రి సత్యకుమార్

**విజయవాడ,మే23,ప్రభాతవార్త ప్రతినిధి:** వైకాంగ్రెస్ పాలనలో జరిగిన మద్యం కుంభకోణానికి సంబంధించిన అరెస్ట్‌లు చూసి, మాజీ సిఎం జగన్‌రెడ్డి వణికిపోతున్నారని రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ వ్యాఖ్యానించారు. మద్యం కుంభకోణంలో జగన్ సన్నిహితులు పోలీస్‌స్టేషన్లు,కోర్టుల చుట్టూ తిరుగుతున్నారని దీంతో తన పరిస్థితి ఏంటోనన్న భయం జగన్‌కు పట్టుకుందన్నారు. జగన్ గురువారం విలేకర్ల సమావేశంలో చేసిన వ్యాఖ్యలను ఖండిస్తూ మంత్రి ఓ ప్రకటన చేశారు. లిక్కర్ విక్రయాల్లో కొనుగోలుదారుల నుండి డిజిటల్ పేమెంట్లను రద్దు చేసి, మాన్యువల్ చెల్లింపుల ద్వారా అమ్మకాలెందుకు చేశారన్న దానిపై జగన్ స్పందించలేదు. గత వైకాపా పాలనలో బెవరేజెస్ కార్పొరేషన్ ఎండిగా ఉంటూ అడ్డగోలుగా వ్యవహరించిన వాసుదేవరెడ్డి,దీర్ఘకాలంపాటు జగన్‌కు సన్నిహితంగా మెలిగిన విజయసాయిరెడ్డి,మరో ప్రధాన నిందితులు రాజ్ కెసిరెడ్డి వాంగ్మూలాల విశ్వసనీయతను జగన్ ప్రశ్నించడం హాస్యాస్పదంగా ఉంది. ధనుంజయరెడ్డి,కృష్ణమోహనరెడ్డిలు సచ్ఛీలురని కితాబివ్వడం జగన్‌లో నెలకొన్న భయానికి నిదర్శనం. వైకాపా ప్రభుత్వ మద్యపాన విధానంతో ప్రజల ఆరోగ్యాన్ని మెరుగుపర్చినట్లు జగన్ మాట్లాడటం విడ్డూరంగా ఉంది అని మంత్రి మండిపడ్డారు.

## 1/2019 సర్క్యులర్ పునరుద్ధరణ

**విజయవాడ,మే23,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీఎస్ ఆర్టీసీలో 48 వేల మంది ఉద్యోగులకు ఊరట కల్పించేలా కూటమి ప్రభుత్వం చర్యలు తీసుకుంది. సిబ్బందికి ఉద్యోగ భద్రత కల్పించే 1/2019 సర్క్యులర్ పునరుద్ధరించాలని నిర్ణయించింది. ఆర్టీసీ ఉద్యోగ భద్రత కోసం 2019 లో అప్పటి తెలుగుదేశం ప్రభుత్వం 1/2019 సర్క్యులర్ ను తీసుకువచ్చింది. ప్రభుత్వంలో విలీనం చేసిన వైఎస్సార్సీపీ సర్కారు ఈ సర్క్యులర్ అమలును ఆపివేస్తూ ఆదేశాలు జారీ చేసింది. 1/2019 సర్క్యులర్ అమలు కోసం ఇటీవల ఎన్ఎంయూఏ నేతృత్వంలో ఉద్యోగుల ఆందోళనలు చేశారు. ప్రభుత్వ ఆదేశం మేరకు ఎన్ఎంయూ నేతలతో ఇటీవల ఆర్టీసీ యాజమాన్యం చర్చలు జరిపింది. ఉద్యోగులపై చిన్న తప్పిదాలకే పెద్ద శిక్షలు విధిస్తున్నారని నేతలు యాజమాన్యం దృష్టికి తెచ్చారు. అక్రమంగా సస్పెన్షన్లు, రిమూవల్స్ చేస్తున్నారని తెలిపారు. 1/2019 సర్క్యులర్ ను పునరుద్ధరించి దానికి కట్టుబడి క్రమశిక్షణ చర్యలు తీసుకోవాలని ఆర్టీసీ ఎండీ ద్వారకా తిరుమలరావును కోరారు. ప్రభుత్వంతో చర్చించిన అనంతరం ఉద్యోగుల విజ్ఞప్తి మేరకు ఎండీ సానుకూలంగా నిర్ణయం తీసుకున్నారు. సిబ్బందిపై క్రమశిక్షణ చర్యలు తీసుకునే ముందు 1/2019 సర్క్యులర్ లోని మార్గదర్శకాలు తప్పక పాటించాలని లిఖితపూర్వకంగా ఆదేశాలు ఇచ్చారు. ఈ మేరకు రాష్ట్రవ్యాప్తంగా అన్ని బస్ డిపో అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఆర్టీసీలో 1/2019 సర్క్యులర్ అమలుపై ఆదేశాలివ్వడంపై ఎన్ ఎంయూఏ నేతలు వై శ్రీనివాసరావు, రమణా రెడ్డి హర్షం ప్రకటించారు.

## శ్రీహరికోటనుంచి త్వరలోనే భారీ ఉపగ్రహ ప్రయోగం

### ఇస్రో, నాసా సంయుక్త ఆధ్వర్యంలో నిసార్ ఉపగ్రహం ప్రయోగానికి సిద్ధం

**శ్రీహరికోట (తడ), మే 23 ప్రభాతవార్త:** శ్రీహరికోట నుంచి మరో భారీ రాకెట్ ప్రయోగానికి శాస్త్రవేత్తలు సిద్ధమవుతున్నారు. ఇస్రో, నాసాలు సంయుక్తంగా రూపొందించిన నిసార్ ఉపగ్రహం షార్‌లోని ప్రయోగ వేదికలో తుది ఏర్పాట్లు జరుపుకుంటోంది. ఈ భారీ ఉపగ్రహాన్ని జిఎస్ఎల్‌వి-ఎఫ్17 ద్వారా ప్రయోగిస్తున్నారు. గతంలోనే నిసార్ ప్రయోగ సన్నాహ ఏర్పాట్లు చేశారు. అయితే పిఎస్ఎల్‌వి-సి61 రాకెట్ ప్రయోగం కారణంగా నిసార్ వాయిదా పడింది. ప్రస్తుతం ఇస్రో, నాసాల కలయికతో నిసార్‌కు శాస్త్రవేత్తలు సిద్ధమవుతున్నారు. రాకెట్ ప్రయోగం మొత్తం శ్రీహరికోటలోని ఇస్రో ఆధ్వర్యంలో జరుగుతుండగా, ఉపగ్రహానికి సంబంధించి ఇస్రోతో పాటు నాసా సంయుక్తంగా ఏర్పాట్లు చేస్తున్నారు. ఇది ప్రతిష్టాత్మక ప్రయోగం కాబట్టి శ్రీహరికోటలో జాగ్రత్తగా ప్రయోగ సన్నాహాల్లో నిమగ్నమయ్యారు.





సమావేశంలో మాట్లాడుతున్న మెప్మా మిషన్ డైరెక్టర్ తేజ్ భరత్

## లక్షమంది మహిళా వ్యాపారవేత్తలే లక్ష్యం

### మెప్మా మిషన్ డైరెక్టర్ తేజ్ భరత్

విజయవాడ,మే23,ప్రభాతవార్తప్రతినిధి: రాష్ట్రం మొత్తంమీద లక్ష మంది మహిళా వ్యాపారవేత్తలు తయారు చేయాలన్న ఉద్దేశంతో నుంచి 123 మున్సిపాలిటీలో కనీసం 30వేల మంది మహిళా వ్యాపారవేత్తలు తయారు చేయడానికి మెప్మా సంస్థ ప్రణాళిక సిద్ధం చేసింది. దీనిలో భాగంగా అనేక పేరొందిన సంస్థలతో భాగస్వామ్యం వహిస్తుంది. అందులో భాగంగానే శుక్రవారం మెప్మా మిషన్ డైరెక్టర్ తేజ్ భరత్ ఆధ్వర్యంలో సంస్థ కార్యాలయంలో విస్తృత సమావేశం జరిగింది. ఇందులో తేజ్‌భరత్ మాట్లాడుతూ జిల్లాల్లో ఉన్నటువంటి స్వచ్ఛంద సంస్థలు, పేరొందిన కంపెనీలు గుర్తించాలన్నారు. దీనిలో భాగంగా ఈరోజు రాష్ట్రవ్యాప్తంగా వచ్చి నటువంటి 60 మంది ప్రముఖ స్వచ్ఛంద సంస్థలు, కార్పొరేట్ సంస్థలతో సమావేశం ఏర్పాటు చేసి వారి లక్ష్యాలు ఏమిటి, భాగస్వాములు కావటానికి వారి యొక్క కార్యాచరణ పరిధి, వారి కార్యక్రమాలు ఏమిటి అనేదానిమీద మెప్మా మిషన్ డైరెక్టర్ ఆయా సంస్థ ప్రతినిధులతో చర్చించి దానికి ఒక ప్లాన్ అఫ్ ఏక్షన్ ఏర్పాటు చేసారు. దీనిలో భాగంగా ఇక్కడకు వచ్చినటువంటి సంస్థలు జిల్లా స్థాయి లో పనిచేయటానికి ఆసక్తి గా వున్నారా, రాష్ట్ర స్థాయి లో పనిచేయటానికి ఆసక్తి గా వున్నారో వారికున్నటువటువంటి రేసోర్సు లు ఏమిటి, వారికున్న మాన్ పవర్ ఎలా వుంది, ఫైనాన్సియల్ రిసోర్స్ ఎలా వున్నాయి అనేది తెలుసుకుని వీటిల్లో మంచి సంస్థలు గుర్తించి అన్ని రకాలుగా అన్ని రంగాలలో మహిళా వ్యాపారవేత్తలను తయారు చేసే లక్ష్యాన్ని సాధించే దిశగా ఈ రోజు ఈ కార్యక్రమాన్ని మెప్మా ప్రధాన కార్యాలయం తాడేపల్లి నందు వర్క్‌షాప్ నిర్వహించడం జరిగినది. ఈ సమావేశంలో స్వచ్ఛంద సంస్థలు, కంపెనీలు సానుకూలంగా స్పందించాయి.

## దేశీయ జలమార్గముల ప్రాధికార సంస్థ చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించిన జెడ్. శివప్రసాద్

**విజయవాడ,మే23,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో జల మార్గాల అనుసంధానంతో జల రవాణా సులభతరం అవుతుందని అందుకు నా వంతు కృషి చేస్తానని ఆంధ్రప్రదేశ్ దేశీయ జల మార్గముల ప్రాధికార సంస్థ చైర్మన్ జెడ్. శివప్రసాద్ తెలియజేశారు. ఆంధ్రప్రదేశ్ దేశీయ జల మార్గముల ప్రాధికార సంస్థ చైర్మన్ గా డాక్టర్ జెడ్. శివప్రసాద్ శుక్రవారం గుంటూరు జిల్లా తాడేపల్లిలో సంస్థ కార్యాలయంలో సంస్థ సీఈవో జీవీ. రాఘవరావు సమక్షంలో పదవీ బాధ్యతలు స్వీకరించారు.. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ విజనరీ నాయకులు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, నాకు మార్గదర్శి ఐటీ, విద్యా శాఖ ల మంత్రి నారా లోకేష్‌లు నా మీద నమ్మకంతో ఈ బాధ్యతలు ఇవ్వటం సంతోషంగా ఉందని, అందుకు వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నానన్నారు. జల రవాణా లాంటి మంచి ప్రాజెక్టు బాధ్యతలను నాకు ఇవ్వటం సంతోషంగా ఉందన్నారు. నా శక్తి వంచన లేకుండా ఇందుకు పనిచేస్తానన్నారు. తక్కువ ఖర్చుతో దేశీయ జల మార్గం ద్వారా రవాణా, కార్గో చాలా సులభతరం అవుతుందన్నారు. జల మార్గంతో రవాణా చేయడం వల్ల రోడ్లపై ట్రాఫిక్ తగ్గుతుందని, దీనిపై రాష్ట్ర ప్రభుత్వం దృష్టి పెట్టిందన్నారు. రాష్ట్రంలో 960 కి.మీల పొడవు గల సముద్ర తీర ప్రాంతం ఉందని



జల రవాణాకు ఇది ఎంతో అనుకూలమన్నారు. కృష్ణా, గోదావరి, పెన్నా నదుల అనుసంధానంతో జల రవాణా కొత్త పుంతలు తొక్కుతుందన్నారు. దీనివల్ల రాష్ట్రానికి పెట్టుబడులు వస్తాయన్నారు. సాగరమాల ప్రాజెక్టుకు అనుసంధానం చేసే కార్యక్రమాలు చేపడతామన్నారు. పాశ్చాత్య దేశాలు జల రవాణాపై ప్రత్యేక దృష్టి పెట్టాయన్నారు. జల రవాణాలో ఉన్న ఇబ్బందులను తొలగించి సంస్థను పురోభివృద్దిలో పయనించేలా కృషి చేస్తామన్నారు. ఉప ముఖ్యమంత్రి పవన్‌కు కృతజ్ఞతలు తెలియజేస్తున్నానన్నారు. రవాణా శాఖ మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి ప్రోత్సాహంతోసంస్థను ముందుకు తీసుకెళ్లతామన్నారు. జలరవాణాలో రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు పారిశ్రామికవేత్తలు ముందుకు రావాలని శివప్రసాద్ తెలియజేశారు.

ANDHRA PRADESH CAPITAL REGION DEVELOPMENT AUTHORITY (APCRDA)
Lenin Center, Governorpet, Vijayawada - 520 002 (A.P.)
NIT No. MAU61-ADMN0SD(VI)/16/2025-HB/2nd call Dt. 23.05.2025
E PROCUREMENT TENDER NOTICE(SECOND CALL)
Name of Work: "Construction of Horticulture Nursery cum Training Centre (HNTC) at UD Palem in CRDA Region"- Estimate Cost: Rs. 96,00,000/-.
The bid can be downloaded on AP e-procurement portal from 24.05.2025 to 31.05.2025 up to 14.00 Hrs. Due date for submission of Bid 31.05.2025 up to 15.00 Hrs, Technical bid opening 31.05.2025 @ 16.00 Hrs. For further details please refer to www.apeprocurement.gov.in and www.crda.ap.gov.in
Sd/- Commissioner, APCRDA, Vijayawada

వార్త

ఆలోచన వికసించే పుష్పం వంటిదైతే ఆలాపన దాని అంకురం. ఆచరణ ఫలం.

- ఎమర్సన్

# కరోనా.. మాస్క్ ప్లీజ్!

ఒకప్పుడు జాతి యావత్తును కదిలించి కలకలం సృష్టించిన కోవిడ్ మరల జనాన్ని ఏదో విధంగా పలకరిస్తోందంటే వారంతా బెంబేలు పడిపోతున్నారు. కరోనా మహమ్మారి ఇప్పుడు హాంకాంగ్, సింగపూర్, థాయిలాండ్‌లలో కరాళ నృత్యం చేస్తోంది. ఆ తర్వాత గాలి ఎటు వేస్తుందో ఎటు పరుగులు తీస్తుందో చెప్పలేం. కానీ ఆసియా దేశాలకు మాత్రం భయం పట్టుకుంది. చైనాలో మళ్లీ విజృంభిస్తోందన్న వార్తలు వస్తున్నాయి. కానీ దాని వెనుక రహస్యం ఇంతవరకు చేధించబడనట్లే..మొన్నా మధ్య సినీ నటి శిల్ప శిరోద్కర్ తనకు కరోనా సోకిందంటూ జనానికి పంపిన సంకేతాలతో జనం ఉలిక్కిపడ్డారు. ఒకసారి ప్రపంచాన్ని ఒక ఊపు ఊపి వెళ్ళిపోయిన కోవిడ్ మళ్లీ ఇంత త్వరగా వస్తుందని ఎవరూ ఊహించలేదు. రావాలని కోరుకోలేదు కూడా. 2020 మార్చి11 న కరోనాను ప్రపంచ ఆరోగ్య సంస్థ మహమ్మారిగా ప్రకటించడం తెలిసిందే. అయితే భారత్, రష్యాలు దానికి విరుగుడు కనుక్కొనిమూడు వాక్సిన్‌లు కోవాక్సిన్, కోవిషీల్డ్. స్పుట్నిక్-విలను ప్రపంచానికి వరప్రసాదంగా అందచేసి కోవిడ్ ఆటకట్టించిన వైనం మనకు తెలిసిందే. అప్పట్లో జరిగిన ప్రాణనష్టం ఎవరూ పూడ్చలేనిది. కరోనాకు వైద్యం పొందిన వారిలో అతి కొద్ది మంది దాని దుష్ప్రభావం వల్ల కూడా చనిపోయిన సంగతి కూడా మనం చూశాం. అందుకే మళ్ళీ మాస్కులు తప్పేటట్లు లేదు. తాజాగా విశాఖపట్నంలో ఒక మహిళకు కరోనా సోకిందంటూ వచ్చిన వార్తలకు జనం గుండెల్లో రైళ్లు పరుగెడుతున్నాయి. దేశంలో కరోనా వైరస్ కేసులు మళ్లీ పుంజుకోవడం ఆందోళన కలిగిస్తోంది. దేశవ్యాప్తంగా 279మంది కరోనా లక్షణాలతో చికిత్స పొందుతున్నట్లు వార్తలు వచ్చాయి. వారిలో అధికంగా కేరళ రాష్ట్రంలో 95మంది, తమిళనాడులో 66, మహారాష్ట్రలో 56 మంది, కర్ణాటకలో 13 మంది, పుదుచ్చేరిలో 10 మంది కరోనా లక్షణాలతో చికిత్స పొందుతున్నారు కొన్ని రోజుల క్రితం యావత్ ప్రపంచాన్ని వణికించిన కరోనా.. ఇప్పుడు మళ్లీ అదే డేంజర్ బెల్స్ మోగిస్తోంది. ఇప్పటికే ఆగ్నేయాసియాలో అడుగుపెట్టిన కరోనా అక్కడి కొన్ని ప్రాంతాల్లో ముఖ్యంగా హాంకాంగ్, సింగపూర్, చైనా, థాయిలాండ్లో విజృంభించింది. అక్కడ నమోదైన కేసులు కరోనా విస్తృతిని నమోదు చేస్తున్నాయి. ఇప్పటికే దేశంలో కేసులు పెరుగుతుండడంతో ప్రజలంతా జాగ్రత్తగా ఉండాలని, సరైన నివారణ చర్యలు తీసుకోవాలని వైద్యనిపుణులు చెబుతున్నారు. వీటి లక్షణాలని ఎప్పటికప్పుడు గమనిస్తూ రాకుండా ముందు జాగ్రత్తలు తీసుకోవాలని, ముఖ్యంగా గర్భిణులు మరింత అప్రమత్తంగా ఉండాలని సూచిస్తున్నారు. ఈ పరిణామంతో అప్రమత్తమైన ఆరోగ్య శాఖ అధికారులు, వ్యాధి వ్యాప్తి తీరుతెన్నులపై నిశితంగా దృష్టి సారించారు. ప్రస్తుతం మన దేశంలో కేరళ, మహారాష్ట్ర, తమిళనాడు రాష్ట్రాల్లో కోవిడ్ కేసులు ఎక్కువగా వెలుగు చూస్తున్నాయి. అయితే, హాంకాంగ్, సింగపూర్లలో కోవిడ్ విజృంభణకు ఎల్ఎఫ్.7,ఎన్బీ.1.8 అనేకరోనా వేరియంట్లు కారణమని నిపుణులు తేల్చారు. ఈ రెండు వేరియంట్లు కూడా జేఎన్.1 అనే మరో కొత్త వేరియంట్ నుంచి ఉద్భవించినవే. ఒమిక్రాన్ బీఏ.2.86 వేరియంట్ నుంచి జేఎన్.1 వేరియంట్ పుట్టుకొచ్చింది. దీన్ని తొలి సారిగా 2023 ఆగస్టు నెలలో గుర్తించారు. గతంలో వచ్చిన వేరియంట్లతో పోలిస్తే, ఒకటి రెండు అదనపు జన్యు ఉత్పరివర్తనాల (మ్యూటేషన్లు) కారణంగా ఈ వేరియంట్లు వేగంగా వ్యాపించే సామర్థ్యం ఎక్కువగా ఉందని నిపుణులు చెబుతున్నారు. ఇది శరీరంలోని రోగ నిరోధక శక్తిని సులభంగా ఛేదించి ఇన్ఫెక్షన్ కలుగజేస్తుంది. ఫలితంగా ఇది రోగనిరోధక శక్తి కంచెను దాటు కుని ఇన్ఫెక్ట్ చేయగలుగుతోందని యేల్ యూనివర్సిటీ పరిశోధకులు వివరించారు. జేఎన్.1 వేరియంట్ సోకిన వారిలో సాధారణంగా పొడి దగ్గు, రుచికోల్పోవడం, తలనొప్పి, ముక్కు దిబ్బడ, తీవ్రమైన అలసట, జ్వరం వంటి లక్షణాలు కనిపిస్తాయి. అంతేకాకుండా, ఈ వేరియంట్ బారిన పడిన కొందరిలో డయేరియా (విరే చనాలు) కూడా ఎక్కువగా కనిపిస్తోందని వైద్య నిపుణులు పేర్కొంటున్నారు.అయితే, ప్రస్తుతం భారత్‌లో పరిస్థితి నిలకడగానే ఉందని అధికారులు స్పష్టం చేస్తున్నారు. డైరెక్టర్ జనరల్ ఆఫ్ హెల్త్ సర్వీసెస్ (డీజీహెచ్ఎస్) నేతృత్వంలో కోవిడ్ పరిస్థితిని సమీక్షించేందుకు నిర్వ హించిన ఉన్నతస్థాయి అత్యవసర సమావేశంలో వెల్లడైన వివరాల ప్రకారం, నమోదవుతున్న కేసుల్లో వ్యాధి లక్షణాలు చాలా వరకు ఓ మోస్తరుగానే ఉన్నాయని, బాధితులు ఆసుపత్రిలో చేరాల్సి నంత తీవ్రత లేదని విశ్వసనీయ వర్గాలు తెలియజేశాయి. అయినప్పటికీ, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, కోవిడ్ నియంత్రణ నిబంధనలు పాటించాలని అధికారులు సూచిస్తున్నారు. తెలుగు రాష్ట్రాల్లో కరోనా పాజిటివ్ కేసులు నమోదవు తున్నాయి. బుధవారం ఒక్క రోజే తమిళనాడులో 66కేసులు నమోదయ్యాయి. దీంతో వైద్య ఆరోగ్య శాఖ అప్రమత్తమైంది. అలాగే ప్రతిఒక్కరూ మాస్క్ ధరించాలని సూచిస్తున్నారు. జ్వరం, జలుబు, గొంతునొప్పి, దగ్గు,ఒళ్లునొప్పులతో ఆస్పత్రులను ఆశ్రయించేవారి సంఖ్య రోజురోజుకు పెరిగిపోతోంది. బహిరంగ ప్రాంతాల్లో మాస్కులు ధరించాలని రాష్ట్ర ఆరోగ్యశాఖ ప్రజలకు విజ్ఞప్తి చేసింది. రాష్ట్రంలో కరోనా వ్యాప్తి ఉందని, కానీ తీవ్రమైన హానికలిగించే అవకాశం లేదన్నారు. బహిరంగ ప్రాంతాల్లో మాస్క్ ధరించడంతోపాటు నివారణ చర్యలు పాటించాలన్నారు. జ్వరం, ఊపిరితిత్తుల సమస్యలతో బాధపడుతున్న వారు వైద్యుడిని సంప్రదించి చికిత్స పొందాలని అధికారులు సూచించారు.

అంతరాయాలు కలుగుతున్న కొద్దీ సంకల్పాన్ని దృఢతరం చేసుకుంటూ పోవాలి.



శ్రీ రమణ మహర్షి

అందరిలోనూ మంచినే చూడటం మనం నేర్చుకుంటే మనలోని మంచి పెరుగుతుంది.



రామకృష్ణ పరమహంస

# గాంధీయిజం టు బ్రాందీయిజం!

**రాజ్యాంగంలోని 47వ అధికరణం ప్రకారం ప్రజల జీవన ప్రమాణాలను పోషకాహార స్థాయిని పెంచాల్సిన బాధ్యత ప్రభుత్వానిది. దీనిని సంపూర్ణంగా విస్మరించి రోగగ్రస్థ సమాజాన్ని తయారు చేసేందుకు ప్రభుత్వమే ఈ రంగంలోకి దిగడం అత్యంత దురదృష్టకరం. సంక్షేమం మాటేమోకానీ ప్రజారోగ్యం మాత్రం మద్యం వల్ల సంక్షోభంలోపడుతున్నది. గతంలో ఇరవైఎనిమిదేళ్ల వయసులో ఉన్నవారు మద్యాన్ని సేవించడం మొదలుపెడితే ప్రస్తుతం పదిహేను, పదహారు ఉన్న మైనర్లు కూడా మద్యానికి అలవాటుపడుతున్నారు. మద్యపానంతో ప్రమాదాలు, హత్యలు, హత్యాయత్నాలు, అత్యాచారాలు తదితర కేసులు పెరిగిపోతున్నాయి. దేశంలో సంచలనం కలిగించిన అత్యాచార కేసుల్లో నిందితుల్లో అధిక శాతం తాగిన మత్తులో ఉన్నవారే. ఒకప్పుడు ఎక్సైజ్, అధికారులంటేనే గడగడలాడే ఈ అక్రమ వ్యాపారులు ఇప్పుడు వారిని పట్టించుకునే పరిస్థితుల్లో లేరు. ఒకపక్క లంచాలు, మరోకపక్క రాజకీయ ఒత్తిడిలతో వారు వానపాముల్లా మారి కాలం గడుపుతున్నారు.**

దామెర్ల సాయిబాబ

కరమ్‌చంద్ నేడుండినా ఈ నిషాబంద్ కాకుండేనా అని ఎంతో ఆవేదనతో అన్నాడో కవి. నిజానికి మద్యపాన నిషేధం అన్నది మహాత్ముడు భారత ప్రజలకు అందించిన అమృత సందేశం. ఆనాడు కాంగ్రెస్ పార్టీకి సంబంధించి మద్యపానాన్ని దేశం నుండి పారద్రోలాలనే సిద్ధాంతం, నినాదం. అఖిల భారత కాంగ్రెస్ సమావేశాల్లో ఎన్నో తీర్మానాలు చేశారు. కాంగ్రెస్ పార్టీ ఆదేశాల మేరకు మద్యపాన నిషేధం దేశంలోనే మొట్టమొదటిసారిగా అమలు చేసింది అప్పటి ఉమ్మడి మద్రాసు రాష్ట్రమే. అప్పట్లో తాగుబోతు అంటే సమాజంలో ఏమాత్రం గౌరవభావాలుండేవి కాదు. ఒకరకంగా చెప్పాలంటే వారిని సమాజం బహిష్కరించినట్లుగా వ్యవహరించేది. ఎక్కడో చాటుమాటుగా తాగేవారు. తాగిన మైకంలో పదిమందిలోకి రావడానికి ఏమనుకుంటారోననే సిగ్గు, బిడియం ఉండేది. తాగుడుతో వస్తున్న అనర్థాల వల్ల జరిగే కష్టనష్టాలను ప్రజలకు వివరించేందుకు అప్పటి ప్రభుత్వాలు ఎంతో కృషి చేశాయి. దీనికితోడు దొంగసారా, మద్యం అమ్మకందార్లపై ప్రభుత్వం ఎంతో దృఢవైఖరి అవలంబించేది. రానురాను పరిస్థితులు మారిపోయాయి. ఆదాయం కోసమే ప్రభుత్వాలే దుకాణాలు పెట్టించి మద్యం సేవించండి, ప్రభుత్వానికి ఆదాయాన్ని చేకూర్చండంటూ బతిమాలి, భంగపడి తాగించే దురదృష్టపు రోజులు దాపురించాయి. గాంధీవారసులమని చెప్పుకునే ఖద్దరు వస్త్రాధారణ, గాంధీ టోపీలు పెట్టుకునే పెద్దలు కూడా ఇందులో పాలుపంచుకోవడం అత్యంత బాధాకరం. ఎన్నికల్లో కూడా మద్యం కీలకపాత్ర వహిస్తున్నది. లక్షల్లో కాదు కోట్లాది లీటర్ల అక్రమసారా ఎన్నికల సందర్భంగా ఏరులైపారుతున్నది. ఎంత అభివృద్ధి చేసినా, మరెన్ని సంక్షేమ కార్యక్రమాలు చేపట్టినా ఎన్నికల నాటికి డబ్బుతోపాటు మద్యం సరఫరా చేయకపోతే విజయం సాధించడం కష్టమనేది అందరికి తెలిసిందే. అందుకే పోటీలుపడి ఎన్నికల్లో మద్యం ఇష్టానుసారంగా పంపిణీ చేస్తున్నారు. అటు దేశవ్యాప్తంగా చూస్తే ఎన్నికల్లో కోట్లాది రూపాయల విలువైన మద్యం పట్టుబడుతూనే ఉంది. కేసులు పెడుతూనే ఉన్నారు. జైళ్లకు పంపుతున్నారు. అయినా ఇదేమీ ఆగడం లేదు. తెలుగు రాష్ట్రాల్లో సారాను నిషేధించారు. అయినా సారా ఉత్పత్తిని, పంపిణీని, వినియోగాన్ని అడ్డుకోలేకపోతున్నారు. ఎక్సైజ్ అధికారులంటే గతంలో ఉన్న భయభక్తులు నేడు కానరావడం లేదు. నాటు సారా తాగేవారిని తమవైపు తిప్పుకునేందుకు కొందరు మద్యం వ్యాపారస్తులు తయారు చేసిందే ఈ చీప్ లిక్కర్. చీప్ లిక్కర్ అంటే ఒకరకంగా రంగు కలిపిన నాటుసారే. రెక్టిఫైడ్ స్పిరిట్‌తో నీళ్ల కలిపి, రంగు కూడా చల్లి సీసాల్లో నింపితే చీప్ లిక్కర్ అవుతుంది. తగిన పరిణామాల్లో నీళ్ల కలవకపోయినా, వాడే రంగులు కాలం చెల్లినా, ఖాళీసీసాలు సక్రమంగా శుభ్రం చేయకపోయినా, కలుషితనీరు కలిపినా చీప్ లిక్కర్ కాస్తా విషతుల్యంగా మారుతుంది. దేశంలో చీప్ లిక్కర్ అమ్మకాలే అగ్రభాగంలో ఉన్నాయి. ఎన్నికల్లో పట్టుబడుతున్నది కూడా అధిక శాతం ఈ చీప్ లిక్కరే. ఓటు వేయించుకోవడానికి డబ్బుతోపాటు మద్యం సరఫరా చేసే ఈ దుస్సంప్రదాయం రానురాను పెరిగిపోతున్నది. ప్రజల బలహీనతను సొమ్ము చేసుకునేందుకు మద్యాన్ని వాడుతున్నారంటే పరిస్థితి అర్థం చేసుకోవచ్చు. ఇకపోతే ఇలాంటి కల్తీ లిక్కర్, సారా తాగి ఎంతో

## ఒక్క మాట

మంది ప్రాణాలు పోగొట్టుకుంటున్నారు. మరెందరో ఆస్పత్రులపాలవుతున్నారు. పారిశ్రామిక అవసరాలు వాడే మిథైల్ ఆల్కహాల్ (మిథనాల్) విషపూరితమైంది. తాగితే ప్రాణాలు పోకతప్పదు. ఈ ద్రావకంతో తయారు చేస్తున్న సారా దేశంలో ఎందరినో బలితీసుకుంటున్నది. మరెందరికో కడుపుకోతను మిగులుస్తున్నది. మరెంతో మంది ఆడబిడ్డల తాళిబొట్టులను తెంపేస్తున్నది. గత యేడాది జూన్ మూడోవారంలో తమిళనాడులోని కళ్లకురిచ్చిజిల్లా కరుణాపురానికి చెందిన దంపతులిద్దరు కల్తీసారా తాగి అసువులు బాశారు. ఈ దుర్ఘటన జరిగిన వెంటనే యంత్రాంగం ఏమాత్రం అప్రమత్తంకాలేదు. వైద్యులు పెదవి విప్పలేదు. దాన్ని మామూలు మరణంగా చూపేందుకు ప్రయత్నం చేశారు. ఏకంగా ఆ జిల్లా కలెక్టరే ఆ మరణాలు కల్తీ సారావల్ల కాదని ప్రకటించారు. మరుసటి రోజు ఆ దంపతుల అంత్యక్రియల్లో పాల్గొన్న వారి బంధుమిత్రుల్లో నూటతొంభై మందికిపైగా మిథనాల్ కలిసిన అదే సారాను తాగారు. ఆరోగ్యం విషమించి మరుసటి రోజు ఉదయానికల్లా యాభై మందికిపైగా మరణించారు. అప్పుడు కాని అధికార యంత్రాంగం, పాలకులు నిద్ర లేవలేదు. విధి నిర్వహణలో నిర్లక్ష్యం వహించినందుకు ఆ జిల్లా కలెక్టర్‌ను బదలీ చేశారు.అంతకుముందు రెండేళ్ల క్రితం మిథనాల్‌నే నాటుసారా అనుకొని తాగి గుజరాత్‌లో రెండువందల మందికిపైగా ప్రాణాలు పోగొట్టుకున్నారు.మధ్యప్రదేశ్, మహారాష్ట్ర, కర్ణాటక, పంజాబ్, ఉత్తర ప్రదేశ్, రాజస్థాన్,జార్ఖండ్ తదితర రాష్ట్రాల్లో ఈమహమ్మారి స్వైరవిహారం చేస్తున్నట్లు వార్తలు అందుతున్నాయి. కల్తీ సారా మరణాలన్నీ ప్రభుత్వ ఖాతాల్లోకి ఎక్కడం లేదు. అంతెందుకు ఆంధ్రప్రదేశ్‌లోని ఏలూరు జిల్లా జంగారెడ్డి గూడెంలో ఈ కల్తీసారాకు ఇరవైఏడు మంది ప్రాణాలు పోయాయి. తెలుగు రాష్ట్రాల్లో నాసిరకం మద్యం, గుడుంబ తాగడం వల్ల లక్ష సంఖ్యలో రోగపీడితులు అవుతున్నారు. కొందరు మంచానికే పరిమితమై తాగి తాగి కృంగికృశించి పరలోకానికి పయనం కడుతున్నారు. దీనిని నిరోధించడంలో అధికారగణం ఘోరంగా విఫలమవుతున్నది. ఇందుకు నిందించాల్సింది, తప్పుపట్టాల్సింది పాలకులనే.ఈపార్టీ, ఆ పార్టీ అని కాదు. ఎవరు అధికారంలో ఉన్నా, మద్యం విషయంలో సర్దుకుపోతున్నారు. యేడాది యేడాదికి ఆదాయం పెంచుకోవడమే ధ్యేయంగా ప్రభుత్వాలు పని చేస్తున్నాయి. అందుకే గుక్కెడు మంచినీళ్ల దొరకని గ్రామాలు రాష్ట్రంలో ఎన్నో ఉన్నాయి. మంచినీటి కోసం మైళ్లకొద్దీ నడిచివెళ్లే పరిస్థితుల నుంచి బయటపడని పల్లెలుకోకొల్లలు. కానీ మద్యం దొరకని గ్రామాలు దుర్భిణి పెట్టి వెతికినా కన్పించకపోవచ్చు. బెల్టుషాపులను ఉదారంగా గ్రామగ్రామానికి శివారు పల్లెలకు సైతం మద్యాన్ని చేర్చారు. రికార్డు పరంగా సారాను నిషేధించినా అవి అమలు చేసే త్రికరణ శుద్ధి పాలకులకు లేదనే చెప్పొచ్చు.పొరుగునున్నమహారాష్ట్ర, తమిళనాడు తదితర రాష్ట్రాల నుండి దొంగసారా పెద్ద ఎత్తున తరలివస్తున్నది. మరోకపక్క గుడుంబ తయారీ ఒక కుటీర పరిశ్రమగా మారిపోతున్నది. అప్పుడప్పుడు రికార్డుల కోసం నాటుసారా బట్టీలను పగులకొట్టి కేసులు పెడుతున్నా ఫలితం లేకుండాపోతున్నది. పది బట్టీలు పగు లకొడితే ఇరవై పుట్టుకొస్తున్నాయి. రాజ్యాంగంలోని 47వ అధికరణం ప్రకారం ప్రజల జీవన ప్రమాణాలను పోషకా హార స్థాయిని పెంచాల్సిన బాధ్యత ప్రభుత్వానిది. దీనిని సంపూర్ణంగా విస్మరించి రోగగ్రస్థ సమాజాన్ని తయారు చేసేందుకు ప్రభుత్వమే ఈ రంగంలోకి దిగడం అత్యంత దురదృష్టకరం. సంక్షేమం మాటేమో కానీ ప్రజారోగ్యం మాత్రం మద్యం వల్ల సంక్షోభంలోపడుతున్నది. గతంలో ఇరవైఎనిమిదేళ్ల వయసులో ఉన్నవారు మద్యాన్ని సేవించడం మొదలుపెడితే ప్రస్తుతం పదిహేను,పదహారు వయసు ఉన్న మైనర్లుకూడా మద్యానికి అలవాటుపడుతున్నారు. మద్యపానంతో ప్రమాదాలు, హత్యలు, హత్యాయత్నాలు, అత్యాచారాలు తదితర కేసులు పెరిగిపోతున్నాయి. దేశంలో సంచలనం కలిగించిన అత్యాచార కేసుల్లో నిందితుల్లో అధికశాతం తాగిన మత్తులో ఉన్నవారే. ఒకప్పుడుఎక్సైజ్, అధికారులంటేనే గడగడలాడే ఈ అక్రమ వ్యాపారులు ఇప్పుడు వారిని పట్టించుకునే పరిస్థితుల్లో లేరు.ఒకపక్క లంచాలు, మరోకపక్క రాజకీయ ఒత్తిడిలతో వారు వానపాముల్లా మారి కాలం గడుపుతున్నారు. అందుకే వీరినినిందించేకంటే పాలకులనే బాధ్యులను చేయాలి. ప్రజాసంక్షేమమే తమ ధ్యేయమని చెప్పుకునే నేతలు,నిరుపేదలు ఇలా బలైపోతున్నా, డబ్బు సంపాదనే ధ్యేయంగా వ్యవహరిస్తుంటే ఎవరికి చెప్పుకో వాలి? ఏమని చెప్పుకోవాలి? ఏదిఏమైనా రాజకీయాలకు అంతీతంగా అందరూ ప్రజాప్రతినిధులు ఆలోచించాల్సిన తరుణమిది. ఇన్ని అనర్థాలకు కారణమైన తాగుడుకు చరమగీతం పాడేందుకు అందరూ నడుం కట్టాల్సిన సమయమిది. ●

# ప్రజల మనసులకు దూరమవుతున్న నాయకులు!

జోస్యుల వేణుగోపాల్

ప్రధాన మంత్రికైనా, ముఖ్యమంత్రులకైనా తాము ప్రజలు గెలిపిస్తేనే ఆ స్థానంలో ఉన్నామనే విషయం అధికారానికి వచ్చిన తర్వాత ఏమాత్రం పట్టించుకున్నట్లు కనపడదు. క్రింది స్థాయి కార్యకర్తలకే అందుబాటులో లేని నాయకత్వం ఇక ప్రజల గురించి వారి సమస్యల గురించి పట్టించుకుంటారనే ఆశలేదు. భద్రతా కారణాల దృష్ట్యా కావచ్చు మరేదైనా కావచ్చు. ప్రజల సంగతి వదిలేస్తే ముఖ్యమంత్రి స్థాయిలో ఎమ్మెల్యేలకు, ప్రధానమంత్రి స్థాయిలో ఎం.పి.లకు కూడా చాలామందికి దర్శనభాగ్యం కరువే. పార్టీ ప్రయోజనాలు, అధికారమే ముఖ్యంగా బద్ధ శత్రువులతోనైనా బంధం కలుపుకుంటారు. వేరే పార్టీలో ఉండంగా మనమే వారిపై కుప్పలు తెప్పలుగా వెదజల్లిన దుర్గంధపు బురద మన పార్టీలో చేరంగానే తులసి తీర్థం చల్లి పరిమళ భరితం, పునీతం చేస్తాము. ఏ నాయకునికైనా తాము, తమ పార్టీ, తమవర్గం, తమ కులం ఆర్థికంగా బలపడడమే ఎజెండాగా అడుగులు పడతాయి తప్ప ఎన్నికల ముందిచ్చిన హామీలన్నీ అల్జీమర్‌తో అంటకాగుతాయి. చట్టం, ధర్మం, న్యాయం అన్నీ తమ చెప్పుచేతల్లో ఉండే సార్వభౌమత్వామే తమ అధికారమను కుంటున్నారు. ఒకప్పటి లాల్ బహదుర్ శాస్త్రి, టంగుటూరి ప్రకాశం పంతులు, బెజవాడ గోపాల రెడ్డి, దామోదరం సంజీవయ్య లాంటి వాళ్ళ తరంలో మరో ఆలోచన లేకుండా కేవలం ప్రజా సమస్యలే ఎజెండాగా పాలన సాగించేవారు. టెక్నాలజీ పరంగా ఎంతో అభివృద్ధి సాధించిన నేటి కాలంలో ఉచితాలు పక్కనబెడితే రేషన్ కార్డులు, ఆధార్ కార్డులు, మ్యారేజి సర్టిఫికెట్లు లాంటి ప్రభుత్వ పథకాలకు పనికి వచ్చే రికార్డులన్నీ




ఆన్‌లైన్‌లో పూర్తి స్థాయి అందుబాటులోకి రాలేదు. నేటికీ పైరవీలు,పైసల చెల్లింపులు తప్పడం లేదు. ఔట్ సోర్సింగ్ ఉద్యోగాలకు ఎటువంటి భద్రత లేదు. ఎవరు అధికారంలోకి వస్తారో ఎవర్ని ఉంచుతారో ఎవరిని తీసేస్తారో సందిగ్ధమే. మన పార్టీ అయితే అస్మ దీయులు, వేరే పార్టీ వారైతే తస్మదీయులు దాడుల, ప్రతి కార దాడుల భయం. ప్రతిపక్షాలైనా, అధికార పక్షాలైనా సరదాల మాటున కొంతమంది, పరదాల చాటున కొంత మంది, పర్యటనల బాటన మరి కొంతమంది,పాలన వంట బట్టని కొత్తవాళ్లు కొంతమంది, అధికారాల అలసత్వంలో మరి కొంతమంది.. కొంతమందికి రెస్టులు, మరి కొంత మంది అరెస్టులు, అందరూ ప్రజలకు దూరంగానే. పార్ల మెంటు, అసెంబ్లీలు జరుతున్నన్నాళ్లు, అందరినీ ఒకే సభలో టీ.వీల్లో చూడగలుగుతున్నామనే సంతృప్తి తప్ప, అక్కడ బల్లచరుపులు, కేకలు,వాయిదాలు,మాటలయుద్ధాలు, ఇగోలు, హావభావాల ప్రదర్శన తప్ప ఒక్క ప్రజా సమస్య పైనా పార్లమెంట్‌లో కానీ అసెంబ్లీలో కానీ కూలంకషంగా పూర్తి స్థాయి చర్చ జరిగి అందరి అంగీకారంతో చట్టం రూపుదాల్చుకున్న సందర్భం చాలాసంవత్సరాలుగా మనకు కనపడలేదు. కులం, మతం, పార్టీ, ఇలా ఎక్కువైతే పక్కన పెట్టాల్సిన అంశాలో వాటిపైనా సభల్లో రచ్చలు, రాద్ధాంతాలు జరుగుతుంటాయి. నాటి తరం రాజకీయాలను గమనించిన ఎంతోమంది సీనియర్లు నేటికీ రాజకీయాల్లో ఉన్నత పదవుల్లో కొనసాగుతున్నా విలువల మాటెత్తితే వీళ్ల కూడా ఉగ్రరూపం దాలుస్తున్నారు. దేశ సార్వభౌమత్వాని కోసం, సర్వజన సంక్షేమంకోసం సర్వోన్నతమైన ప్రగతి కోసమే నిరంతరం రాజకీయాల్లో కొనసాగిన పాత తరం నాయకులను గుర్తు చేసుకుంటూ నేడు కూడా దేశవ్యాప్తంగా అత్యున్నతమైన పదవుల్లో కొనసాగుతున్న వారంతా అదే స్ఫూర్తితో పనిచేసి ప్రజల మనసుల్లో నిలవాలి. ●

# అలంకార ప్రాయంగా మిగిలిపోతున్న కామన్వెల్త్

రామ కిష్టయ్య సంగన భట్ల

కామన్వెల్త్ అనేది ఆయా దేశాలు ఎలాంటి లాంఛన ప్రాయమైన కట్టుబాట్లు లేకుండా.. సుహృద్భావంతో స్నేహపూర్వకంగా చారిత్రక సంబంధాలను కొనసాగిస్తూ కలిసివుండటానికి గల ఒక మార్గం. కామన్వెల్త్ ప్రపంచంలోని మూడో వంతు జనాభా గల దేశాల కూటమి. ఎన్నో మతాలు, జాతులు, భాషలు, సంస్కృతుల వారు ఇందులో భాగంగా ఉన్నారు. బ్రిటీష్ సామ్రాజ్యం దాని వలస రాజ్యాల స్థాపన ప్రక్రియను ప్రారంభించినప్పుడు, మాజీ బ్రిటిష్ కాలనీల నుండి స్వతంత్ర రాష్ట్రాల ఏర్పాటుకు, గతంలో సామ్రాజ్యంలో భాగమైన దేశాల సంస్థ అవసరంఏర్పడింది. కామన్వెల్త్ దినోత్సవాన్ని అంతకు ముందు 'ఎంపైర్ డే' అని పిలిచేవారు. అప్పటి రాయల్ కామన్వెల్త్ సొసైటీ అయిన రాయల్ కలోనియల్ ఇన్స్టిట్యూట్ కెనడియన్ శాఖ 'ఎంపైర్ డే 'జరపాలన్న సూచన చేసింది. ఈ ప్రతిపాదనను 1898లో కెనడియన్ ఎడ్యుకేషన్ అసోసియేషన్ సమావేశంలో ప్రవేశపెట్టగా ఏకగ్రీవంగా ఆమోదించారు. అలా 'ఎంపైర్ డే' ఓ జాతీయ కార్యక్రమమైనది. 1884 లో లార్డ్ రోజ్‌బెరీ అనే బ్రిటిష్ రాజకీయ నాయకుడు మారుతున్న బ్రిటిష్ సామ్రాజ్యాన్ని 'కామన్వెల్త్ ఆఫ్ నేషన్స్'గా అభివర్ణించాడు. ఇరవయ్యో శతాబ్దం ఆరంభంలో బ్రిటిష్ వలస పాలనలోని పలు దేశాలు స్వాతంత్ర్యం పొందటం ప్రారంభమైంది. ఆ క్రమంలో ఆయా దేశాలకు బ్రిటన్‌కు మధ్య ఆయా దేశాల మధ్య సంబంధాలు ఎలా ఉండాలనేందుకు ఒక రాజ్యాంగబద్ధమైన వ్యవస్థ అవసరమైంది. 1916 మే 24 వ తేదీన యునైటెడ్ కింగ్డమ్‌లో తొలిసారిగా 'ఎంపైర్ డే' ను దేశవ్యాప్తంగా జరుపుకున్నారు. 70వేల స్కూళ్లు, స్టాక్ ఎక్స్చేంజ్ వంటి సంస్థలు జెండా వందనం చేసి జాతీయ గీతంను ఆలపించారు. 1921 జనవరిలో 'ఎంపైర్ డే' ఉద్యమాన్ని వీలైనంతగా ముందుకు తీసుకువెళ్లాలని భావించిన 'మీథ్ రాయల్ కలోనియల్ ఇన్స్టిట్యూట్‌ను లాంచనంగా అహ్వానించారు. ఇన్స్టిట్యూట్ సభ్యులతో ఏర్పాటు చేసిన కమిటీ, మీథ్ బృందము కలిసి ఉద్యమ కార్యక్రమాలను రూపొందించారు. 1927 నుండి 1929 వరకు ఉద్యమ తొలి అధ్యక్షుడుగా మీథ్ కొన సాగాడు. 1901లో మరణించిన క్వీన్ విక్టోరియా జన్మదినం అయిన మే 24వ తేదీన ఏటా 'ఎంపైర్ డే' నిర్వహించాలని నిర్ణయించారు. అలా 1931లో 'బ్రిటిష్ కామన్వెల్త్ ఆఫ్ నేషన్స్' ఏర్పడింది.1931లో, యునైటెడ్ కింగ్‌డమ్, కెనడా, ఐరిష్ ఫ్రీ స్టేట్, న్యూఫౌండ్లాండ్, యూనియన్ ఆఫ్ సౌత్ ఆఫ్రికాతో ఐదు ప్రారంభ సభ్యులతో బ్రిటిష్ కామన్వెల్త్ నేషన్స్ వెస్ట్ మినిస్టర్ శాసనం క్రింద స్థాపించబడింది. 1931లో 'బ్రిటిష్ కామన్వెల్త్ ఆఫ్ నేషన్స్' ఏర్పడగా,



1949లో ఆ పేరు నుండి 'బ్రిటిష్' పదాన్ని తొలగించారు. ఆ కూటమిలో చేరటమనేది ఆయా దేశాల ఇష్టాయిష్టాల మేరకే జరుగుతుంది. అలా 53దేశాలు ఇందులో సభ్యులుగా చేరాయి. చివరిగా చేరిన మొజాంబిక్, రువాండాలకు బ్రిటిష్ వలస రాజ్యంతో ఎలాంటి సంబంధం లేదు. బ్రిటిష్ వలస పాలన నుంచి విముక్తమైన దేశాల కూటమిగా అది మారింది. ఆధునిక కామన్వెల్త్ కూటమి మొదట ఆస్ట్రేలియా, కెనడా, భారత్, న్యూజిలాండ్, పాకిస్థాన్, దక్షిణాఫ్రికా, శ్రీలంక, యూకేలు సభ్య దేశాలుగా స్వతంత్ర దేశాల 'ఫ్రీ అసోసియేషన్' పేరుతో అది ఏర్పడింది. ఆ తరవాత అది 'కామన్వెల్త్ నేషన్స్'గా రూపాంతరం చెందింది. కామన్వెల్త్ కూటమిలో భాగమైన అత్యధిక దేశాలు బ్రిటిష్ సామ్రాజ్య పాలనతో ఏదో విధంగా సంబంధం ఉన్నవే. రవాండా, మొజాంబిక్ లాంటి దేశాలు మాత్రమే వాటికి అతీతం. రవాండా 2009లో, మొజాంబిక్ 1995లో కామన్వెల్త్ దేశాల కూటమిలో భాగమయ్యాయి. అవి గతంలో బ్రిటిష్ పాలనలోలేవు. ప్రపంచ దేశాలన్నింటి విస్తీర్ణంలో పావుభాగాన్ని కామన్వెల్త్ దేశాలే ఆక్రమిస్తున్నాయి. విస్తీర్ణం పరంగా కెనడా కామన్వెల్త్ కూటమిలో తొలిస్థానంలో, ప్రపంచంలో రెండోస్థానంలో ఉంది. ఆస్ట్రేలియా, భారత్‌లు కూడా విస్తీర్ణం పరంగా చాలా పెద్దవి. సమోవా, టువాలు, ఆంటిగ్వా లాంటి చిన్న దేశాలు కూడా కూటమిలో భాగంగా ఉన్నాయి. ప్రస్తుతం ప్రపంచ జనాభా దాదాపు 8.2 బిలియన్ ప్రజలు ఉన్నారు. 2024లో, ఐక్యరాజ్యసమితి అంచనా ప్రకారం ఇది 8.1 బిలియన్లకు చేరుకుందని పేర్కొంది. ప్రపంచ జానాభాలో మూడో వంతు ప్రజలు కామన్వెల్త్ కూటమిలో భాగమైన 53 దేశాల్లోనే జీవిస్తున్నారు. ఈ దేశాల్లో ఎక్కువమంది 30 ఏళ్ల లోపువారే. ఈ కూటమిలో జనాభా పరంగా భారతే అతి పెద్ద దేశం. మొత్తం కామన్వెల్త్ కూటమి దేశాల జనాభాలో సగం భారత్‌లోనే ఉంది. కూటమిలోని 31 దేశాల జనాభా 16 లక్షల కంటే తక్కువే. 2012 దాకా కామన్వెల్త్ కూటమికి ఎలాంటి రాజ్యాంగం లేదు. ఆ తరువాతే ప్రజాస్వామ్యం, లింగ సమానత్వం, శాంతి, భద్రత లాంటి 16 విలువలకు సభ్య దేశాలు కట్టుబడి ఉండాలని తీర్మానించుకున్నాయి. కామన్వెల్త్ సెక్రటేరియట్ లండన్‌లో ఉంది. విద్యారంగం నుంచి పట్టణ ప్రణాళిక వరకూ అనేకరంగాల్లో కామన్వెల్త్ సంస్థలు కృషి చేస్తున్నాయి. కొన్ని సందర్భాల్లో ఆయా దేశాల్లో ఎన్నికలు సక్రమంగా జరిగేలా చూసేందుకు పరిశీలకులు కూడా హాజరవుతుంటారు. అంతర్జాతీయ వ్యవహారాల్లో ఇతర దేశాల మీద ఆ కూటమి చూపే ప్రభావం ఏదీ లేదనే చర్చ ఉంది. సభ్య దేశాల మధ్య వాణిజ్య సంబంధాల కోసం కామన్వెల్త్ చేస్తున్నదేమీ లేదు. ఇందు కోసం అన్ని దేశాలూ ఏదో ఒక ప్రాంతీయ కూటమి లోనో అంతర్జాతీయ కూటమి లోనో భాగస్వాములుగా ఉన్నాయి. కామన్వెల్త్ అనేది రెండేళ్లకోసారి కామన్వెల్త్ దేశాల రాజకీయ అధినేతల సమావేశం, నాలుగేళ్లకోసారి కొన్ని పతకాల కోసం క్రీడలను నిర్వహించే అలంకార ప్రాయమైన సంస్థగా మిగిలిపోతున్నదనే విమర్శలు కూడా లేకపోలేదు. ●

# ప్రజావాక్కు



## కౌలు రైతులను ఆదుకోవాలి

మన దేశంలో లక్షలాది మంది రైతులు తమకెదురుగా ఉన్న పరిస్థితుల వల్ల ఇతరుల భూములను కౌలుకు తీసుకొని సాగు చేస్తున్నారు. వీరే కౌలు రైతులు. కానీ, వ్యవసాయానికి అందుతున్న ప్రభుత్వ సాయం, పంట బీమా, రుణసదుపాయాలు,సబ్సిడీలువంటివి వీరికిచేరడం చాలా కష్టం. వీరి వద్ద భూమి యాజమాన్యం లేకపోవడం వల్ల, అధికారికంగా వీరురైతులుగా గుర్తింపు పొందలేకపోతున్నారు. ఈకారణంగా వ్యవసాయం చేసేందుకు కావలసిన నిధులు, వనరులు లేక తీవ్రంగా నష్టపోతున్నారు. ప్రభుత్వాలువీరిని గుర్తించేవిధంగా ప్రత్యేకవిధానాలనురూపొందించాలి. కౌలురైతుల నమోదు కోసం ప్రత్యేకమైన డేటా బేస్ రూపొందించి, వారికి కౌలు ఒప్పందాల ఆధారంగా గుర్తింపుఇవ్వాలి. అలాగే,ప్రత్యేకపథకాల ద్వారా రుణాలు, పంట బీమా, విత్తనాలు, ఎరువులపై సబ్సిడీలు కల్పించాలి. కౌలు రైతులను వ్యవసాయ వ్యవస్థలో ఒక ముఖ్య భాగంగా గుర్తించి, వారికి సరైన ప్రోత్సాహకాలు అందించినప్పుడే వ్యవసాయ రంగం అభివృద్ధి చెందగలదు.

-సి.హెచ్.ప్రతాప్. శ్రీకాకుళం

## పేదల గురించి ఆలోచించండి

వయసులో ఉన్నవారు ఆరోగ్యంగ ఉన్నవారు పని చేయగల స్థితిలో ఉన్నవారికి డబ్బులివ్వడం తప్పవుతుంది. కాని వృద్ధులు, రోగాలతో బాధపడుతున్నవారు ఏ పని చేయలేని నిస్సహాయ స్థితిలో ఉన్నవారికి డబ్బులివ్వటం తప్పెలా అవుతుంది.కార్పొరేట్ శక్తులకుసాయం చేయడం ఎమ్.పి.ల జీతాలు పెంచటమే కాదు,పాలకులు పేదలగురించి ఆలోచించాలి. అర్హులైన పేదలందరికి పెన్షన్ సౌకర్యం కల్పించాలి.

-మిథునం, హైదరాబాద్

## డబ్బులు ఇప్పించగలరు

గ్రామాలలో కొందరు వ్యక్తులు వికలాంగుల నుండి మహిళల నుండి అప్పులు తీసుకొని తిరిగి డబ్బులు ఇవ్వడంలో ఇబ్బందులకు గురి చేస్తున్నారు. ఉద్యోగాలు ఇప్పిస్తానని లక్షల రూపాయలు వసూలు చేసి తప్పించుకొని తిరుగుతున్న వారి పై స్థానిక పోలీస్ స్టేషన్‌లో కేసులు కూడా నమోదు అయినాయి. ఇలాంటి మోసగాళ్లను 2016 వికలాంగుల హక్కుల చట్టం ప్రకారం 2005 మహిళా హక్కుల చట్టం ప్రకారం కఠినంగా శిక్షి ంచాలి.

-రాపాక రవీందర్, జనగాం

## కుంకీల రాకతో ఏజెన్సీ ప్రజలకు ఊరట

గత రెండు దశాబ్దాలుగా ఆంధ్రప్రదేశ్‌లోని ఏజెన్సీ ప్రాంతాల్లోని పంట పొలాలు, జనావాసాలపై ఏనుగులు చేస్తున్న దాడులతో జరుగుతున్న ప్రాణ, ఆస్తి నష్టాన్ని నివారించే దిశగా కూటమి ప్రభుత్వం తీసుకున్న చర్యలలో భాగంగా కర్ణాటక ప్రభుత్వం అందించిన ఐదు కుంకీ ఏనుగులను ఆంధ్ర రాష్ట్ర ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ స్వయంగా స్వీకరించి తీసుకొని రావడంఅభినందనీయం. రెండురాష్ట్రాల్లో వేర్వేరు రాజకీయ కూటములకు చెందిన ప్రభుత్వాలు ఉన్నప్పటికీ, పర్యావరణ పరిరక్షణ అనేముఖ్యమైన అంశంలో కర్ణాటక రాష్ట్ర ప్రభుత్వం ముందుకురావడం కూడా చాలాహర్షించదగ్గ విషయం.ఈకుంకీల రాకతో ఆంధ్రరాష్ట్రంలోని ఏజెన్సీ ప్రాంతాలు, అటవీసరిహద్దు గ్రామాల ప్రజలకు కొంతఊరట లభించనుంది.

-దాసం వెంకటరెడ్డి, బెంగుళూరు

## భిన్నత్వంలో ఏకత్వం

భారత్ ఆపరేషన్ సింధూర్ పేరిట పహల్గామ్ ఉగ్రదాడులకు ప్రతీకారంగా పాకిస్థాన్ మీద జరిపిన కేవలం నాలుగు రోజుల యుద్ధంకాని యుద్ధంకారణాలు ప్రపంచానికి తెలుసున్నా ప్రత్యేకంగా ముప్పై మూడు దేశాల వారికి విశదంగా, వివరంగా, వినయంగా బోధపరచడానికి మనదేశం అన్ని పార్టీలలోని ప్రముఖులతో ఏడు బృందాలుగా చేసి నెరుపుతున్న రీతి మన దౌత్యనీతికిఘననిదర్శనం.పార్టీలమనోగతాలు వేరైనా అందరికి దేశ క్షేమం కావాలి. దీన్నే భిన్నత్వంలో ఏకత్వం అంటారు. అత్యవసర పరిస్థితుల్లో ఈ ఏకత్వమే మనలను కాపాడేది. మనలను చూసి పాక్ కూడా తమదేశ నాయకులను విదేశాలకు పంపుతుందట. పులిని చూసి నక్క వాత పెట్టుకున్నట్లుంది. పాకిస్థాన్‌ను ఇతర ముస్లిం దేశాలే దరిచేర నివ్వటం లేదు. మనదేశం వలన అనేక రకాల సహకారాలతో బతికి బట్టకట్టిన బంగ్లాదేశ్, తుర్కియే లాంటి కృతఘ్నత లేని దేశాలు తప్ప.

-ఎన్. రామలక్ష్మి, సికింద్రాబాద్

## సీటు బెల్టు ధరించాలి

వాహన ప్రమాదాల కారణంగా ప్రతి మూడు నిమిషాలకు ఒకరు ప్రాణాలు కోల్పోతున్నారు. డ్రైవర్లు, ప్రయాణికులంతా సీటు బెల్టు ధరిస్తే, దురదృష్టవశాత్తు ప్రమాదం సంభవించినా, మూడోవంతు మందిని కాపాడుకునే అవకాశం ఉంటుందని అధ్యయనాలు స్పష్టం చేస్తున్నాయి. కాబట్టి అందరూ సీటు బెల్టు ధరించాలి. ప్రాణాలు దక్కించుకోవాలి.

-మా.శ్రీ.రాజు, పాల్వంచ

మనవి

ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సామాజిక, రాజకీయ విశ్లేషణాత్మక రచనలు పంపగోరు రచయితలు మాకు పంపే వ్యాసాలు ఇతర పత్రికలకు కూడా పంపడం సరైన విధానం కాదు. సహకరిస్తారని ఆశిస్తాం. -ఎడిటర్

(e-mail: editpage@vaartha.com)

## కార్యకర్తలకు అండగా ఉండటం పాపమా

**- కూటమి ధర్మాన్ని పాటించండి - బాలినేనిని విమర్శిస్తే ఊరుకోం**

**ఒంగోలు, ప్రభాతవార్త**



మాజీ మంత్రి బాలినేని శ్రీనివాసరెడ్డి కార్యకర్తలకు అండగా ఉండటం పాపమా అని జనసేన పార్టీ ప్రచార కార్యదర్శి జడా బాలనాగేంద్ర అన్నారు. గత రెండు రోజుల క్రితం స్థానిక ఎమ్మెల్యే దామచర్ల మహానాడులో బాలినేనిపై చేసిన విమర్శలను జడా తీవ్రంగా ఖండించారు. శుక్రవారం జడా మాట్లాడుతూ గెలుపు ఓటములు సహజం అన్నారు. అంతే గాని మా నాయకులు పవన్ కళ్యాణ్ అండ లేకుండా నువ్వు గెలవలేవని ఏద్దేవ చేశారు. మాజీ మంత్రి బాలినేని ఎదో పార్టీలో చేరారని మహానాడులో మాట్లాడటం నీ అహంకారానికి నిదర్శనం అని మండిపడ్డారు. జనసేన పార్టీ అంటే అంత చులకనా అని ఆగ్రహం వ్యక్తం చేశారు. మా పార్టీ కార్యకర్తలు, నాయకులు లేకుండా తమరికి ఇంత మెజార్టీ వచ్చేదా అని ఎమ్మెల్యే దామచర్లను ప్రశ్నించారు. నువ్వు గెలిచినప్పటి నుంచి ఎంతో అవినీతికి పాల్పడ్డావని, నీకంటే అవినీతి పరుడు ఎవ్వరు ఉండరని, అలాగే నువ్వు సొంత సోదరుడిపైనే కేసులు పెట్టించిన ఘనత నీదని అన్నారు. నువ్వు రాజీనామా చేసి స్వతంత్రంగా పోటీ చేసి బాలినేనిపై ఇప్పుడు వచ్చిన మెజార్టీ సాధించు నీ గెలుపు అది వాపో, బలుపో తెలిపోతుందన్నారు. రాష్ట్రంలో ఎక్కడ లేని విధంగా కూటమి ధర్మాన్ని పాటించకుండా ఒంగోలులో వైసీపీ వారికి ఎమ్మెల్యే దామచర్ల పరోక్షంగా అండగా ఉన్నారని విమర్శించారు. ఇదే విషయాన్ని మా అది నాయకత్వం దృష్టికి తీసుకొని వెళ్తామని అన్నారు. ఈ సమావేశంలో డిప్యూటీ మేయర్ వెలనాటి మాధవ రావు, కార్పొరేటర్లు, మలగా రమేష్, జడా వెంకటేష్, కృష్ణలత, ఈదర సురేష్‌బాబు, యానామదల నాగరాజు, పార్టీ నాయకులు మోదుబోయిన సురేషన, వల్లెపు మురళి, శ్రావణి కిషోర్, తన్నీరు నాగేశ్వరరావు, పోగుల మురళి, ఎండేటి రంగారావు, ప్రభాకరరావు తదితరులు పాల్గొన్నారు.

## పిల్లల ఫోస్టర్ కేర్‌కు దరఖాస్తుల ఆహ్వానం

**ఒంగోలు టౌన్, మే 23, ప్రభాతవార్త**

డిసిపియు సంరక్షణలో వున్న పిల్లల ఫోస్టర్ కేర్‌కు ఆసక్తి గల కుటుంబాల నుండి దరఖాస్తులు కోరుతున్నట్లు జిల్లా స్త్రీ, శిశు సంక్షేమ అధికారి హెనా సుజన్ ఒక ప్రకటనలో తెలిపారు. 6 నుంచి 18 సంవత్సరాల లోపు పిల్లల పాక్షిక దత్తత సంబంధించి వివరాలకై రామ్‌నగర్ 3వ లైన్‌లోని స్త్రీ, శిశు సంక్షేమ శాఖ కార్యాలయంలో పొందవచ్చని లేదా జిల్లా బాలల సంరక్షణ అధికారి ఫోన్ నెంబర్స్ 9440814506, 9676404743 సంప్రదించవచ్చని తెలిపారు.

## వైఎస్ఆర్సిపి సమావేశానికి తరలిరావాలి: ఎంపీపీ లంకపోతు అంజిరెడ్డి

**కొత్తపట్నం.మే 23 ప్రభాతవార్త**



వైయస్సార్సీపి ఒంగోలు నియోజకవర్గ విస్తృతస్థాయి సమావేశం ఆదివారం సాయంత్రం ఒంగోలు లోని సాయి ఐటిప ఫంక్షన్ హాల్ నందు, హౌసింగ్ బోర్డ్ ఎదురు, పాత బైపాస్ రోడ్డు ఒంగోలు లో జరుగును. కావున కొత్తపట్నం మండల కమిటీ, మండల అనుబంధ కమిటీ సభ్యులు, జడ్పీటీసీ, ఎంపీటీసీలు, సర్పంచులు, గ్రామ పార్టీ కమిటీలు, గ్రామ యువజన కమిటీలు, మాజీ ఎంపీటీసీలు, మాజీ సర్పంచులు, మాజీ పార్టీ అధ్యక్షులు, పార్టీ పెద్దలు, ముఖ్య నాయకులు హాజరై ఈ కార్యక్రమం విజయవంతం చేయవలసిందిగా కొత్తపట్నం ఎంపీపీ. లంకపోతు అంజిరెడ్డి పిలుపునిచ్చారు.

## జర్నలిస్టుల సంక్షేమానికి ప్రభుత్వం కృషి

**- రాష్ట్ర మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాలవీరాంజనేయ స్వామి**

**- ఎపిడబ్ల్యుజెఎఫ్ జిల్లా నూతన కమిటీ ఎన్నిక**

**ఒంగోలు, ప్రభాతవార్త**



ప్రజాస్వామ్యంలో మీడియా పాత్ర కీలకం అర్హులకు ఇళ్ళ పట్టాలు, అక్రిడిటేషన్లు అంది స్తామని రాష్ట్ర మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి తెలిపారు. శుక్రవారం ఒంగోలులో జరిగిన ఎపిడబ్ల్యుజెఎఫ్ జిల్లా మహాసభకు జిల్లా అధ్యక్షులు గొట్టిపాటి నాగేశ్వరరావు అధ్యక్షత వహించగా ముఖ్యఅతిథిగా మంత్రి పాల్గొని మాట్లాడుతూ జిల్లాలో అర్హులైన జర్నలిస్టులకు ఇళ్ళ స్థలాలు ఇచ్చేందుకు స్థానిక ఎమ్మెల్యేలు సహాయ సహకారాలు అందిస్తున్నారన్నారు. ప్రజాప్రతి నిధులు మందుకొస్తున్నా జర్నలిస్టు సంఘాల లోని అంతర్గత సమస్యలతో అవరోధాలు ఏర్పడుతున్నాయన్నారు. ప్రజలకు అవసరమైన సమాచారాన్ని అందించేందుకు పోటీపడటంతో తప్పులేదని, అసత్య కథనాలు రాయటం మంచి పద్ధతి కాదన్నారు. ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధనరావు మాట్లాడుతూ విలువలతో కూడిన వృత్తి చేసే వ్యక్తులలలో జర్నలిస్టులు ముందు వరుసలో ఉంటారన్నారు. ప్రభుత్వ లోపాలను ఎత్తి చూపటం సరైందే కాని ఇపారిఅన వార్తలు రాయటం మానుకోవాలనారు. అర్హులకు ఇళ్ల స్థలాలు ఇచ్చేందుకు తాను ముందు ఉంటాన న్నారు. కనిగిరి ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ రంగ సంస్థలపై వార్తలు రాసే క్రమంలో ప్రజాప్రతి నిధులను సంప్రదించాలని తాము స్పందించక పోతే కథనాలు రాయవచ్చన్నారు. చీరాల ఎమ్మెల్యే ఎంఎం కొండయ్య మాట్లాడుతూ ప్రభుత్వం ప్రజలకు వారధిగా జర్నలిస్టులు ఉన్నారని, అటువంటి వారి సంక్షేమానికి తాము కృషి చేస్తామన్నారు. గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్‌రెడ్డి మాట్లాడుతూ విలువతో కూడిన జర్నలిజం సమాజానికి అవసరమని, కొందరు జర్నలిస్టులు రాసే కథనాలు ఇబ్బందికరంగా ఉంటున్నాయన్నారు. సంతనూతలపాడు ఎమ్మెల్యే బిఎన్ విజయకుమార్ మాట్లాడుతూ రాజ్యాంగం ద్వారా మీడియాకు ఉన్న హక్కులను కాపాడాల్సి న బాధ్యత అందరిపై ఉందన్నారు. భవిష్యత్తులో జర్నలిస్టులకు ఎలాంటి ఇబ్బందులు వచ్చినా తాను పరిష్కరించేందుకు సిద్ధంగా ఉంటానన్నారు. ఒంగోలు మేయర్ గంగాడ సుజాత మాట్లాడుతూ స్వాతంత్ర్య పోరాటం జరుగుతున్న తీరును ఆనాటి పత్రికలు ప్రజలకు తెలియజేసి ఉత్తేజాన్ని రేకెత్తించాయన్నారు. దర్శి నియోజకవర్గ ఇన్చార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ మాట్లాడుతూ సమాజాన్ని ప్రభావితం చేసేది జర్నలిస్టులని, నీతి నిజాయితీతో వారు వ్యవహరిస్తారన్నారు. ఇటువంటి వారికి అందుబాటులో ఉంటానన్నారు. కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి ఎన్కిమాబు, ఎపిడబ్ల్యుజెఎఫ్ రాష్ట్ర కార్యదర్శులు ఎస్. వెంకట్రావు, జి. ఆంజనేయులు, జనసేన పార్టీ నాయకులు కంది రవిశంకర్, ఎపి కమ్మ సేవా ట్రస్టు రాష్ట్ర అధ్యక్షులు మండవ మురళీకృష్ణ, సీనియర్ పాత్రికేయులు నాతాని బ్రహ్మానందం. కోలా"హరిబాబు, ఆర్. రామకృష్ణ, పొన్నూరు శ్రీనివాసులు, ఎపిడబ్ల్యుజెఫ్ రాష్ట్ర నాయకులు సుధాకర్, మాజీ అధ్యక్షులు సిహెచ్ కాశీ విశ్వనాథ్ ఆర్. రాజశేఖర్, బోయపాటి వెంకటరావు, రాష్ట్ర కార్యదర్శి వి. భక్తవత్సలం, టీవీ9 స్టాఫ్ రిపోర్టర్ ఫైరోజ్ బేగ్, టివి5 స్టాఫర్ జనార్ధన్, ఆంధ్రప్రభ బ్యూరో ఇన్చార్జి పి.పి "ఇన్చార్జి పి. విజయభాస్కర్ రెడ్డి, పి9 ఎమ్ఎ పి. కిరణ్ కుమార్, ఎంసిప అధ్యక్షులు వి నాగేశ్వరరావు, మేకపాటి మాల్యాద్రి, ఎపిడబ్ల్యుజె ఎఫ్ నాయకులు, జిల్లావ్యాప్తంగా జర్నలిస్టులు పాల్గొన్నారు.




### నూతన కమిటీ ఎన్నిక..

జిల్లా అధ్యక్షులుగా షేక్ చిన్న కరిముల్లా, ప్రధాన కార్యదర్శిగా దాసరి సునీల్‌కుమార్, ఉపాధ్యక్షులుగా ఓబులశెట్టి రాధాకృష్ణ, ఉప్పుటూరి రాజశేఖర్, రామ కోటిరెడ్డి, సహాయ కార్యదర్శులుగా రవికుమార్, రాయపాటి సుధాకర్, తలారి శైలజ, కోశాధికారి వేసుపోగు కోటయ్య, జిల్లా కార్యవర్గ సభ్యులుగా ఎస్‌కె జుషీదా, శ్రీనివాసరావు, మహేష్, వెంకటేశ్వరరెడ్డి, యం శ్రీను, ఎం శ్రీహరి, షేక్ కరిముల్లా, బి నాగేశ్వరరావు, ప్రసాద్‌బాబు, సిహెచ్ వాసు, బాబురావులను ఎన్నుకున్నారు.

## ప్రజాసమస్యలపై దృష్టి పెట్టరా -నాగలక్ష్మి ఆగ్రహం

**ఒంగోలు టౌన్, మే 23, ప్రభాతవార్త**



ఫ్యాక్షన్‌రాజకీయాలను తలపించే విధంగా కూటమినేతల వ్యవహారముందని నగర కాంగ్రెస్ అధ్యక్షులు తురకపల్లి నాగలక్ష్మి ఆగ్రహం వ్యక్తం చేశారు. స్థానికంగా ఆమె మీడియాతో మాట్లాడుతూ మాజీమంత్రి జనసేనలో చేరాక తెలుగు తమ్ముళ్లు రెచ్చిపోవడం, ఫ్లెక్సీలు చింపుకోవడం, పరస్పర దూషణలతో అశాంతి నెలకొన్నదన్నారు. ప్రజా సమస్యలను గాలికి వదిలేశారన్న విమర్శలకు భయపడి మిన్నకున్నారని, సమస్యలు పరిష్కరించలేని స్థితిలో జనం దృష్టిని మరల్చేందుకు మరలా రచ్చ మొదలు పెట్టారన్నారు. కూటమి నేతల డ్రామా రాజకీయాలను సహించేది లేదని, టిడ్కో గృహాలు, ఇళ్ల స్థలాల విషయంలో గట్టిగా నిలదీస్తామన్నారు.

# ప్రకాశం



తెలుగు జాతీయ దినపత్రిక వార్త

## అహల్యాబాయ్ విగ్రహ నిర్మాణానికి స్థలం కేటాయించాలి

**- జిల్లా కలెక్టర్‌కు విజయారావు వినతి**

**ఒంగోలు టౌన్, మే 23, ప్రభాతవార్త**



రాజమాత అహల్యాబాయ్ హోల్కర్ విగ్రహ నిర్మాణానికి స్థలం కేటాయించాలని జిల్లా కలెక్టర్‌ను కోరుతూ బిజెపి మహిళా మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి విజయారావు వినతి పత్రాన్ని అందజేశారు. మొఘలుల కాలంలో దేవాలయాల ధ్వంసం తెలిసిందేనని, రాజమాత స్వయంగా పూనుకుని కాశీ దేవస్థానం, సోమ్‌నాథ్ ఆలయాన్ని పునర్నిరి ్మంచి హిందువుల మనోభావాలను కాపాడారన్నారు. ప్రజలను సంరక్షించి దేశ సంస్కృతిని పరిరక్షించిన రాజమాత విగ్రహం జిల్లా కేంద్రంలో నెలకొల్పుటకు అనుమతులు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు.


## జిల్లాలో ఘోరరోడ్డు ప్రమాదం

**- లారీ,కారు ఢీకొని ఆరుగురు దుర్మరణం**

**ఒంగోలు, ప్రభాతవార్త**

కొమరోలు మండలం తాటిచెర్ల మోటు గ్రామ సమీపంలోని అమరావతి అనంతపురం జాతీయ రహదారిపై ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. లారీ, కారు ఢీకొన్న సంఘటనలో ఆరుగురు అక్కడికక్కడే మృతి చెందారు. మరో ఇద్దరు చిన్నారులకు తీవ్ర గాయాలు కావడంతో వారిని 108 వాహనంలో గిద్దలూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మృతులలో ఇద్దరు మహిళలు నలుగురు పురుషులు ఉన్నారు. మృతులు బాపట్ల మండలం స్టువర్టుపురం గ్రామానికి చెందిన వారుగా పోలీసులు గుర్తించారు. మృతులు గజ్జల అంకాలు (40) గజ్జల భవాని (25) గజ్జల నరసింహులు (20) బొచ్చు సన్నీ (30) కర్రెద్దుల దివాకర్ (30) గజ్జల బబ్బులు (30) గజ్జల జనార్ధన్ (30)గా పోలీసులు తెలిపారు. గాయపడ్డ









చిన్నారులలో జీతన్ పరిస్థితి విషమంగా ఉండటగా శిరీష కు తీవ్ర గాయాలయ్యాయి. వీరు ప్రస్తుతం గిద్దలూరు ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. మీరు నంద్యాల జిల్లా డోన్‌లోని బంధువుల ఇంటికి పెళ్లికి వెళ్ళి అక్కడినుండి మహానంది దర్శనం అనంతరం తిరిగి వస్తుండగా రోడ్డు ప్రమాదానికి గురయ్యారు. కారు డ్రైవర్ దివాకర్ నిర్లక్ష్యంగా కారు నడపడం వల్లే రోడ్డు ప్రమాదం జరిగిందని విచారణలో పోలీసులు గుర్తించారు. ప్రమాద స్థలాన్ని డీఎస్పీ నాగరాజు పరిశీలించారు. మృతదేహాలన్నిటిని పోస్టుమార్టం కొరకు గిద్దలూరు ప్రభుత్వాసుపత్రికి తరలించారు. పోలీసులు కేసునమోదు చేసుకుని దర్యాప్తుచేస్తున్నారు.

## ప్రభుత్వ వైద్యసేవలపై ప్రత్యేక దృష్టి సారించాలి

**- జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా**

**ఒంగోలు, ప్రభాతవార్త**



రాష్ట్ర ప్రభుత్వం వైద్య సేవలపై ప్రత్యేక దృష్టి సారించడంతో పాటు, ప్రభుత్వ ఆసుపత్రుల్లో అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనకు చర్యలు చేపడుతున్నట్లు జిల్లా కలెక్టర్ ఏ. తమీమ్ అన్సారియా పేర్కొన్నారు. శుక్రవారం ఉదయం జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా ఒంగోలులోని మాతా శిశు వైద్యశాలను, ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రి(జీజీహెచ్)ని ఆకస్మికంగా సందర్శించి రోగులకు అందిస్తున్న వైద్య సేవలను, చేపడుతున్న మరమ్మత్తు పనులను పరిశీలించారు. తొలుత జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా, మాతా శిశు వైద్యశాలను సందర్శించి, ఆసుపత్రిలోని ఓపీ రిజిస్ట్రేషన్ విధానాన్ని సంబంధిత రిజిస్టర్స్‌ను పరిశీలించారు. జనరల్ ఓపీ వార్డును, ఎన్టీఆర్ వైద్య సేవల కౌంటర్‌ను, ఆపరేషన్ థియేటర్‌ను, ఫోస్ట్ నెటల్ వార్డు, కాన్పుల వార్డు, స్టెరిలైజేషన్ రూమ్‌ను, యాంటినెటల్ వార్డును తదితర విభాగాలను క్షుణ్ణంగా పరిశీలించి ఆసుపత్రిలో రోగులకు అందిస్తున్న వైద్య సేవలు, సౌకర్యాలపై వివరాలు తెలుసుకున్నారు. ఆసుపత్రిలో రోగులకు అందిస్తున్న వైద్య సేవల వివరాలను రోగులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలో చేపడుతున్న మరమ్మత్తు పనులను పరిశీలించి తగు సూచనలు, ఆదేశాలు ఇచ్చారు. ఆసుపత్రికి వచ్చే రోగులకు మెరుగైన వైద్య సేవలతో పాటు నిర్వహణ, పారిశుధ్య ఏర్పాట్లపై వైద్యులు ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ వైద్యులను ఆదేశించారు. అనంతరం జిల్లా కలెక్టర్ జిల్లా ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిని(జీజీహెచ్0 సందర్శించి ఆభా (ఆయుష్మాన్ భారత్ హెల్త్ అకౌంట్) రిజిస్ట్రేషన్ ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలో వివిధ వార్డులను, చేపడుతున్న మరమ్మతు పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఒంగోలులోని మాతా శిశు వైద్యశాలను, ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రి(జీజీహెచ్)ను విజిట్ చేసి చేస్తున్న మరమ్మత్తు పనులను పరిశీలించడం జరిగిందన్నారు. మాతా శిశు వైద్యశాలలో ఎంఎన్‌సీయు యూనిట్ పనులు జరుగుచున్నవని, 10 రోజుల్లో సంబంధిత పనులు పూర్తి చేసి వినియోగంలోకి తీసుకువచ్చేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించడం జరిగిందని తెలిపారు. గ్రామ స్థాయి నుండి ప్రజలకు అవగాహన కల్పించేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశాలు ఇవ్వడం జరిగిందని కలెక్టర్ తెలిపారు. కలెక్టర్ వెంట డీసీహెచ్ఎస్ డాక్టర్ శ్రీనివాస్ నాయక్, మాతా శిశు వైద్యశాల సూపరింటెండెంట్ డాక్టర్ వెంకటరావు, ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రి(జీజీహెచ్) సూపరింటెండెంట్ డాక్టర్ ఏడుకొండలు, సంబంధిత ఆసుపత్రుల వైద్యులు తదితరులు పాల్గొన్నారు.

## సెపక్‌తక్రాలో కాంస్య పతకం

**ఒంగోలు టౌన్, మే 23, ప్రభాతవార్త**




కేంద్రపాలిత ప్రాంతమైన డయ్యూ నందు ఖేలో ఇండియా బీచ్ పోటీలలో సెపక్‌తక్రా ఉమెన్ డబుల్స్ లో ఎపి జట్టు వరుస విజయాలతో కాంస్య పతకం సాధించింది. రాష్ట్ర జట్టు లోని జిల్లా క్రీడాకారిణి శివానిను సెపక్‌తక్రా జిల్లా ఛైర్మన్ డాక్టర్ కృష్ణసాయి, జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు యనమల సురేష్, రవి ప్రసాద్, శిక్షకులు శ్రీనివాసులు అభినందించారు.

## యోగాసనాలతో సిహెచ్‌ఓల నిరసన

**ఒంగోలు టౌన్, మే 23, ప్రభాతవార్త**

సమస్యలు పరిష్కరించాలని ఉద్యమిస్తున్న సిహెచ్‌ఓలు చర్చి సెంటర్‌లో యోగాసనాలతో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఎపిఎంసిఎ రాష్ట్ర ఉపాధ్యక్షులు రాజేష్ మాట్లాడుతూ వేతన పెంపు, ఎఫ్ఆర్ఎస్ రద్దు, ఉద్యోగ భద్రత డిమాండ్లపై 25 రోజులుగా పోరాడుతున్నా ప్రభుత్వంలో చలనం లేదని, యోగా ఆంధ్ర కార్యక్రమానికి మద్దతు తెలుపుతూ ప్రభుత్వాన్ని మరో మారు



# మహానాడు పసుపు సైనికుల అతిపెద్ద పండుగ







**- కడపలో జరిగే మహానాడును విజయవంతం చేద్దాం**

**- జిల్లా మహానాడులో పాల్గొన్న మంత్రులు, ఎమ్మెల్యేలు, టిడిపి శ్రేణులు**

**ఒంగోలు, ప్రభాతవార్త**

మహానాడు ఈ పేరు వింటేనే తెలుగుదేశం పార్టీ నాయకలు... కార్యకర్తలు... అభిమానుల్లో మాటల్లో చెప్పలేని ఆనందం, ఒక పులకింత అని, ఇది పసుపు పండుగ అని ప్రకాశం జిల్లా తెలుగు దేశం అధ్యక్షులు, టూరిజం బోర్డ్ చైర్మన్ డా. నూకసాని బాలాజీ, జిల్లా ఇంచార్జ్ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి, రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రివర్యులు కొండపి శాసన సభ్యులు డోల శ్రీ బాల వీరాంజనేయ స్వామి, తెలుగుదేశం పార్టీరాష్ట్ర ఉపాధ్యక్షుడు ఒంగోలు శాసనసభ్యులు దామచర్ల జనార్ధన్‌రావు, కనిగిరి శాసన సభ్యులు ముక్కు ఉగ్ర నరసింహ రెడ్డి, గిద్దలూరు శాసన సభ్యులు ముత్తముల అశోక్ రెడ్డి, మార్కాపురం శాసన సభ్యులు కందుల నారాయణ రెడ్డి, సంతనూతలపాడు శాసన సభ్యులు బి.ఎన్. విజయ్ కుమార్, ఎర్రగొండపాలెం నియోజకవర్గ టిడిపి ఇంచార్జ్ గూడూరి ఏరిక్షన్ బాబు, దర్శి నియోజకవర్గ టిడిపి ఇంచార్జ్ గొట్టిపాటి లక్ష్మి, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యవసాయ మిషన్ వైస్ చైర్మన్ మార్రెడ్డి శ్రీనివాసులు రెడ్డి, మాజీ ఎమ్మెల్యే నారపుశెట్టి పాపారావు, రాష్ట్ర కమిటీ సభ్యులు, జిల్లా కమిటీ సభ్యులు తదితర నేతలు నొక్కి ఒక్కానించారు. తెలుగుదేశం పార్టీ పసుపు పండగ ఈనెల 27, 28 29 తేదీల్లో కడపలో జరిగే తెలుగుదేశం మహానాడును పెద్ద ఎత్తున విజయవంతం చేయడానికి నియోజకవర్గ వర్గాల వారీగా భారీ ఎత్తున జన సమీకరణ చేయాలంటూ పిలుపునిచ్చారు. ఒంగోలు నగరంలోని బృందవనం ఫంక్షన్ హాల్లో శుక్రవారం ప్రకాశం జిల్లా తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో జిల్లా స్థాయి మహానాడు పెద్ద ఎత్తున తరలివచ్చిన నేతలు, కార్యకర్తల మధ్య కన్నుల పండుగగా జరిగింది. తొలుత ఎన్టీఆర్ విగ్రహానికి నేతలంతా పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సమావేశంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న ప్రకాశం జిల్లా ఇంచార్జ్ మంత్రి దేవాదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి మాట్లాడుతూ గత 40 సంవత్సరాలుగా పేద, బడుగు వర్గాల పక్షాన నిలబడి వారిని అభివృద్ధి బాటలో నడిపించాలని తెలుగుదేశం పార్టీ ఆవిర్భవించిందన్నారు. గత ఐదేళ్లలో ఒక దుష్టుడి పాలనతో రాష్ట్రం అన్ని రకాలుగాను చిన్నాభిన్నమైందని అన్నారు. ఆ దుష్టుడుని ఎదుర్కోవడానికి పార్టీలన్నీ ఏకమై కూటమిగా ఏర్పడి అధికారంలోకి వచ్చామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, యువ మంత్రి లోకేష్ సమక్షంలో రాష్ట్రం గత వైభవాన్ని సాధిస్తుందని అన్నారు. గత రాక్షస పాలనలో వేధింపులకు, అక్రమ కేసులకు గురైన పార్టీ కార్యకర్తలకు పార్టీ నాయకత్వం అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. సభకు అధ్యక్షత వహించిన ప్రకాశం జిల్లా అధ్యక్షులు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ చైర్మన్ డా. నూకసాని బాలాజీ మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ కార్యకర్తల పసుపు పండగ కడపలో జరుగుతుందని ఈ పండక్కి వేలాదిమంది తరలిరావాలని పిలుపునిచ్చారు. గత రాక్షస ప్రభుత్వంలో తెలుగుదేశం నాయకుల పై, కార్యకర్తలపై అక్రమ కేసులు వేధింపులు గురిచేశారని అలాంటి వారికి పార్టీ అండగా నిలుస్తుందన్నారు. మంత్రి డోల బాల వీరాంజనేయ స్వామి మాట్లాడుతూ ధ్వంసమైన రాష్ట్రాన్ని చంద్రబాబు నాయుడు గారు గాడిలో పెట్టేందుకు కృషి చేస్తున్నారని అన్నారు. జగన్ మూడు రాజధానుల విధానాన్ని ప్రజలు వ్యతిరేకించారని, అమరావతి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రాజధాని అని, ప్రధాని నరేంద్రమోడీ చేతుల మీదుగా రాజధాని అభివృద్ధి పనులు ప్రారంభించిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. త్వరలోనే రైతులకు అన్నదాత సుఖీభవ, తల్లికి వందనం అమలు చేయబోతున్నామని అన్నారు. ఒంగోలు ఎమ్మెల్యే, టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు దామచర్ల జనార్ధన రావు మాట్లాడుతూ తెలుగువారి ఆత్మ గౌరవం, విశ్వాసానికి తెలుగుదేశం పార్టీ ప్రతీకని, తెలుగు వారి అభివృద్ధిలో విడదీయరానీ అనుబంధం ఉందన్నారు. మనం అధికారంలోకి వచ్చి సంవత్సరం పూర్తవుతున్న సమయానికి చాలామంది కష్టపడిన నాయకులకు పదవులు లభించాయని, త్వరలో స్థానిక సంస్థల్లోనూ ఇతరత పదవులు వస్తాయని కార్యకర్తలు ఎవరు ఆందోళన చెందవద్దని విజ్ఞప్తి చేశారు. దర్శి ఇంచార్జి డా. గొట్టిపాటి లక్ష్మీ మాట్లాడుతూ తెలుగు వారి ఆత్మ తెలుగువారి పౌరుషాన్ని దేశ విదేశాల్లో తెలియ చెప్పిన ఎన్టీఆర్ కు చెప్పిన భారతరత్న అవార్డు ఇవ్వాల్సిందిగా తీర్మానం చేశారు. కనిగిరి ఎమ్మెల్యే డా. ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి మాట్లాడుతూ నియోజవర్గం నుంచి మహానాడుకు పెద్ద ఎత్తున తరలి వెళ్లాలని కోరారు. తెలుగుదేశం పార్టీ నాయకులను, కార్యకర్తలను అక్రమ కేసులు పెట్టి వేధించారని అలాంటి రాక్షస గణానికి ప్రజలు పెద్ద మెజారిటీతో గుణపాఠం చెప్పారన్నారు. మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి మాట్లాడుతూ 40 సంవత్సరాలుగా పేద బడుగు వర్గాల పక్షాన నిలబడిందని ఇలా నిలబడిన పార్టీ దేశంలో ఏ పార్టీ లేదన్నారు. గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తముల అశోక్ రెడ్డి మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ అంటే స్వర్గీయ ఎన్టీఆర్, నేడు చంద్రబాబు నాయుడు రాష్ట్ర ప్రజల సంక్షేమానికి, అభివృద్ధికి మూల కారకులని అన్నారు. కడపలో జరిగే మహానాడుకు తరలిరావాలని పిలుపునిచ్చారు. వై. పాలెం ఇంచార్జి గూడూరి ఏరిక్షన్ బాబు మాట్లాడుతూ కడపలో జరిగే తెలుగుదేశం పార్టీ మహానాడుకు పార్లమెంట్ స్థాయిలో అన్ని నియోజకవర్గాల నుంచి పెద్ద ఎత్తున పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు వేలాదిగా తరలి రావాలని పిలుపునిచ్చారు. ఎస్. ఎన్. పాడు ఎమ్మెల్యే బి.ఎన్. విజయ కుమార్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత అభివృద్ధి, సంక్షేమ పథకాలుతో నియోజకవర్గంలో సాగుతున్నాయని అన్నారు. ఆయా నియోజకవర్గాల ఎమ్మెల్యేలు, ఇన్‌ఛార్జ్‌లు పలు తీర్మానాలను ప్రవేశపెట్టగా అందరూ ముక్తకంఠంతో ఆమోదించారు. ఈ కార్యక్రమంలో 8 అసెంబ్లీ నియోజకవర్గాల నుంచి పెద్ద ఎత్తున నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, మహిళా కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలి వచ్చారు.

# బ్రాహ్మణ సేవా సంఘం కార్యవర్గ సమావేశం

- అధ్యక్షుని రాజీనామాను ఆమోదించని కార్యవర్గం
- అధ్యక్ష పదవిలో కొనసాగడానికి రంగనాధాచార్యులు సుముఖత
- సంఘ పెద్దలు, కార్యవర్గ సూచనతో తిరిగి అధ్యక్ష బాధ్యతలు స్వీకరణ




**అద్దంకి ,మే 23, ప్రభాతవార్త**

అద్దంకి సీమ బ్రహ్మనసేవా సంఘం అధ్యక్ష పదవికి శ్రీపతి రంగనాధచార్యులు ఇటీవల రాజీనామ చేశారు. శుక్రవారం అద్దంకి సీమ బ్రహ్మణ సేవా సంఘ కార్యవర్గ సమావేశం లక్కరాజు రామయ్య ఎయిడెడ్ పాఠశాలలో జరిగింది. సమావేశంలో అధ్యక్ష పదవికి శ్రీపతి రంగనాధ చార్యులు చేసిన రాజీనామాను కార్యవర్గం ఆమోదించలేదు. ఎట్టకేలకు బ్రహ్మణసేవా సంఘ పెద్దలు, ఆసంఘ కార్యవర్గం శ్రీపతి రంగనాధచార్యులను అధ్యక్ష పదవిలో కొనసాగాలని సూచించారు. ఆమేరకు అధ్యక్ష పదవిలో కొనసాగడానికి రంగనాధచార్యులు సుముఖత వ్యక్తం చేశారు. ఈ నేపద్యంలో అధ్యక్షునిగా బాధ్యతలు స్వీకరించి, కార్యవర్గ సమావేశాన్ని ఆయన అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశంలో రంగనాధచార్యులను ప్రత్యేకంగా అభినందించారు.ఈ కార్యక్రమంలో కార్యదర్శి కారుమంచి వెంకటరమణరావు,కోశాధికారి లక్కరాజువిశ్వమోహన్,గౌరవ అధ్యక్షులు జమ్మలమడక హనుమంతరావు, సహా అధ్యక్షులు వామరాజు వెంకటేశ్వరరావు, ఉపాధ్యక్షులు ఈదర వెంకట శివ ప్రసాద్, కార్యవర్గ సభ్యులు కె.ఎన్‌జి శ్రీనివాస్, పోలూరి హనుమంతరావు, జమ్మలమడక ప్రసాదరావు, ధర్మవరపు వెంకటరత్నం, సాయికుమార్,జిల్లా కన్వీనర్ ఇసుకపల్లి నాగరాజు,కోఆర్డినేటర్ పుట్టంరాజు సాయికుమార్ తదితరులు పాల్గొన్నారు.,

# కడప గడ్డపై ఆపరేషన్ మహానాడు

- కరాచీపై సింధూర్ ఆపరేషన్‌లా వుండాలి
- మహానాడు వేదిక నుండి బత్తుల



**అద్దంకి ,మే 23,ప్రభాతవార్త**

కరాచీపై ఉగ్రవాదుల అంతానికి భారత సైనికులు చేసిన సింధూర్ దాడి ఎలా విజయవంతమైయిందో, కడప గడ్డపై నిర్వహించనున్న మహానాడు కూడ ఆవిధంగానే విజయవంతం కావాలని బాపట్ల జిల్లా తెలుగుదేశం పార్టీ న్యాయ విభాగ అధ్యక్షులు బత్తుల రామకోటయ్య అన్నారు. అద్దంకిలో జరిగిన మినీ మహానాడు సభలో బిఆర్‌కె మాట్లాడుతూ భారత్, పాకిస్తాన్ యుద్ధం జరిగిన నేపద్యంలో టిడిపి మహానాడు జరుపుకోవాల, వద్దా అనే మీమాంసలో టిడిపి అగ్రనాయకత్వం ఉండగా, పాక్‌పై భారత సైనికులు కరాచీలో పాక్ ప్రేరేపిత ఉగ్రస్థావరాలపై విరుచకపడి విజయం సాధించడంతో యావత్ భారత దేశం ఆనందోత్సవాలతో సంబరాలు జరుపుకుంది అని అన్నారు. ఇదే ఉత్సహంతో టిడిపి సైనికులు ఆర్థిక ఉగ్రవాధి అయిన జగన్‌మోహన్‌రెడ్డి జన్మస్థలం కడపలో ఆపరేషన్ మహానాడు సింధూర్‌లా విజయోత్సవంగా విజయవంతం చేయాలని బిఆర్‌కె అన్నారు. ఈనెల 27,28,29 తేదిలలో కడపలో జరగనున్న మహానాడు ఎందుకు నిర్వహిస్తూన్నామంటే వ్యవస్థాపక అధ్యక్షులు ఎన్టీరామారావు పుట్టిన రోజు మే 29న అన్నగారి జయంతి కానుకగా పర్వదినంగా తెలుగువారందరూ గుర్తుచేసుకోవడానికే అని ఆయన అన్నారు. ఎన్టీఆర్ రాజ్యాధికారంతో తాడిత, పీడిత ప్రజలను, బలహీన వర్గాలను, జ్యోతిరావుపూలే సిద్దాంతాలతో, అంబేద్కర్ ఆశాలకు అనుగుణంగా రాజ్యాధికారంలో మొట్టమొదటి సారిగా భాగస్వాములను చేసిన ఘనత అన్న నందమూరి తారక రామారావుకే దక్కుతుందని ఆయన జన్మదినాన్ని మహానాడుగా జరుపుకోవడం బలహీన వర్గాలకు పర్వదినమని బిఆర్‌కె పేర్కొన్నారు.

## ప్రకాశం జిల్లాలో రోడ్డు ప్రమాదంపై మంత్రి గొట్టిపాటి దిగ్భ్రాంతి

- మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి
- క్షతగాత్రులకు మెరుగైన వైద్యసేవలు అందించాలి - మంత్రి గొట్టిపాటి



**అద్దంకి ,మే 23, ప్రభాతవార్త**

ప్రకాశం జిల్లా కొమరోలు మండలం తాటిచెర్ల మోటు గ్రామ సమీపంలో అమరావతి, అనంతపురం జాతీయ రహదారిపై జరిగిన రోడ్డు ప్రమాదంలో ఆరుగురు మృతిచెందారు. మరో ఇద్దరు చిన్నారులకు తీవ్రగాయాలు అయ్యాయి. ఈ సంఘటనపై రాష్ట్ర విద్యుత్‌శాఖమంత్రి గొట్టిపాటి రవికుమార్ తీవ్ర దిగ్భ్రాంతి చెందారు. మృతుల కుటుంబాలకు మంత్రి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.ఈ ప్రమాదంలో గాయపడిన వారికి మెరుగైన వైద్యసేవలు అందించాలని జిల్లా అధికార యంత్రాంగాన్ని మంత్రి గొట్టిపాటి రవికుమార్ ఆదేశించారు. ప్రమాదంపై జిల్లా ఎస్పీ, ఇతర అధికారులతో మంత్రి గొట్టిపాటి రవికుమార్ మాట్లాడారు.

# విద్యుత్ శాఖ మంత్రి ఇలాఖాలో

- విద్యుత్ శాఖ సిబ్బంది పనితీరు 'శభాష్'
- సమస్యను గుర్తించిన గంట వ్యవధిలోనే శాశ్వత పరిష్కారం




**సంతమాగులూరు, మే 23, ప్రభాతవార్త**

అద్దంకి నియోజకవర్గం అంటే ప్రస్తుత రాష్ట్ర విద్యుత్ శాఖా మంత్రి గొట్టిపాటి రవికుమార్ ప్రాతినిధ్యం వహిస్తున్న నియోజకవర్గం . ఈ నియోజకవర్గంలో విద్యుత్ శాఖ సిబ్బంది సమస్యలను గుర్తించిన గంటల్లోనే వాటికి శాశ్వత పరిష్కారం చూపుతూ ప్రజల మన్ననలు పొందుతూ విద్యుత్ శాఖ సిబ్బంది పనితీరు 'శభాష్' అనిపించుకుంటున్నారు.మండల కేంద్రమైన సంతమాగులూరు లో శుక్రవారం చోటు చేసుకున్న సమస్య పరిష్కారమే ఇందుకు నిదర్శనంగా చెప్పవచ్చు.సంతమాగులూరు సబ్ స్టేషన్ నుండి లక్ష్మీపురం వెళ్ళే 11 కేవీ ఫీడర్‌లో తీగలు 5 అడుగుల లోతులో వేలాడుతున్నట్లు స్థానికుల ద్వారా తెలుసుకున్న సంతమాగులూరు ఏఈ దీపక్ రెడ్డి ఆ సమస్య తీవ్రతను తక్షణమే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకు వెళ్ళారు. అద్దంకి ఈఈ మస్తాన్‌రావు, మార్టూరు ఏడీఈ సురేంద్రబాబు లు కూడా ఆ ప్రమాదక సమస్యను తీవ్రంగా పరిగణించి గంట వ్యవధిలో పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవడంతో కేవలం గంటవ్యవధిలోనే అత్యంత ప్రమాదకరసమస్యకు శాస్వత పరిష్కారం చూపారు.సంతమాగులూరు నుండి లక్ష్మీపురం వెళ్ళే 11 కేవీ ఫీడర్ లైన్లో గుంటూరు - కర్నూలు రహదారి ప్రక్కన సర్వేనంబర్ 171/1ఏలో ఇటీవల రియల్ ఎస్టేట్ వ్యాపారులు రెండు ఎకరాల విస్తీర్ణంలో రమారమి 7 అడుగుల మేర ఎత్తు మట్టి తోలారు. దశాబ్దాల క్రితం వేసిన ఫీడర్ లైన్లు కావడంతో మట్టి తోలిన ప్రాంతంలో విద్యుత్ తీగలు 5 అడుగులలో వేలాడుతూ ప్రమాదకరంగా ఉన్నాయి. అయితే ఈ సమస్య అధికారుల దృష్టికి చేరలేదు. ఈనేపద్యంలో శుక్రవారం పశువుల కాపరికి విద్యుత్ తీగ తగలడం అతను స్పృమతప్పి పడిపోవడం జరిగింది. ఎటువంటి ప్రాణాపాయం లేకపోయినా ఈ ఘటనతో స్థానికులు అక్కడ ఉన్న ప్రమాదకర పరిస్తితిని ఫోటోలు తీసి సంతమాగులూరు ఏఈ దీపక్ రెడ్డికి తెలియజేశారు. సమస్యను తీవ్రంగా పరిగణించిన ఏఈ దీపక్ రెడ్డి వెంటనే ఉన్నతాధికారులకు వివరించి వారి అనుమతితీసుకుని పరిష్కార చర్యలు చేపట్టారు. మద్యాహ్నం 3.0 గంటలకు సమస్య తెలెసుకున్న ఏఈ దీపక్ రెడ్డి ఆ శాఖ ఉన్నతాధికారులు 4.0 గంటలలోపే తీగలు వేలాడుతున్న ప్రదేశంలో 9.5 మీటర్ల ఎత్తుగల స్తంబం పాతి 9.0 మీటర్ల ఎత్తులో స్తంబానికి క్రాసారాలు బిగించడం విద్యుత్ తీగలు కొత్త స్తంబం కుమార్చి సమస్యకు కేవలం గంట వ్యవధిలోనే శాస్యత పరిష్కారం చూపి విద్యుత్ శాఖా మంత్రి గొట్టిపాటి రవికుమార్ ఇలాఖాలో విద్యుత్ శాఖ సిబ్బంది పనితీరు 'శభాష్' అనిపించకున్నారు.

## ఏపీడబ్ల్యూజేఎఫ్ మహాసభలకు తరలివెళ్లిన జర్నలిస్టు నాయకులు



**కొనకనమిట్ల, మే23, ప్రభాతవార్త**

ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్ యూనియన్ ఒంగోలులో జరిగిన ఆరవ మహాసభకు పొదిలి, కొనకనమిట్ల మండలాల జర్నలిస్టు నాయకులు శుక్రవారం వాహనాలలో తరలి వెళ్లారు. తరలి వెళ్లిన వారిలో పొదిలి, కొనకనమిట్ల మండలాల జర్నలిస్టులు ముల్ల హాసన్ వలి, ఎస్‌కే అహ్మాద్,ఓ.రాధాకృష్ణ,రామకోటిరెడ్డి, పీవీ కొండయ్య, వై.రాజశేఖర్‌రెడ్డి, పి.బాలనర్సయ్య, ఎం.శ్రీధర్‌రెడ్డి, పి.చిన్న తదితరులు ఉన్నారు.

## నియోజకవర్గంలోని మీడియా మిత్రులకు అన్ని విధాలుగా అండగా ఉంటా

- ఎమ్మెల్యే మద్దులూరి మాలకొండయ్య



**నాగులుప్పలపాడు, మే23, ప్రభాతవార్త**

ఒంగోలులోని డీమార్ట్ పక్కన ఎంఎస్ కళ్యాణ మండపంలో శుక్రవారం ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్ 6వ మహాసభకు హాజరైన ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలోని విలేకర్లందరికి అన్ని విధాలుగా అండగా ఉంటానని అన్నారు.ఈ కార్యక్రమంలో మంత్రిడోలా బాల వీరాంజనేయస్వామి, ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్, కనిగిరి ఎమ్మెల్యే ఉగ్ర నరసింహారెడ్డి, గిద్దలూరు ఎమ్మెల్యే అశోక్‌రెడ్డి,దర్శి తెలుగుదేశం పార్టీ ఇన్‌ఛార్జీ గొట్టిపాటి లక్ష్మీ, టూరిజం డవలప్‌మెంట్ ఛైర్మన్ బాలాజీ, రియాజ్ తదితరులు పాల్గొన్నారు.

## ఏపీడబ్ల్యూజేఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులుగా రాజశేఖర్



**నాగులుప్పలపాడు, మే23, ప్రభాతవార్త**

ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ జిల్లా ఉపాధ్యక్షులుగా నాగులుప్పలపాడు మండలం వార్త విలేకరి ఉప్పుటూరి రాజశేఖర్ ఎన్నికయ్యారు. శుక్రవారం ఒంగోలులో ఎంఎస్ ఫంక్షన్ హాల్‌లో 6వ జిల్లా మహాసభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ యూనియన్ జిల్లా నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అందులో భాగంగానే రాజశేఖర్ ఉపాధ్యక్షులుగా ఎన్నుకున్నారు. ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్ జిల్లా కమిటీ రాజశేఖర్ ఉపాధ్యక్షులుగా నాగులుప్పలపాడుకు రావడం పట్ల మండలంలోని వివిధ పత్రికల్లో పని చేస్తున్న జర్నలిస్టు మిత్రులందరూ శుభాకాంక్షలు తెలిపారు.

## 25న పొదిలిలో జేవీవీ జిల్లా కమిటీ విస్తృత స్థాయి సమావేశం

**కొనకనమిట్ల, మే23, ప్రభాతవార్త**

పొదిలి ఎన్జీవో హోమ్‌లో ఈనెల 25న ఉదయం 10గంటలకు ఎన్జీవో హోమ్(గవర్నమెంట్ గర్ల్స్ హైస్కూల్ పక్కన) జనవిజ్ఞాన వేదిక జిల్లాస్థాయి విస్తృత స్థాయి సమావేశం జరుగుతుందని జేవీవీ జిల్లా ఉపాధ్యక్షులు దాసరి గురుస్వామి, కార్యదర్శి దేవా ప్రసాద్ తెలిపారు. గత కార్యక్రమాలపై చర్చ, రాష్ట్ర కమిటీ నిర్ణయాలు, భవిష్యత్ కార్యక్రమాలు, ఆర్థికంపై సమీక్షించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమానికి ప్రతి ఒక్క సభ్యులు వచ్చి విజయవంతం చేయాలని కోరారు.

## నియోజకవర్గంలోని మీడియా మిత్రులకు అన్నివిధాలా అండగా ఉంటా

- ఎమ్మెల్యే ముత్తుముల అశోక్‌రెడ్డి



**గిద్దలూరు, మే 23, ప్రభాతవార్త**

గిద్దలూరు నియోజకవర్గంలోని మీడియా మిత్రులందరికీ అన్ని విధాలుగా అండగా ఉంటానని ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి అన్నారు. ఒంగోలులోని డీమార్ట్ ప్రక్కన ఎంఎస్ కళ్యాణ మండపంలో శుక్రవారం ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ (ఏపిడబ్ల్యుజేఎఫ్) 6వ మహాసభకు ఆయన ముఖ్య అతిధిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలోని విలేకరులందరికీ అండగా ఉంటానని ఎటువంటి సహాయం కావాలన్నా తనని సంప్రదించవచ్చునని ఆయన తెలిపారు. ఆయన వెంట పలువురు నాయకులు, మీడియా మిత్రులు, సమావేశంలో పాల్గొన్నారు.

# లారీ, కారు ఢీకొని ఆరుగురు దుర్మరణం





**గిద్దలూరు (కొమరోలు) మే 23, ప్రభాతవార్త**

లారీ, కారు ఢీకొని ఆరుగురు దుర్మరణం చెందిన సంఘటన కొమరోలు మండలం తాటిచెర్ల సమీపంలోని పెట్రోల్ బంకు వద్ద శుక్రవారం జరిగింది. బాపట్ల జిల్లా స్టువర్టుపురంకు చెందిన కొందరు వ్యక్తులు నంద్యాల జిల్లా మహానంది వెళ్లి దైవ దర్శనం చేసుకొని తిరిగి బాపట్లకు వెళ్తుండగా తాటిచెర్ల మోటు జంక్షన్‌లో లారీ ఎదురుగా వస్తే ప్రమాదవశాత్తు లారీ, కారు ఢీకొన్నాయి. దీంతో కారులో ప్రయాణిసునతన్న 6మంది మతిచెందారు. సమాచారం అందుకున్న మార్కాపురం డిఎస్‌పి నాగరాజు కంభం, గిద్దలూరు సిఐలు సురేష్, మల్లిఖార్జున, కొమరోలు ఎస్సై నాగరాజులు సంఘటనా స్థలానికి చేరుకొని ప్రమాదానికి గల కారణాలను అడిగి తెలుసుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. కొమరోలు మండలం తాటిచెర్ల గ్రామ సమీపంలోని అమరావతి అనంతపురం జాతీయ రహదారిపై లారీ, కారు ఢీకొని జరిగిన రోడ్డు ప్రమాదంలో ఆరుగురు అక్కడికక్కడే మృతిచెందగా మరో ఇద్దరు చిన్నారులకు తీవ్రగాయాలు కావడంతో వారిని 108 వాహనంలో గిద్దలూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మృతులలో ఇద్దరు మహిళలు, నలుగురు పురుషులు ఉన్నారు. మృతులు బాపట్ల మండలం స్టువర్టుపురం గ్రామానికి చెందిన వారుగా పోలీసులు గుర్తించారు. మృతులు గజ్జల అంకాలు (40), గజ్జల భవాని (25), గజ్జల నరసింహులు (20), బొచ్చు సన్నీ (30), కర్రెద్దుల దివాకర్ (30), గజ్జల బబ్బులు (30) గజ్జల జనార్ధన్ (30)గా పోలీసులు తెలిపారు. గాయపడ్డ చిన్నారులలో జీతన్ పరిస్థితి విషమంగా ఉండగా శిరీషకు తీవ్రగాయాలయ్యాయి. వీరు ప్రస్తుతం గిద్దలూరు ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. వ్యక్తిగత పనులపై మీరు నంద్యాల జిల్లా డోన్‌కు వెళ్లి వస్తుండగా రోడ్డు ప్రమాదానికి గురయ్యారు. కారు డ్రైవర్ దివాకర్ నిర్లక్ష్యంగా కారు నడపడం వలనే రోడ్డు ప్రమాదం జరిగిందని విచారణలో పోలీసులు గుర్తించారు. ప్రమాదస్థలాన్ని డిఎస్పి నాగరాజు పరిశీలించారు. మృతదేహాలన్నింటినీ పోస్టుమార్టం కొరకు గిద్దలూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

## ఎమ్మెల్యే కార్యాలయంలో ప్రజాదర్బార్‌కు 40 అర్జీలు

**సంతనూతలపాడు, మే23, ప్రభాతవార్త**

ఒంగోలులోని సంతనూతలపాడు శాసనసభ్యులు బీఎన్ విజయ్ కుమార్ కార్యాలయంలో శుక్రవారం జరిగిన ప్రజా దర్బార్‌కు 40 అర్జీలు వచ్చినవి. సంతనూతలపాడు, చీమకుర్తి, మద్దిపాడు, నాగులుప్పల పాడు మండలాల ప్రజలు తమతమ సమస్యలకు సంబంధించి ఎమ్మెల్యే విజయ్‌కుమార్‌కు వివరించి అనంతరం అర్జీలను అందజేశారు. వీటిని ఆయా మండలాల అధికారుల కు పంపించి పరిష్కారానికి ఈ మేరకు చర్యలు తీసుకోవాలని సంతనూతలపాడు శాసనసభ్యులు బీఎన్ విజయ్‌కుమార్ ఈ సందర్భంగా పేర్కొన్నారు.



## చదువుల తల్లికి సత్కారం.. ప్రతిభకు అడ్డురాని పేదరికం..




**మార్కాపురం రూరల్, మే 23, ప్రభాతవార్త**

సంపన్న కుటుంబం కాదు అయినా చదువుల తల్లి మెచ్చిన చిట్టితల్లి పేరు బొప్పరాజు సాత్విక. తల్లిదండ్రులు బొప్పరాజు కొండయ్య, కాశి వెంకటలక్ష్మీ స్వగ్రామం తర్లుపాడు మండలం సీతానాగులవరం గ్రామం. చాలిచాలని సంపాదన. ఇటీవల విడుదల చేసిన పదవతరగతి ఫలితాలలో 591/600 మార్కులు సాధించిన బొప్పరాజు సాత్విక. ఆర్థిక పరిస్థితుల దృష్ట్యా ఈమె విద్యాభ్యాసం ప్రభుత్వ పాఠశాలలోనే కొనసాగింది. 6 నుంచి 10వ తరగతి వరకు ప్రభుత్వ మోడల్ స్కూల్ మిట్టమీదిపల్లెలో చదివింది. మేనెల మొదటి వారంలో వచ్చిన 10వ తరగతి ఫలితాలలో సాత్విక కనబరచిన అసాధారణ ప్రతిభకు గుర్తుగా ఆంధ్రప్రదేశ్ విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ షైనింగ్ స్టార్స్ ప్రోగ్రాంలో భాగంగా విజయవాడ నందు మే 20న సన్మానించడం జరిగింది. అత్యుత్తమ ప్రతిభ కనబరచిన సాత్వికకు ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయులు చందలూరి శ్రీనివాసులు, దేవలుటి శంకర్, లక్ష్మీనారాయణ, కృష్ణమూర్తి తదితరులు ప్రత్యేక అభినందనలు తెలిపారు.

## పొలంలో విద్యుత్ తీగలు తగిలి 19 గేదెలు మృతి

- ప్రభుత్వం నుండి నష్టపరిహారం ఇప్పిస్తా.. అండగా నేనుంటా..
- ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి




**మార్కాపురం రూరల్, మే 23, ప్రభాతవార్త**

మార్కాపురం మండలం చింతకుంట గ్రామ పరిధిలోని రామిరెడ్డి కాలనీ నందు పొలంలో విద్యుత్ తీగలు తెగిపడటంతో విద్యుత్ తీగలు తగిలి 19 గేదెలు మృతిచెందిన సంఘటన చోటుచేసుకుంది. విషయం తెలుసుకున్న మార్కాపురం శాసనసభ్యులు కందుల నారాయణ రెడ్డి శుక్రవారం ప్రమాదం జరిగిన ప్రదేశానికి వెళ్ళి రైతులను ఓదార్చారు. బాధితులు శాసనసభ్యులు కందుల నారాయణ రెడ్డిని పట్టుకుని మా కుటుంబం రోడ్డుమీద పడిందని, మాకు దిక్కెవరు అని విలపించడం, రోదించడం చూసి స్పందించిన ఎమ్మెల్యే కందుల నారాయణ రెడ్డి వారిని ఓదారుస్తూ ప్రభుత్వం తరపున నష్టపరిహారం కచ్చితంగా వచ్చేలా చేస్తానని అధైర్య పడొద్దని బాధితులకు హామీ ఇచ్చారు. అప్పటికప్పుడే రెవెన్యూ అధికారులతో మాట్లాడారు.

## అంబచెరువు అభివృద్ధికి ప్రభుత్వానికి ప్రతిపాదనలు

- ఇరిగేషన్ శాఖ డిఈ ఈ రామారావు





**రాచర్ల, మే 23, ప్రభాతవార్త**

మండలంలోని జేపిచెరువు అంబచెరువు అభివృద్ధికి ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపినట్లు గిద్దలూరు ఇరిగేషన్‌శాఖ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రామారావు తెలిపారు. శుక్రవారం ఆయన అంబచెరువును సందర్శించి చెరువు మరియు తూము స్థితిగతులను పరిశీలించారు. తూము వలన ఏర్పడ్డ సమస్యలు, తద్వారా రైతులకు జరిగే నష్టాలను ఆయన రైతుల నుండి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చెరువు అభివృద్ధితోపాటు తూము వలన సజావుగా నీరు సరఫరా అయ్యే విధంగా తగు చర్యలు తీసుకుంటున్నామని అందుకు ప్రతిపాదనలు సిద్ధం చేసి ప్రభుత్వానికి పంపుతున్నామని అన్నారు. ప్రభుత్వ అనుమతితో తూము అభివృద్ధి పనులు చేపడతామని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ సుధాకర్ రావు, వర్క్ ఇన్‌స్పెక్టర్ శేఖర్, నీటిసంఘం అధ్యక్షుడు పెద్ద జమలయ్య, ఆయకట్టుదారులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.


## బహిరంగ ప్రదేశాల్లో ధూమపానం తాగిన ఇరువురికి జరిమానా



**గిద్దలూరు, మే 23,ప్రభాతవార్త**

గిద్దలూరు నగర పంచాయితీ పరిధిలో బహిరంగ ప్రదేశాలలో ధూమపానం తాగుతున్న ఇరువురికి జరిమానా విధించినట్లు గురువారం గిద్దలూరు అర్బన్ సిఐ సురేష్ తెలిపారు. ఒకొక్కరికి రూ.100 చొప్పున జరిమానా విధించడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బహిరంగ ప్రదేశాలలో మద్యం, ధూమపానం తాగటం నేరమని కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. సమాజ శ్రేయస్సు కోసం ప్రతిఒక్కరు బాధ్యతగా వ్యవహరించాలని తోటివారిని ఇబ్బందులకు గురిచేసేలా వ్యవహరించరాదని ఆయన సూచించారు.

హెలిప్యాడ్ స్థలాన్ని పరిశీలిస్తున్న తలశిల, బూచేపల్లి, అన్నా, ఉడుముల, నాయకులు



**కొనకనమిట్ల, మే 23, ప్రభాతవార్త**

పొగాకు గిట్టుబాటు ధర కల్పించాలని కోరుతూ ఈనెల 28వ తేదీన మాజీ ముఖ్యమంత్రి, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షులు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పొదిలి పట్టణానికి విచ్చేయుచున్న సందర్భంగా హెలిప్యాడ్ స్థలాన్ని ఫ్రోగ్రాం కోఆర్డినేటర్ శాసనమండలి సభ్యులు తలశీల రఘురాం, జిల్లా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, దర్శి శాసనసభ్యులు బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి, గిద్దలూరు మాజీ ఎమ్మెల్యే, మార్కాపురం నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ సమన్వయకర్త అన్నా రాంబాబు, కంభం మాజీ ఎమ్మెల్యేలు ఉడుముల శ్రీనివాసరెడ్డిలు శుక్రవారం పరిశీలించారు. వీరితో పాటు ఒంగోలు నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ సమన్వయకర్త చుండూరి రవి,జిల్లా మాజీ పీడీసీసీ బ్యాంకుఛైర్మన్ వైఎం ప్రసాద్‌రెడ్డి(బన్నీ), స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మాజీ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పర్యటన




**కొనకనమిట్ల, మే23, ప్రభాతవార్త**

పొదిలికి విచ్చేస్తున్న మాజీ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పర్యటనను విజయవంతం చేయాలని మండల వైసీపీ కన్వీనర్ మోర శంకర్‌రెడ్డి కోరారు. పర్యటన విజయవంతం కోరుతూ పొదిలి వివేకానంద కళాశాలలో వైసీపీ నాయకులు, కార్యకర్తలకు శనివారం ఉదయం 9.30గంటలకు సమావేశం జరుగుతుందని, ఈ సమావేశానికి నాయకులు, కార్యకర్తలు, పార్టీ ఎంపీటీసీలు, సర్పంచ్‌లు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు. సమావేశానికి మార్కాపురం నియోజకవర్గం ఇన్‌ఛార్జీ అన్నా వెంకట రాంబాబు, మాజీ ఎమ్మెల్యే ఉడుముల శ్రీనివాసులురెడ్డిలు హాజరవుతారన్నారు.

## తల్లిదండ్రుల మధ్య తరచు జరుగుతున్న గొడవ మధ్యలో దూరిన కొడుకును పొడిచి చంపిన తండ్రి







**యర్రగొండపాలెం రూరల్, మే 23, ప్రభాతవార్త**

యర్రగొండపాలెం పట్టణంలో దారుణం జరిగింది. ఓ తండ్రి కత్తితో కన్న కొడుకును కడతేర్చాడు. ఈ ఘటన శుక్రవారం ఉదయం యర్రగొండపాలెం దాపు కొత్తపల్లె గ్రామ శివారులో చోటుచేసుకుంది. తండ్రి బుజ్జి అలియాజ్ లక్ష్మీనారాయణ కొడుకు కాశీవిశ్వనాథ్‌ను పొడిచి చంపేశాడు. తల్లిదండ్రుల మధ్య తరచు గొడవ పడుతుండేవారు. దీంతో వారి కుమారులు ఇరువురు తల్లిదండ్రులకు సర్దిజెబుతుండేవారు. శుక్రవారం కూడా భార్యభర్తల మధ్య గొడవ జరిగినట్లు అక్కడివారు చెబుతున్నారు. తరచు జరిగే గొడవలు చూస్తు తట్టుకోలేని కుమారులు తల్లిదండ్రులకు సర్దిచెబుతు తండ్రిని దండించేవారు. ఇటీవల తండ్రి ఇంట్లో ప్రతి విషయంలో రాద్ధాంతం చేస్తూ ఉండటంతో తట్టుకోలేని చిన్న కుమారుడు తండ్రికి ఎదురు తిరగడం కూడా జరిగిందని తెలుస్తుంది. శుక్రవారం ఉదయం గొడవ పెద్దది కావడంతో కొడుకు కాశీవిశ్వనాథ్ మధ్యలో దూరి తండ్రికి సర్దిచెప్పే ప్రయత్నం చేశాడు. దీంతో కోపాన్ని ఆపుకోలేక తండ్రి లక్ష్మీనారాయణ కన్న కొడుకు అని చూడకుండా క్షణికావేశంలో కత్తితో కొడుకును పొడిచి చంపి ఇంటినుంచి పరారయ్యాడు. విషయం తెలుసుకున్న బంధువులు తీవ్రంగా గాయపడిన కొడుకు కాశీవిశ్వనాథ్‌ను 108 ద్వారా యర్రగొండపాలెం ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. అప్పటికే కాశీవిశ్వనాథ్ మృతిచెందినట్లు డాక్టర్లు చెప్పడంతో



గ్రామంలో విషాధఛాయలు అలుముకున్నాయి. పరారీలో తండ్రి లక్ష్మీనారాయణ ఉండటంతో ఎస్సై చౌడయ్య ఘటనా స్థలానికి చేరుకొని పరిసరాలను పరిశీలించారు. బంధువులతో ఘటన తీరును వారి నుంచి వివరాలను తెలుసుకున్నారు. కేసు నమోదు చేసుకొని అతనికోసం గాలిస్తున్నట్లు తెలిపారు.

## శ్రీపొట్టి శ్రీరాములు డిగ్రీ కళాశాలలో జాబ్ మేళా



**దర్శి, మే23, ప్రభాతవార్త**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ, జిల్లా ఉపాధి కార్యాలయం సంయుక్త ఆధ్వర్యంలో దర్శి పట్టణంలోని శ్రీ పొట్టిశ్రీరాములు డిగ్రీ కళాశాల నందు 11 కంపెనీలతో జాబ్ మేళా నిర్వహించడం జరిగింది. ఈ జాబ్ మేళా కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా జిల్లా నైపుణ్య అభివృద్ధి అధికారి జే. రవితేజ యాదవ్ పాల్గొన్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నిరుద్యోగ యువత కోసం జాబ్ మేళాలు, స్కిల్ డవలప్‌మెంట్ ట్రైనింగ్‌లు విస్తృతంగా నిర్వహిస్తుంది. వాటిని నిరుద్యోగ యువత సద్వినియోగపరుచుకోవాలన్నారు. ఈ జాబ్ మేళా కార్యక్రమంలో సుమారు 107 మంది నిరుద్యోగ యువత హాజరవగా 56 మంది వివిధ కంపెనీలకు సెలెక్ట్ అయ్యారు. ఈ జాబ్ మేళా కార్యక్రమంలో నారాయణ, ప్రిన్సిపాల్ పొట్టి శ్రీరాములు డిగ్రీ కళాశాల, షేక్ భాషా, ప్లేస్‌మెంట్ ఆఫీస్ డి.రమేష్‌బాబు, యంగ్ ప్రొఫెషనల్ ఎంప్లాయిమెంట్ ఎక్స్ఛేంజ్ ఏపీఎస్ఎస్‌డీసీ, కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.

## మినీ మహానాడులో పలు తీర్మానాలను ప్రస్తావించిన గొట్టిపాటి లక్ష్మీ



**దర్శి, మే23, ప్రభాతవార్త**

ఒంగోలులో జరిగిన మినీ మహానాడు సభ వేదికపై దర్శి మినీ మహానాడులో చేసిన తీర్మానాలను దర్శి నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి జిల్లా మహానాడులో ప్రవేశపెట్టిన తీర్మానాలు. దర్శి నియోజకవర్గ అభివృద్ధి గురించి దర్శిలో పెండింగ్లో ఉన్న డ్రైవింగ్ స్కూల్ నిర్మాణానికి నిధులు మంజూరు చేయాల్సిందిగా తీర్మానించారు. ఎన్ఏపీ చెరువును ఆధునీకరణ చేయుటకు నిధులు మంజూరు చేయాలని, దొనకొండ ఇండస్ట్రియల్ పార్కు త్వరితగతిన ఏర్పాటు చేయుటకు నిధులు మంజూరు చేసి నియోజకవర్గంలో ప్రజలకు ఉపాధి కల్పించాల్సిందిగా తీర్మానించారు. దొనకొండ ప్రాంతాన్ని పారిశ్రామిక ప్రాంతంగా చేయాలని, దొనకొండలో ఉపాధి అవకాశాలు కల్పించి వలసలు లేని ప్రాంతంగా తీర్చిదిద్దాలని, దొనకొండ, కురిచేడు మండలాలను కరువు మండలాలుగా ప్రత్యేక ప్యాకేజీ కేటాయించాలని తీర్మానించారు. దర్శి పట్టణంలో ఉన్న డిగ్రీ కాలేజీకి అవసరమైన పక్కా భవనాల నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని, బేరని బర్లి పొగాకు గిట్టుబాటు ధర కల్పించాలని, ముండ్లమూరు, తాళ్లూరు మండలాలలో సాగు చేస్తున్న పంటలకి మార్కెట్ కల్పించాలని, ముండ్లమూరు మండలం తాల్లూరు మండలంలో పది వేల ఎకరాల సాగునీరుకి, తాగునీటికి లిఫ్ట్ ఇరిగేషన్ ఒకటి తీర్మానంగా ప్రవేశపెట్టడం జరిగింది. ఈ తీర్మానాలన్నింటిని బలపరిచిన మాజీ ఎమ్మెల్యే నారపుశెట్టి పాపారావు.

## నూతన అధ్యక్షులుకి అభినందనలు తెలిపిన టీడీపీ నాయకులు



**దర్శి, మే23, ప్రభాతవార్త**

దర్శి మండలం టీడీపీ అధ్యక్షుడుగా మారెళ్ళ వెంకటేశ్వర్లు, దర్శి టౌన్ పార్టీ అధ్యక్షులుగా పుల్లలచెరువు సత్యనారాయణ(చిన్న)ను ఇరువురిని నూతనంగా ఎన్నికైన సందర్భంగా శుక్రవారం వారిని ఘనంగా సన్మానించి అభినందనలు తెలిపిన దర్శి మండల టీడీపీ నాయకులు, అభినందించిన వారిలో దర్శి-2 డీసీ ప్రెసిడెంట్ కామిరెడ్డి వేలుకొండారెడ్డి, టీడీపీ నాయకులు గుర్రం బాలకృష్ణ, అంబటి వెంకటేశ్వర్లు, కల్లూరి సుబ్బు తదితరులు పాల్గొన్నారు.

## రైలు కింద పడి గుర్తు తెలియని వ్యక్తి మృతి

**కురిచేడు, మే23, ప్రభాతవార్త**



కురిచేడు- గుండ్లకమ్మ స్టేషన్లకు మధ్య ఓ వ్యక్తి రైలు పట్టాల పక్కన మృతి చెంది పడి ఉన్న సంఘటన శుక్రవారం నాడు చోటు చేసుకుంది. పోలీసుల కథనం మేరకు.. ఎవరో గుర్తు తెలియని వ్యక్తి ఉదయం రైలు నుండి జారి పడి బలమైన గాయాలు తగలడం వలన అక్కడికక్కడే మృతి చెందినట్లు తెలిపారు. మృతుడు తెలుపు రంగు చొక్కా, పంచ ధరించి ఉన్నాడు. మృతదేహాన్ని వినుకొండ ప్రభుత్వ ఆసుపత్రి మార్చురిలో భద్రపరిచారు.

## మే 28వ తేదీ జగనన్న పర్యటనను విజయవంతం చేయండి



**దర్శి, మే23, ప్రభాతవార్త**

జగన్ పర్యటనను జయప్రదం చేయాలని దర్శి ఎమ్మెల్యే, ప్రకాశం జిల్లా వైఎస్సార్‌కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు డాక్టర్ బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి అన్నారు. శనివారం దర్శి పార్టీ ఆఫీసులో జరిగిన దర్శి, ముండ్లమూరు, తాళ్లూరు మండలాల పార్టీ నాయకులు, కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని ప్రసంగిస్తూ రాష్ట్రంలో రైతులు పండించిన పంటలకుగిట్టుబాటు ధర లేక అల్లాడుతున్నారు అన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక మిర్చి, వరి, కంది, పొగాకు వంటి పంటలకు కనీసం మద్దతు ధర కూడా లేదని అన్నదాతలు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని అన్నారు. ప్రకాశం జిల్లాలో పొగాకు రైతుల కష్టాలు అన్ని ఇన్ని కాదని వేలం కేంద్రంకు వెళ్ళి అమ్ముదు పోక వేలం కేంద్రం నుండి పొగాకు చెక్కులను ఇంటికి తీసుకెళ్తున్నారు అన్నారు. ఈనెల 28వ తేదీన పొగాకు రైతుల కష్టాలు తెలుసుకుని వారికి అండగా ఉండటం కోసం మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి వస్తున్నారని అన్నారు. కావున ప్రతి గ్రామం నుండి రైతు సోదరులు పార్టీ కార్యకర్తలు తరలి రావాలని అన్నారు. జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ మాట్లాడుతూ రైతులకు మద్దతు ధర కల్పించి వారికి భరోసా కల్పించిన నేత మన జగన్‌మోహన్‌రెడ్డి అని అన్నారు. చంద్రబాబు ప్రభుత్వం వచ్చాక రైతులు పండించిన పంటలకు ధరలు లేక ఆత్మహత్యలకు పాల్పడుతున్నారన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం కళ్ళు తెరిచి రైతులను ఆదుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో దర్శి, ముండ్లమూరు, తాళ్లూరు మండల పార్టీ అధ్యక్షులు వెన్నపూస వెంకటరెడ్డి, చింతా శ్రీనివాసరెడ్డి, తూము వెంకట సుబ్బారెడ్డి, ముండ్లమూరు ఎంపీపీ సుంకర బ్రహ్మారెడ్డి, జడ్పీటీసీ రత్నరాజు, దర్శి వైస్ ఎంపీపీలు సోము దుర్గారెడ్డి, కొరివి ముసలయ్య యాదవ్, రాష్ట్ర మున్సిపాలిటీ వింగ్ కార్యదర్శి కుమ్మిత అంజిరెడ్డి, జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు దేవ ప్రసాద్, జిల్లా వాణిజ్య విభాగం అధ్యక్షులు కొల్లా భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలను చైతన్యవంతులు చేయడంలో జర్నలిస్టుల పాత్ర కీలకం

### - దర్శి టీడీపీ ఇన్‌ఛార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ

**దర్శి, మే23, ప్రభాతవార్త**



సమాజంలో జరుగుతున్న విషయాలను ప్రజలకు తెలియజేసి వారిని చైతన్యం చేయడంలో జర్నలిస్టుల పాత్ర కీలకమైందని దర్శి నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జ్ గొట్టిపాటి లక్ష్మి అన్నారు. శుక్రవారం ఒంగోలు టౌన్‌లోని స్థానిక ఎంఎస్ కళ్యాణ మండపంలో జరిగిన ప్రకాశం జిల్లా ఏపీడబ్ల్యూజేఎఫ్ మహాసభకు డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి, జిల్లాలోని ప్రజా ప్రతినిధులు, ఎమ్మెల్యేలు మంత్రులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా లక్ష్మి మాట్లాడుతూ విలేకర్లకు జీతాలు ఉండవని, సమాజం పట్ల ప్రజలకు అవగాహన పెంచి వారిని చైతన్యవంతులను చేయాలనే అభిరుచి మేరకు జర్నలిసూడ్టుల వృత్తిలో కొనసాగుతారని తెలిపారు. దర్శి నియోజకవర్గంలో తాను రాజకీయ రంగ ప్రవేశం చేసినప్పటి నుంచి ఇప్పటి వరకు తన ప్రయాణంలో జర్నలిస్టులు సహాయ సహకారాలు అందించారని గుర్తు చేసుకున్నారు. సమాజంలో ఉన్నమంచి చెడుల గురించి తనకు తెలియజేస్తూ నిరంతరం అప్రమత్తం చేస్తూ పాజిటివ్ దృక్పథంతో నియోజకవర్గం బాగు కోసం తాను కీషి చేయడంలో విలేకర్ల పాత్ర ఎంతో ఉందన్నారు. జర్నలిస్టుల సంక్షేమానికి తాను కట్టుబడి ఉంటానని తెలియజేశారు. ఏపీడబ్ల్యూజేఎఫ్ యూనియన్ నాయకత్వంలో గొట్టిపాటి నాగేశ్వరరావు, ఎస్‌వీ బ్రహ్మం లాంటి అనుభవజ్ఞులు కమిటెనంట్‌గా పని చేయడం, జర్నలిస్టుల హక్కుల కోసం పోరాడటం అభినందనీయమన్నారు. ప్రెస్‌క్లబ్ భవన నిర్మాణాలకు సంబంధించి ప్రభుత్వ కృషికి తన వంతు సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు. జర్నలిస్టుల కష్టాలలో తాను తోడుగా ఉంటానని, జర్నలిస్టులకు ఏ కష్టం వచ్చినా తన కార్యాలయానికి వచ్చి నేరుగా తనను కలవవచ్చని , వారి సమస్య పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానన్నారు. జర్నలిస్టులకు ఉచిత వైద్యం అందిస్తానని, దర్శిలో జర్నలిస్టు కుటుంబాలకు మెగా వైద్య శిబిరం నిర్వహిస్తామని తెలిపారు.



## నియోజకవర్గంలోని మీడియా మిత్రులకు అన్ని విధాలుగా అండగా ఉంటా

### - ఎమ్మెల్యే మద్దులూరి మాలకొండయ్య



**చీరాల, మే 23, ప్రభాతవార్త**

ఒంగోలులోని డీమార్ట్ పక్కన ఎంఎస్ కళ్యాణ మండపంలో శుక్రవారం ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్ 6వ మహాసభకు హాజరైన ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలోని విలేకర్లందరికి అన్ని విధాలుగా అండగా ఉంటానని అన్నారు. ఈ కార్యక్రమంలో మంత్రి డోలా బాల వీరాంజనేయస్వామి, ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్, కనిగిరి ఎమ్మెల్యే ఉగ్ర నరసింహారెడ్డి, గిద్దలూరు ఎమ్మెల్యే అశోక్‌రెడ్డి, దర్శి తెలుగుదేశం పార్టీ ఇన్‌ఛార్జ్ గొట్టిపాటిలక్ష్మి, టూరిజం డవలప్‌మెంట్ చైర్మన్ బాలాజీ, రియాజ్ తదితరులు పాల్గొన్నారు.

## వివాహ వేడుకలో పాల్గొన్న యువపారిశ్రామిక వేత్త శిద్దా సుధీర్ కుమార్

**ముండ్లమూరు, మే23, ప్రభాతవార్త**

ముండ్లమూరు మండలంలోని మారెళ్ళ గ్రామంలోని మాజీ ఎంపీటీసీ సుంకర రాఘవరెడ్డి, వెంకట మాధవిల కుమారుడు మహేంధర్‌రెడ్డి, శేషమ్మల వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన యువ నాయకులు, ప్రముఖ పారిశ్రామిక వేత్త శిద్దా సుధీర్ కుమార్. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన పూజా కార్యక్రమాలలో పాల్గొని దేవుని ఆశీర్వాదాలు అందుకున్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మండల పార్టీ అధ్యక్షులు కూరపాటి శ్రీను, డీసీ ప్రెసిడెంట్ కంచుమాటి శ్రీనివాసరావు, మాజీ ఎంపీపీ మందలపు వెంకటరావు, మాజీ మండల పార్టీ అధ్యక్షుడు సోమేపల్లి శ్రీనివాసరావు, మాజీ జడ్పీటీసీ కొక్కెర నాగరాజు,వరగాని పౌలు, మారెళ్ళ ఎంపీటీసీ సుబ్బారావు, మాజీ సర్పంచ్ మేదరమెట్ల వెంకటరావు, టీడీపీ యువ నాయకులు, పండుగల శ్రీనివాసులురెడ్డి తదితరులు పాల్గొన్నారు.

**ఓణీల బహుకరణ వేడుకలో పాల్గొన్న శిద్దా లక్ష్మీ పద్మావతి :**

దర్శిలోని శ్రీనివాస పద్మావతి కళ్యాణ మండపంలో జరిగిన మాదాల నాగరాజు- మాధవిల పుత్రికలు నవ్యశ్రీ, శ్రీనిధిల ఓణీల బహుకరణ వేడుకలో శిద్దాలక్ష్మి పద్మావతి పాల్గొని చిన్నారులను ఆశీర్వదించారు.





## జగన్ పర్యటనను జయప్రదం చేయాలి

**కురిచేడు, మే23, ప్రభాతవార్త**



ఈనెల 28న రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి, వైఎస్సార్‌సీపీ అధినేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి జిల్లాకు వస్తున్నట్లు, ఆ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని దర్శి ఎమ్మెల్యే బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి అన్నారు. స్థానిక వాణి కళ్యాణ మండపంలో శుక్రవారం నాడు కురిచేడు, దొనకొండ మండలాల ఆ పార్టీ నాయకులు, కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రైతులకు మిర్చి, వరి, కంది, పొగాకు పంటలు పండించి మద్దతు ధర లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నట్లు తెలిపారు. రైతుల కష్టాలను తెలుసుకుని వారికి అండగా నిలబడటం కోసం మాజీ ముఖ్యమంత్రి రానున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి ప్రతి గ్రామం నుండి రైతు సోదరులు, పార్టీ కార్యకర్తలు భారీ ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరుతున్నారు. జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ మాట్లాడుతూ రైతులు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని, దీనికి తాము పండించిన పంటలకు మద్దతు ధర లేకపోవడమే కారణమని తెలిపారు. ఈ కార్యక్రమంలో కురిచేడు జడ్పీటీసీ నాగిరెడ్డి, దొనకొండ ఎంపీపీ ఉషామురళి, కురిచేడు, దొనకొండ వైకాపా మండల పార్టీ అధ్యక్షులు సుబ్బయ్య యాదవ్, కాకర్ల కృష్ణారెడ్డి, మాజీ ఎంపీపీలు సుబ్బారెడ్డి, వీరగంధం కోటయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే కార్యాలయంలో ప్రజాదర్బార్



**చీరాల, మే23, ప్రభాతవార్త**

చీరాల క్యాంపు కార్యాలయంలో ప్రజా దర్బార్ కార్యక్రమాన్ని చీరాల ఎమ్మెల్యే ఎంఎం కొండయ్య నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజలను నేరుగా కలుసుకుని వారి సమస్యలను స్వయంగా విని వాటి పరిష్కారానికి చిత్తశుద్ధితో కృషి చేసేందుకు ప్రజా దర్బార్ కార్యక్రమాన్ని నిర్వహించామని అన్నారు. చీరాల నియోజకవర్గంలోని ప్రజల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం కృషి చేస్తానని చీరాల ఎమ్మెల్యే మద్దులూరి మాలకొండయ్య అన్నారు. ప్రజా దర్బార్ ద్వారా ప్రతి ఒక్కరి సమస్యను పరిష్కరించే దిశగా పని చేస్తామన్నారు. బాధితుల సమస్యలను త్వరితగతిన పరిష్కరించే విధంగా అధికారులు పని చేయాలని సూచించిన ఎమ్మెల్యే మద్దులూరి మాలకొండయ్య. చీరాల నియోజకవర్గ ప్రజల నుండి స్వయంగా ఫిర్యాదులను స్వీకరించారు. రానున్న రోజుల్లో చీరాల నియోజకవర్గంలోని అన్ని గ్రామాల అభివృద్దే లక్ష్యంగా పని చేస్తామని చీరాల నియోజకవర్గ ఎమ్మెల్యే మద్దులూరి మాలకొండయ్య అన్నారు. సుమారు 165 అర్జీలు రాగా పెన్షన్ 30 అర్జీలు, ఇళ్ల స్థలాలు 130 అర్జీలు ఇతర సమస్యలు 5 అర్జీలు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ జనసేన బీజేపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మెడిసిన్ ప్రవేశ పరీక్షలో ఉత్తమ స్కోర్

**దర్శి, మే23, ప్రభాతవార్త**



దర్శికి చెందిన సాయి నర్సింగ్ హోమ్ డాక్టర్ ఎంవీ కృష్ణారెడ్డి, డాక్టర్ ఆర్.ఝాన్సీరెడ్డిల కుమార్తె డాక్టర్ మారంరెడ్డి వెంకట అశ్విని అమెరికాలో పిజి మెడిసిన్ ప్రవేశ పరీక్షలో అత్యుత్తమ స్కోర్ సాధించారు. ఈమె తన విద్యాభ్యాసం ఫస్ట్ క్లాస్ నుంచి ఫోర్త్ కాస్ వరకు నంద్యాల పట్టణంలో, 5వ తరగతి గౌతమి గ్రామర్ స్కూల్ దర్శి, 6వ తరగతి శ్రీ చైతన్య స్కూల్ గోశాల విజయవాడ, 7వ తరగతి నుండి పదో తరగతి వరకు ఢిల్లీ పబ్లిక్ స్కూల్ విజయవాడ, ఇంటర్ మీడియట్ శ్రీ చైతన్య జూనియర్ కాలేజీ, మహతి భవన్ గుంటూరులో అభ్యసించారు. తన మొదటి ప్రయత్నంలోనే 2019 నీట్ ఎంబీబీఎస్ ప్రవేశ పరీక్షలో స్టేట్ 140వ ర్యాంకు సాధింది తన తండ్రి డాక్టర్ ఎంవీ కృష్ణారెడ్డి చదివినటువంటి ప్రతిష్ఠాత్మకమైన గుంటూరు మెడికల్ కాలేజీ, గుంటూరులో సీటు సాధించడం విశేషం. ఎంబీబీఎస్ మూడో సంవత్సరం నుండి అమెరికాలో మెడిసన్ పోస్ట్ గ్రాడ్యుయేషన్ ప్రవేశ పరీక్షకు వివిధ దశలలో నిర్వహించే అత్యంత కఠినమైన యుఎస్ మెడికల్ లైసెన్సింగ్ ప్రవేశ పరీక్షలలో అత్యంత ప్రతిభకనపరిచి తన మొదటి ప్రయత్నంలోనే యుఎస్ఎంఎల్ఈ స్టెప్-1 , స్టెప్-2 సీకె, ఓఈటీయుఎస్ఎంఎల్ఈ స్టెప్-2 సీకెలో అత్యుత్తమైన 252 స్కోర్ సాధించి, అమెరికా నందు ప్రతిష్టాత్మకమైన యూనివర్సిటీలో ఇంటర్నల్ మెడిసిన్, ఓబీజీ, న్యూరాలజి, న్యూరో సర్జరీ, వ్యాస్కులార్ సర్జరీ, రేడియేషన్, అంకాలజీ, పీడియాట్రిక్స్, సైకియాట్రి, అనస్తీషియా మొదలగు అత్యంత ప్రతిష్ఠాత్మకమైన పోస్ట్ గ్రాడ్యుయేషన్ కోర్సులలో ప్రవేశం కొరకు అర్హత సాధించారు. అంతే కాకుండా డాక్టర్ మారంరెడ్డి వెంకట యశ్విని ఇంటర్న్‌షిప్ చేసి ఇంటర్న్ మెడిసిన్, కార్డియాలజి, జనరల్ సర్జరీ, గ్యాస్ట్రో ఎంట్రాలజి విభాగాలలో అనేక రీసెర్చ్‌లు చేసి అపార అనుభవం సాధించారు. రాష్ట్రంలోనే మొదటి ప్రయత్నంలోనే ఎంబీబీఎస్ పూర్తి కాక ముందుగానే అమెరికాలో పోస్ట్ గ్రాడ్యుయేషన్ మెడిసిన్ సీటు కావాల్సిన అరుదైన అన్ని అర్హతలు సాధించిన అతి కొద్ది మందిలో డాక్టర్ మారంరెడ్డి వెంకట యశ్విని ఒకరు కావడం విశేషం. ఈ సందర్భంగా ఇంతటి అద్భుత ప్రతిబను కనపరచడం పట్ల పలువురు అభినందనలు తెలియజేశారు.

## ఒంగోలులో మినీ మహానాడుకు తరలిన తెలుగుదేశం పార్టీ నాయకులు

**కనిగిరి, మే23, ప్రభాతవార్త**



ఒంగోలులో శుక్రవారం జరిగిన జిల్లా మహానాడుకు కనిగిరి నియోజకవర్గం నుంచి భారీ స్థాయిలో ఎమ్మెల్యే ఉగ్ర నరసింహారెడ్డి ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ నాయకులు వెళ్లారు. ఇటీవల కనిగిరిలో ఇటీవల జరిగిన మినీ మహానాడులో ఆమోదించిన తీర్మానాలను అందజేసి కనిగిరి నియోజకవర్గ అభివృద్ధికి సహకరించాలని జిల్లా మహానాడులో తీర్మానించడం జరిగింది. జిల్లా మహా మినీ మహానాడుకు తరలిన తెలుగుదేశం పార్టీ నాయకులు దొడ్డ వెంకట సుబ్బారెడ్డి, నంబుల వెంకటేశ్వర్లు, బజాజ్ ఓబుల్‌రెడ్డి, గంగవరపు నాగిరెడ్డి, చీకటి వెంకట సుబ్బయ్య, సానికొమ్ము తిరుపతిరెడ్డి ఇతర తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## హనుమాన్ జయంతి ఉత్సవాల్లో

### మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్, దేవకి వెంకటేశ్వర్లు పాల్గొన్న వేళ

**కనిగిరి, మే23, ప్రభాతవార్త**

కనిగిరి పట్టణంలోని రామాలయం విధిలో వెలసిన శ్రీవీరాంజనేయస్వామి ఆలయంలో హనుమాన్ జయంతి ఉత్సవాలు భక్తి శ్రద్ధలతో కొనసాగుతున్నాయి. ఈ ఉత్సవాలకు ఆలయ కమిటీ ఆహ్వానంతో మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్, ఏపీ వాసవి సత్ర సముదాయ అధ్యక్షుడు దేవకి వెంకటేశ్వర్లు హాజరయ్యారు. ఆలయ ప్రధాన అర్చకులు రామస్వామి ఆధ్వర్యంలో జరిగిన ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా చైర్మన్ గఫార్ మాట్లాడుతూ ఆలయ కమిటీ ఉత్సవాలను ఘనంగా నిర్వహించడంపై ప్రశంసలు కురిపించారు. ప్రజలందరిపై స్వామి ఆశీస్సులు ఉండాలని, కరువు కాటకాలు తొలగి శాంతి సౌఖ్యాలు నెలకొలగాలని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ దాసరి మురళి,గోనుగుంట్ల పవన్ కుమార్,నరేష్, విజేత కాలేజీ కరస్పాండెంట్ తదితరులు పాల్గొన్నారు.



# జగనన్న పోరుబాట కార్యక్రమాన్ని జయప్రదం చేద్దాం

## - ఇన్‌ఛార్జీ దద్దాల



**కనిగిరి, మే23, ప్రభాతవార్త**

పొగాకు రైతులకు అండగా నిలిచేందుకు వైఎస్సార్ సీపీ అధినేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఈనెల 28వ తేదీన పొదిలి వేలం కేంద్రానికి రానున్నారని కావున మన కనిగిరి నియోజకవర్గం నుండి భారీ సంఖ్యలో భారీ సంఖ్యలో పాల్గొని జగనన్న పోరుబాట కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని వైసీపీ ఇన్‌ఛార్జీ దద్దాల నారాయణ పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. శుక్రవారం స్థానిక పార్టీ కార్యాలయంలో మండల నాయకులు, కార్యకర్తలతో ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఇన్‌ఛార్జీ దద్దాల నారాయణయాదవ్ మాట్లాడుతూ మాయ మాటలతో అబద్దాలతో రైతులను చిన్న చూపు చూడటం సీఎం చంద్రబాబుకు అలవాటేనన్నారు. గత ఏడాది పొగాకు క్వింటా రూ.34వేల నుంచి రూ.35వేల మధ్య కొనుగోలు చేయటం రైతులు బాగుపడ్డారని, నేడు క్వింటా రూ.24వేలకు కూడా కొనుగోలు చేయడం లేదని ఆరోపించారు. రైతులు బాగుంటేనే రాష్ట్రం బాగుంటుందని నమ్మి జగనన్న వ్యవసాయాన్ని పండుగ చేస్తే, కూటమి ప్రభుత్వం , చంద్రబాబు వ్యవసాయం దండగ అనే రీతిలో పాలన కొనసాగిస్తూ రైతులను పట్టించుకున్న దాఖలాలు కనిపించడం లేదని దద్దాల నారాయణ విమర్శించారు. గతంలో పొగాకు రైతులకు గిట్టుబాటు ధర లభించక అవస్థపడుతుంటే రూ.100 కోట్లు కేటాయించి మార్క్‌ఫెడ్‌ను రంగంలోకి దించి ఆదుకున్నారని గుర్తు చేశారు. వేలంకేంద్రాల వద్ద పొగాకు కొనుగోలు చేయకపోతే దానిని తిరిగి వెనక్కి తీసుకెళ్తున్నారని ఫలితంగా రైతుకు ఎకరాకు రూ.50వేలకు పైగా బ్యారన్ పై రూ.3.5 లక్షల నుంచి రూ.4 లక్షల వరకు భారం పడుతోందన్నారు. పొగాకు పండించిన రైతులను ఆదుకోవాల్సిన బాధ్యత కూటమి ప్రభుత్వంపై ఉందని, మార్క్‌ఫెడ్ ద్వారా పొగాకు కొనుగోలు చేయాలని ఇన్‌ఛార్జీ దద్దాల నారాయణ యాదవ్ డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో చైర్మన్ షేక్ అబ్దుల్ గఫార్, జడ్పీటీసీ మడతల కస్తూరిరెడ్డి, మేకల శ్రీనివాసులు, గంగసాని హుస్సేన్‌రెడ్డి యక్కంటి శ్రీనివాసులురెడ్డి, గోపవరపు బొర్రారెడ్డి, గజ్జల వెంకటరెడ్డి, భువనగిరి వెంకటయ్య, గట్ల విజయభాస్కర్‌రెడ్డి, షేక్ చాంద్ భాష, అత్యాల జఫన్య, గాండ్లపర్తి ఆదినారాయణరెడ్డి, తమ్మినేని సుజాతరెడ్డి, పులి శాంతిరెడ్డి, షేక్ జిలాని భాష, సిరుప గోవర్ధన్‌రెడ్డి, డాక్టర్ షేక్ నాయబ్ రసూల్, దాదిరెడ్డి మాలకొండారెడ్డి, మూలే రాజశేఖర్‌రెడ్డి, ముల్లంగి శ్రీహరిరెడ్డి, యర్రబల్లి దేవరాజ్, దాసరి మురళి, బత్తుల మాలి, నారాయణరెడ్డి, పరిమి వెంకటరావు చౌదరి, రేగుల బాలయ్య చౌదరి, బద్దెల వేణుగోపాల్‌రెడ్డి, పోళ్ల సుబ్రహ్మణ్యం, యర్రబోయిన నాగూర్, ఎలికా నారాయణ, తమ్మినేని శివరామిరెడ్డి, పోలక సిద్దారెడ్డి, పాశం కొండయ్య, రాచకొండ మాణిక్యరరావు, నాగమణి, షకీలా, నాగూర్‌బి, శ్రీరామ శ్రీనివాసులు, జొన్నలగడ్డ గోవిందయ్య, షేక్ గయాజ్ భాష, సానికొమ్ము మధుసూదన్‌రెడ్డి, ఏరువ వెంకటరెడ్డి, గోన జేమ్స్, తాతపూడి నాని, కంటు గురవయ్య, కళ్ళు రవీంద్రారెడ్డి, సాల్మన్ రాజు, కోటపాటి మోహన్‌రెడ్డి, కొండ్రు నరసింహ, బలసాని మోహన్, కలికాయ నారాయణ, గుంటక వెంకట రమణారెడ్డి, శ్యామల సాంబిరెడ్డి, గాలి నాగేశ్వరరావు, చిట్యాల నాగార్జునరెడ్డి, షేక్ నాగూటిన వలి, షేక్ రెహమాన్ భాష, షేక్ కరీంభాష, చిలకల నారాయణరెడ్డి, కత్తరం వెంకటేశ్వరరెడ్డి, గంజి రవీంద్రారెడ్డి, తిరుపతిరెడ్డి, పేరయ్య, రంగయ్య, జిలాని, అత్యాల ఇసాక్, విల్సన్, కాకర్ల వెంకటేశ్వర్లు, చెన్న కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

## పాల పుట్టగొడుగులను ఉత్పత్తి చేసిన కదిరి బాబురావు వ్యవసాయ కళాశాల విద్యార్థులు

**సీఎస్‌పురం, మే23, ప్రభాతవార్త**



కదిరి బాబురావు వ్యవసాయ కళాశాలలో నాలుగవ సంవత్సరం చదువుతున్న ఈఎల్‌పీ విద్యార్థులు, ఉద్యాన కళాశాల మొదటి సంవత్సరం విద్యార్థులు తమ విద్యాభ్యాసంలో భాగంగా పాలపుట్ట గొడుగులను కళాశాలలో ఉత్పత్తి చేశారు. ఉత్పత్తి చేసిన పాల పుట్ట గొడుగులను సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ కదిరి పార్థసారధి అందజేశారు. ఈ సందర్భంగా కదిరి పార్థసారధి విద్యార్థులను, అధ్యాపకులను అభినందించారు. ఈ కార్యక్రమంలో కళాశాల డీన్ డాక్టర్ పి.వీరన్న గౌడ్, అసిస్టెంట్ ప్రొఫెసర్ శంకర్‌రెడ్డి, రామాంజనేయులు, భరత్ కుమార్, మాజీ ఎంపీటీసీ మూరం కాశిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఆంజనేయస్వామిని దర్శించుకున్న కదిరి పార్థసారధి

**సీఎస్‌పురం, మే23, ప్రభాతవార్త**



హనుమాన్ జయంతి సందర్భంగా సీఎస్‌పురం గ్రామంలోని హైస్కూల్ సమీపంలో ఉన్న శ్రీ అభయాంజనేయస్వామిని శుక్రవారం కదిరి బాబురావు వ్యవసాయ కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ కదిరి పార్థసారధి దర్శించుకుని ప్రత్యేక పూజలు చేసి తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో తోట వెంకటేశ్వర్లు, మాజీ ఎంపీటీసీ మూరం కాశిరెడ్డి, కళాశాల డీన్ డాక్టర్ పి.వీరన్న గౌడ్, కళాశాల ఇంజనీర్ నిమ్మల శ్రీనివాసులు, నాగం పవన్, గంజరపల్లి నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# అమ్మ ఆశ్రమంలో అన్నదానం

**మార్టూరు, మే23, ప్రభాతవార్త**



మార్టూరు రోటరీక్లబ్ వారి ఆధ్వర్యంలో వారి స్నేహితుడు గుంటూరు వాస్తవ్యులు అల్లు ప్రదీప్ తండ్రి కీ.శే అల్లు శ్రీనివాస్ నాలుగో వర్ధంతి సందర్భంగా స్థానిక అమ్మ ఆశ్రమంలో అన్నదానం జరుపబడింది. ఈ కార్యక్రమంలో రోటరీక్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు మద్దుమాల కోటేశ్వరరావు, మాదాల సాంబశివరావు, మాజీ అధ్యక్షులు రావి అంకమ్మ చౌదరి పాల్గొన్నారు. వారికి ఆశ్రమం అధ్యక్షులు గుంటుపల్లి చందు ధన్యవాదాలు తెలియజేశారు.

## కాకువారి వివాహ వేడుకల్లో పాల్గొన్న దారపనేని

**కనిగిరి, మే 23, ప్రభాతవార్త**



కాకు సత్యనారాయణ, బాల వెంగమ్మ దంపతుల కుమారుడు హరికృష్ణ కనపర్తి కొండలరావు-రమాదేవి దంపతుల ఏకైక కుమార్తె సుదర్శిని వివాహ వేడుకలు విజయవాడలోని సాయి జ్యూయల్ నందు శుక్రవారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ వివాహ వేడుకల్లో కనిగిరి మాజీ ఎఎంసీ చైర్మన్ దారపనేని చంద్రశేఖర్ పాల్గొని వధూవరులను ఆశీర్వదించి వివాహ శుభాకాంక్షలు తెలిపారు. ఈ వివాహ వేడుకల్లో మానం మల్లికార్జునరావు దంపతులు, మానం కిరణ్ దంపతులు, మానం రాజకుమార్ దంపతులు, నూతలపాటి వెంకటేశ్వర్లు దంపతులు, రాములు దంపతులు, లక్ష్మణ దంపతులు, మద్ది నారాయణ దంపతులు, మానం వారి కుటుంబ సభ్యులు, నూతలపాటి వారి కుటుంబ సభ్యులు, మద్ది వారి కుటుంబ సభ్యులు, కాకువారి కుటుంబ సభ్యులు, కనపర్తి వారి కుటుంబ సభ్యులు భారీ సంఖ్యలో పాల్గొని వధూవరులను అక్షితలతో ఆశీర్వదించి వివాహ శుభాకాంక్షలు తెలిపారు.

### నేడు ఎమ్మెల్యే ఏలూరి క్యాంపు కార్యాలయంలో

# నల్లబర్లి రైతులతో మంత్రుల ముఖాముఖి

- ఖరారైన మంత్రులు అచ్చెన్న, గొట్టిపాటి, ఏలూరి పర్యటన
- పొగాకు రైతుల సమస్యలపై ఏలూరి కృషి
- సురవరపల్లి సమీపంలో పొలాల్లో క్షేత్ర స్థాయి పొగాకు పరిశీలన
- ఎంఎల్‌పీ కంపెనీని సందర్శించిన మంత్రులు, ఎమ్మెల్యే ఏలూరి

**మార్టూరు, మే23, ప్రభాతవార్త**



నల్లబర్లి రైతులతో సమస్య పరిష్కారం దిశగా అడుగులు పడుతున్నాయి. ఎమ్మెల్యే ఏలూరి ప్రత్యేక కృషితో రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజారపు అచ్చెన్నాయుడు, గొట్టిపాటి రవికుమార్‌లు పర్యటించనున్నారు. ఎమ్మెల్యే ఏలూరి రైతు సమస్యలను వివిధ మార్గాల ద్వారా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లారు. పొగాకు సమస్య పరిష్కారం కోసం గుంటూరులో రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజారపు అచ్చెన్నాయుడు ఆధ్వర్యంలో కంపెనీలు వివిధ శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ప్రభుత్వ ఆదేశాలకు మానిటరింగ్ సెల్ ఏర్పాటు చేశారు. క్షేత్ర స్థాయిలో ప్రిన్సిపాల్ సెక్రటరీ రాజశేఖర్, కమీషనర్ ఢిల్లీ రావు, పొగాకు పంటను పరిశీలించారు. క్యాబినెట్లో మంత్రుల సబ్ కమిటీ పొగాకు సమస్యపై చర్చించారు. తర్వాత జరిగిన జిల్లా అభివృద్ధి సమీక్ష సమావేశంలో పొగాకు సమస్య తీవ్రతను ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లారు. దీనికి స్పందించిన ప్రభుత్వం పొగాకు సమస్య పరిష్కారం కోసం చర్యలు ప్రారంభించింది. ఈ నేపథ్యంలో రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి కింజారపు అచ్చెన్నాయుడు, గొట్టిపాటి రవికుమార్,ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావులు రైతులు, కంపెనీ ప్రతినిధులు,వివిధశాఖల అధికారులతో ముఖాముఖి నిర్వహించనున్నారు. ఎమ్మెల్యే ఏలూరి క్యాంపు కార్యాలయంలో పొగాకు కొనుగోలు కార్యచరణపై ఈ కమిటీ కీలక నిర్ణయం తీసుకోనుంది.





### ఖరారైన మంత్రుల పర్యటన :

సబ్ కమిటీ సభ్యులు, రాష్ట్ర మంత్రులు కింజారపు అచ్చెన్నాయుడు, గొట్టిపాటి రవికుమార్, ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు క్షేత్ర స్థాయి పర్యటన ముఖాముఖిలో పాల్గొననున్నారు.

### షెడ్యూల్ ఇలా :

రాష్ట్ర మంత్రులు కింజారపు అచ్చెన్నాయుడు, గొట్టిపాటి రవికుమార్‌లు ఉదయం 9గంటలకు విజయవాడ బయలుదేరుతారు. 10 గంటలకు పర్చూరు నియోజకవర్గంలోని సురవరపల్లి సమీపంలోని కోయకోల్డ్ స్టోరేజ్ పొగాకు పొలాల వద్ద కు చేరుకుంటారు. అనంతరం నల్లబర్లీ పొగాకు మండెలను పరిశీలిస్తారు. ఉదయం 11గంటలకు మార్టూరు పట్టణ పరిధిలోని నాగరాజుపల్లి రోడ్డులో ఎంఎల్‌పీ వద్దకు చేరుకుంటారు. అక్కడ పొగాకు పరిశ్రమను సందర్శిస్తారు. అనంతరం త్రెస్సింగ్, గ్రేడింగ్, ప్యాకింగ్ తీరును పరిశీలిస్తారు. 11.30గంటలకు ఎంఎల్‌పీ కంపెనీ నుంచి ఎమ్మెల్యే ఏలూరి క్యాంపు కార్యాలయంకు బయలుదేరుతారు. ఉదయం 11.40కి ఎమ్మెల్యే ఏలూరి క్యాంపు కార్యాలయంకు చేరుకుంటారు. అనంతరం రైతులు, పొగాకు పరిశ్రమలు ప్రతినిధులు, వివిధ శాఖల అధికారులతో ముఖాముఖి నిర్వహిస్తారు. అనంతరం నల్లబర్లీ పొగాకు కొనుగోలు కార్యచరణపై ప్రకటిస్తారు. అనంతరం ఎమ్మెల్యే ఏలూరి క్యాంపు కార్యాలయంలో భోజనం విరామం తర్వాత మధ్యాహ్నం 1.30 గంటలకు ఎమ్మెల్యే ఏలూరి క్యాంపు కార్యాలయం నుంచి కడపకు బయలుదేరుతారు.

# జగనన్న కోసం సైనికుల్లా పనిచేద్దాం


## - 2029లో సీఎం పీఠం వైసీపీకే - దద్దాల నారాయణయాదవ్

**కనిగిరి, మే 23, ప్రభాతవార్త**



కనిగిరి నియోజకవర్గం వైఎస్సార్ కాంగ్రెస్‌పార్టీ ఇన్‌ఛార్జీ దద్దాల నారాయణయాదవ్ 2029 ఎన్నికల్లో జగన్‌మోహన్‌రెడ్డిని మరోసారి ముఖ్యమంత్రిని చేయడమే లక్ష్యంగా పార్టీ కార్యకర్తలంతా సైనికుల్లా పని చేయాలని పిలుపునిచ్చారు. గురువారం రాత్రి కనిగిరి పట్టణం కొత్తూరులో జరిగిన అభయాంజనేయ స్వామి తిరునాళ్ల సందర్భంగా వైసీపీ నాయకులు ఏర్పాటు చేసిన పాటకచేరీలో ఆయన ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలను అమలు చేయకుండా ప్రజలను మోసం చేస్తోందని విమర్శించారు. ఎన్నికల హామీలను తుంగలో తొక్కిన ఈ ప్రభుత్వం వైసీపీ నాయకులు, కార్యకర్తలు, సోషల్ మీడియా కార్యకర్తలపై అక్రమ కేసులు బనాయించి రాష్ట్రంలో భయ వాతావరణాన్ని సృష్టిస్తోందని అన్నారు. 2019 నుంచి 2024 మధ్యలో కరోనా వంటి క్లిష్ట కాలంలోనూ జగనన్న ప్రభుత్వం నిధులేమి అనకుండా సంక్షేమ పథకాలను కుల, మతాలకు అతీతంగా అమలు చేసిన ఘనత దేశంలో ఎక్కడా లేని విధంగా జరిగిందని పేర్కొన్నారు. వైసీపీ హయాంలో అమలైన సంక్షేమ పథకాలను ఇప్పుడు తృణప్రాయంగా వదిలేసిన కూటమి ప్రభుత్వం పట్ల ప్రజలు తీవ్ర అసంతృప్తితో ఉన్నారని దద్దాల అన్నారు. పండిన పంటలకు గిట్టుబాటు ధరలు లేక రైతులు అప్పుల ఊబిలో నెట్టుకుంటూ ఆత్మహత్యలు చేసుకుంటున్నా ఈ ప్రభుత్వానికి చీమకుట్టినట్లు కూడా లేదని విమర్శించారు. ఇటువంటి దుస్థితికి తెరదించాలంటే ప్రజలంతా మళ్ళీ రాజన్న రాజ్యం కోసం జగనన్న పాలన కోసం కలిసికట్టుగా పోరాటం చేయాలని పిలుపునిచ్చారు. పార్టీకి బలం కార్యకర్తలేనని, జెండా మోసిన వారిని జగనన్న ఎప్పుడూ గుర్తుంచుకుంటారని, వచ్చే ప్రభుత్వం అంటే జగనన్న ఎప్పుడూ గుర్తుంచుకుంటారని, వచ్చే ప్రభుత్వం అంటే జగనన్న 2.0లో కార్యకర్తలే ప్రాధాన్యత ఉంటుందని తెలిపారు. అభయాంజనేయస్వామి ఆశీస్సులతో కనిగిరి నియోజకవర్గం ప్రజలంతా ఆయురారోగ్యాలతో అభివృద్ధి సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్, జడ్పీటీసీ మడతల కస్తూరిరెడ్డి, మాజీ ఎంపీటీసీ వీరంరెడ్డి బ్రహ్మారెడ్డి, తమ్మినేని సుజాతరెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ పులి శాంతి, డాక్టర్ ఆవుల కృష్ణారెడ్డి, ముల్లంగి శ్రీహరిరెడ్డి, అచ్చాల శ్రీనివాసరెడ్డి, యాళ్ల కృష్ణారెడ్డి(చంటి), కన్నేటి సుబ్బారెడ్డి, గోదూరి పెద్దిరెడ్డి, సిరుప గోవర్ధన్‌రెడ్డి, ఆవుల భాస్కర్‌రెడ్డి, పల్నాటి భాస్కర్‌రెడ్డి, కటికల వెంకటరత్నం, గాండ్లపర్తి ఆదినారాయణరెడ్డి, కాసుల గురవయ్య, దాదిరెడ్డి మాలకొండారెడ్డి, సంగటి మహేంద్రరెడ్డి, మడతల వెంకటేశ్వరరెడ్డి, తమ్మినేని శివరామిరెడ్డి, దాసరి మల్లిఖార్జున, కొండారామ్‌మోహన్‌రెడ్డి, ఈర్లశ్రీను, తోకబ్రహ్మయ్యయాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## భూమిరెడ్డి వారి వివాహ వేడుకలో పాల్గొన్న ఇన్‌ఛార్జీ దద్దాల



**కనిగిరి, మే23, ప్రభాతవార్త**

పీసీపల్లి మండలం చింతగుంపల్లి పంచాయతీ పిల్లివారిపల్లిలో భూమిరెడ్డి రవిచంద్రారెడ్డి- మల్లేశ్వరిల కుమార్తె భూమిరెడ్డి వసంత వివాహ వేడుకలో శుక్రవారం పాల్గొని కనిగిరి వైఎస్సార్‌సీపీ ఇన్‌ఛార్జీ దద్దాల నారాయణయాదవ్ పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు. ఈ వివాహ వేడుకలో పెద్దిరెడ్డి ఒకేరెడ్డి, గోపవరపు బొర్రారెడ్డి, భూమిరెడ్డి కొండారెడ్డి, అత్యాల జఫన్య, పోలిశెట్టి రాజా, చిలకల నారాయణరెడ్డి, దేశిరెడ్డి బ్రహ్మారెడ్డి, బోగాల బాల నరసింహారెడ్డి, సూర మాల్యాద్రిరెడ్డి,గోగాల మాలకొండారెడ్డి, గోపిరెడ్డి మాలకొండారెడ్డి, కొండ్రు నరసింహ, ద్వారశిల నరసింహారెడ్డి, ద్వారశిల జయరాంరెడ్డి, పోలక సుధాకర్‌రెడ్డి, భూమిరెడ్డి మహేంద్రరెడ్డి, గోపిరెడ్డి కొండారెడ్డి, గొబ్బిళ్ళ శ్రీను, తమ్మినేని శివరామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# నాగార్జునసాగర్ కుడి కాలువకు నీటి విడుదల...



**దొనకొండ,మే 23,ప్రభాతవార్త**

నాగార్జునసాగర్ కుడి కాలువ ద్వారా త్రాగునీటి అవసరాల నిమిత్తం అధికారులు గురువారం నీటిని విడుదల చేశారు. కృష్ణానది యాజమాన్య బోర్డు అదేశాల మేరకు కుడి కాలువ అధికారులు మొదటిగా కుడికాలువ 2,3 వ గేట్ల ద్వారా 5,500 క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేశారు. మొత్తం 4 టీఎంసీల నీటిని రోజుకు 5,500 క్యూసెక్కుల చొప్పున సుమారు 10 రోజుల పాటు విడుదల చేయనున్నట్లు సంబంధిత అధికారులు తెలిపారు.కుడి కాలువ పరిధిలోని చెరువులను, కుంటలను నింపుకొని తాగునీటి అవసరాలకు వాడుకోవాలని అధికారులు సూచించారు.

## రోడ్డు ప్రమాదంలో ఇంటిలిజెన్స్ హెడ్ కానిస్టేబుల్ వెంకటరాజు మృతి

- అశ్రునయనాలతో ముగిసిన ఇంటిలిజెన్స్ హెడ్ కానిస్టేబుల్ వెంకటరాజు అంతిమయాత్ర
- కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపిన ఇంటిలిజెన్స్ ఐజీ పీహెచ్‌డీ రామకృష్ణ, జిల్లా ఎస్పీ తుషార్ డూడి

**చీరాల, మే23, ప్రభాతవార్త**



రోడ్డు ప్రమాదంలో బాపట్ల జిల్లా ఇంటిలిజెన్స్ విభాగంలో పని చేస్తున్న హెడ్ కానిస్టేబుల్ కీర్తి వెంకట రాజు మృతి చెందిన సంఘటన చోటు చేసుకుంది. చీరాల పట్టణానికి చెందిన హెడ్ కానిస్టేబుల్ కే.వెంకట రాజు(45) ఇంటిలిజెన్స్ విభాగం నందు విధులు నిర్వహిస్తున్నాడు. గురువారం గుంటూరు నుండి చీరాలకు కారులో వస్తుండగా అర్ధరాత్రి సమయంలో పెద్దనందిపాడు- పర్చూరు రహదారిలో జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. శుక్రవారం ఆయన స్వస్థలమైన చీరాల పట్టణంలోని స్థానిక స్మశాన వాటికలో వారి కులాచారాల మేరకు పోలీసు లాంఛనాలతో అంత్యక్రియలను నిర్వహించారు. ఇంటిలిజెన్స్ హెడ్ కానిస్టేబుల్ కే.వెంకటరాజు రోడ్డు ప్రమాదంలో మృతి చెందడం పట్ల ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఇంటిలిజెన్స్ ఐజీ పీహెచ్‌డీ రామకృష్ణ, జిల్లా ఎస్పీ తుషార్ డూడిలు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. అతడి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. అంకితభావంతో విధులు నిర్వహించే వ్యక్తిని కోల్పోవడం బాధాకరమన్నారు. అతడి కుటుంబానికి పోలీసు యంత్రాంగం అండగా ఉంటుందని తెలిపారు. ఇంటిలిజెన్స్ ఐజీ పీహెచ్‌డీ రామకృష్ణ కే.వెంకట రాజు పార్థివ దేహానికి పుష్పాంజలి సమర్పించి ఘన నివాళి అర్పించారు. తీవ్ర శోకసంద్రంలో ఉన్న కుటుంబ సభ్యులను ఓదార్చారు. పోలీసు శాఖ నుండి మట్టి ఖర్చుల నిమిత్తం లక్ష రూపాయల నగదును కుటుంబ సభ్యులకు అందజేశారు. చీరాల డీఎస్పీ మొయిన్, రీజనల్ ఇంటిలిజెన్స్ ఆఫీసర్ వి.శ్రీరామ్, బాపట్ల ఇంటిలిజెన్స్ ఇన్‌స్పెక్టర్ జీవీ నారాయణ, చీరాల - 2 టౌన్ ఇన్‌స్పెక్టర్ నాగభూషణం, చీరాల రూరల్ సీఐ శేషగిరిరావు, ఇతర పోలీసు అధికారులు సిబ్బంది కే.వెంకట రాజు అంతిమయాత్రలో పాల్గొని స్థానిక స్మశాన వాటికలో కులాచారాల మేరకు పోలీసు లాంఛనాలతో అంత్యక్రియలను నిర్వహించారు.



# విద్యుత్ అధికారుల ఆకస్మిక దాడులు



**చీరాల, మే23, ప్రభాతవార్త**

చీరాల మండలంలో చీరాల రూరల్ సెక్షన్ పరిధిలోని పలు గ్రామాలలో విద్యుత్ విజిలెన్స్ విభాగం వారు, విద్యుత్ ఆపరేషన్ విభాగం వారు సంయుక్తంగా శుక్రవారం తనిఖీలు నిర్వహించారు. విజిలెన్స్ ఎగ్జిక్యూటీవ్ ఇంజనీర్ ఉషారాణి, ఆపరేషన్ ఎగ్జిక్యూటీవ్ ఇంజనీర్ జాన్ థామస్ నేతృత్వంలో 35 బృందాలుగా ఏర్పడి 2263 విద్యుత్ సర్వీసులను పరిశీలించారు. అందులో భాగంగా అక్రమంగా విద్యుత్ చౌర్యం చేస్తున్న 16 మందికి రూ.29,100 అపరాధ రుసుం విధించారు. అనుమతించిన లోడ్‌కు మించి విద్యుత్ వినియోగించిన 342 మందికి రూ.12,38,000 అపరాధ రుసుం విధించినట్లు తెలిపారు. విద్యుత్ చౌర్యం సామాజిక నేరమని, దీని విషయంలో ఎవరికైనా సమాచారం ఉంటే 8331024029, 9493174299 నెంబర్లకు ఫోన్ లేదా వాట్సప్ ద్వారా ఫిర్యాదు చేయవచ్చని తెలిపారు.ఫిర్యాదు చేసిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని విజిలెన్స్ అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో విజిలెన్స్ డిప్యూటీ ఎగ్జిక్యూటీవ్ ఇంజనీర్, ఆపరేషన్ డిప్యూటీ ఎగ్జిక్యూటీవ్ ఇంజనీర్ బి.హరి ప్రసాద్(చీరాల), పి.శ్రీనివాసరావు(వేటపాలెం), జే.శ్రీనివాసులు(పర్చూరు), మండల ఏఈలు పాల్గొన్నారు.



# సామాజిక అసమానతలు తొలగించేందుకే విద్య

**వేటపాలెం, మే23, ప్రభాతవార్త**

కౌమరదశలో ఉన్న బాలికలకు విద్య అనేది వ్యక్తిగత, సామాజిక ఎదుగుదలకు ఎంతో దోహదపడుతుందని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ సజ్జా పుష్పవల్లి తెలిపారు. శుక్రవారం వేటపాలెం మండలంలోని ఓఆర్ఎస్ స్కూల్ అంగన్‌వాడీ కేంద్రాలు, చేగుడి పల్లె, నాయనపల్లి, బాపయ్య నగర్ తదితర ప్రాంతాల్లో జరిగిన కిశోర వికాసం కార్యక్రమంలో ఆమె ప్రసంగించారు. విద్య చట్ట విరుద్ధమైన కార్యకలాపాల్లో పాల్గొనకూడదని తెలియజేస్తుందని, సామాజిక అసమానతలను తొలగించడంలో విద్య, కీలక పాత్ర పోషిస్తుందని వివరించారు. ఈ కార్యక్రమంలో సోషల్ కౌన్సిలర్ ఆర్.బేబి, మహిళా పోలీసులు శ్రీదేవి, సువర్ణ, పద్మజ, అంబికా, అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆయాలు పాల్గొన్నారు.



# రాజీనామా యోచనలో బంగ్లా చీఫ్ యూనస్

## ఎన్నికలు నిర్వహించాలని ఒత్తిడి చేస్తున్న ఆర్మీ




**ఢాకా, మే 23:** బంగ్లాదేశ్ తాత్కాలిక ప్రభుత్వాధినేత ప్రొఫెసర్ ముహమ్మద్ యూనస్ తన పదవికి రాజీనామా చేసే యోచనలో ఉన్నట్లు తెలుస్తోంది. ఒకవైపు రాజకీయ పార్టీలు కలిసి రాకపోవడం, మరోవైపు ఎన్నికలను నిర్వహించాలని ఆర్మీ ఒత్తిడి చేస్తున్న నేపథ్యంలో ఆయన రాజీనామా గురించి ఆలోచిస్తున్నారన్న వార్తలు వస్తున్నాయి.
షేక్ హసీనా ప్రభుత్వాన్ని గద్దె దింపడంలో కీలక పాత్ర పోషించిన విద్యార్థుల నేతృత్వంలోని నేషనల్ సిటిజన్ పార్టీ పార్టీ చీఫ్ నిద్ ఇస్లాం చేసిన వ్యాఖ్యలు ఈ వార్తలకు మరింత బలాన్ని చేకూరుస్తున్నాయి. యూనస్ రాజీనామా గురించి తాను కూడా వింటున్నానని, ఇదే విషయంపై చర్చించడానికి తాను ఆయన దగ్గరికి వెళ్లినట్లు ఇస్లాం పేర్కొన్నారు. అయితే రాజీనామా గురించి తాను ఆలోచిస్తున్నది నిజమే అని యూనస్ చెప్పారని ఇస్లాంఅన్నారు. రాజకీయ పార్టీలు ఒకే తాటిపైకి రాకపోతే తాను ఒక్కడిని ఏమీచేయలేనన్న అభిప్రాయన్ని ఇస్లాంతో యూనస్ వ్యక్తం చేసినట్లు బిబిసి బంగ్లా నివేదించింది. గత ఏడాది ఆగస్టు 5, 2024న షేక్ హసీనా ప్రభుత్వానికి వ్యతిరేకంగా బంగ్లా దేశ్‌లో భారీ నిరసనలు జరిగాయి. నిరసనలు హింసాత్మకంగా మారడంతో షేక్ హసీనా దేశం విడిచి భారతదేశానికి వచ్చారు. ఉద్రిక్తతల నేపథ్యంలో తాత్కాలిక ప్రభుత్వాధినేతగా యూనస్‌ను విద్యార్థి నాయకులు, ఆర్మీ, ఇతర రాజకీయ పార్టీలు నియమించారు. వాస్తవానికి డిసెంబర్‌లోగా ఎన్నికలు నిర్వహించాలని ఆర్మీ చీఫ్ జనరల్ వకీర్ ఉజ్ జమాన్ ఇప్పటికే యూనస్‌కు అల్టిమేటం జారీ చేశారు. మరోవైపు బంగ్లాదేశ్ ప్రతిపక్ష పార్టీ నాయకురాలు ఖలీదా జియా వీలైనంత త్వరగా ఎన్నికలు నిర్వహించాలని డిమాండ్ చేస్తున్నారు. ఇదే సమయంలో యూనస్ తీసుకున్న కొన్ని నిర్ణయాలు ఆర్మీకి నచ్చలేదు. దీంతో ఆర్మీ చీఫ్‌కు యూనస్‌కు మధ్య గ్యాప్ పెరుగుతూ వస్తోంది. వాస్తవానికి షేక్ హసీనా ప్రభుత్వం కూలిన తర్వాత ఆర్మీ చీఫ్‌కు యూనస్‌కు మధ్య మంచి సంబంధాలు ఉండేవి. రానురానూ అవి సన్నగిల్లుతూ వచ్చాయి. ఇంతలో, దేశంలో తీవ్రమైన ద్రవ్యోల్బణం, నిరుద్యోగం, ఆర్థిక సవాళ్లు యూనస్‌ను మరింత ఇబ్బందుల్లోకి నెట్టాయి.
అన్ని వైపుల నుంచి సమస్యలు చుట్టు ముట్టిన నేపథ్యంలో తాను ఇక ప్రభుత్వాధినేతగా కొనసాగలేనని యూనస్ విద్యార్థి పార్టీ నాయకుడు ఇస్లాంతో చెప్పినట్లు తెలుస్తోంది. షేక్ హసీనాకు చెందిన అవామీ లీగ్‌ను నిషేధించాలని మే 10న బంగ్లాదేశ్‌లో ఒక పెద్ద నిరసన జరిగింది. ఢాకాలో మళ్లీ నిరసనలు, హింసాత్మక సంఘటనలు చోటుచేసుకుంటున్నాయి. దేశంలో ఉన్న ప్రస్తుత రాజకీయ వాతావరణం, నిరసనల కారణంగా తాను పని చేయలేకపోతున్నానని యూనస్ చెప్పినట్లు సమాచారం. ఇప్పటికైనా అన్ని రాజకీయ పార్టీలు కలిసి రాకపోతే తాను రాజీనామా చేయడం కంటే గత్యంతరం లేదన్న యోచనలో ఆయన ఉన్నట్లు తెలుస్తోంది. యూనస్‌తో కలిసి ప్రభుత్వంలోకి వచ్చిన చాలామంది నాయకులు ఇప్పటికే రాజీనామా చేశారు.
తాను కూడా ఇక పదవిలో కొనసాగడానికి ఇష్టపడటం లేదని, అందుకే కొత్త తాత్కాలిక ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయాలని యూనస్ విద్యార్థి నాయకులను కోరినట్లు సమాచారం. యూనస్ రాజీనామా వార్తలపై నిపుణులు మరో విధంగా స్పందిస్తున్నారు. యూనస్‌పై ఒత్తిడి పెరుగుతున్న నేపథ్యంలో రాజీనామా చేస్తానని బెదిరించి మద్దతును పెంచుకునే యోచనలో ఉన్నట్లు కొందరు విమర్శలుచేస్తున్నారు.




# హింసను వీడుతున్న ఈశాన్య ప్రాంతం!

## పెట్టుబడులకు హబ్‌గా మారుస్తాం: ప్రధానిమోడీ

**న్యూఢిల్లీ, మే 23:** ఈశాన్య రాష్ట్రాలు ఎప్పుడూ లేనంతంగా నేడు పురోగమిస్తున్నాయని ప్రధాని నరేంద్ర మోడీ అన్నారు. వాటి అభివృద్ధి పథాన్ని వేగవంతం చేయాలని ప్రభుత్వం నిశ్చయించుకుందని చెప్పారు. ఈశాన్య ప్రాంత వైవిధ్యమే దాని అతిపెద్ద బలం అని, ఈ ప్రాంతం అభివృద్ధి మార్గంలో ముందు వరుసలో నిలుస్తోందన్నారు. ఈ మేరకు ప్రధాని మోడీ రైజింగ్ నార్త్ ఈస్ట్ ఇన్వెస్టర్స్ సమ్మిట్‌లో పాల్గొని ప్రసంగించారు. ఈ ఈవెంట్‌కు ఈశాన్య రాష్ట్రాల ముఖ్యమంత్రులు, పలువురు కేంద్ర మంత్రులు, అధికారులు, దౌత్యవేత్తలతో పాటు తదితరులు హాజరయ్యారు. గతంలో ఈశాన్య ప్రాంతంఅంటే బాంబులు, తుపాకులు, రాకెట్లకు మారుపేరుగా ఉండేదని, దానివల్ల యువత చాలా అవకాశాలు కోల్పోయారని నరేంద్ర మోడీ అన్నారు. అయితే గడచిన దశాబ్ద కాలంలో దేశంలోని ఈశాన్యప్రాంత యువత హింసను వదిలిపెట్టారని తెలిపారు. తమ ప్రభుత్వం ఉగ్రవాదం, నక్సలిజాన్ని ఉపేక్షించడం లేదన్నారు. రానున్న కాలంలో ఈశాన్య ప్రాంతాన్ని అవకాశాల భూమిగా చేయడం, జాతీయ, అంతర్జాతీయ పెట్టుబడులను ఆకర్షించడం లక్ష్యంగా ఈ శిఖరాగ్ర సమావేశం నిర్వహిస్తున్నట్లు అధికారులు తెలిపారు. దీనివల్ల కీలక వాటాదారులు, ఇన్వెస్టర్లు, విధాన రూపకర్తలను ఒకే వేదిక వస్తారని చెప్పారు. పలు రోడ్‌షోలు, రాష్ట్ర స్థాయి రౌండ్ టేబుల్‌సమావేశం వంటి ప్రీసమిట్ కార్యక్రమాల తర్వాత ఈ శిఖరాగ్ర సమావేశాన్ని నిర్వహిస్తున్నారు. ఈ శిఖరాగ్ర సమిట్‌లో మంత్రుల సమావేశాలు, బిజినెస్ టు గవర్నమెంట్ సెషన్స్, బిజినెస్ టు బిజినెస్ మీటింగ్స్ పాలసీ ఎగ్జిబిషన్లు వంటి రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వా కార్యక్రమాలు ఉంటాయని అధికారులు తెలిపారు. పర్యాటకం, వ్యవసాయఆహార ప్రాసెసింగ్ అనుబంధరంగాలు, వస్త్రాలు,చేనేత, హస్తకళలు, ఆరోగ్య సంరక్షణ, విద్య, నైపుణ్యాభివృద్ధి, సమాచార సాంకేతికత సమాచార సాంకేతికత ఆధారిత సేవలు, మౌలిక సదుపాయాలు, లాజిస్టిక్స్, ఇంధనం, వినోదం, క్రీడా రంగాల్లో పెట్టుబడులను ప్రోత్సహించడంపై ఈసదస్సు ప్రధానంగా దృష్టి సారించింది.

## బెయిల్ రావడంతో గ్యాంగ్‌రేప్ నిందితుల కార్లర్యాలీ

**హావేరి(కర్ణాటక),మే 23:** కర్ణాటకలో జరిగిన ఓ సామూహిక అత్యాచారం కేసులో నిందితులకు బెయిల్ లభించడం, ఆ తర్వాత వారు భారీ ఊరేగింపు నిర్వహించడం తీవ్ర వివాదాస్పదంగా మారింది. ఈ ఘటనపై సర్వత్రా ఆగ్రహం వ్యక్తమవుతోంది. సుమారు 16 నెలల క్రితం జరిగిన ఈ దారుణ ఘటనకు సంబంధించి ఏడుగురు ప్రధాన నిందితులకు హావేరి సెషన్స్ కోర్టు ఇటీవల బెయిల్ మంజూరు చేసింది. హావేరి జిల్లాలో 2024 జనవరి 8న ఓ మతాంతర జంట హోటల్ గదిలో ఉండగా, కొందరు వ్యక్తులువారిపై దాడిచేశారు. మహిళను సమీపంలోని అటవీ ప్రాంతానికి లాక్కెళ్లి సామూహిక అత్యాచారానికి పాల్పడ్డారని ఆరోపణలున్నాయి. ఈ కేసుకు సంబంధించి అఫ్తాబ్ చందనకట్టి, మదార్ సాబ్ మండక్కి, సమీవుల్లా లాలనవర్, మహమ్మద్ సాదిక్ అగసిమని, షోయబ్ ముల్లా, తౌసిప్ చోటి, రియాజ్ సవికేరి అనే ఏడుగురు ప్రధాన నిందితులను పోలీసులు అరెస్ట్ చేసి జ్యుడీషియల్ కస్టడీకి తరలించారు. ఇటీవల వీరికి బెయిల్ లభించడంతో, హావేరిలోని అక్కి ఆలూర్‌పట్టణంలో బైక్‌లు,కార్లతోభారీ ఊరేగింపు నిర్వహించారు. నిందితులు నవ్వుతూ, విజయ సంకేతాలు చూపుతున్న వీడియోలు సామాజిక మాధ్యమాల్లో వైరల్ కావడంతో తీవ్ర దుమారం రేగింది.

# హార్వర్డ్ వర్సిటీలో విదేశీ విద్యార్థుల ప్రవేశాలపై నిషేధం

## నిధులకోత పెట్టిన ట్రంప్.. మరో కొత్త ఉత్తర్వు జారీ



**వాషింగ్టన్, మే 23:** హార్వర్డ్ యూనివర్సిటీలో విదేశీ విద్యార్థుల ప్రవేశంపై ట్రంప్ సర్కారు నిషేధం ప్రకటించింది. ఇప్పటికే యూనివర్సిటీకి నిధుల్లో కోత పెట్టిన అమెరికా ప్రభుత్వం 2025-26 విద్యా సంవత్సరం నుంచి హార్వర్డ్ విశ్వవిద్యాలయంలో విదేశీ విద్యార్థుల ప్రవేశాలను నిషేధం విధించింది. ఈ మేరకు డిపార్ట్‌మెంట్ ఆఫ్ హోమ్‌ల్యాండ్ సెక్యూరిటీ (డీహెచ్ఎస్) కార్యదర్శి క్రిస్టి నోయెమ్ యూనివర్సిటీకి లేఖ రాసారు. ట్రంప్ సర్కారు నిర్ణయం తర్వాత హార్వర్డ్ ఇకపై కొత్త విదేశీ విద్యార్థులను అడ్మిషన్లు ఉండవు. ఇప్పటికే యూనివర్సిటీలో చదువుతున్న విదేశీ విద్యార్థులు మరొక విశ్వవిద్యాలయానికి బదిలీ కావాల్సి ఉంటుంది. లేకపోతే అమెరికాను విడిచి వెళ్లాల్సి ఉంటుంది. ఈ రెండింటిలో ఏది చేయకపోయినా చట్టపరమైన చర్యలు ఉంటాయని నోయెమ్ హెచ్చరించారు. విదేశీ విద్యార్థులపై నిషేధం నిర్ణయం తక్షణమే అమలులోకి వస్తుందని నోయెమ్ లేఖలో పేర్కొన్నారు. అంతేకాకుండా, విశ్వవిద్యాలయం స్టూడెంట్ అండ్ ఎక్స్చేంజ్ విజిటర్ ప్రోగ్రామ్ (ఎస్ఇవిఐఎస్) సర్టిఫికేషన్ కూడా ట్రంప్ ప్రభుత్వం రద్దు చేసినట్లు చెప్పారు. విదేశీ విద్యార్థులు వీసాలు, యునైటెడ్ స్టేట్స్‌లో చదువుకోవడానికి ప్రవేశం పొందే వ్యవస్థనే ఎస్ఇవిఐఎస్ అంటారు. హార్వర్డ్ యూనివర్సిటీపై ట్రంప్ సర్కారు తీవ్రమైన ఆరోపణలు చేసింది. హార్వర్డ్‌లో యూదు వ్యతిరేక ప్రచారం జరుగుతోందని, చైనా కమ్యూనిస్ట్ పార్టీతో వర్సిటీ కలిసి పనిచేస్తుందని, అలాగే, హమాస్‌కు మద్దతుగా వ్యవహరిస్తోందని ట్రంప్ ప్రభుత్వం ఆరోపిస్తోంది. విదేశీ విద్యార్థులను చేర్చుకోవడం, వారి నుంచి అధిక ట్యూషన్ ఫీజుల నుంచి బిలియన్ డాలర్ల సంపదను కూడబెట్టుకోవడం విశ్వవిద్యాలయాలకు హక్కు కాదని నోయెమ్ చెప్పారు. హార్వర్డ్ విశ్వవిద్యాలయంలో 140 కంటే ఎక్కువ దేశాల నుంచి ఏటా అడ్మిషన్లు పొందుతున్నారు.
ఒక్క మసాచుసెట్స్‌లోని హార్వర్డ్ కేంబ్రిడ్జ్ క్యాంపస్‌లోనే దాదాపు 6,800 మంది విదేశీ విద్యార్థులు చేరుతున్నారు. వీరిలో ఎక్కువ మంది గ్రాడ్యుయేట్ విద్యార్థులే. ట్రంప్ సర్కారు నిర్ణయాన్ని హార్వర్డ్ విశ్వవిద్యాలయం ఖండించింది. ఇది చట్టవిరుద్ధమైన చర్యగా అభివర్ణించింది. ఈ చర్య యూనివర్సిటీకి, అమెరికాకు తీవ్రమైన హాని కలిగించే అంశంగా పేర్కొంది.

# సియాంగ్ ప్రాజెక్టు వద్దంటున్న గ్రామాల ప్రజలు!

## చైనానుంచి ముప్పు తప్పదంటున్న ముఖ్యమంత్రి పెమా ఖండూ



**ఇటానగర్, మే 23:** రాష్ట్రంలోని సియాంగ్ జిల్లాలోని బిగింగ్ గ్రామంలో నిర్మించతలపెట్టిన 11వేల మెగావాట్ల సియాంగ్ ఎగువ బహుళార్థసాధక ప్రాజెక్టుసర్వేను ఆప్రాంత ప్రజలు తీవ్రంగా వ్యతిరేకించారు. ఈ ప్రాజెక్టు సర్వేకోసం గ్రామాల్లో శాంతిభద్రతల సమస్యలు రాకుండా కేంద్ర సాయుధ దళాలను నియమించడంపైనా స్థానికులు తీవ్ర ఆగ్రహం వ్యక్తంచేసారు. సియాంగ్ జిల్లాకేంద్రంలోను, పరిసర గ్రామాల్లోను ఈ కేంద్రబలగాలను మోహరించారని గ్రామస్తులు చెపుతున్నారు. ఎగువ సియాంగ్, తూర్పు సియాంగ్ జిల్లాల్లోకూడా ఇదేపరిస్థితి ఉందని, జాతీయ హైడ్రో ఎలక్ట్రిక్ పవర్ కార్పొరేషన్ ఈగ్రామాల్లో సర్వే సాధ్యాసాధ్యాల నివేదికను రూపొందించేందుకు యత్నిస్తుండటంతో గ్రామస్తులు అడ్డుకుంటున్నారు. సియాంగ్ నదిపై నిర్మించతలపెట్టిన ఈ ప్రాజెక్టువల్ల తమకు అపారనష్టం వాటిల్లుతుందని ఆప్రాంత రైతులు చెపుతున్నారు. నిరసనకారులు మొత్తం అందరూ మహిళలే తమ ఇళ్లనుంచి బయటికి వచ్చి ప్లకార్డులు ప్రదరిస్తూ నిరసన నినాదాలుచేసారు. సియాంగ్ స్వదేశీ రైతు వేదిక (సిఐఎఫ్ఎఫ్) ఆధ్వర్యంలో నిరవధిక ధర్నాకు కూడా పిలుపునిచ్చారు. మరికొన్ని స్థానిక సంఘాలు ఇందుకు తోడయ్యాయి. వెంటనే పారామిలిటరీ దళాలను ఉపసంహరించాలని, ఎస్ఐఎఫ్ఎఫ్‌తో చర్చలుజరిపి ఈ ప్రాజెక్టువల్ల దెబ్బతింటున్న కుటుంబాలను పరిగణనలోనికి తీసుకోవాలని డిమాండ్‌చేసారు. వాస్తవానికి ఈ ఫోరం ఆధ్వర్యంలో ఈరైతు కుటుంబాలు నిరవధికంగా వ్యతిరేకిస్తూ వచ్చారు. నిర్బంధ సర్వే అనేది రాజ్యాంగం మాకు కల్పించిన ప్రాథమిక హక్కులను ఉల్లంఘించడ మేనన్నారు. అధికారాలను ఉపయోగించి ప్రభుత్వం తమహక్కులను కాలరాస్తోందని ఆరోపించారు.

# కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలాసీతారామన్‌కు ఢిల్లీకోర్టు నోటీసులు!

**న్యూఢిల్లీ, మే 23:** ఆప్ నాయకుడు సోమ్‌నాథ్ భర్తీ భార్య లిపికా మిత్రా దాఖలుచేసిన పరువునష్టం కేసులో కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలాసీతారామన్‌కు ఢిల్లీకోర్టు నోటీసులు పంపించింది. 2024 సార్వత్రిక ఎన్నికల ప్రచారంలో సీతారామన్ తనకు తన భర్తకు పరువుకు భంగం కలిగించేలా అప్రతిష్టాకరమైన వ్యాఖ్యలుచేసారని ఆమె ఆరోపించారు. మిత్రా కథనం ప్రకారం ఆర్థికమంత్రి తమ మధ్య ఉన్న పాత వివాదాలను తెరపైకి తెచ్చి సోమ్‌నాథ్‌భర్తీ ప్రతిష్టకు భంగం కలిగించే ప్రయత్నంచేసి ఎన్నికల్లో కారుచౌక లబ్దిపొందేందు యత్నించారని ఆరోపించారు. దేశంలో ప్రతి భార్యభర్తల మధ్య జరిగినట్లే తమ మధ్యకూడా వివాదాలు వచ్చాయని, అయితే స్నేహితులు, శ్రేయోభిలాషుల జోక్యంతో ఈ సమస్యలు 2019 మే ఏడోతేదీనే పరిష్కారం అయ్యాయన్నారు. దీనితో తాము తమ పిల్లలతో సంతోషంగా జీవిస్తున్నామన్నారు. ఆర్థికమంత్రి తనను, తనభర్తను కావాలనే కించపరిచారని, తమ రాజకీయ లబ్దికోసం, బిజెపి అభ్యర్థి గెలుపుకోసం ఇలాంటి చౌకబారు ప్రచారంచేసారని, అందువల్లనే తనభర్త ఓటమి పాలయ్యారని ఆరోపించారు. నేను నాభర్త పిల్లలతో సంతోషంగా జీవిస్తున్నట్లు తెలిపారు. సీతారామన్ వ్యాఖ్యలు తప్పుదారిపట్టించేవిగానే కాకుండా భర్తీ ప్రతిష్టను దెబ్బతీసేవిగా ఉన్నాయని,సంఘంలో కూడా ఆయన పరువుకు భంగం కలిగించారన్నారు. ఆమె పిటిషన్‌తో అదనపు చీఫ్ జ్యుడిషియల్ మేజిస్ట్రేట్ పారస్ దలాల్ ఈనెల 19వ తేదీ ఉత్తర్వులు జారీచేస్తూ ఆర్థిక మంత్రికి నోటీసులు జారీచేయాలని, భారతీయ నాగరిక్ సురక్షా సంహిత పరిధిలో ఈనోటీసులు ఇవ్వాలన్నారు. బిఎన్ఎస్ఎస్ 223 సెక్షన్‌కింద ఈకేసులోప్రతివాదికి అవకాశం ఇవ్వాలని నిర్ణయించినట్లు తెలిపారు. అందువల్లనే ప్రతివాదికి నోటీసులు జారీచేయాలని ఆదేశించారు. తర్వాత విచారణను జూన్ 12వ తేదీకి వాయిదావేసారు.

# కోటియా అభివృద్ధికి 16 మంది సభ్యులతో కమిటీ

## ఆంధ్రతో వివాదం వేళ.. ఒడిశా ప్రభుత్వం చర్యలు

## రెండు రాష్ట్రాల మధ్య దశాబ్దాలుగా సరిహద్దు వివాదం

**భువనేశ్వర్, మే 23:** కోరాపుట్ జిల్లాలోని వివాదాస్పద కోటియా ప్రాంతంలో పరిపాలనా నియంత్రణను బలోపేతం చేసి అభివృద్ధిని వేగవంతం చేయాలన్న వ్యూహాత్మక చర్యగా, ఒడిశా ప్రభుత్వం 16 మంది సభ్యులతో కూడిన ఉన్నత స్థాయి కమిటీని ఏర్పాటు చేసింది. రెవెన్యూ మరియు విపత్తు నిర్వహణ శాఖ మంత్రి సురేష్ పూజారి అధ్యక్షతన ఈ కమిటీ, సంక్షేమ సేవల సమర్థవంతమైన అమలుకు, ఒడిశా భౌగోళిక సమగ్రతను రక్షించేందుకు మరియు ప్రాంతీయ సాంస్కృతిక గుర్తింపును ప్రోత్సహించేందుకు పనిచేస్తుంది. కోరాపుట్ జిల్లా, పోటాంగి బ్లాక్‌లోని 28 రెవెన్యూ గ్రామాలతో కూడిన కోటియా గ్రామ పంచాయతీపై ఒడిశా మరియు ఆంధ్రప్రదేశ్ మధ్య దశాబ్దాలుగా సరిహద్దు వివాదం కొనసాగుతోంది. 1936 నాటి ఒరిస్సా ఆర్డర్ వంటి చారిత్రక మరియు పరిపాలనా ఆధారాలు కోటియాను ఒడిశాలో భాగంగా గుర్తించినప్పటికీ, ఆంధ్రప్రదేశ్ 21 గ్రామాలపై తన అధికారం కొనసాగిస్తూ వస్తోంది. రెండూ రాష్ట్రాలు ప్రత్యామ్నాయ సంక్షేమ సేవలు అందించడంతో సుమారు 5,500 గిరిజనుల జీవితాల్లో అయోమయం, ద్వంద్వ గుర్తింపు సమస్యలు ఎదురవుతున్నాయి. ఇటీవల ఆంధ్రప్రదేశ్ అధికారులు నేరెదివల్స గ్రామంలోకి ప్రవేశించి ఆధార్ వివరాలు నవీకరించడం, పింఛన్లు మరియు విద్యార్థులకు అనుబంధ సహాయం వంటి సేవలు అందించడంతో వివాదాన్ని మరింత తీవ్రతరం చేసింది. ఇదే సమయంలో, ఒడిశా విద్యుత్ ఉపకేంద్రం వంటి మౌలిక సదుపాయాల ప్రాజెక్టులను అడ్డుకునేందుకు ఆంధ్ర అధికారులు యత్నించినట్లు సమాచారం. కోటియా ప్రాంత అభివృద్ధికి సమగ్ర ప్రణాళిక సిఫారసు చేయడంస్వతంత్ర కార్యాలయంతో కూడిన సీనియర్ అధికారిని నాయకత్వం వహించే ప్రత్యేక పరిపాలనా ఏజెన్సీ ప్రతిపాదించడం ఆంధ్రప్రదేశ్ అందించే సంక్షేమ పథకాలతో పోల్చి, ఒడిశా పథకాలు మరింత పోటీగా లేదా మెరుగ్గా ఉండేలా చూడటం. "ఒడియా అస్మితా" కార్యక్రమం కింద ఒడియా భాష, సంస్కృతి మరియు సంప్రదాయాలను ప్రోత్సహించడంవివిధ శాఖల పథకాల సమన్వయంతో సమగ్ర అభివృద్ధి సాధించటం ఈ కమిటీ ముఖ్య లక్ష్యంగా చెపుతున్నారు. ఈ కమిటీలో రెవెన్యూ, హోం, ఎస్టీ,ఎస్సీ అభివృద్ధి, గ్రామీణాభివృద్ధి, కార్మిక, ఆహార సరఫరా, ఆరోగ్యం, విద్య, పంచాయతీరాజ్ మరియు ఒడియా భాషా సంస్కృతి శాఖల సీనియర్ అధికారులు సభ్యులుగా ఉన్నారు.
అదనంగా, కోరాపుట్ కలెక్టర్ మరియు ఎస్పీ, దక్షిణ పశ్చిమ పరిధి డిఐజి, సదరన్ రెవెన్యూ డివిజనల్ కమిషనర్ (ఆర్డీసీ) కూడా సభ్యులుగా ఉన్నారు. ఈ కమిటీని సీఎం మోహన్ చరణ్ మజ్జీ ఆధ్వర్యంలో జరిగిన ఉన్నత స్థాయి సమావేశం తర్వాత ఏర్పాటు చేయడం, కోటియా విషయంలో ఒడిశా ప్రభుత్వ దృఢ సంకల్పాన్ని సూచిస్తుంది. ఇది ఒడిశా పరిపాలనా ఖచ్చితత్వాన్ని మరియు ప్రాంతీయ సమగ్ర అభివృద్ధిని భద్రపరిచే విధంగా విధాన, సంస్థాగత మద్దతును అందించనుంది కేంద్ర ప్రభుత్వం మాత్రమే రాష్ట్రాల సరిహద్దులను మార్చగలదని సుప్రీం కోర్టు స్పష్టతనిచ్చినప్పటికీ, సేవల అందకం మరియు గుర్తింపుతో కూడిన భూవివాదం కోటియా ప్రజల దైనందిన జీవితాలపై ప్రభావం చూపుతూనే ఉంది. ఈ నేపథ్యంలో ఒడిశా ప్రభుత్వం తాజా చర్యగా తీసుకున్న కమిటీ ఏర్పాటు, తన హక్కును సమర్థంగా వినిపించడం మరియు సరిహద్దు ప్రాంతంలో సమగ్ర అభివృద్ధికి దోహదపడే ప్రయత్నంగా భావించబడుతోంది.

# అమ్మా.. నేను దొంగను కాదే.. నన్ను నమ్మవే...!

## ఆత్మహత్యకు ముందు లేఖరాసిన 12 యేళ్ల బాలుడు

**కోల్‌కత్తా, మే 23:** అమ్మా నేను చిప్ల ప్యాకెట్ దొంగతనం చేయలేదే. పదిమందిలో నాకు జరిగిన అవమానం భరించలేకున్నా అంటూ ఒకనోట్‌రాసి పెట్టి మరీ 12 ఏళ్ల బాలుడు పశ్చిమబెంగాల్‌లో ఆత్మహత్యచేసుకున్న ఉదంతం చూపరులను కంటతడపెట్టింది. పశ్చిమమెద్నిపూర్ జిల్లాలో ఈసంఘటన జరిగిందని పోలీసులు తెలిపారు. కృష్ణేందు దాస్ అనే ఏడోతరగతి విద్యార్థి ఒక షాపులోకి వెళ్లి చిప్స్ కొనుగోలు కోసం చూస్తున్నాడు.
షాప్‌కీపర్‌ను పదేపదే చిప్స్‌కావాలని కోరినట్లు ఆతడి కుటుంబీకులు చెపుతున్నారు. షాప్‌కీపర్ సుభాంకర్ దీక్షిత్ కేకలు విన్నా స్పందించలేదని తెలుస్తోంది. అంకుల్ నేను చిప్స్‌కొనుక్కుంటానని చెప్పినా పట్టించుకోలేదని ఆసమయంలో అక్కడ ఎవ్వరూలేకపోవడంతో ప్రవేశద్వారం వద్దనే ఉన్న ప్యాకెట్‌ను తీసుకున్నట్లు తెలిపారు.
ఆ తర్వాత సొమ్ములు ఇవ్వచ్చులే అన ఉద్దేశ్యంతోనే తీసుకున్నట్లు కుటుంబీకులు చెపుతున్నారు. ఆ తర్వాత షాప్‌కీపర్ వచ్చాడు. కృష్ణేందును కిందపడేసి తీవ్రంగా కొట్టి ఆతడిచేత ప్రజల గుంపు ముందు గుంజీలు తీయించినట్లు కుటుంబీకులు పోలీస్ ఫిర్యాదులో తెలిపారు. బాలుడి తల్లికూడా ఆ సంఘటన ప్రాంతానికివెళ్లి తన కుమారుడినే తిట్టిందని తేలింది. తాను సొమ్ములు తర్వాత ఇవ్వచ్చులే అనే తీసుకున్నానని, అయితే షాప్‌కీపర్ తనను కొడుతూ తిడుతున్నాడని చెప్పాడు. దీక్షిత్ సమ్మతి లేకుండా తీసుకున్నందుకు ఆమె షాప్‌కీపర్‌కు క్షమాపణలు చెప్పింది. ఇంటికిరాగానే తన గదిలోకి పోయి తలుపులు వేసుకున్నా బాలుడు నోట్‌రాసి ఈ అఘాయిత్యానికి పాల్పడ్డాడు.
స్పృహతప్పి పడి ఉన్న కుమా రుడివద్ద సగం ఖాళీ అయిన పురుగు మందుల సీసాకూడా కనిపించింది. పక్కనే ఒకనోట్‌కూడా రాసి పెట్టి ఉంది. అమ్మా నేను దొంగను కాదే. నేను చిప్స్‌ప్యాకెట్ తస్కరించలేదే.. అంకుల్ అక్కడ లేడే. తిరిగొస్తుంటే కుర్‌కురే ప్యాకెట్ రోడ్డుపై పడి ఉందని, నాకు కుర్‌కురే ఇష్టం అని నీకు తెలుసుగా అని రాసి పురుగు మందు తాగి నందుకు నన్ను క్షమించవే అని రాసి పెట్టి ఆత్మహత్యకు యత్నించాడు. వెనువెంటనే బాలుడిని ఆసుపత్రికి తరలించి ఐసియులో చేర్పించినా తర్వాతచనిపోయినట్లు తేలింది. బాలుడు చనిపోయినట్లు తెలియగానే షాప్‌కీపర్ కూడా అదృశ్యం అయ్యాడు. ఆతడికోసం గాలిస్తున్నామని, కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించినట్లు పోలీసులు తెలిపారు.

# అత్యవసరసమయంలోనూ పాక్ మన విమానాలు అనుమతించలేదు

## పౌరవిమానయానశాఖ డైరెక్టర్‌జనరల్ వెల్లడి



**న్యూఢిల్లీ, మే 23:** అత్యవసర సమయంలో ల్యాండింగ్‌చేయాలని కోరినప్పటికీ పాకిస్థాన్ తన గగనతలంలోకి ప్రవేశించేందుకు అనుమతి నిరాకరించిందని పౌరవిమానయాన సంస్థ డైరెక్టర్ జనరల్ శుక్రవారం తెలిపారు. ఢిల్లీనుంచి శ్రీనగర్‌కు బయలుదేరిన ఇండిగో విమానం బుధవారం కుదుపులకు లోనయింది. ఉరుములు మెరుపులతో కూడిన వర్షం కారణంగా ఇండిగో విమానం అప్పటికే పాకిస్తాన్ గగనతలంవైపు ఉండటంతో అత్యవసరంగా ప్రవేశించేందుకు అనుమతికోరింది. అత్యవసరపరిస్థితి అని స్పష్టం చేసినా పాకిస్తాన్ నిరాకరించిందని డిజిసిఎ వెల్లడించింది. పాకిస్తాన్ తన గగనతలాన్ని భారత విమానాలకు నిషేధించిన సంగతి తెలిసిందే. ఆపరేషన్ సింధూర్‌నుంచి కూడా ఈ నిషేధం మరోనెలపాటు పొడిగించింది. దీనిపై డిజిసిఎ అధికారిక ప్రకటనచేస్తూ ఈ విషయమై విచారణచేస్తున్నట్లు వెల్లడించింది. 6ఇ-2142, ఎ321 నియో ఎయిర్‌క్రాఫ్ట్ పఠాన్‌కోట్ సమీపంలోకి వచ్చేసరికి భారీ ఉరుములు మెరుపులతో కూడిన వాతావరణం రావడంతో కుదుపులకు లోనయింది. క్రూసిబ్బంది నివేదికను అనుసరించి ఎయిర్‌ఫోర్స్ ఉత్తర కంట్రోల్‌కు సమాచారం ఇస్తూ ఎడమవైపు అంతర్జాతీయ సరిహద్దుకు వెళ్లేందుకు అనుమతి కోరారు. అయితే అందుకు అనుమతి రాలేదు. ఆ తర్వాత క్రూసిబ్బంది లాహోర్ కంట్రోల్‌రూమ్‌ను సంప్రదించారు. వాతావరణం నుంచి తప్పించుకునేందుకు కోరారు. లాహోర్‌సిబ్బందికూడా నిరాకరించారు. విమానంలోని క్రూ ముందు వెనక్కివచ్చేయాలని ప్రయతిననంచారు. అయితే అప్పటికే వాతావరణం పూర్తిగా మారిపోయింది. దీనితో అతితక్కువ దూరం ఉన్న రూటులో శ్రీనగర్‌కు వచ్చేందుకు ప్రయత్నించింది.అయినా కూడా ఉరుముల,మెరుపులు వాతావరణం ఎదుర్కొనక తప్పలేదు. దీనితో తప్పనిసరిపరిస్థితుల్లో ఎయిర్‌క్రాఫ్ట్ స్పీడు నిమిషానికి 8500 అడుగులు చొప్పున పెంచుకుంటూపోయారు. ఉరుములు మెరుపులు వాతావరణం అధిగమించేంతవరకూ ఇదే స్పీడును కొనసాగించారు. శ్రీనగర్ ఎటిసికి సమాచారం ఇచ్చి వెంటనే రాడార్ సంకేతాలు అందుకునేలా చేసుకోవడంతో విమానం సజావుగా లాండ్ అయింది.

# కేంద్రానికి ఆర్‌బిఐ భారీ డివిడెండ్

## రూ.2.69 లక్షలకోట్లు బదిలీచేస్తున్న కేంద్ర బ్యాంకు

**న్యూఢిల్లీ, మే 23:** భారతీయ రిజర్వుబ్యాంకు 2025 ఆర్థిక సంవత్సరానికి రూ.2.69 లక్షల కోట్ల భారీ డివిడెండ్‌ను ఇస్తోంది. 2024 ఆర్థిక సంవత్సరంలో రూ.2.10లక్షలుఇచ్చిన విషయం తెలిసిందే. దాంతో ఈ ఆర్థిక సంవత్సరానికి ఆర్థిక లోటును 4.4 శాతానికి తగ్గించడంలో మోడీ ప్రభుత్వానికి ఉపయోగపడనున్నది. గత సంవత్సరంలో పోలిస్తే 2025 ఆర్థిక సంవత్సరంలో డివిడెండ్ 37.37శాతం పెరిగింది. కంటింజెన్సీ రిస్క్‌బఫర్ 6.5శాతం నుంచి7.50 శాతానికి పెరిగింది. ఇదిలా ఉండగా.. ఆర్‌బీఐ రూ.3లక్షల కోట్ల వరకు డివిడెండ్‌ను బదిలీ చేసే అవకాశం ఉందని పలు నివేదికలు తెలిపాయి. ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికి కేంద్ర బడ్జెట్ ఆర్‌బీఐ, ప్రభుత్వ రంగ ఆర్థిక సంస్థల నుంచి రూ.2.56 లక్షల కోట్ల డివిడెండ్ ఆదాయాన్ని అంచనా వేసింది. శుక్రవారం జరిగిన 616వ సెంట్రల్ బోర్డు సమావేశంలో ఆర్‌బీఐ అధికారులు, ప్రపంచదేశీయ ఆర్థిక పరిస్థితిని సమీక్షించారు. ఇందులో అంచనాలకు వచ్చే నష్టాలున్నాయి. మోడీ నేతృత్వంలోని ఎన్డీయే ప్రభుత్వానికి రూ.2,68,590.07 కోట్ల మిగులును బదిలీ చేయాలని నిర్ణయించారు. ముఖ్యంగా బోర్డు సీబీఆర్‌ను పెంచుతున్నది. ఇది మొండి రుణాలు, పడిపోతున్న ఆస్తి విలువలు, సిబ్బంది ఖర్చులు తదితర నష్టాలను కవర్ చేసేందుకు సహాయపడనున్నది.
ఈ మొత్తం చెల్లింపుతో 2025-26 ఆర్థిక సంవత్సరం కోసం వార్షిక బడ్జెట్‌లో అంచనా వేసిన రూ. 2.2 లక్షల కోట్లు మించిపోనున్నది. రూపాయి మారక విలువను కాపాడేందుకు రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఇటీవల రికార్డు స్థాయిలో డాలర్ అమ్మకాలు చేపట్టిన విషయం తెలిసిందే. 2024 సెప్టెంబర్ ముగింపు నాటికి భారత్ వద్ద రికార్డు స్థాయిలో 704 బిలియన్ డాలర్ల విదేశీ మారకం నిల్వలు ఉండగా 2024 ఏప్రిల్ నుంచి ఫిబ్రవరి 2025 మధ్య 371.6 బిలియన్ డాలర్లను విక్రయించినట్లుగా అంచనా. ఈ నిధులు కేంద్ర ప్రభుత్వానికి ఆర్థిక లోటును తగ్గిస్తాయని, ప్రభుత్వ వ్యయం, బ్యాంకింగ్ వ్యవస్థలో లిక్విడిటీని సైతం పెంచుతుందని నిపుణులు పేర్కొంటున్నారు.

# హేమ్‌కుంద్‌సాహిబ్ గురుద్వారా యాత్ర ప్రారంభం!



**డెహ్రాడూన్, మే 23:** రాష్ట్రంలోని ఛమోలి జిల్లాలో ఉన్న శ్రీహేమ్‌కుంద్‌సాహిబ్ గురుద్వారా భక్తులకోసం తెరిచారు. సాంప్రదాయ ప్రార్థనల్లో ముఖ్యమంత్రి పుష్కరసింగ్‌ధామి కూడా పాల్గొన్నారు. లెఫ్టినెంట్ గవర్నర్ సర్దార్ గుర్మీత్‌సింగ్ తదితర ప్రముఖులు ఈప్రార్థనల్లో పాల్గొన్నారు. అధికారికంగా గురుద్వారాను ప్రారంభించినప్పటికీ వార్షిక యాత్ర ఇప్పటికే ప్రారంభించారు. మొదటి బ్యాచ్ యాత్రీకులు గురువారంనుంచే బయలుదేరారు. రిషికేశ్‌లోని లక్ష్మణ్‌ఝూలారోడ్డులో ఉన్న హేమ్‌కుంద్ గురుద్వారా సాహిబ్‌నుంచే ఈ యాత్రను ప్రారంభించారు. గవర్నర్ లెఫ్టినెంట్ జనరల్ సర్దార్ గుర్మీత్‌సింగ్, ముఖ్యమంత్రి పుష్కరసింగ్ ధామి తదితరులు జెండా ఊపి ప్రారంభించారు. పంజ్‌ప్యారే ఆధ్యాత్మిక మార్గనిర్దేశనంలో ఈ యాత్ర జరుగుతుందని చెపుతున్నారు. ఉత్తరాఖండ్ వంటి దైవభూమికి ప్రపంచం నలుమూలలనుంచి యాత్రీకులకు ఆహ్వానం పలుకుతున్నట్లు సీఎం ధామి చెప్పారు. చార్‌ధామ్ యాత్రకు వచ్చే భక్తులతరహాలోనే ఈ యాత్రకు భారీ సంఖ్యలో యాత్రీకులు,భక్తులు వస్తారు.

24-5Pg6exHMNWJQE.qxd:24-5Pg6exHMNWJQE.qxd 01/01/01 8:51 AM Page 1



# గొల్లపల్లి, సోమశిల జలాశయాలను అనుసంధానం చేయాలి


## గొల్లపల్లి, బనకచర్ల కాంప్లెక్స్ పథకాన్ని విరమించుకోవాలి

### పోలవరంపై సిఎం చంద్రబాబుకు కొల్లి నాగేశ్వర్‌రావు అధ్యయన కేంద్రం లేఖ


టి.లక్ష్మీనారాయణ

**అనంతపురం, మే 23 ప్రభాతవార్త బ్యూరో :** రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుకు కొల్లి నాగేశ్వరరావు అధ్యాయన కేంద్రం శుక్రవారం రోజు ఒక లేఖను రాసింది. ఆ లేఖలో గోదావరి-కృష్ణ-పెన్నా అనుసంధాన పథకం ఎంతో అవసరమని ఈ పథకాన్ని గొల్లపల్లి (నూతనంగా నిర్మించబోయే)-సోమశిల జలాశయాలను అనుసంధానం చేస్తూ చేపట్టాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కొల్లి నాగేశ్వరరావు అధ్యయన కేంద్రం కోరింది. అదే సమయంలో గొల్లపల్లి నుంచి పెనకచర్ల కాంప్లెక్స్‌కు గోదావరి జలాలను తరలించే ప్రతిపాదనను ప్రభుత్వం విరమించుకోవాలని కూడా సీఎంకు రాసిన లేఖలో కొల్లి నాగేశ్వరరావు అధ్యయన కేంద్రం కోరింది. కొల్లినాగేశ్వరరావు అధ్యయన కేంద్రం తరపున సమన్వయ కర్త డి.లక్ష్మినారాయణ శుక్రవారం సీఎం చంద్రబాబు నాయుడుకు లేఖ రాశారు. ఆ లేఖలోని ముఖ్యమైన అంశాలు ఇలా ఉన్నాయి. మే 21వ తేదిన విజయవాడలో నా అధ్యక్షతన కొల్లి నాగేశ్వరరావు అధ్యయన కేంద్రం ఆధ్వర్యంలో నదుల అనుసంధానం, ఆవశ్యకత-ప్రతిపాదనలు సానుకూల ప్రతికూల అంశాలు అనే అంశంపై మేధోమధనం సదస్సును నిర్వహించాము. ఈ సభకు జల వనరుల శాఖకు చెందిన విశ్రాంత ఇంజినీర్లు, రైతు సంఘాల ప్రముఖనేతలు, వివిధ రంగాలకు చెందిన ప్రముఖులు హాజరయ్యారు. సభలో తీసుకున్న తీర్మాణం మేరకు గొల్లపల్లి-సోమశిల జలాశయాలను అనుసంధానం చేస్తూ పోలవరం పథకాన్ని చేపట్టాలని ప్రభుత్వాన్ని కోరింది. ఇందులో భాగంగా పోలవరం నుంచి ఒక ప్రత్యేక వరద కాలువ ద్వారా గోదావరి వరద జలాలను గరిష్టంగా తరలించి కృష్ణ నదిని, నాగార్జున సాగర్ కుడి కాలువను ఆక్విడెట్ ద్వారా దాటించి గొల్లపల్లి జలాశయానికి చేర్చి నీటిని వినియోగించుకోవాలని ప్రభుత్వాన్ని కోరింది. తద్వారా ఆదా అయ్యే కృష్ణ జలాలను శ్రీశైలం జలాశయం నుంచి 44 వేల క్యూసెక్కుల సామర్థ్యంతో విస్తరించిన పోతిరెడ్డిపాడు రెగ్యులేటర్ నుంచి గరిష్ట సామర్థ్యంతో నీటిని తరలించాలని, శ్రీశైలం కుడి ప్రధాన కాలువ ద్వారా పెనకచర్ల క్రాస్ రెగ్యులేటర్‌కు చేర్చి తెలుగు గంగ, గాలేరి నగరి ప్రాజెక్టులకు గ్రావిటీ మీద అందజేయాలని మేదోమధనం సభ రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింది.

# నాలుగేళ్ల చిన్నారిపై అత్యాచారం, హత్య


నిందితుడు

**జమ్మలమడుగు, మే 23, ప్రభాతవార్త:** నాలుగేళ్ల చిన్నా రిని అత్యాచారం చేసి ఆపై చంపి ముళ్ల పొదల్లో వేసిన దారుణ ఘటన మైల వరం మండలం ఎం.కంబాల దిన్నె గ్రామంలో శుక్రవారం చోటు చేసుకుంది. జమ్మలమడుగు మం డలం మోరగుడి గ్రామానికి చెందిన ఓ జంట వివాహ కార్యక్రమానికి వచ్చిన ఓ యువకుడు ఈ దారుణానికి ఒడిగట్టినట్లు స్థానికులు తెలిపారు. ఆ వ్యక్తిని పోలీసులు అదుపులోకి తీసుకొని మైలవరం పోలీసు స్టేషన్‌కు తరలించారు. నిందితుడిని తమకు అప్పగించాలని స్థానికులు ఆందోళన చేపట్టారు.



# లేపాక్షి, ఆప్కోల మధ్య ఒప్పందం: ఆర్‌పి సిసోడియా

**విజయవాడ, మే 23, ప్రభాతవార్త:** ఆంధ్రప్రదేశ్ సాంస్కృతిక సంపదను ప్రపంచం ముందుకు తీసుకురావడం లక్ష్యంగా, లేపాక్షి (ఏపీ హ్యాండిక్రాఫ్ట్ డెవలప్మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్), ఆప్కో (ఆంధ్రప్రదేశ్ స్టేట్ హ్యాండ్లూమ్ వీవర్స్ కోఆపరేటివ్ సొసైటీ లిమిటెడ్) ప్రతినిధులు విజయవాడలోని ఆప్కో కేంద్ర కార్యాలయంలో అవగాహన ఒప్పందంపై సంతకాలు చేశారు. లేపాక్షి, ఆప్కో ముఖ్య అధికారుల సమక్షంలో శుక్రవారం జరిగిన ఈ ప్రత్యేక కార్యక్రమానికి చేనేత జౌళి శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఆర్.పి. సిసోడియా హాజరయ్యారు. ఈ ఒప్పందం ద్వారా లేపాక్షి ఆప్కో సంస్థలు పరస్పరం తమ అత్యుత్తమ హస్తకళలు, చేతివస్త్రాల ఉత్పత్తులను రెండు సంస్థల షోరూంలలో ప్రదర్శించి విక్రయించేందుకు అవకాశం లభిస్తుంది.

ఈ సందర్భంగా ఆర్.పి. సిసోడియా మాట్లాడుతూ ఈ భాగస్వామ్యం రాష్ట్ర శిల్పకారుల జీవితాలలో మార్పు తీసుకు రాగల కీలకమైన అడుగని అభిప్రాయపడ్డారు. ఆప్కో, లేపాక్షి సంస్థల మేనేజింగ్ డైరెక్టర్ విశ్వ మనోహరన్ మాట్లాడుతూ ఈ భాగస్వామ్యం ద్వారా రెండు సంస్థలు పరస్పరం కలిసి పని చేస్తూ రాష్ట్ర చేనేత కార్మికుల జీవితాలను మెరుగుపరచడంలో కీలక పాత్ర పోషిస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో ఆప్కో జనరల్ మేనేజర్లు నాగేశ్వరరావు, రాజారావు, చీఫ్ అకౌంట్స్ ఆఫీసర్ పార్వతి, అసిస్టెంట్ డైరెక్టర్ బెనహర్, లేపాక్షి మార్కెటింగ్ మేనేజర్ శ్రీధరాచార్యులు, డెవలప్మెంట్ మేనేజర్ వెంకటేశం తదితరులు పాల్గొన్నారు.

# నీటి తొట్టిలో పడి ఇద్దరు బాలికలు మృతి

**గోనెగండ్ల మే 23 ప్రభాతవార్త:** కర్నూలు జిల్లా మండల కేంద్రమైన గోనెగండ్లలో ఇద్దరు బాలికలు నీట మునిగి మృత్యువాత పడ్డారు. గోనెగండ్ల గ్రామానికి చెందిన బోయ మందకల్, బోయ సరస్వతిలకు ముగ్గురు కూతుర్లు, ఒక కుమారుడు ఉన్నారు. వీరు కూలి పనులు చేసుకుని జీవనం సాగించేవారు. వీరి రెండో కుమార్తె బోయ మాధురి(12), ఆరవ తరగతి వరకు చదువుకొని, చదువు మాని వేసింది. తల్లి వెంట పొలాలకు వెళ్ళేది. అలాగే అదే వీధి సమీపంలో బోయ రంగప్ప నాయుడు, బోయ మహేశ్వరిలకు ఇద్దరు కుమార్తెలు ఒక కుమారుడు ఉన్నారు. వీరు కూడా కూలి పనులు చేసి జీవనం సాగించేవారు. వీరి రెండో కుమార్తె బోయ మంజుల (12), రోజు తల్లి తోపాటు పొలం వెళ్ళేది. అయితే శుక్రవారం ఇద్దరి పిల్లల తల్లులు సరస్వతి మహేశ్వరిలు గ్రామానికి చెందిన కురువ నాగరాజు పొలంలో పత్తి విత్తనాలు విత్తెందుకు కూలికి వెళ్లారు. ఇద్దరు బాలికలు తమ తల్లులకు చెప్పకుండా మాధురి, మంజుల ఇద్దరూ కలసి నాగరాజు పొలంలో ఉన్న నీటి ట్యాంకులో (తొట్టి ) దగ్గరకు ఈతకు వెళ్లారు. ఆ సమయంలో నీటి తొట్టి దగ్గర ఎవ్వరూ లేరు. దీంతో బాలికలు ఇద్దరు ఈత కొట్టేందుకు తొట్టిలో దిగారు. ప్రమాదవశాత్తు కాలుజారి నీటిలో పడిపోయారు. ఇద్దరికీ ఈత రాకపోవడంతో నీటిలో పూర్తిగా మునిగిపోయారు. వారి అరుపులు కూడా పొలంలోని వారికి వినిపించలేదు. నీటిలో ఊపిరి ఆడక మృతి చెందారు. ఎంతసేపటికి తమ పిల్లలు కనిపించకపోవడంతో సరస్వతి మహేశ్వరిలు పొలంలో వెతికారు జాడ కనిపించలేదు. ఇక నీటి తొట్టి వైపు వెళ్లి చూడగా అక్కడ మాధురి, మంజుల ఇద్దరు శవాల నీటి తొట్టిలో కనిపించారు. పిల్లలు నీతి తొట్టిలో నుంచి బయటకు తీసి గోనిగండ్ల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అక్కడ వైద్యులు పరిశీలించి మృతి చెందినట్లు తెలిపారు.

# ఏడువారాల వెంకన్న దేవాలయానికి మహర్దశ

## మాస్టర్ ప్లాన్ రూపకల్పనకు కమిషనర్ పలు సూచనలు



**ఉమ్మడితూర్పుగోదావరిజిల్లా బ్యూరో మే 23ప్రభాత వార్త:** ఏడు వారాల వెంకన్న గా ప్రసిద్ధి చెందిన కోనసీమ తిరుమల వాడపల్లి దివ్య క్షేత్రం అనతి కాలంలోనే ప్రధాన ఆలయాల్లో ఒకటిగా రావడం చాలా ఆనంద దాయాకమని దేవాదాయ ధర్మదాయ కమిషనర్ కె. రామచంద్రమోహన్, కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు అన్నారు. ఆత్రేయపురం మండలం, వాడపల్లి వెంకటేశ్వర స్వామి ఆలయాన్ని శుక్రవారం సందర్శించారు. వారికి ఆలయ డిప్యూటీ కమీషనర్, ఈఓ, నల్లం సూర్య చక్రదరరావు,అర్చకులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. దర్శనం అనంతరం వేద ఆశీర్వచనం అందించి స్వామివారి చిత్రపటం, ప్రసాదలను ఈఓ అందజేశారు. అనంతరం దేవస్థానం ప్రాగణంలోని వసతులను,సేవలను, పార్కింగ్ స్థలాలను, భక్తులు క్యూ లైన్లను,పుష్కరిని, స్నాన ఘట్టలు,కేశఖండన శాల, భోజనశాలలను ఎమ్మెల్యే బండారు సత్యానందరావు కమిషనర్ కె రామచంద్ర మోహన్, ఈఓ, నల్లం సూర్య చక్రదరరావులు ఆలయ అభివృద్ధి పనులను పరిశీలించి తగు సూచనలు సలహాలను అందించారు. ఈసందర్భంగా కమీషనర్ కె. రామచంద్ర మోహన్ మాట్లాడుతూ మాస్టర్ ప్లాన్ రూపకల్పన కృషి చేస్తున్నట్టు తెలిపారు. ఎమ్మెల్యే బండారు సత్యానందరావు మాట్లాడుతూ గతం కంటే ఇప్పుడు దర్శనం త్వరగా అయ్యేవిధంగా ఈఓ చర్యలు తీసుకోవడంతో భక్తులకు దర్శనం భాగ్యం రెండు గంటల లోపే అవుతుందని, శనివారాలు భక్తులు పెరుగుతున్న నేపథ్యంలో ఇంకా మెరుగైన సౌకర్యాలు, వసతుల కల్పనకు చర్యలు తీసుకోవాలని కమిషనర్, కె, రామ చంద్రమోహన్,ఎమ్మెల్యే సత్యానందరావు అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో దేవాదాయ శాఖ ఇంజనీరింగ్ అధికారులు ఈ ఈ దుర్గేష్, డి ఈ శ్రీనివాస్ జిల్లా ప్రాజెక్ట్ కమిటీ వైస్ చైర్మన్ కరుటూరి నరసింహారావు, తహసీల్దార్ టి ఆర్ రాజేశ్వరరావు,అర్చకులు, వేద పండుతులు, సూపరిండెంట్ రాంబాబు, సీనియర్ అసిస్టెంట్ కుమార్,వై, శ్రీనివాస్, నందిశ్వరుడు, నారాయణ, దేవస్థానం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# ఎన్ని అక్రమకేసులు పెట్టినా బెదరను

## ఫైలాన్ ధ్వంసం కేసులో విచారణకు హాజరైన ప్రతాప్‌రెడ్డి

**కావలి (నెల్లూరు), మే 23, ప్రభాతవార్త :** ఎన్ని అక్రమకేసులు పెట్టినా భయపడేది, బెదిరేదిలేదని వైసిపి కావలి నియోజకవర్గ ఇన్‌చార్జి, మాజీ ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి తెలిపారు. అమృతపథకం ఫైలాన్ ధ్వంసం కేసుకు సంబంధించి శుక్రవారం కావలి మాజీ ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి టూటౌన్ పోలీసుస్టేషన్‌లో విచారణకు హాజరయ్యారు. దాదాపు ఆరున్నర గంటలపాటు పోలీసు అధికారులు మాజీ ఎమ్మెల్యేపై ప్రశ్నలవర్షం కురిపించారు. విచారణ అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. ఎప్పుడో జరిగిన అమృతపథకం ఫైలాన్ ధ్వంసం కేసు రీఓపెన్ చేసి తమపై తప్పుడు కేసులు పెట్టారని మాజీ ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి తెలిపారు. ఫైలాన్ ధ్వంసం తమకు సంబంధం లేదన్నారు. ప్రభుత్వ ఆస్తులు పరిరక్షిస్తామే తప్ప ధ్వంసం చేసేందుకు సహకరించమన్నారు. ఫైలాన్ ధ్వంసం కేసును అడ్డం పెట్టుకుని 13 మందిపై 307, ప్రభుత్వ ఆస్తులు ధ్వంసం చేసిన కేసులు వైసిపినేతలపై పెట్టడం జరిగిందన్నారు. వైసిపికి సహకరించిన కొంతమంది పాత్రికేయులను జైలుకు పంపారన్నారు. కొంత మంది మీడియా సోదరులు ప్రెస్‌క్లబ్ కావాలని ఆనాడు ఎమ్మెల్యేగా ఉన్న తనను అడగడం జరిగిందన్నారు. ప్రభుత్వ స్థలాలకోసం చూడడం, ఆ తర్వాత అధికా రులతో మాట్లాడి అన్నా క్యాంటిన్‌లో ప్రెస్‌క్లబ్‌కు అనుమతివ్వడం జరిగిందన్నారు. ఫైలాన్ ధ్వంసం కేసును అడ్డంపెట్టుకుని అబద్ధపు సాక్ష్యాలతో కేసులు పెట్టడం జరిగిందన్నారు. టూటౌన్ పోలీసుస్టేషన్‌లో ఆరున్నర గంటలపాటు 42 ప్రశ్నలు వేశారన్నారు. అన్నింటికి సమాధానం చెప్పామన్నారు. టూటౌన్ పోలీసుస్టేషన్‌లో విచారణ అధికారిగా టూటౌన్ సిఐ గిరిబాబు వ్యవహరించారు. ఈ విచారణలో వన్‌టౌన్ సిఐ ఫిరోజ్, రూరల్ సిఐ రాజేశ్వరరావు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# కృష్ణా నదిలో రాజధాని కడుతున్నారు

## మాజీ మంత్రి, కాంగ్రెస్ పార్టీ నాయకులు చింతా మోహన్

**గూడూరు, మే 23 ప్రభాతవార్త:** ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రాజధాని విషయంలో పొరపాటు చేస్తున్నాడని మాజీ మంత్రి, కాంగ్రెస్ పార్టీ నాయకులు చింతా మోహన్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లక్ష కోట్లు ఖర్చు పెట్టాలను కుంటున్నాడు. ఆ డబ్బు ఎవరిది అని ప్రశ్నించారు. బ్యాంకుల నుంచి అప్పు తెస్తున్నాడు. అమరావతిలో ఒక బిల్డింగ్ నిర్మాణానికి పదింతలు అదనపు ఖర్చు అవుతుందని, సెక్రటేరియట్ కోసం 50 అంతస్తుల భవనాన్ని కట్టాలనుకుంటున్నారు. భవిష్యత్తులో ఆ బిల్డింగ్ కూలిపోతే బాధ్యత ఎవరు వహిస్తారని అన్నారు. అమెరికాలో వాషింగ్టన్, మలేషియాలో, అలాగే ఆస్ట్రేలియాలో ఒక మహా నగరాన్ని కట్టాలని ఫెయిలయ్యారు. ఒక మహా నగరాన్ని కట్టెముందు అందరి సలహాలు తీసుకోవాలన్నారు. మొండిగా ముందుకు వెళ్లవద్దని ముఖ్యమంత్రికి విజ్ఞప్తి చేస్తున్నానని అన్నారు. శివరామ కృష్ణన్ కమిటీ సిఫార్సులో ఏముందని, అమరావతిలో కట్టమని కమిటీ చెప్పలేదు. పేదరికం గురించి ముఖ్యమంత్రి మాట్లాడటం హాస్యాస్పదం. 2029 నాటికి పేదరికాన్ని తీసేస్తానని ముఖ్యమంత్రి అంటున్నారన్నారు. 15 యేళ్ల ముఖ్యమంత్రిగా





పనిచేసిన మీరు పేదరికాన్ని ఎంతవరకు తగ్గించగలిగారన్నారు.

**మేజర్ పోర్టు ప్రారంభించాలి:** దుగరాజ పట్టణ మేజర్ పోర్టును కాంగ్రెస్ పార్టీ, డాక్టర్ మన్మోహన్ సింగ్ ఇచ్చారు. మోడీ, బాబు ఇరువురూ కలిసి గూడూరు ప్రజల చెవిలో పూలు పెడుతున్నారు. గూడూరు ప్రజలకు కావాల్సింది దుగ్గరాజ పట్టణం మేజర్ పోర్ట్ నిర్మాణం. ఢిల్లీలో ఉన్న ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు నీతి అయోగ్ దగ్గర మేజర్ పోర్ట్ గురించి ప్రస్తావించాల న్నారు. ఇది ఆయన బాధ్యత అని అన్నారు. రాష్ట్రంలో ఉన్న గనులు, ఇసుక, క్వార్జ్ ఖనిజ సంపద కొందరే దోచుకుంటున్నారు. ఒక కిలో క్వార్జ్ రూ. 10 వేల రూపాయలు, ఒక ట్రాక్టర్ ఇసుక 10 వేల రూపాయలు, గనులు సహజ సంపద. సహజ సంపద అందరికీ సమానంగా పంచాలన్నారు. నిరుద్యోగ బ్రాహ్మణులు, ఎస్సీ, ఎస్టీ ఓబీసీ, మైనార్టీలకు ఇసుక, క్వార్జ్, ఖనిజ సంపద గనులు కేటాయించాలన్నారు. రహస్యంగా ప్రకటనలు ఇస్తున్నారు. దీన్ని నేను ఖండిస్తూ ప్రతి మండలంలో అందరికీ అందుబాటులో పేపర్లలో ప్రకటనలు ఇవ్వాలని, దరఖాస్తుకు సమయం ఇవ్వాలని గూడూరు టవర్ క్లాక్ దగ్గర కాంగ్రెస్ ధర్నా చేసారు. సబ్ కలెక్టర్ ఆఫీస్ వరకు ప్రదర్శన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు డాక్టర్ రామకృష్ణ, వెంకటయ్య, చందనమూడి శివ, పెంచులయ్య, పూల చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# తెలుగువారి ఆత్మగౌరవాన్ని పెంచిన టిడిపి

## రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కష్టపడిన కార్యకర్తలకు సముచిత స్థానం కల్పించాలి

### వక్ఫ్‌బోర్డు చైర్మన్ షేక్ అబ్దుల్ అజీజ్



**నెల్లూరు, మే 23, ప్రభాతవ్తా-వైద్యం:** నెల్లూరులోని వీపీఆర్ కన్వెన్షన్ సెంటర్‌లో నెల్లూరు పార్లమెంట్ టీడీపీ అధ్యక్షులు అబ్దుల్ అజీజ్ అధ్యక్షతన నెల్లూరు పార్లమెంట్ మహానాడు కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో పురపాలక శాఖ మంత్రి పొంగూరు నారాయణ, దేవాదాయ ధర్మాదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి, టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి, ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి జిల్లాకు చెందిన శాసనసభ్యులు నెల్లూరు పార్లమెంట్ టీడీపీ ప్రధాన కార్యదర్శి చేజర్ల వెంకటేశ్వరరెడ్డిలు హాజరయ్యారు. ముందుగా పార్టీ ప్రతినిధులు నమోదు కార్యక్రమం జరిగింది. అనంతరం నెల్లూరు పార్లమెంట్ టీడీపీ అధ్యక్షులు అబ్దుల్ అజీజ్ పార్టీ జెండాను ఆవిష్కరించారు. స్వర్గీయ నందమూరి తారక రామారావు విగ్రహానికి నివాళి అర్పించి జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమం ప్రారంభించారు. పహల్గాం దాడిలో చనిపోయిన అమాయకులకు, ఆపరేషన్ సింధూర్‌లో వీరమరణం పొందిన జవాన్లకు, ఇటీవల కాలంలో మృతి చెందిన పార్టీ కార్యకర్తలకు సంతాపం ప్రకటించారు. నెల్లూరు జిల్లాకు చెందిన ఎమ్మెల్యేలు వారి నియోజకవర్గ తీర్మానాలను ప్రవేశపెట్టారు. చివరిగా నెల్లూరు పార్లమెంట్‌కు సంబంధించిన పది తీర్మానాలను నెల్లూరు పార్లమెంట్ టీడీపీ అధ్యక్షులు అబ్దుల్ అజీజ్ ప్రవేశపెట్టారు. తెలుగువారి ఆత్మగౌరవాన్ని పెంచిన పార్టీ టిడిపి అని, బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి కృషి చేసిందన్నారు. రాష్ట్రాన్ని సంక్షోభం నుంచి బయటకు లాగిన గొప్ప నాయకుడు చంద్రబాబునాయుడు అబ్దుల్ అజీజ్ పేర్కొన్నారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కష్టపడిన కార్యకర్తలకు సముచిత స్థానం కల్పించాలని మంత్రులను, ఎమ్మెల్యేలను కోరుతున్నానన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ పాలక మండలి సభ్యులు పనబాక లక్ష్మి, మాజీ ఎమ్మెల్సీ బోదాటి రాదయ్య, మాజీ ఎమ్మెల్యే కొమ్మిలక్ష్మి నాయుడు, పోలంరెడ్డి శ్రీనివాసులురెడ్డి, మేకపాటి చంద్రశేఖర్‌రెడ్డి, వంటేరు వేణుగోపాల్‌రెడ్డి, ఎన్విరాన్‌మెంట్ మేనేజ్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ పోలంరెడ్డి దినేష్‌రెడ్డి, ఆగ్రోస్ ఇండస్ట్రీస్ డవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మాలేపాటి సుబ్బానాయుడు, టీసీసీబీ చైర్మన్ మెట్టు కూరు ధనుంజయ్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# తిరుమల సమాచారం

## సేవకుడిగా శ్రీవారి భక్తులకు సేవలందిస్తా

### టిటిడి ఎక్స్‌అఫిషియోసభ్యుడు దివాకర్‌రెడ్డి

**తిరుమల,మే 23ప్రభాతవార్తప్రతినిధి:** ఏడుకొండల వేంకటేశ్వరస్వామి చెంత సేవకుడిగా భక్తులకు సేవలందిస్తానని, తనపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేశ్ ఉంచిన నమ్మకాన్ని కాపాడుకుంటానని తుడ ఛైర్మన్, టిటిడి బోర్డు ఎక్స్ అఫిషియోస్యుడు సి.దివాకర్ రెడ్డి తెలిపారు. టిటిడి ఎక్స్ అఫిషియో సభ్యుడుగా ఆయన శుక్రవారం ఉదయం ప్రమాణస్వీకారం చేశారు. ఆయన చేత టిటిడి అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి ప్రమాణ స్వీకారం చేయించారు. అనంతరం ఆయన కుటుంబంతో కలసి దేవుదేవుని దర్శనం చేసుకున్నారు. ఆలయ అధికారులు దర్శనం చేయించి వేదాశీర్వచనం,శ్రీవారి తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో టిటిడి అదనపు ఇఒ వెంకయ్యచౌదరి,బోర్డుసభ్యుడుభాను ప్రకాశ్‌రెడ్డి, ఆలయ డిప్యూటీ ఇఒ లోకనాథం ఉన్నారు.



## తుడకు మంచిపేరు తీసుకురావాలి

### ఎక్స్‌అఫిషియో సభ్యుడు దివాకర్‌రెడ్డికి టిటిడి ఛైర్మన్ నాయుడు హితవు



**తిరుమల,మే 23ప్రభాతవార్తప్రతినిధి:** ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆశయాలకనుగుణంగా తుడను అభివృద్ధిచేయాలని, తుడకు మంచిపేరు తీసుకురావాలని టిటిడి ఛైర్మన్ బిఆర్‌నాయుడు హితవు చేశారు. తుడ ఛైర్మన్‌గా, టిటిడి బోర్డు ఎక్స్ అఫిషియోసభ్యుడుగా నియమితులై ప్రమాణస్వీకారం చేసిన దివాకర్‌రెడ్డి ఛైర్మన్ నాయుడును మర్యాదపూర్వకంగా కలిశారు. శ్రీవారి చిత్రపటాన్ని అందించారు.

## సదుపాయాలు మెరుగుపడ్డాయి

### టిటిడి ఛైర్మన్ నాయుడుతో దర్శకుడు రాఘవేంద్రరావు

**తిరుమల,మే 23ప్రభాతవార్తప్రతినిధి:** టిటిడి ఛైర్మన్‌గా బాధ్యతలు చేపట్టిన తరువాత తిరుమలలో సదుపాయాలు మెరుగుపడ్డాయని, భక్తులు సంతోషం వ్యక్తం చేస్తున్నారని సినీ దర్శకుడు రాఘవేంద్రరావు అభినందించారు. శుక్రవారం తన పుట్టినరోజున శ్రీవారిని దర్శించుకున్న అనంతరం ఛైర్మన్ క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా సినీ ప్రముఖులు రాఘవేంద్రరావు, బండ్లగణేశ్ కలిసి ఛైర్మన్‌ను ఆత్మీయంగా అభినందించారు.



## చక్రతీర్థంలో పరిశుభ్రత పాటించండి

### ఆకస్మిక తనిఖీల్లో టిటిడి ఇఒ శ్యామలరావు



**తిరుమల,మే 23ప్రభాతవార్తప్రతినిధి:** శేషాచలం కొండల్లో ఎంతో పవిత్రమైన చక్రతీర్థంలో పరిశుభ్రత పాటించాలని, పరిసరాలు శుభ్రంగా ఉంచుకోవాలని టిటిడి అధికారులను ఇఒ జె.శ్యామలరావు ఆదేశించారు. శుక్రవారం మధ్యాహ్నం ఆయన చక్రతీర్థంలో ఆకస్మిక తనిఖీలు చేశారు. ఇక్కడ ఉన్న సుదర్శన చక్రత్తాళ్వార్, నర సింహ స్వామి, ఆంజనేయస్వామి ప్రతిమలను, ఇక్కడ ఉన్న శివునిసాన్నిధ్యాన్ని కూడా పరిశీలించారు. దర్శనం చేసుకున్నారు. ఈ ప్రాంతాల్లో పార్కింగ్, శుభ్రత నిశితంగా గమనించారు. ఇఒ వెంట ఆరోగ్యవిభాగం డిప్యూటీ ఇఒ సోమన్‌నారాయణ, ఆరోగ్యఅధికారి డాక్టర్ మధుసూదన్, టిటిడి అటవీశాఖ సిబ్బంది ఉన్నారు.

## రాష్ట్రం అన్ని విధాలా అభివృద్ధి: మంత్రి రాంప్రసాద్‌రెడ్డి

**తిరుమల,మే 23ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్‌ను అన్ని విధాలా అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్ళేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కృషికి తోడు దేవుని శక్తినివ్వాలని కోరినట్లు రాష్ట్ర రవాణామంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి తెలిపారు. స్వామి ఆశీస్సులతో తెలుగుప్రజలందరికీ మంచి జరగాలని, అందరూ సంతోషంగా ఉండాలని ఆకాంక్షించారు. శుక్రవారం ఉదయం విఐపి బ్రేక్ దర్శనంలో ఆయన కుటుంబసభ్యులతో కలసి ఆలయంలోనికి చేరుకున్నారు. శ్రీవారిని దర్శించుకున్నారు. ఆలయ అధికారులు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.



## ప్రజలందరికీ శ్రీవారి ఆశీస్సులు కలగాలి: సినీప్రముఖులు



**తిరుమల,మే 23ప్రభాతవార్తప్రతినిధి:** తన పుట్టిన రోజున తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి అభిషేకసేవలో పాల్గొని, దర్శించుకోవడం సంతోషకరమని సినీదర్శకుడు రాఘవేంద్రరావు తెలిపారు. ఆలయంలో భక్తులకు సౌకర్యాలు, క్యూలైన్ల నిర్వహణ అద్భుతంగా ఉందన్నారు. శ్రీవేంకటేశ్వరస్వామి ఆశీస్సులతో తెలుగుప్రజలం దరికీ మంచి జరగాలని, అందరూ సంతోషంగా ఉండాలని సినీప్రముఖులు రాఘవేంద్రరావు, బండ్లగణేశ్, దర్శకుడు కెవి రావు ఆకాంక్షించారు. శుక్రవారం వేకువజామున వీళ్ళు ముగ్గురూ కలసి ఆలయంలోనికి చేరుకున్నారు. అభిషేకసేవలో దర్శించుకున్నారు. టిటిడి అదనపు ఇఒ చిరు మామిళ్ళ వెంకయ్యచౌదరి, ఆలయ అధికారులు వీరికి దర్శనం చేయించి శ్రీవారి తీర్థప్రసాదాలు అందజేశారు.

## కోదండరామస్వామి ఆలయంలో మరో కియోస్క్



**తిరుమల,మే 23ప్రభాత వార్తప్రతినిధి:** దేశవిదేశాల నుండి ప్రతిరోజూ దేవదేవుని దర్శనం కోసం తిరుమల, తిరుపతికి వస్తున్న భక్తులు తమకు తోచినంత సులభంగా విరాళాలిచ్చేలా అవసరమైన కియోస్క్ యంత్రాన్ని టిటిడి ఏర్పాటు చేస్తోంది. శుక్రవారం ఉదయం తిరుపతిలోని కోదండరామస్వామి ఆలయంలో ఈ కియోస్క్ యంత్రం ఏర్పాటుకు సౌత్ ఇండియన్ బ్యాంక్ విరాళంగా అందించింది. ఇందులో క్యూఆర్ కోడ్ యంత్రంతో యుపిఐ మోడ్‌లో లక్షరూపాయల వరకు భక్తులు విరాళంగా అందజేయవచ్చు. ఇప్పటికే సౌత్ ఇండియన్ బ్యాంక్ ప్రతినిధులు ఒక కియోస్క్‌మిషన్ అందించగా తిరుమలలో మాతృశ్రీ తరిగొండ వెంగమాంబ అన్నప్రసాదం భవనంలో అందుబాటులో ఉంది. కోదండ రామస్వామి ఆలయంలోనూ భక్తులకు అందుబాటులోకి తీసుకువచ్చింది. ప్రస్తుతం టిటిడిలో తిరుమలలో అన్నదానం, పద్మావతి అతిధి గృహం, సిఆర్ఒ కార్యాలయం, దేవుని కడప, తిరుపతిలో గోవిందరాజస్వామి ఆలయం, అమరావతి, ఒంటిమిట్ట ఆలయం, తిరుచానూరు పద్మావతిఅమ్మవారి ఆలయం, వకుళమాత ఆలయం, కపిలేశ్వరస్వామి ఆలయంతో బాటు హైదరాబాద్, చెన్నై, బెంగుళూరు. విజయవాడలలో టిటిడి వినియోగిస్తోంది. ఈ కార్యక్రమంలో సౌత్ ఇండియన్ బ్యాంక్ ప్రతినిధులు ఏవి నిరంజన్, ఆర్.వెంకటరావు, డి.అశోక్‌వర్ధన్, ఆలయ డిప్యూటీ ఇఒ నాగరత్న, ఐటి డిజిఎం బి.వెంకటేశ్వర్లు, ఎఇఒ రవి పాల్గొన్నారు.

# జూన్ 2న ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశాలకు ముహూర్తం

## ఏర్పాట్లు చేస్తున్న అధికారులు

**హైదరాబాద్,మే 23 ,ప్రభాతవార్త :** తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం రోజున అంటే వచ్చే నెల 2న ఇందిరమ్మ లబ్ధిదారులతో గృహప్రవేశం చేయించేందుకు అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. 33 జిల్లాల్లో మండలానికి కనీసం ఒక ఇంట్లో గృహప్రవేశం చేయించాలని భావిస్తున్నారు. స్లాబ్ పూర్తయిన ఇండ్లను గుర్తించి ప్లాస్టరింగ్‌తో పాటు ఇంటీరియర్ పనులను స్పీడప్ చేసేలా జిల్లా ప్రాజెక్టు డైరెక్టర్లకు ఉన్నతాధికారులు దిశానిర్దేశం చేస్తున్నారు. ఇందిరమ్మ ఇళ్లలో భాగంగా మొదటి విడత కింద మంజూరు చేసిన ఇళ్లలో 20 వేల ఇండ్ల నిర్మాణం ప్రారంభం కాగా, ఇందులో 5,200 ఇండ్లు బేస్ మెంట్ వరకు పూర్తయ్యాయి. 300 ఇండ్లు గోడలు పూర్తయ్యి స్లాబ్ కు రెడీ అవుతుండగా మరో 200 ఇండ్లకు స్లాబ్స్ దాకా పూర్తయి ప్లాస్టరింగ్ పనులు జరుగుతున్నాయి. ఈనెలాఖరు వరకు వెయ్యి వరకు స్లాబ్స్ పూర్తవుతాయని హౌసింగ్ కార్పొరేషన్ ఉన్నతాధికారులు చెబుతున్నారు. బేస్ మెంట్, గోడలు పూర్తి చేసుకున్న లబ్ధిదారుల బ్యాంక్ ఖాతాలకు ప్రతి సోమవారం నగదు బదిలీ చేస్తున్నారు. ఇప్పటి వరకు రూ. 53.64 కోట్లను ప్రభుత్వం లబ్ధిదారుల ఖాతాల్లో వేసిన సంగతి తెలిసిందే. రాష్ట్రవ్యాప్తంగా జీహెచ్ఎంసీతో పాటు అన్ని పట్టణ ప్రాంతాల్లో సొంత జాగా, ఇండ్లు లేని ప్రజలు లక్షల్లో ఉన్నారు. ముఖ్యంగా జీహెచ్ఎంసీ పరిధిలో ఇందిరమ్మ ఇళ్ల కోసం మొత్తం 10,66,953 మంది అప్లై చేసుకోగా ఇందులో సొంత జాగా ఉన్నవాళ్లు 18 వేల మంది మాత్రమే ఉన్నట్లు అధికారుల సర్వేలో తేలింది. అలాంటి వారి కోసం సర్కారు భూముల్లో జీ ప్లస్ 3 ఫ్లోర్లతో ఇందిరమ్మ ఇళ్లు నిర్మించాలని ప్రభుత్వం నిర్ణయించింది.

ఈ క్రమంలో జీహెచ్ఎంసీ పరిధిలో 15 ప్రాంతాల్లో ప్రభుత్వ భూమిని గుర్తించిన జీహెచ్ఎంసీ కమిషనర్, హైదరాబాద్ కలెక్టర్ ఆ వివరాలను హౌసింగ్ అధికారులుకు అందజేశారు. ఆయా చోట్ల జీ ప్లస్ 3 మోడల్‌లో ఇందిరమ్మ ఇళ్లను ప్రభుత్వం నిర్మించనుంది. ఒక్క ఎకరా పరిధిలో 300 ఇళ్లు నిర్మించాలని హౌసింగ్ ఆఫీసర్లు నిర్ణయించారు. అంతకుమించి నిర్మిస్తే మౌలిక వసతులకు అధికంగా ఖర్చు చేయాల్సి వస్తుందని చెప్తున్నారు. దీంతో పాటు అన్ని జిల్లా కేంద్రాలు, పట్టణాల్లో ఖాళీగా ఉన్న ప్రభుత్వ భూముల వివరాలు పంపాలని కలెక్టర్లకు హౌసింగ్ ఉన్నతాధికారులు ఇప్పటికే లేఖ రాశారు. ఈ వివరాలు వచ్చిన తర్వాత కేబినెట్ లో తీసుకునే నిర్ణయం ఆధారంగా ముందుకు పోతామని అధికారులు చెబుతున్నారు.

జీహెచ్ఎంసీలో టవర్లు కట్టనున్న ప్రాంతాలు, నియోజకవర్గాలు. షేక్ పేట (ఖైరతాబాద్), హిమాయత్ నగర్ (ముషీరాబాద్), సైదాబాద్ (యాకుత్ పుర, మలక్ పేట) ఆసిఫ్ నగర్ (కార్వాన్, గోషామహల్, నాంపల్లి) మారేడ్ పల్లి (సికింద్రాబాద్), తిరుమలగిరి (కంటోన్మెంట్), బండ్లగూడ (చాంద్రాయణగుట్ట)లలో జీహెచ ఎంసిలలో నిర్మించనున్నారు. రాష్ట్రంలో ఈ ఏడాది నియోజకవర్గానికి 3,500 ఇళ్ల చొప్పున మొత్తం 4.5 లక్షల ఇళ్లు నిర్మించాలని ప్రభుత్వం నిర్ణయించింది. తొలి దశలో 71 వేల ఇళ్లను మంజూరు చేయగా ఇందులో 47 వేల ఇళ్లను కలెక్టర్లు సాంక్షన్ చేశారు. రెండో దశలో 2.08 లక్షల ఇళ్లను మంజూరు చేయగా ఇప్పటి వరకు లక్ష ఇళ్లకు పునాదులు ప్రారంభం అయ్యాయి. దశల వారీగా రెండో విడత లబ్ధిదారులకు కలెక్టర్లు ఇళ్లను సాంక్షన్ చేస్తున్నారు. లబ్ధిదారులకు ఇసుక రీచ్‌ల ద్వారా ఫ్రీగా ఇసుక సరఫరా చేస్తుండగా మార్కెట్ రేటు కన్నా తక్కువకు సిమెంట్, ఐరన్ ఇచ్చేందుకు ప్రభుత్వం ఏర్పాట్లు చేస్తోంది. ఇందులో భాగంగా ఇటీవల సిమెంట్, ఐరన్ కంపెనీల ప్రతినిధులతో సమావేశమై మార్కెట్ రేటు కన్నా తక్కువకు ఇవ్వాలని, వచ్చే ఐదేళ్లలో 20 లక్షల ఇళ్లను ప్రభుత్వం నిర్మించనుందని అధికారులు తెలిపారు.

# వైద్య, ఆరోగ్య శాఖలో ఇద్దరు అధికారులపై వేటు

## నీలోఫర్ సూపరింటెండెంట్ సస్పెన్షన్

### విధుల నుంచి సూర్యాపేట డిఎంహెచ్ఒ తొలగింపు

**హైదరాబాద్, మే 23, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని వైద్య, ఆరోగ్య శాఖలో ఒకే రోజు ఇద్దరు వైద్యాధికారులపై ప్రభుత్వం చర్యలు తీసుకుంది. ఇద్దరు వైద్యాధికారులపై వేటు వేయడానికి అవినీతి ఆరోపణలే కారణం. అవినీతి ఆరోపణలపై ప్రభుత్వం విచారణ కమిటీని నియమించి ప్రాథమిక సమాచారం తెప్పించుకున్న తరువాత ఇద్దరు అధికారులపై వేటు వేసింది. అందులో ఒక అధికాని సస్పెండ్ చేయగా.. మరో అధికారిని ప్రస్తుతం చేస్తున్న విధుల నుంచి తొలగిస్తూ వైద్య, ఆరోగ్య శాఖ కార్యదర్శి ఉత్తర్వులు జారీ చేశారు. నీలోఫర్ ఆసుపత్రి ప్రాంగణంలోని పార్కులో ప్రైవేటు వ్యక్తికి మెడికల్ షాప్ నిర్మాణానికి అనుమతినిచ్చిన ఆసుపత్రి ఇన్‌ఛార్జ్ సూపరింటెండెంట్ డాక్టర్ రవికుమార్‌పై రాష్ట్ర ప్రభుత్వం సస్పెన్షన్ వేటు వేసింది. ఆయన స్థానంలో ఇన్‌ఛార్జ్ సూపరింటెండెంట్‌గా నీలోఫర్‌లో పనిచేస్తున్న డాక్టర్ జి విజయ్‌కుమార్‌కు ఇన్‌ఛార్జ్ సూపరింటెండెంట్‌గా బాధ్యతలను అప్పగిస్తూ వైద్య, ఆరోగ్య శాఖ కార్యదర్శి డాక్టర్ క్రిస్టినా జడ్ చొంగ్తూ ఉత్తర్వులు జారీ చేశారు. సూర్యాపేట జిల్లాలో తీవ్ర అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటున్న డిఎంహెచ్ఒ డాక్టర్ కోట చలం ను.. డిఎంహెచ్‌వో బాధ్యతల నుండి తప్పించారు. ఆయన స్థానంలో ఎల్‌బినగర్ జిల్లా మెడికల్ అండ్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ పి చంద్రశేఖర్‌ను సూర్యాపేట జిల్లా ఇన్‌ఛార్జ్ డిఎంహెచ్ఒగా నియమిస్తూ వైద్య, ఆరోగ్య శాఖ కార్యదర్శి ఉత్తర్వులు జారీ చేశారు.

# అందుబాటులో జెఇఇ అడ్వాన్స్‌డ్ రెస్పాన్స్‌షీట్లు

## 26న ప్రాథమిక కీ విడుదల.. 27 వరకు అభ్యంతరాల స్వీకరణ

### జూన్ 2న ఫైనల్ కీ, ఫలితాలను వెల్లడించే అవకాశం

**హైదరాబాద్, మే 23, ప్రభాతవార్త:** దేశంలోని ప్రతిష్టాత్మకమైన ఐఐటీల్లో చేరడానికి జాతీయ స్థాయిలో నిర్వహించిన జాయింట్ ఎంట్రన్స్ ఎగ్జామినేషన్ (జెఇఇ) అడ్వాన్స్‌డ్-2025 పరీక్షకి సంబంధించి విద్యార్థుల రెస్పాన్స్ షీట్స్‌ను అందుబాటులో ఉంచినట్టు పరీక్షను నిర్వహించిన ఐఐటీ కాన్పూర్ ప్రకటించింది. ఈ నెల 18న ఆదివారం దేశవ్యాప్తంగా జెఇఇ అడ్వాన్స్‌డ్ పరీక్షను ప్రశాంతంగా నిర్వహించిన సంగతి తెలిసిందే. కాన్పూర్ ఐఐటీ నిర్వహించిన జెఇఇ అడ్వాన్స్‌డ్ రెస్పాన్స్ షీట్‌ను అందుబాటులో ఉంచింది. ఈ నెల 26 లోగా ప్రాథమిక కీని విడుదల చేసి.. 27 వరకు ప్రాథమిక కీపై అభ్యంతరాలను స్వీకరించనున్నారు. విద్యార్థుల అభ్యంతరాలను పరిశీలించిన అనంతరం జూన్ 2న ఆన్‌లైన్ ద్వారా జెఇఇ అడ్వాన్స్‌డ్-2025 తుది ఫలితాలను వెల్లడించడానికి ఐఐటీ కాన్పూర్ ప్రణాళికను సిద్ధం చేసుకుంది. అనంతరం జూన్ 3 నుంచి ఎన్ఐటీ, ఐఐటీ ఇతర జాతీయ సంస్థల్లో ప్రవేశానికి సంబంధించిన షెడ్యూల్ను జాయింట్ సీట్ అలోకేషన్ అథారిటీ (జోసా) విడుదల చేయనుంది. దేశ వ్యాప్తంగా జెఇఇ మెయిన్ పరీక్ష రాసిన వారిలో 2.50 లక్షల మందికి అర్హత కల్పించారు. అడాన్స్‌డ్ పరీక్షను ఈ నెల 18న.. పేపర్-1 పరీక్షను ఉదయం 9 గంటల నుంచి 12 గంటల వరకు ... పేపర్-2 పరీక్షను మధ్యాహ్నం 2.30 గంటల నుంచి 5.30 గంటల వరకు నిర్వహించారు.

# బిఆర్ఎస్ మునిగిపోయే నావ.. దూకాలని కవిత తాపత్రయం

## పార్లమెంట్ ఎన్నికల నుంచి బిజెపి, బిఆర్ఎస్ బలపడిన బంధం

### ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య

**హైదరాబాద్, మే 23, ప్రభాతవార్త:** బిఆర్ఎస్ నావ మునిగిపోతుందని అందు లోంచి దూకాలని కవిత తాపత్రయ పడుతోందని ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య అన్నారు. శుక్రవారం సిఎల్‌పిలో విలేఖరులతో మాట్లాడుతూ పదేండ్ల బిఆర్ఎస్ పాపాలను లేఖ ద్వారా కవిత బయటపెట్టిందని అన్నారు. బిఆర్ఎస్ హయాంలో కవితకు ఎస్సీ, ఎస్టీ, బిసిలు గుర్తుకు రాలేదని విమర్శిం చారు. వరంగల్ సభ లో నియంతలా కేసిఆర్ ఒక్కడే మాట్లాడాడు అని కవిత చెప్పడమే కాదు బిజెపి తో బిఆర్ఎస్‌కు ఉన్న సంబంధం కవిత బయట పెట్టిందని అన్నారు. ఎస్సీ వర్గీకరణ, కుల గణన పై కెసిఆర్ మౌనంగా ఉన్నారని కవిత తన లేఖలో స్పష్టం చేసిందని అన్నారు. పదేండ్లు దోచుకున్న సంపద లో వాటాల కోసమే కల్వకుంట్ల కుటుంబంలో పంచాయతీ జరుగుతోందని ఆయన భాష్యం చెప్పారు. ఆస్తుల పంపకాల లో తేడాలు రావడం తో కవితకు గత పాలనవైఫ్యాలు, ఎస్సీలు, ఎస్టీలు, బిసిలు గుర్తుకు వచ్చారని దుయ్య బట్టారు. ఎస్సీ ఎస్టీ బిసి లను కేసీఆర్ పార్టీ నుండి బయటికి పంపినప్పుడు కవితకు ఎందుకు గొంతు విప్పలేదని నిలదీశారు. కేవలం రాజకీయ మనుగడ కోసం బిఆర్ఎస్ పార్టీ నుంచి బయటకు పంపుతారన్న భయంతోనే కవిత ఇప్పుడు మాట్లాడుతున్నారని ఆయన అన్నారు. బిఆర్ఎస్, బిజెపి ఒప్పందాన్ని బయటపెట్టి నందుకు కవితకు కృతజ్ఞతలు చెప్పారు. పార్లమెంట్ ఎన్నికల్లో బిజెపి, బిఆర్ఎస్ బంధం బయటపడటమే కాదు అది రోజురోజుకు బలపడుతోందని తెలిపారు. పార్లమెంట్ ఎన్నికల ముందే కవిత ఈ విషయాన్ని బయట పెడితే బిజెపికి ఆ సీట్లు కూడా వచ్చేవికావు అని అన్నారు. పదేండ్లు కేసీఆర్ ఫాం హౌజ్‌నుంచి పాలన చేస్తుంటే కవిత ఎందుకు మాట్లాడలేదు. జనాలు ప్రతిపక్ష పాత్ర ఇస్తే పట్టిం చుకోకుండా కేసీఆర్ ఫాంహౌస్‌కు పరిమితమయ్యాడు అయినా ఈ విషయం కవిత లేఖలో ప్రస్తావిం చాల్సి ఉండాల్సిందని అన్నారు. హరీష్ రావు బిజెపిలోకి పోతుంటే కేటీఆర్ ఆయన కాళ్ళు పట్టుకున్నారని మీడియాలో చూశాను.. కాళేశ్వరం ప్రాజెక్ట్ లో ఎలాంటి అవినీతి జరగలేదని నమ్మితే కేటీఆర్ సిబిఐ విచారణ కోరాలని సవాల్ చేశారు. కాళేశ్వరం పైన సిబిఐ విచారణ కోరుతు బిఆర్ఎస్ పార్టీ కేంద్రానికి లేఖ రాయాలని సూచించారు. మేడిగడ్డలో కాంగ్రెస్ వాళ్లు బాంబు పెట్టారని కెటిఆర్ అడ్డగోలుగా మాట్లాడుతున్నారని దూషించారు. డబ్బు మదంతో కేటీఆర్ మాట్లాడుతున్నాడని ఆగ్రహం వ్యక్తం చేశారు. హరీశ్‌రావు ఆరు అడుగులు ఉన్నాడు కానీ దామాక్ లేదని విమర్శించారు. కవిత కేసీఆర్ తప్పులు జనాలకు మీరు చెప్పినందుకు తెలంగాణ ప్రజలు సంతోషిస్తున్నారు. బిజెపిలో బిఆర్ఎస్ విలీనం అవుతోందని ఆయన జోస్యం చెప్పారు. బిఆర్ఎస్ గురించి ఆలోచించే సమయం తమ ముఖ్య మంత్రికి లేదని అన్నారు.

# తెలంగాణ డి.సిఎం భట్టితో బిసి నేతల భేటీ

## విద్యార్థుల ఫీజులు, హాస్టళ్ల మెస్ బిల్లులు, అద్దె బకాయిలు చెల్లించాలి



డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్కను కలిసి వినతిపత్రం అందజేస్తున్న ఎంపి ఆర్.కృష్ణయ్య, చిత్రంలో ఎంపి బలరామ్‌నాయక్, ఎమ్మెల్యేలు రామచంద్ర నాయక్, ఆదినారాయణతోపాటు బిసి నేతలు

**హైదరాబాద్, మే 23, ప్రభాతవార్త:** ఇంజనీరింగ్, డిగ్రీ తదితర కాలేజీ కోర్సులు చదువుతున్న 14 లక్షల మంది విద్యార్థుల ఫీజుల బకాయిలు 6వేల కోట్లు వెంటనే చెల్లించాలని, కాలేజీ హాస్టళ్ళ అద్దె బకాయిలు చెల్లిందాలని కోరుతూ శుక్రవారం ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్కను బిసి నేతలు కలిసి చర్చలు జరిపారు. బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు, రాజ్యసభ సభ్యుడు ఆర్. కృష్ణయ్య ఆధ్వర్యంలో కలిసిన ఈ బృందంలో పార్లమెంట్ సభ్యులు బలరామ్ నాయక్, ఎమ్మెల్యేలు రామచంద్ర నాయక్, ఆదినారాయణ, బి.సి నాయకులు నీల వెంకటేష్, అనంతయ్య, రాజేందర్, మోదీ రాందేవ్, రవి యాదవ్, బాలస్వామి, భాస్కర్, బాలయ్య తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆర్.కృష్ణయ్య రాష్ట్రంలో విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను డిప్యూటీ సిఎం దృష్టికి తీసుకెళ్లారు. 'ఫీజుల బకాయిలు చెల్లించకపోవడంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ప్రస్తుతం అన్నీ యూనివర్సిటీలలోని అనుబంధ కాలేజీ విద్యార్థుల డిగ్రీ పరీక్షను కాలేజీ యాజమాన్యాలు బహిష్కరించాలని పిలుపునిచ్చారు. ఏప్రిల్ నెలలో జరగాల్సిన డిగ్రీ పరీక్షలను కాకతీయ, శాతవాహన, తెలంగాణ, మహాత్మా గాంధీ, పాల మూరు యూనివర్సిటీల పరిధిలో ఇప్పటికీ నిర్వహించకపోవడంతో విద్యార్థులు విద్యా సంవత్సరం నష్టపోయే ప్రమాదం ఏర్పడింది. మరోవైపు ప్రైవేటు కళాశాల యాజమాన్యాలు డిగ్రీ పరీక్షలు నిర్వహించకుండా నిరసనలు తెలుపు తున్నప్పటికీ ప్రభుత్వం మొద్దు నిద్ర నటిస్తుంది. ప్రభుత్వం ఫీజు రీయిం బర్స్‌మెంట్ ఇవ్వక పోవడంతో యాజమా న్యాలు అప్పుల ఊబిలో కూరుకుపోయాయి. కళా శాల యాజమాన్యాలు అప్పులు తెచ్చి బోధన, బోధనేతర సిబ్బందికి జీతాలు చెల్లిస్తున్న పరిస్థితి ఏర్పడింది. అద్దెలు, అప్పులు పెరిగిపోవడంతో ఈ ఏడాది డిగ్రీ అడ్మిషన్లను నిలిపివేయగా, కొన్నిచోట్ల కళాశాలలకు తాళం వేసి ఇప్పటికి సెలవులు ప్రకటించారు. పరీక్షలు బహిష్కరిస్తున్నారు. పరీక్షలు బహిష్కరించడం కాలేజీ మూసివేయడం విద్యాశాఖ చరిత్రలో ఇదే మొదటిసారి. ఇది ఒక రకంగా ప్రభుత్వం ఫెయిల్ అయినట్టు లెక్క. ఇంత జరుగుతుంటే. తమకేమీ పట్టనట్లు ప్రభుత్వం వ్యవహరిస్తుండడం సరైనది కాదు. దీని మూలంగా సకాలంలో పరీక్ష నిర్వహించకపోవడంతో పీజీ సెట్, లా సెట్, ఈ సెట్, బి.ఎడ్ ఇతర పోటీ పరీక్షలు అర్హత కోల్పోతున్నారు. అలాగే ఉద్యోగ సివిల్స్ ఇతర ఉద్యోగా పోటీ పరీక్షలకు అవకాశం కోల్పోతున్నారు. వెంటనే ఫీజు బకాయిలు సుమారు 4వేలకోట్లు చెల్లించాలని విజ్ఞప్తి చేశారు. బీసీ, ఎస్సీ, ఎస్టీ హాస్టళ్లలో అద్దె భవనాల మూడేళ్ల అద్దె చెల్లించలేదు. ఎస్టీ హాస్టళ్ళ మెస్ బిల్లులు చెల్లించలేదు. దీంతో ఎస్టీ హాస్టళ్ళలను మూసివేసే పరిస్థితి ఏర్పడిందని డిప్యూటీ సిఎంను కృష్ణయ్య కోరారు. అందుకు స్పందించిన ఉపముఖ్యమంత్రి నెల రోజుల ఫీజుల బకాయిలు హాస్టల్ అద్దె బకాయిలు చెల్లిస్తామని హామీ ఇచ్చారు.

# హైదరాబాద్‌కు 2 వేల ఎలక్ట్రిక్ బస్సులపై

## కేంద్రమంత్రి కుమారస్వామికి మంత్రి పొన్నం ధన్యవాదాలు

**హైదరాబాద్, మే 23, ప్రభాతవార్త:**తెలంగాణ ప్రభుత్వ విజ్ఞప్తికి స్పందించి హైదరాబాద్‌కి 2 వేల ఎలక్ట్రిక్ బస్సులు ప్రకటించిన కేంద్ర మంత్రి కుమార స్వామికి రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ధన్యవాదాలు తెలిపారు. ప్రధానమంత్రి ఈ-డ్రైవ్ పథకం కింద హైదరాబాద్‌కి 2వేల ఎలక్ట్రిక్ బస్సులు కేటాయిస్తామని కేంద్ర మంత్రి కుమార స్వామి ప్రకటించడం పట్ల మంత్రి పొన్నం ప్రభాకర్ శుక్రవారం ఒక ప్రకటనలో ధన్యవాదాలు తెలిపారు. రోజురోజుకు పెరుగుతున్న కాలుష్యాన్ని తగ్గించడానికి తెలంగాణ ప్రభుత్వం ఇప్పటికే ఈవీ పాలసీ తీసుకొచ్చిందని 100 శాతం టాక్స్ మినహాయింపు చేస్తున్నామన్నారు. దాంతోపాటు హైదరాబాద్ నగరంలో ఓఆర్ఆర్ లోపల నడిచే ఆర్టీసీ బస్సులను పూర్తిగా 2800 ఎలక్ట్రిక్ బస్సులు నడపాలని ఇప్పటికే ప్రభుత్వం నిర్ణయించిందని... ఇందుకోసం కేంద్ర ప్రభుత్వం సహ కరించాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డితో కలిసి గతంలో కేంద్రమంత్రి కుమారస్వామిని కలిసి ఎలక్ట్రిక్ బస్సులకు సహకరించాలని విజ్ఞప్తి చేశామని మంత్రి పొన్నం ప్రకటనలో పేర్కొన్నారు. తెలంగాణ ప్రభుత్వ విజ్ఞప్తిని పరిగణనలోకి తీసుకొని హైదరాబాద్ నగరానికి ప్రధాన మంత్రి ఇ-డ్రైవ్ పథకం కింద 2వేల బస్సులు కేటాయిస్తామని తెలపడంపై మంత్రి పొన్నం ప్రభాకర్ హర్షం వ్యక్తంచేశారు. మిగిలిన 800 ఎలక్ట్రిక్ బస్సులు కూడా కేటాయించాలని కేంద్రానికి మంత్రి విజ్ఞప్తి చేశారు.

# తెలంగాణ సిఎం రేవంత్‌పై బిజెపి, బిఆర్ఎస్ కుట్రలు

## ఇడిలతో వేధిస్తే కార్యకర్తలు సహించరు

### ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్

**హైదరాబాద్, మే 23, ప్రభాతవార్త:** ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి దేశంలోనే గొప్ప పేరు వస్తుందన్న భయంతో బిజెపి, బిఆర్ఎస్ కుట్ర చేస్తున్నాయనీ ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ ఆరోపించారు. శుక్రవారం సిఎల్‌పి కార్యలయంలో ఆయన మాట్లాడుతూ మాదిగలకు మంత్రివర్గంలో అవకాశం ఇవ్వాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కోరామని ఆయన తెలిపారు. మాదిగలకు న్యాయం జరగాలి, అన్నింట్లో మాదిగలే ముందుండి పోరాడుతున్నారని అన్నారు. ఇడి ఛార్జ్ షీట్ లో సిఎం రేవంత్ రెడ్డి పేరు ఉందని బీఆర్ఎస్, బిజెపిలు తెగ హడావిడి చేస్తున్నాయని ఆయన విమర్శించారు. పదేళ్ల పాటు బిఆర్ఎస్ పార్టీ కేంద్రం లోని బిజెపి ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఒక్క మాట కూడా మాట్లాడలేదని గుర్తుచేశారు .విపక్ష పార్టీ లపైన కేంద్రం ఇడి ని ప్రయోగిస్తోందని అన్నారు. ప్రశ్నించే వారి ని కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం వేధిస్తోందని ఆరోపించారు. పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ నాయకులు బిజెపికి దగ్గరుండి ఓట్లు వేయించారని అందుకే ఎంపి సీట్లు ఎనిమిది గెలిచాయని అన్నారు. బిఆర్ఎస్ రజతోత్సవ సభలో బిజెపి పైన ఒక్క మాట కూడా మాట్లాడలేదని ఆయన అన్నారు. తెలంగాణకు నిధులెందుకు ఇవ్వడం లేదని కేంద్రాన్ని బిఆర్ఎస్ ఎందుకు ప్రశ్నించడం లేదు..?!! అని నిలదీశారు. ఇడిని అడ్డం పెట్టుకుని వేధించడానికి ప్రయత్నిస్తే కాంగ్రెస్ కార్యకర్తలు ఊరుకోరని హెచ్చరించారు. బిఆర్ఎస్ ను ప్రజలు నమ్మడం లేదని ఆయన అన్నారు ఆ పార్టీ లేవడం లేదు, స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ వైపే జనం నిలబడతారని అన్నారు. ఎమ్మెల్యే తుంగతుర్తి మందుల సామేల్ మాట్లాడుతూ జనాభా లో మాదిగలు 17 శాతం మంది ఉన్నారనీ నిజమైన మాదిగలకు మంత్రివర్గంలో స్థానం కల్పించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కలిసి విన్నవించామని అన్నారు. మల్లిఖార్జున ఖర్గే, సోనియా, రాహుల్ , కేసీ వేణుగోపాల్, మీనాక్షి నటరాజన్ లను కూడా కలిసి వేడుకొంటామని చెప్పారు. సిఎం రేవంత్ రెడ్డి మాదిగల పక్షపాతిని వర్ణించారు. వర్గీకరణ చేసి దశాబ్దాల కలను రేవంత్ రెడ్డి నేరవేర్చారని సామేల్ కితాబు ఇచ్చారు. మేం మాలల ను గౌరవిస్తామని ఆయన చెప్పారు. మాదిగలు ఏకపక్షంగా కాంగ్రెస్ పార్టీకి ఓట్లు వేశారని ఆయన గుర్తుచేసుకొన్నారు. మాదిగలు సిఎం రేవంత్ రెడ్డి కి, ప్రభుత్వానికి అండగా నిలిచారని తెలిపారు. గతంలో దళితులను కేసీఆర్ అగౌరవపర్చారని దామోదర రాజనర్సింహ ఎస్సీ వర్గీకరణ కోసం పోరాడారని ఆయనను కూడా గౌరవిస్తామని అన్నారు.

# మావోయిస్టుల మృతదేహాలను కుటుంబసభ్యులకు అప్పగించాలి

## అమరుల బంధుమిత్రుల సంఘం

**హైదరాబాద్ (సైఫాబాద్), మే 23, ప్రభాతవార్త:** మావోయిస్టుల మృతదేహాలపట్ల ఉన్మాదంగా, అమానవీయంగా వ్యవహరిస్తున్న ప్రభుత్వాల తీరును అమరుల బంధుమిత్రుల సంఘం, పలు ప్రజా సంఘాలు ఖండించాయి. ఈ నెల 21న నారాయణపూర్ ఎన్‌కౌంటర్‌లో అమరులైన మావోయిస్టుల మృత దేహాలను కుటుంబ సభ్యులకు అప్పగించాలని ఆ సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. శుక్రవారం బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో నాయకులు భవాని, జి.అనురాధ, ప్రొఫెసర్ గడ్డం లక్ష్మణ్, ఎన్.నారాయణరావు, భల్లా రవి, రాజనర్సింహ్మా, రాజు, సురేష్‌కుమార్ తదితరులు మాట్లాడుతూ సిపిఐ మావోయిస్టు కేంద్ర కార్య దర్శి నంబాల కేశవ రావు మృతదేహాన్ని రక్త సంబంధికులకు ఇవ్వకుండా ఛత్తీస్‌గఢ్ పోలీసులు వేధించడం రాజ్యాంగ వ్యతిరేకమన్నారు.

# బాలుని మృతికి రైల్వే అధికారులదే బాధ్యత

## రూ.50లక్షలు ఎక్స్‌గ్రేషియా చెల్లించాలి : వామపక్షాల డిమాండ్

**గుంతకల్లు రైల్వే,మే 23,ప్రభాతవార్త:** గుంతకల్లు రైల్వేస్టేషన్‌లో శుక్రవారం తెల్లవారుజామున జరిగిన దుర్ఘటనలో ప్రాణాలు కోల్పోయిన మణికంఠ మృతికి పూర్తి బాధ్యత రైల్వే అధికారులదేనని వామపక్షాలు ఆరోపించాయి. కర్నూలు నగరంలోని ఎన్ఆర్ పేటకు చెందిన వెంకటేశ్వర్లు కుటుంబం రామేశ్వరంకు వెళ్లేందుకు గుంతకల్లు రైల్వే స్టేషన్‌లో రైలు కోసం ఏడోనెంబర్ ప్లాట్ ఫాంపై వేచి ఉండగా బాలుడు మణికంఠ వెయిటింగ్ హాల్ ముందర పడుకొని ఉన్న సమయంలో స్టేషన్ పైకప్పు పెచ్చులూడి తలపైన పడడం వలన తీవ్ర గాయాల పాలయ్యాడు. ఆ బాలుడిని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా వైద్యులు పరీక్షించి అప్పుడు మృతిచెందాడని తెలిపారన్నారు. ఈ విషయం తెలుసుకున్న సిపిఐ, సిపిఎం పార్టీల ప్రతినిధుల బృందాలు గుంతకల్లు రైల్వే స్టేషన్‌లో 7వ నం. ప్లాట్ ఫాంను సందర్శించి వెయిటింగ్ హాల్‌ను పరిశీలించారు. ఈ సందర్భంగా సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గసభ్యులు డి జగదీష్ మాట్లాడుతూ రైల్వే అధికారుల నిర్లక్ష్యం, రైల్వే కాంట్రాక్టర్ల అవినీతి కారణంగా ఒక బాలుడు మృతిచెందడం చాలా బాధాకరమని విచారం వ్యక్తం చేశారు. ఈ సంఘటనకు బాధ్యులైన అధికారులను తక్షణమే సస్పెండ్ చేయాలని ఆయన డిమాండ్ చేశారు. బాలుడి కుటుంబానికి రూ.50లక్షలు ఎక్స్‌గ్రేషియా చెల్లించడంతో పాటు బాధిత కుటుంబంలో ఒకరికి రైల్వే ఉద్యోగం ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు గోవిందు, నియోజకవర్గ కార్యదర్శి వీరభద్ర స్వామి, సహాయ కార్యదర్శి మహేష్, పట్టణ కార్యదర్శి గోపినాథ్, సహాయ కార్యదర్శి ఎస్ఎండి గౌస్, మండల కార్యదర్శి రాము, సహాయ కార్యదర్శి రామాంజనేయులు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి దేవేంద్ర, ప్రజానాట్యమండలి జిల్లా కార్యదర్శి బిసి కుల్లాయప్ప, నాయకులు,ప్రజా నాట్యమండలి పట్టణ అధ్యక్షులు ప్రసాద్, ఏఐఎస్ఎఫ్ నాయకులు వెంకట్ నాయక్, నూర్ మహమ్మద్, సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు శ్రీనివాసులు, ఎస్ఎం బాషా, పట్టణ కార్యదర్శి మారుతి ప్రసాద్, ప్రతినిధులు నాగరాజు,సురేంద్రబాబు, తిమ్మప్ప, రాము, కర్ణ, వంశీ, రాజు తదితరులు పాల్గొన్నారు.

# జగన్‌పై తప్పుడు ఆరోపణలు

## మాజీ మంత్రి, వైఎస్ఆర్ కాంగ్రెస్‌పార్టీ నేత శైలజానాథ్

**విజయవాడ మే 23 ప్రభాతవార్త ప్రతినిధి:** ఏపీ లిక్కర్‌స్కామ్ కేసులో వైఎస్ జగన్ పై తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని మండిపడ్డారు మాజీ మంత్రి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నేత శైలజానాథ్ సీఎం చంద్రబాబు అధికార దుర్వినియోగం చేస్తున్నారని విమర్శించిన ఆయన జగన్‌పై తప్పుడు ఆరోపణలు చేస్తున్నారు. మద్యం అక్రమాలపై ఆధారాలు చేపాలని వైఎస్ జగన్ సవాల్ చేశారు. దీనిపై ఏమీ సమాధానం చెప్పలేక టీడీపీ నేతలు చేతులు ఎత్తేశారని సెటైర్లు వేశారు. నిజంగా డేటా డిలిట్ చేస్తే దాని వెనుక మొత్తం డిపార్ట్‌మెంట్ ఉన్నట్టే కదా? అని ప్రశ్నించారు. ఆధారాల్లేవని ఒకవైపు చెప్తూనే మరోవైపు బ్యాక్‌ఎండ్ లో ఉన్నాయని రాశారు. అంటే బ్యాక్‌ఎండ్‌లో మీకు కావాల్సినట్టు ఆధారాలు తయారు చేస్తున్నారనే అనుమానం కలుగుతోందన్నారు. ఇక సీఎం చంద్రబాబు డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ఏపీ బీజేపీ చీఫ్ పురంధేశ్వరి మద్యం కేసులో ఒక్కొక్కరు ఒక్కో రీతిలో ఆరోపణలు చేశారని ఫైర్ అయ్యారు శైలజానాథ్ నిజంగా అక్రమాలు జరిగి ఉంటే బేవరేజ్ కార్పొరేషన్ అధికారులందరి మీదా ఎందుకు కేసులు పెట్టలేదు అని ప్రశ్నించారు. డిస్టలరీల మీద కూడా కేసులు పెట్టి ఎందుకు విచారణ చేయలేదు? అని నిలదీశారు. ఆధారాలు లేకుండా కట్టుకథలు చెప్పటం మానాలని సూచించారు. ప్రజలకు ఇవ్వాల్సిన సంక్షేమ పథకాలను అందించాలని డిమాండ్ చేశారు. చంద్రబాబు జనాన్ని మోసం చేసినందునే వచ్చే నెల 4వ తేదీన వెన్నుపోటు దినాన్ని నిర్వహిస్తున్నాం అని ప్రకటించారు. నిన్నటి ప్రెస్‌మీట్‌లో జగన్ వేసిన ప్రశ్నలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.

# సిగరెట్ కంటే ప్రమాదకరం బెట్టింగ్స్ యాప్స్: కెఏ పాల్

**విజయవాడ, మే 23 ప్రభాతవార్త ప్రతినిధి:** బెట్టింగ్ యాప్స్‌పై సుప్రీంకోర్టు కీలక ఆదేశాలు ఇచ్చిందని ప్రజా శాంతిపార్టీ అధ్యక్షుడు కే.ఏ పాల్ తెలిపారు. "ఎక్స్"లో ఆయన తన ఖాతాలో ఈ విషయం ప్రస్తావించారు.. బెట్టింగ్ యాప్స్‌పై కేంద్ర ప్రభుత్వానికి రాష్ట్రాలకు సుప్రీంకోర్టు నోటీసులు ఇచ్చిందన్నారు. బెట్టింగ్ యాప్‌ల వల్ల వేల మంది చనిపోయారని గుర్తు చేశారు. రూ.లక్షలు, కోట్లు అప్పులు చేస్తూ ఆత్మహత్యలు చేసుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఆత్మహత్యలను అడ్డుకునేందుకు ఎటువంటి చర్యలు తీసుకుంటున్నారని సుప్రీంకోర్టు ప్రభుత్వాలకు నోటీసులు ఇచ్చిందని తెలిపారు. సిగరెట్ తాగితే హానికరం అని ఉంటుందని స్మోకింగ్ కంటే మిలియన్ టైమ్స్ బెట్టింగ్ యాప్స్ డేంజర్ అని కే.ఏ పాల్ అన్నారు. 1100లకు పైగా సెలబ్రిటీలు యాప్ కోసం ప్రమోషన్ చేస్తున్నారని బెట్టింగ్ యాప్స్‌ను కోట్ల రూపాయలు తీసుకుని ప్రమోషన్ చేస్తున్నట్లు కే.ఏ పాల్ తెలిపారు. వీటి వల్ల విష్యత్తులో ఆత్మహత్యలు జరగకుండా చూడాల్సిన అవసరం ఉందని నొక్కిచెప్పారు. మానిలాండరింగ్ జరగకుండా ఉండాలంటే బెట్టింగ్ యాప్‌లను నిషేదించేలా కేంద్రం చట్టం తీసుకురావాలని కోరారు. ఈ యాప్స్ ప్రమేట్ చేసిన వారిపై తెలంగాణలో కేసులు పెట్టారని కానీ ఏం చర్యలు తీసుకున్నారు? అని ఆయన ప్రశ్నించారు. దీంతో పాటు రేపు జరగబోయే శాంతి సదస్సు గురించి కే.ఏ పాల్ మాట్లాడారు. జింఖానా గ్రౌండ్ లో రేపు సాయంత్రం శాంతి సదస్సు ఉందని రేపు సాయంత్రం 7 నుంచి 9 గంటల వరకు హైకోర్టు అనుమతి ఇచ్చిందని తెలిపారు.

# సినిమా హాళ్లు బంద్ ప్రచారంపై విచారణ

## మంత్రి కందుల దుర్గేష్


**విజయవాడ,మే23,ప్రభాతవార్తప్రతినిధి:** జూన్ 1వ తేదీ నుంచి సినిమా హాళ్లు బంద్ చేయాలని ఎగ్జిబిటర్లు నిర్ణయం తీసుకున్నారనే విషయంపై విచారణ చేపట్టాలని, ఈ నిర్ణయం వెనుక ఎవరు ఉన్నారో తెలుసుకోవాలని హోంశాఖ ముఖ్య కార్యదర్శికి దిశానిర్దేశం చేసిన రాష్ట్ర సినిమా టోగ్రఫీ, పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్. హరిహర వీరమల్లు సినిమా విడుదలకు ముందు థియేటర్లు మూసి వేయాలని ఆనలుగురు ఒత్తిడి చేస్తున్నారనే వార్తలువచ్చాయి. ఈ క్రమంలో సినిమాటోగ్రఫీ, పర్యాటకశాఖ మంత్రి కందుల దుర్గేష్ స్పందించి హోంశాఖ ముఖ్య కార్యదర్శి కుమార్ విశ్వజిత్‌తోమాట్లాడారు. ఈ పరిణా మంతోపాటు ఎగ్జిబిటర్లు, డిస్ట్రిబ్యూటర్లు ఒక కార్టెల్‌గా ఏర్పడి అవాంఛనీయ నిర్ణయాలు తీసు కోవడం గురించీ విచారణ చేయాలని దుర్గేష్ స్పష్టం చేశారు. సినిమా హాల్స్ మూసివేత మూ లంగా ఎన్ని సినిమాలు ప్రభావితం అవుతాయి, ఎంత ట్యాక్స్ రెవెన్యూకి విఘాతం కలుగుతుంది అనే కోణంలోనూ వివరాలు సేకరించబోతున్నారు.

# జెఇఇ మెయిన్ బిఆర్క్ ఫలితాలలో తిరుమల విద్యార్థుల ప్రభంజనం





**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో మే 23 ప్రభాతవార్త:** కేంద్ర ప్రభుత్వం దేశవ్యాప్తంగా నిర్వహించిన ప్రతిష్టాత్మక జేఈఈ మెయిన్ బిఆర్క్,బి ప్లాన్ ఫలితాలలో తూర్పుగోదావరి జిల్లా రాజమహేంద్రవరం రూరల్ కాతేరు తిరుమల ఐఐటి అండ్ మెడికల్ అకాడమీ విద్యార్థులు అత్యద్భుత ఫలితాలు సాధించి ప్రభంజనం సృష్టించినట్లు తిరుమల విద్యాసంస్థల చైర్మన్ నున్న తిరుమల రావు తెలిపారు. బిఆర్క్ జనరల్ ఈడబ్ల్యుఎస్ విభాగంలో కె యశ్వంత్ సాత్విక్ ఆల్ ఇండియా మొదటి ర్యాంక్,వి రామ సాయి వరుణ్ రెడ్డి నాలుగవ ర్యాంకు సాధించారన్నారు. బి ప్లానింగ్ విభాగంలో వివిధ కేటగిరీలలో జాతీయస్థాయిలో కె యశ్వంత్ సాత్విక్ మూడవ ర్యాంకు,వి రామ సాయి వరుణ్ రెడ్డి మూడవ ర్యాంకు, టీ షణ్ముఖ శ్రీనివాస్ 24 ర్యాంకు,టీ జశ్వంత దొర 63వ ర్యాంకు, వై సాయి తేజ,టి పవన్ శ్రీ కుమార్ చౌదరి 78వ ర్యాంకు,సుంకర జోషి చంద్ 99 వ ర్యాంకులు సాధించారని ఆయన తెలిపారు. ర్యాంకులు సాధించిన విద్యార్థులను అకాడమిక్ డైరెక్టర్ జి సతీష్ బాబు,ప్రిన్సిపల్ వి శ్రీహరిలతో కలిసి ఆయన అభినందించారు.



వినతిపత్రం అందిస్తున్న భూపతిరాజు రవీంద్ర రాజు తదితరులు

# క్లస్టర్ విధానంలో మాకు న్యాయం చేయండి: విఆర్ఓ అసోసియేషన్

**విజయవాడ, మే 23, ప్రభాతవార్త :** ప్రభుత్వ జారీ చేసిన జివోనెం.4తో విఆర్ఓలు, విఎస్‌లు, విఆర్ఏలకు తీవ్ర అన్యాయం జరుగుతోందని ఆంధ్రప్రదేశ్ విలేజ్ రెవెన్యూ ఆఫీసర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు భూపతిరాజు రవీంద్ర రాజు నేతృత్వంలో అసోసియేషన్ నేతలు సిసిఎల్ఎ కార్యాలయంలో అడిషనల్ సెక్రటరీ ప్రభాకర్‌రెడ్డికి శుక్రవారం వినతి పత్రంఅందించారు. తమకు రేషనలైజేషన్ ద్వారా విఆర్‌లోలు, విఎస్‌లు, విఆర్ఏలకు డిపార్ట్‌మెంట్ల హెడ్‌ల ప్రమేయం లేకుండా సిబ్బందినితగ్గిస్తూ ఈనెల 17న నెం.4 జిఓ జారీ చేయడం దారుణమన్నారు. నెం.4 జిఓ ప్రకారం క్లస్టర్ విధానం తెచ్చి, రెండు మూడు సచివాలయాలను కలిపి ఒక క్లస్టర్‌గా ఏర్పాటు చేస్తూ, ఒక క్లస్టర్‌కు విఆర్ఏను, లేదా సచివాలయానికి ఒక విలేజ్ సర్వేయర్‌ను కేటాయిస్తూ ఆదేశాలిచ్చారని, దీనివల్ల రాష్ట్రంలో సుమారు 7500 మంది గ్రామ రెవెన్యూ అధికారులను, మరియు 4722 విలేజ్ సర్వేయర్లను తగ్గిస్తూ ఏ సచివాలయంలోనూ చూపలేదన్నారు. దీంతో పదోన్నతులకు అర్హులైన విఆర్ఏలకు అన్యాయం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అప్పలనాయుడు, కోశాధికారి ఎమౌళి తదితరులున్నారు.

24-5pg10.qxd:24-5pg10.qxd 01/01/01 7:38 AM Page 1



# ఐపిఎల్‌లో అత్యధికంగా..
# చెన్నై, ముంబైకే టైటిల్స్

## ప్లే ఆఫ్స్‌కు 12 సార్లు సూపర్ కింగ్స్

**న్యూఢిల్లీ:** ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్)-2025, సీజను 18కి సంబంధించి లీగ్ దశ దాదాపు ముగింపుకు వచ్చేసింది. ఇక మిగిలింది ప్లే ఆఫ్, ఫైనల్ మ్యాచ్‌లే. ఈ నేపథ్యంలో ఇప్పటి వరకూ జరిగిన ఐపీఎల్ సీజన్లలో అత్యధికసార్లు టైటిల్ గెల్చిన జట్లుగా చెన్నై సూపర్ కింగ్స్, ముంబై ఇండియన్స్ నిలిస్తే కేకేఆర్ జట్టు మూడు సార్లు టోర్నీ గెల్చుకుంది. అయితే కొన్ని జట్లు టైటిల్ కోల్‌కతా నైట్‌రైడర్స్ జట్టు ఇప్పటి వరకు 8 సార్లు ప్లే ఆఫ్‌కు చేరింది. మూడు సార్లు ట్రోఫీ గెల్చుకుంది. 2012, 2014 తరువాత గత ఏడాది 2024లో టైటిల్ గెల్చుకుంది. ఈసారి మాత్రం ప్లే ఆఫ్ చేరలేకపోయింది. ఇక సన్‌రైజర్స్ హైదరాబాద్ జట్టు ఇప్పటి వరకు 7 సార్లు ప్లే ఆఫ్ చేరగా రెండు సార్లు టైటిల్ గెల్చుకుంది. 2009లో దెక్కన్ ఛార్జర్స్ పేరుతో 2016లో ఎస్‌ఆర్‌హెచ్ పేరుతో గెల్చుకుంది. గత ఏడాది 2024లో ఫైనల్‌లో





గెలవకపోయినా అత్యధిక సార్లు ప్లే ఆఫ్ చేరాయి. ఈ 18 సీజన్లలో చెన్నై సూపర్ కింగ్స్ 5 సార్లు టైటిల్ గెల్చుకుంది. ఇదే జట్టు 12 సార్లు అత్యధికంగా ప్లే ఆఫ్స్ చేరింది. ఈ జట్టు తాజాగా ఐపీఎల్ 2023లో టోర్నీ గెల్చుకుంది. ఇక చెన్నై సూపర్ కింగ్స్ తరువాత అత్యధికంగా ప్లే ఆఫ్ చేరిన జట్టుగా ముంబై ఇండియన్స్ గుర్తింపు తెచ్చుకుంది. 10 సార్లు ప్లే ఆఫ్ చేరగా 5 సార్లు టైటిల్ గెల్చుకుంది. ఈ జట్టు చివరిసారిగా 2020లో టైటిల్ సాధించింది. ఇక రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు జట్టు పరిస్థితి ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. ఒక్కసారి కూడా టైటిల్ గెలవలేకపోయిన ఆర్సీబీ 10 సార్లు ప్లే ఆఫ్ చేరింది. ఈ సీజన్‌లో 12 మ్యాచ్‌లలో 17 పాయింట్లు సాధించి 2వ స్థానంలో ఉంది. పరాజయం చెందింది. ఈసారి ప్లే ఆఫ్ చేరలేకపోయింది. ఇక ఢిల్లీ కేపిటల్స్, రాజస్థాన్ రాయల్స్ జట్లు 6 సార్లు ప్లే ఆఫ్ చేరాయి. రాజస్థాన్ రాయల్స్ 2008లో ఓసారి టైటిల్ గెల్చుకుంది. ఈసారి ప్లే ఆఫ్ చేరలేకపోయింది. ఇక ఢిల్లీ కేపిటల్స్ ఒక్కసారి కూడా టైటిల్ గెలవలేదు. 2020లో ఫైనల్ వరకు చేరింది. పంజాబ్ కింగ్స్ లెవెన్ 3 సార్లు ప్లే ఆఫ్ చేరింది కానీ టైటిల్ గెలవలేకపోయింది. ఈసారి 17 పాయింట్లతో ఇప్పటికే ప్లే ఆఫ్ స్థానం ఖాయం చేసుకుంది. ఇక గుజరాత్ టైటాన్స్ జట్టు తొలి సీజన్ 2022లోనే ఛాంపియన్‌గా నిలిచింది. ఇప్పుడు మూడోసారి ప్లే ఆఫ్ చేరింది. లక్నో సూపర్ జెయింట్స్ రెండు సార్లు ప్లే ఆఫ్ చేరింది. ఈసారి ప్లే ఆఫ్‌కు ముందే నిష్క్రమించింది.

# కొరియా ఓపెన్‌లో మెరిసిన సంధు




**న్యూఢిల్లీ:** కోలోన్ కొరియా ఓపెన్‌లో కఠినమైన పోటీ మధ్య యువరాజ్ సంధు మెరిశాడు. ఆసియా టూర్‌లో భాగంగా కోలోన్ కొరియా ఓపెన్‌లో చోటు దక్కించుకున్న ఏకైక భారతీయుడిగా యువరాజ్ సంధు నిలిచాడు. సంధు 2వ ఓవర్ 73తో ముగించి 48వ స్థానంలో నిలిచాడు. కొరియాకు చెందిన యుజున్ జంగ్ సవాలుతో కూడిన మొదటి రౌండ్‌ను నడిపించాడు.

సంధు 10వ హోల్ నుండి ఆట ప్రారంభించి, బర్డీతో ఓపెనింగ్ చేశాడు, మరో రెండు బర్డీలు మరియు రెండు బోగీలను సాధించి మొదటి తొమ్మిదిలో వన్ అండర్‌గా నిలిచాడు. అయితే, వెనుక తొమ్మిదిలో మూడు బోగీలను పడగొట్టడం వలన అతని స్కోరు 73కి చేరుకుంది. ఇక ఇంతలో, జీవ్ మిల్కా సింగ్ మరియు ఎస్‌ఎస్‌పి చావ్రాసియా ఇబ్బందులను ఎదుర్కొన్నారు. సింగ్ 6 ఓవర్లలో 77 పరుగులు చేసి 110వ స్థానంలో నిలిచాడు, చావ్రాసియా 10 ఓవర్లలో 81 పరుగులు చేసి 137వ స్థానంలో నిలిచింది.



## జూ. ప్రపంచ కప్ షూటింగ్‌లో
# కనక్‌కు స్వర్ణం

**న్యూఢిల్లీ:** జూనియర్ ప్రపంచ కప్-2025లో భారత్ ఖాతాలో తొలి బంగారు పతకం చేరింది. భారత్ షూటర్ కనక్ పసిడి పతకంతో మెరిసింది. జర్మనీలోని సుహ్ల్‌లో జరుగుతున్న అంతర్జాతీయ షూటింగ్ స్పోర్ట్ ఫెడరేషన్ (ఐఎస్ఎస్ఎఫ్) జూనియర్ ప్రపంచ కప్‌లో భాగంగా శుక్రవారం షూటర్ కనక్ భారతదేశానికి తొలి బంగారు పతకాన్ని అందించింది. గత సంవత్సరం లిమాలో జరిగిన జూనియర్ ప్రపంచ ఛాంపియన్‌షిప్‌లో రజత పతక విజేత కనక్, మహిళల 10 మీటర్ల ఎయిర్ పిస్టల్ ఫైనల్‌లో 239 పాయింట్లు సాధించి పసుపు లోహాన్ని కైవసం చేసుకుంది. ఆమె రెండుసార్లు ఒలింపియన్ మరియు ప్రస్తుత యూరోపియన్ ఛాంపియన్ అయిన మోల్డోవాకు చెందిన అన్నా డుల్సేను 1.7 పాయింట్ల తేడాతో అధిగమించింది. చైనీస్ తైపీకి చెందిన చెన్ యెన్‌చింగ్ కాంస్య పతకాన్ని గెలుచుకుంది. అదే సమయంలో, మరో భారత షూటర్ ప్రాచి ఐదవ స్థానంలో నిలిచింది. ఇతర ఈవెంట్లలో, భారత్‌కే చెందిన వంశిక తివారీ, యశస్వి రాథోడ్ మరియు మోహికా సిసోడియా వరుసగా 15వ, 19వ, 28వ స్థానాల్లో నిలిచారు. పురుషుల స్కీట్ విభాగంలో, హర్మెహర్ సింగ్ లల్లీ తృటిలో ఫైనల్స్‌కు దూరమయ్యాడు. 117 పాయింట్లతో క్వాలిఫయర్స్‌లో ఏడవ స్థానంలో నిలిచాడు. అంతకుముందు అడ్రియన్ కర్మాకర్ 50 మీటర్ల రైఫిల్ ప్రోన్ ఈవెంట్‌లో రజతంతో భారత్ పతక ఖాతాను తెరిచింది. స్కీట్ షూటర్ రైజా ధిల్లాన్ అద్భుతమైన ప్రదర్శనతో రజత పతకాన్ని సాధించింది. 21ఏళ్ల ధిల్లాన్ ఫైనల్స్‌లో తన 60 షాట్‌లలో 51 షాట్‌లను బద్దలుకొట్టింది, అలాగే 53షాట్‌లతో స్వర్ణం సాధించిన గ్రేట్ బ్రిటన్‌కు చెందిన ఫోబ్ బోడ్లీస్కాట్ తర్వాత రెండవ స్థానంలోనిలిచింది. ఈ ఈవెంట్‌లో ప్రస్తుత స్టాండింగ్స్ ప్రకారం భారత్ మొత్తం మూడు పతకాలతో ముందంజలో ఉంది.

# చెలరేగిన ఇంగ్లాండ్
## జింబాబ్వేపై 498 పరుగుల భారీ స్కోర్



**న్యూఢిల్లీ:** జింబాబ్వేతో జరుగుతున్న తొలి టెస్టులో ఇంగ్లాండ్ బ్యాటర్లు చెలరేగి ఆడుతున్నారు. నాటింగ్ హమ్ వేదికగా ట్రెంట్ బ్రిడ్జ్ లో ప్రారంభమైన మ్యాచ్‌లో తొలి రోజే భారీ స్కోర్ చేయడం విశేషం. పసికూన జింబాబ్వేపై ఇంగ్లాండ్ ప్రతాపం చూపించారు. ఆడుతుంది టెస్ట్ అయినప్పటికీ వన్డే తరహాలో బ్యాటింగ్ చేస్తూ ప్రత్యర్థికి చుక్కలు చూపించారు. దీంతో తొలి రోజే ఇంగ్లాండ్ 88 ఓవర్లలో 498 పరుగుల భారీ స్కోర్ చేయడం విశేషం. టాస్ గెలిచి మొదట బ్యాటింగ్ కు దిగిన ఇంగ్లాండ్ కు ఓపెనర్లు అదిరిపోయే ఆరంభం ఇచ్చారు. తొలి వికెట్ కు ఏకంగా 231 పరుగుల భాగస్వామ్యాన్ని నెలకొల్పారు. ప్రమాదకరంగా మారుతున్న ఈ జోడీని మాధవీర విడగొట్టాడు. హిట్టింగ్ తో 134 బంతుల్లోనే 140 పరుగులు చేసిన బెన్ డకెట్ ఔటయ్యాడు. ఈ దశలో క్రాలీ, ఓలీ పోప్ ఇన్నింగ్స్ ను ముందుకు తీసుకెళ్లారు. రెండో వికెట్ కు వీరిద్దరూ 137 పరుగుల భాగస్వామ్యం నిర్మించారు. ఈ క్రమంలో సెంచరీ చేసిన క్రాలీ 124 పరుగుల వద్ద సికిందర్ రాజా బౌలింగ్ లో ఎల్బీడబ్ల్యూ రూపంలో వెనుదిరిగాడు. ఆ తర్వాత పోప్, రూట్ కలిసి మరో సెంచరీ భాగస్వామ్యం నెలకొల్పడం విశేషం. రూట్ 34 పరుగులు చేసి ఔటైనా పోప్ 170 పరుగులు చేసి జెయంగా నిలిచాడు. టాపార్డర్ లో ముగ్గురు సెంచరీలతో అదరగొట్టడంతో తొలి రోజు అట ముగిసే సమయానికి 3 వికెట్ల నష్టానికి 498 పరుగులు చేసింది. క్రీజ్ లో పోప్ (169), హ్యారీ బ్రూక్ (9) ఉన్నారు. జింబాబ్వే బౌలర్లలో మధవీర,సికిందర్ రాజా, ముజరభని తలో వికెట్ పడగొట్టారు.

# యూరప్‌లో జూన్ 7 నుండి హాకీ లీగ్
## భారత్ పురుషుల జట్టు ప్రకటన

**న్యూఢిల్లీ:** ఇంటర్నేషనల్ హాకీ ఫెడరేషన్ హాకీ ప్రొ లీగ్‌కు ఏర్పాట్లు తుది దశకు చేరుకున్నాయి. జూన్ 7వ తేదీ నుండి యూరప్‌లోని అమ్‌స్టెల్‌వీన్, నెదర్లాండ్స్, అంట్వెర్ప్, బెల్జియంలో భారత్ పురుషుల హాకీ జట్టు పర్యటించనుంది. 7, 9వ తేదీల్లో నెదర్లాండ్స్‌తోను, 11, 12 తేదీల్లో అర్జెంటీనాతో భారత్ జట్టు తలపడనుంది. తదుపరి 14, 15 తేదీల్లో ఆస్ట్రేలియాతోను, 21, 22 తేదీల్లో బెల్జియంతో మ్యాచ్‌లు ఆడనుంది. ఈ నేపథ్యంలో 24 మందితో కూడిన భారత్ జట్టును భారత్ హాకీ సమాఖ్య ప్రకటించింది. అనుభవజ్ఞులు, యువ ప్లేయర్లతో భారత్ హాకీ జట్టును సమతూకంగా ఏర్పాటు చేశారు. హాకీ ప్రపంచ కప్‌కు అర్హత సాధించిన నేపథ్యంలో ప్రతీ పాయింట్




కీలకం కావడంతో అన్ని మ్యాచ్‌ల్లోనూ విజయాలు సాధించేందుకు పట్టుదలతో జట్టును నిర్మించింది. ఇక భారత్ పురుషుల హాకీ జట్టులో గోల్ కీపర్స్‌గా కృషన్ బహదూర్ పాఠక్, సూరజ్, డిఫెండర్లుగా సుమిత్, అమిత్ రోహిదాస్, జుగ్‌రాజ్ సంగ్, నీలమ్ సంజీవ్, హర్మన్ ప్రీత్ సింగ్, జర్మన్ ప్రీత్ సింగ్, సంజయ్, యశ్ దీప్ సివాచ్, మిడ్ ఫిల్డర్లుగా రాజ్‌కుమార్ షాల్, నీలకంఠ శర్మ, హార్తిక సింగ్, రాజిందర్ సింగ్, మన్ ప్రీత్ సింగ్, వివేక్ సాగర్ ప్రాద్, శంషేర్ సింగ్, ఫార్వర్డ్స్‌గా గుర్జాంత్ సింగ్, అభిషేక్, శైలానంద్ లక్రా, మన్‌దీప్ సింగ్, లలిత్ కుమార్ ఉపాధ్యాయ్, దిల్ ప్రీత్ సింగ్, సుఖ్‌జీత్ సింగ్ ఉన్నారు.

# స్టాక్స్ వర్సెస్ బాండ్లు..

**ముంబై, మే 23:** స్టాక్ మార్కెట్లో పెట్టుబడి పెట్టడం అనేది కాస్త రిస్క్‌తో కూడిన వ్యవహారం అయినప్పటికీ, అధ్యయనం అదేవిధంగా మార్కెట్ పట్ల అవగాహన పెంచుకొని, నిపుణుల సలహాలు పాటిస్తూ ముందుకు వెళితే దీర్ఘకాలికంగా మంచి రిటర్న్లు పొందే అవకాశం ఉంటుంది. అయితే స్టాక్ మార్కెట్లో పెట్టుబడులు అనేవి రిస్క్ వ్యవహారం అని చెప్పవచ్చు. ముఖ్యంగా అంతర్జాతీయ జాతీయ పరిణామాలు వీటిని ప్రభావితం చేస్తూ ఉంటాయి. దీంతో పాటు స్టాక్ మార్కెట్‌కు బదులుగా బాండ్ మార్కెట్ కూడా ఉంటుంది. వీటిని కార్పొరేట్ సంస్థలు ప్రభుత్వ సంస్థలు కూడా విడుదల చేస్తూ ఉంటాయి. ఈ బాండ్ల విలువ అనేది ఆ సంస్థల పెర్ఫార్మన్స్‌ను బట్టి ఉంటుంది. ఇండియన్ బాండ్ మార్కెట్లో కూడా కనిపిస్తోంది. కార్పొరేట్ బాండ్ మార్కెట్ 2.69 లక్షల కోట్ల డాలర్ల స్థాయిని అధిగమించింది. ముఖ్యంగా సెబి రూల్స్ మార్చడంలో ఈ సారి బాండ్ మార్కెట్లో చక్కటి పెర్ఫార్మెన్స్ కనిపిస్తోంది. ముఖ్యంగా కార్పొరేట్ బాండ్ల ఫేస్ వాల్యూను రూ.10 లక్షల నుంచి రూ.10వేలకి తగ్గించడం ద్వారా చిన్న పెట్టుబడి దారులు కూడా బాండ్ మార్కెట్లో పెట్టుబడి పెట్టడం సులభంగా మారింది. మరోవైపు గ్లోబల్ బాండ్ ఇండెక్స్‌లో భారత్ ఎంట్రీ ఇవ్వడం జెపిమోర్గాన్, బ్లూమ్‌బర్గ్, ఎఫ్‌టిఎస్ఇ రుసేల్ వంటి గ్లోబల్ ఇండెక్స్‌లలో భారత్ బాండ్ మార్కెట్లో విదేశీ పెట్టుబడుల పెద్ద ఎత్తున రావడం ప్రారంభించాయి. అయితే ఆర్‌బిఐ వడ్డీరేట్లు తగ్గించినట్లయితే మాత్రం బాండ్లపై వడ్డీ ధర తగ్గుతుంది. తద్వారా తక్కువ ఆదాయం లభిస్తుంది. ఆదాయాన్ని బట్టి బేరేజు వేసుకున్నట్లయితే బాండ్లు స్థిరమైన ఆదాయం అందిస్తాయి.




ఎఎఎ రేటింగ్ ఉన్న బాండ్లు ఏడు నుంచి ఎనిమిది శాతం రాబడి అందిస్తాయి. అదే స్టాక్ మార్కెట్లో అయితే రిస్క్ ఎక్కువగా ఉంటుంది. అదే సమయంలో అధిక రాబడి కూడా లభించే అవకాశం ఉంటుంది. సాధారణంగా బాండ్లు మూడు రకాలుగా ఉంటాయి. షార్ట్ టెర్మ్: వీటిలో ప్రధానంగా ఎఎఎ షార్ట్ టెర్మ్ బాండ్లు ముఖ్యమైనవి. అలాగే రెండోది మిడ్ టెర్మ్: బాండ్లు, స్టాక్స్ మిక్స్ అయి ఉంటాయి. లాంగ్ టెర్మ్ 7 సంవత్సరాల కన్నా ఎక్కువ కాలం ఉంటాయి.

## ఈ యేడాదిలో అత్యధిక స్కూటర్ విక్రయాలు ఇవే..

**న్యూఢిల్లీ, మే 23:** భారతదేశం వరుసగా రెండవ సంవత్సరం ప్రపంచంలోనే అతిపెద్ద ఎలక్ట్రిక్ త్రీ వీలర్ల మార్కెట్‌గా నిలిచింది. గత సంవత్సరం భారతదేశంలో ఎలక్ట్రిక్ త్రీవీలర్ల అమ్మకాలు దాదాపు 20 శాతం పెరిగి దాదాపు ఏడు లక్షల యూనిట్లకు చేరుకున్నాయి. ఈ సమాచారం అంతర్జాతీయ ఇంధన సంస్థ (ఐఇఎ) నివేదికలో అందించింది. ప్రపంచ ఎలక్ట్రిక్ త్రీవీలర్ మార్కెట్లో భారతదేశం మార్కెట్ ఐదు శాతం క్షీణించినప్పటికీ, ఎలక్ట్రిక్ త్రీవీలర్ అమ్మకాలు 2024 నాటికి 10 శాతం కంటే ఎక్కువ పెరిగి 1 మిలియన్ వాహనాలను దాటవచ్చని అంచనా. మొత్తం త్రీవీలర్ అమ్మకాలలో ఎలక్ట్రిక్ త్రీ వీలర్ అమ్మకాలు దాదాపు నాలుగింట ఒక వంతు వాటా కలిగి ఉన్నాయి. 2023 నాటికి ఇది 20శాతానికి పైగా పెరుగుతుంది. ఈ మార్కెట్ చాలా కేంద్రీకృతమై ఉంది. వీటిలో చైనా, భారతదేశం కలిసి మొత్తం ఎలక్ట్రిక్, సాంప్రదాయ త్రిచక్ర వాహనాల అమ్మకాలలో 90 శాతానికిపైగా వాటా కలిగి ఉన్నాయి. గత మూడు సంవత్సరాలుగా చైనాలో మూడు చక్రాల వాహనాల విద్యుదీకరణ 15శాతం కంటే తక్కువగా స్తబ్దుగా ఉందని నివేదిక పేర్కొంది. 2023లో భారతదేశం చైనాను అధిగమించి ప్రపంచంలోనే అతిపెద్ద ఎలక్ట్రిక్ త్రీ వీలర్ల మార్కెట్‌గా అవతరించింది. 2024లో ఈ స్థానాన్ని నిలుపుకుంది. అమ్మకాలు సంవత్సరానికి 20 శాతం పెరిగి దాదాపు 700,000 వాహనాలకు చేరుకున్నాయి. 2024లోవిద్యుత్ అమ్మకాలు రికార్డు స్థాయిలో 57శాతం వాటాను కలిగిఉంటాయి. ఇది గత సంవత్సరం కంటే మూడుశాతం ఎక్కువ. కొత్తపిఎంఇ- డ్రైవ్ పథకం కింద విధాన మద్దతు కారణంగా ఈపెరుగుతున్న ధోరణి కొనసాగే అవకాశం ఉందని పేర్కొంది. ఈపథకం కింద 2024లో వాణిజ్య ఉపయోగం కోసం 3,00,000 కంటే ఎక్కువ ఎలక్ట్రిక్ త్రీవీలర్లకు మద్దతు ఇవ్వడానికి బడ్జెట్ కేటాయించింది. చైనా, భారతదేశం, ఆగ్నేయాసియా ప్రపంచంలోనే అతిపెద్ద ద్విచక్ర, త్రిచక్ర వాహన మార్కెట్లు అని, 2024లో ఈ వాహనాల ప్రపంచఅమ్మకాలలో 80 శాతంవాటాను కలిగి ఉన్నాయని ఐఇఎ తెలిపింది. అత్యధిక వృద్ధిని సాధిస్తోందని పారిస్‌కు చెందిన ఎనర్జీ రెగ్యులేటర్ తన గ్లోబల్ 'ఇవి' ఔట్‌లుక్2025 లో తెలిపింది. గత సంవత్సరంతో పోలిస్తే ప్రపంచ వ్యాప్తంగా త్రీవీలర్



# ఇపిఎఫ్ఒలో అమలైన ఐదు కీలక మార్పులు

## వాణిజ్యం

**ముంబై, మే 23:** ఎంప్లాయీస్ ప్రావిడెంట్ ఫండ్ ఆర్గనైజేషన్ (ఇపిఎఫ్ఒ) 2025 సంవత్సరంలో తన సభ్యుల కోసం అనేక ప్రధాన మార్పులను చేసింది. ఇది ప్రక్రియలను సులభతరం, డిజిటల్, పారదర్శకంగా మార్చడం లక్ష్యంగా పెట్టుకుంది. ఈ మార్పులు ఉద్యోగులకు మాత్రమే అనుకూలమైనవి కావు. కానీ అది వారి పొదుపు, పెన్షన్ సంబంధిత విషయాలను కూడా ప్రభావితం చేస్తుంది. ఈ ఐదు ప్రధాన మార్పులను మనం అర్థం చేసుకుందాం. ఇప్పుడు ఇపిఎఫ్ఒలో మీ ప్రొఫైల్‌ను అప్‌డేట్ చేయడం చాలా సులభం అయింది. మీ యూనివర్సల్ అకౌంట్ నంబర్ ఆధార్‌తో లింక్ చేయబడి ఉంటే, మీరు మీ పేరు, పుట్టిన తేదీ, లింగం, జాతీయత, తల్లిదండ్రుల పేరు, వైవాహిక స్థితి, జీవిత భాగస్వామి పేరు, ఉద్యోగ ప్రారంభ తేదీ వంటి వివరాలను ఎటువంటి పత్రం లేకుండా ఆన్‌లైన్‌లో అప్‌డేట్ చేయవచ్చు. అయితే, అక్టోబర్ 1, 2017కి ముందు గేతివి సృష్టించబడిన వారు, కొన్ని సందర్భాల్లో కంపెనీ నుండి అనుమతి తీసుకోవలసి ఉంటుంది. ఈ మార్పు ఉద్యోగుల సమయం, శ్రమను ఆదా చేయడంలో సహాయపడుతుంది. గతంలోఉద్యోగాలు మారేటప్పుడు పీఎఫ్ బదిలీ చేయడం సంక్లిష్టమైన, సమయం తీసుకునే ప్రక్రియ. దీనికి కంపెనీ ఆమోదం అవసరం. కానీ జనవరి 15, 2025 నుండి ఇపిఎఫ్ఒ దానిని సులభతరం చేసింది. ఇప్పుడు చాలా సందర్భాలలో పాత లేదా కొత్త కంపెనీ ఆమోదం అవసరంఉండదు. మీ యుఎఎన్ ఆధార్‌తో లింక్ చేయబడి, వివరాలు (పేరు, పుట్టిన తేదీ, లింగం) సరిపోలితే, పీఎఫ్ బదిలీ వేగంగా జరుగుతుంది. ఇది మీ పొదుపు నిర్వహణ, కొనసాగింపును నిర్ధారిస్తుంది. జనవరి 1, 2025 నుండి ఇపిఎఫ్ఒ కేంద్రీకృత పెన్షన్ చెల్లింపు వ్యవస్థను ప్రారంభించింది. ఇప్పుడు పెన్షన్ ఎన్‌పిసిఐ ప్లాట్‌ఫామ్ ద్వారా నేరుగా ఏదైనా బ్యాంకు ఖాతాకు పంపబడుతుంది. గతంలో పెన్షన్ చెల్లింపు కోసం పెన్షన్ చెల్లింపు ఆర్డర్‌ని ఒక ప్రాంతీయ కార్యాలయం నుండి మరొక ప్రాంతీయ కార్యాలయానికి బదిలీ చేయాల్సి వచ్చేది. దీని వలన ఆలస్యం జరిగింది. ఇప్పుడు ఈ ప్రక్రియ ముగిసింది. అలాగే, పెన్షనర్లు డిజిటల్ లైఫ్ సర్టిఫికేట్‌ను సులభంగా సమర్పించగలిగేలా కొత్త పిపిఒని యుఎఎన్‌తో లింక్ చేయడం తప్పనిసరి. అధిక జీతం ఆధారంగా పెన్షన్ తీసుకోవాలనుకునే ఉద్యోగుల కోసం పెన్షన్ నియమాలను ఇపిఎఫ్ఒ స్పష్టంచేసింది. ఇప్పుడు అందరికీ ఒకే ప్రక్రియ అనుసరించబడుతుంది. ఉద్యోగిజీతం నిర్దేశించిన పరిమితి కంటే ఎక్కువగా ఉండి, అతను అదనపు సహకారాలు చెల్లిస్తే అతను అధిక జీతంతో పెన్షన్ పొందవచ్చు. ప్రైవేట్ ట్రస్టులను నడుపుతున్న కంపెనీలు కూడా ఇపిఎఫ్ఒ నియమాలను పాటించాల్సి ఉంటుంది. ఈనియమం పెన్షన్‌మొత్తాన్ని పెంచడంలో సహాయపడుతుంది. జనవరి 16, 2025న జాయింట్ డిక్లరేషన్ (జెడి) ప్రక్రియను సులభతరం చేయడానికి ఇపిఎఫ్ఒ కొత్త మార్గదర్శకాలను జారీ చేసింది. ఇప్పుడు తప్పు లేదా అసంపూర్ణ సమాచారాన్ని సరిదిద్దడం సులభం అవుతుంది. క్లెయిమ్‌ల ప్రక్రియ వేగంగా, పారదర్శకంగా ఉంటుంది.




# టాటా ఏస్ వాహనాల కోసం ప్రత్యేక కిట్

**ముంబై, మే 23:** ఇటీవల కాలంలో గ్రామీణ ప్రాంత యువత కొంత మంది వస్తు రవాణాకు అనుగుణంగా ఉండే టాటా ఏస్ వాహనాలను కొనుగోలు చేసి వాటి ద్వారా జీవనోపాధి పొందుతున్నారు. అయితే వారికి టాటా ఏస్ నిర్వహణ ఖర్చు ముఖ్యంగా డీజిల్ ఖర్చు అధికంగా ఉంటుంది. ఈ ఖర్చును తగ్గించుకునేలా ఓ కంపెనీ 'ఇవి' కిట్‌ను విడుదల చేశారు. సాంప్రదాయ ఐసీఈ ఇంజిన్ నుంచి ఎలక్ట్రిక్ వాహనాలుగా మార్చడానికి రూపొందించిన రెట్రోఫిట్ కిట్‌ను సన్ మొబిలిటీ బ్లూవీల్ భాగస్వామ్యంతో విడుదల చేసింది. ఈ కొత్త ఈవీల భారీ ధర లేకుండా ఫ్లీట్ ఆపరేటర్లు ఎలక్ట్రిక్ మొబిలిటీకి మారడాన్ని సులభతరం చేస్తుందని ఆ కంపెనీ ప్రతినిధులు చెబుతున్నారు. సన్ మొబిలిటీకు సంబంధించిన బ్యాటరీ స్వాపింగ్ టెక్నాలజీని సమగ్రపరచడం ద్వారా ఈ కిట్లు టాటా ఏస్ వాహనాలను మార్చుకోదగిన బ్యాటరీలతో ఎలక్ట్రిక్ యూనిట్లుగా పనిచేయడానికి వీలు కల్పిస్తాయి. తద్వారా గణనీయమైన ఖర్చు ఆదాతో పాటు కార్యాచరణ ప్రయోజనాలను పొందవచ్చు. రెట్రోఫిట్ కిట్లు మొదట ఎన్‌సీఆర్ ప్రాంతంలో అందుబాటులో ఉంటాయి. భవిష్యత్‌లో ఇతర రాష్ట్రాలకు విస్తరించే ప్రణాళికలు ఉన్నాయని కంపెనీ ప్రతినిధులు చెబుతున్నారు. 'ఇవి' రెట్రోఫిట్టింగ్ అంటే పెట్రోల్, డీజిల్ లేదా సీఎన్‌జీ వాహనాన్ని ఎలక్ట్రిక్ వాహనంగా మార్చే ప్రక్రియ. అంతర్గత దహన యంత్రాన్ని ఎలక్ట్రిక్ మోటారుతో భర్తీ చేసి బ్యాటరీ ప్యాక్‌ను ఇన్‌స్టాల్ చేస్తారు. ఈ మార్పిడిలో వాహన అసలు నిర్మాణం, డిజైన్‌ను అలానే ఉంచుతూ మోటారు, బ్యాటరీ, తరచుగా కొత్త నియంత్రణ వ్యవస్థ వంటి కొత్త భాగాలను అమరుస్తారు. ఈ విధానం బ్రాండ్‌న్యూ 'ఇవి'ని కొనుగోలు చేయకుండా ఎలక్ట్రిక్ మొబిలిటీకి మారడానికి ఖర్చుతో కూడుకున్న మార్గాన్ని అందిస్తుంది. సీఎన్‌జీ వాహనాల నుండి మారుతున్న ఫ్లీట్ ఆపరేటర్లు నెలవారీ ఖర్చులో దాదాపు 30 శాతం తగ్గింపును ఆశించవచ్చు. డీజిల్ నుండి మారుతున్న వారు 40 శాతం వరకు ఆదా పొందుతారు. ఈ మార్పిడి ఆర్థిక ప్రయోజనాలను అందించడమే కాకుండా ఇప్పటికే ఉన్న వాహనాల జీవిత కాలాన్ని పొడిగించుకోవచ్చు. కొత్త రెట్రోఫిట్ సొల్యూషన్ ఎలక్ట్రిక్ వాహనాల స్వీకరణ వైపు ప్రభుత్వ ప్రోత్సాహానికి అనుగుణంగా ఉంటుంది. బ్రాండ్‌న్యూ వాహనాల్లో పెట్టుబడి పెట్టకుండా నియంత్రణ ప్రమాణాలను పాటించడానికి టాటా ఏస్ వాహనదారులకు ఆచరణాత్మక ప్రత్యామ్నాయాన్ని అందిస్తుంది.




# ఎగుమతుల్లో భారత్ భేష్

**ముంబై, మే 23:** ఇటీవల విడుదలైన డేటా ప్రకారం దేశంలో పెట్రోలియం ఉత్పత్తులు, వజ్రాలు వంటి సాంప్రదాయ ఎగుమతులను అధిగమించి భారతదేశ స్మార్ట్‌ఫోన్ ఎగుమతులు గత మూడేళ్లల్లో బాగా పెరిగాయి. అమెరికాకు దాదాపు ఐదు రెట్లు, జపాన్‌కు దాదాపు నాలుగు రెట్లు పెరిగాయి. స్మార్ట్‌ఫోన్ ఎగుమతులు 2023-24లో 15.57 బిలియన్ల డాలర్లు, 2022-23లో 10.96 బిలియన్ల డాలర్ల నుంచి 2024-25లో 24.14 బిలియన్ల డాలర్లకు చేరుకున్నాయి. గత ఆర్థిక సంవత్సరంలో భారతదేశం స్మార్ట్‌ఫోన్ ఎగుమతుల్లో అత్యధిక వృద్ధిని నమోదు చేసిన మొదటి ఐదు దేశాలు అమెరికా, నెదర్లాండ్స్, ఇటలీ, జపాన్, చెక్ రిపబ్లిక్‌గా ఉన్నాయి. అమెరికాకు భారతదేశం ఎగుమతులు 2022-23లో 2.16 బిలియన్ల డాలర్ల నుంచి 2023-24లో 5.57 బిలియన్ల డాలర్లకు, 2024-25లో 10.6 బిలియన్ల డాలర్లకు పెరిగాయి. ఎగుమతుల విషయంలో జపాన్‌లో కూడా గణనీయమైన ఎగుమతి వృద్ధి నమోదైంది. ఈ దేశానికి ఎగుమతులు 2022-23లో 120 మిలియన్ల డాలర్లకు నుంచి 2025 ఆర్థిక సంవత్సరంలో 520 మిలియన్ల డాలర్లకు పెరిగాయి. ఈ వేగవంతమైన పెరుగుదల వల్ల స్మార్ట్ ఫోన్లు భారతదేశంలో అత్యధికంగా ఎగుమతి చేసిన వస్తువుల్లో ఒకటిగా మారిందని. పెట్రోలియం ఉత్పత్తులు, వజ్రాలు వంటి ఎగుమతులను అధిగమించడానికి దోహదపడిందని వాణిజ్య మంత్రిత్వ శాఖ అధికారి తెలిపారు. ఉత్పత్తిసంబంధిత ప్రోత్సాహక (పీఎల్ఐ) పథకం వంటి ప్రభుత్వ పథకాల వల్ల వృద్ధి వేగంగా పెరిగిందని నిపుణులు చెబుతున్నారు.




మేక్ ఇన్ ఇండియా సర్వీస్ నివేదిక ప్రకారం 2024లో భారతదేశ స్మార్ట్‌ఫోన్ ఎగుమతుల్లో ఆపిల్, సామ్‌సంగ్ దాదాపు 94 శాతం వాటాను కలిగి ఉన్నాయి. 2024లో మేడ్‌ఇన్ ఇండియా స్మార్ట్‌ఫోన్ ఎగుమతులు సంవత్సరానికి 6 శాతం పెరిగాయి. 2025లో భారతదేశంలో స్మార్ట్‌ఫోన్ తయారీ వృద్ధి అంచనా 2025లో రెండంకెలలో పెరుగుతుందని నిపుణులు స్పష్టం చేస్తున్నారు.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd, at Plot Nos. 56&58, 9th line, Ramnagar, Ongole - 523001, ph: 2312451, Fax: 08592-236879, RNI No, 64847/96, Editor.Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act, Regd. No.H/SD/337/12-14 Air Surcharge:Delhi:40 Ps